సత్యమేవ జయతే
సాక్షి
WWW.SAKSHI.COM
పేజీలు: 14+32 పేజీల ఆదివారం అనుబంధం
వెల: ₹ 8.00
సంపుటి: 16
సంచిక: 44
SUNDAY Special
ఆదివారం 29-10-2023
SIMULTANEOUSLY PRINTED AT BANGALORE | VIJAYAWADA | CHENNAI | DELHI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



'రాష్ట్రాన్ని దేశానికే అన్నం పెట్టే అన్నపూర్ణగా తీర్చిదిద్దాలనేది నా స్వప్నం'



ఆస్ట్రేలియా విజయం

ధర్మశాలలో జరిగిన వరల్డ్ కప్ మ్యాచ్‌లో ఆసీస్ 5 పరుగుల తేడాతో న్యూజిలాండ్‌ను ఓడించింది.ఆస్ట్రేలియా 388 పరుగులు చేయగా, కివీస్ 383 పరుగులు చేసింది.

- వివరాలు 12లో



భారత్‌కు ఐదో స్థానం

చైనాలోని హాంగ్జౌలో శనివారం పారా ఆసియా క్రీడలు ముగిశాయి. భారత్ 29 స్వర్ణాలు, 31 రజతాలు, 51 కాంస్యాలు (మొత్తం 111) సాధించింది.

- వివరాలు 12లో







వైఎస్సార్ జిల్లా ప్రొద్దుటూరులో జరిగిన సామాజిక సాధికార యాత్రకు హాజరైన జనసందోహం ● విశాఖ జిల్లా తగరపువలస సభలో పాల్గొన్న అశేష జనవాహిని ● బాపట్లలో జరిగిన సామాజిక సాధికార యాత్ర సభకు భారీగా హాజరైన ప్రజలు

బడుగుల ఆత్మగౌరవం సీఎం వైఎస్ జగన్

'బడుగుల పట్ల నాడు చంద్రబాబు వివక్ష చూపగా, నేడు సీఎం జగన్ అదే బడుగుల ఆత్మగౌరవాన్ని పెంచారు. వీరికి చంద్రబాబు చేసింది శూన్యం. పైగా బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలను ఆయన అవమానించారు. ఎస్సీల్లో పుట్టాలని ఎవరనుకుంటారు? అని హేళన చేశారు. బీసీలను తోక కత్తిరిస్తానని హెచ్చరించారు. సీఎం జగన్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, మహిళలకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నారు' అని వైఎస్సార్ జిల్లా ప్రొద్దుటూరు సామాజిక సాధికార యాత్ర సభలో డిప్యూటీ సీఎం అంజాద్ బాషా అన్నారు.

పేదల జీవితాల్లో వెలుగులు

'రాష్ట్రంలోని పేదల జీవితాల్లో ఇప్పుడే వెలుగులు చూస్తున్నాం. కేబినెట్‌లో 15 మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు అవకాశం కల్పించారు.రాజ్యసభ స్థానాలను చంద్రబాబు రూ.100 కోట్లకు అమ్ముకునేవారు. కానీ ఈ రోజున పిల్లి సుభాష్ చంద్రబోస్, మోపిదేవి వెంకట రమణారావును రాజ్యసభ సభ్యులను చేసిన ఘనత వైఎస్ జగన్‌కే దక్కుతోంది' అని బాపట్ల సభలో మంత్రి జోగి రమేశ్ అన్నారు.

అభివృద్ధి పథంలో అన్ని రంగాలు

'సీఎం జగన్ రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాలను ఆత్మబంధువులా అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. అంబేడ్కర్ కలలను నిజం చేస్తున్నారు. చంద్రబాబు దళితులకు ఏ మేలూ చేయలేదు. అన్ని వర్గాలను మోసం చేసి.. అవమానించారు. మహిళలపైనా దాడులు చేయించారు' అని విశాఖ జిల్లా తగరపువలస సభలో మంత్రి మేరుగు నాగార్జున చెప్పారు.

2లో



పొదుపు మహిళే బ్యాంకర్!

సంఘాలే బ్యాంకులు

ప్రభుత్వ చర్యలతో అంతర్గత రుణ వ్యవస్థ బలోపేతం

కొత్త పుంతలు తొక్కుతున్న గ్రామీణ ఆర్థికాభివృద్ధి

- 3 నెలల్లో ఏకంగా రూ.2,107 కోట్ల అంతర్గత లావాదేవీలు
- రూ.866 కోట్ల కొత్త రుణాలు.. రూ.1,241 కోట్లు వసూలు
- గ్రామాల్లో పొదుపు సంఘాల పేరిట రూ.11,291 కోట్లు..సగటున ప్రతి నెలా అదనంగా రూ.126 కోట్లు పెరుగుదల
- ఇన్నాళ్లూ ఈ డబ్బంతా పావలా లోపు వడ్డీ వచ్చే సేవింగ్ ఖాతాలకే పరిమితం
- సీఎం జగన్ సూచన మేరకు నిబంధనలు మార్చిన బ్యాంకర్లు
- రూపాయిలోపు వడ్డీతో సభ్యులు ఈ డబ్బును అప్పుగా తీసుకునే అవకాశం
- ఆ వడ్డీ డబ్బులు సంఘ నిధిలో చేరి.. సభ్యులందరికీ వాటా
- రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సంఘాల్లో మినీ బ్యాంకు తరహాలో కార్యకలాపాలు
- పొదుపు మహిళలు అప్పుల కోసం ఇక్కట్లు పడకూడదన్నదే ప్రభుత్వ లక్ష్యం

- వివరాలు 3లో



ఫ్యాక్ట్‌చెక్

నిబంధనలు పాటించినా ఏడుపే!?

- పారదర్శక టెండర్ల ద్వారా తక్కువకు కోట్ చేసిన సంస్థ నుంచే ట్రాన్స్‌ఫార్మర్ల కొనుగోలు
- పక్క రాష్ట్రంలో టూ–స్టార్ రేటెడ్.. ఏపీలో ఫైవ్‌స్టార్ రేటెడ్ ట్రాన్స్‌ఫార్మర్లు
- ఫైవ్‌స్టార్ వల్ల విద్యుత్ వినియోగం తక్కువ.. ఆదా ఎక్కువ
- ఒక కంపెనీయే ట్రాన్స్‌ఫార్మర్లు సరఫరా చేయడంలేదు
- వాస్తవాలు దాచిపెట్టి 'సోమిరెడ్డి' ఆరోపణలు

10లో

కృష్ణాడెల్టాను ఎండబెట్టింది మీ చంద్రబాబే



కృష్ణా డెల్టానూ ఎండబెట్టారు!

- వర్షాభావ పరిస్థితుల్లోనూ కృష్ణా డెల్టాకు సమర్థవంతంగా సాగునీరు
- ప్రతికూల వాతావరణం వల్ల కృష్ణా బేసిన్.. కృష్ణా డెల్టాలో ఈసారి తక్కువ వర్షపాతం
- పరిస్థితిని ముందే గుర్తించి కృష్ణా డెల్టాకు నీటి సరఫరాపై అధికారులకు సీఎం జగన్ దిశానిర్దేశం
- పులిచింతల, పట్టిసీమ జలాలను జతచేసి డెల్టాకు నీళ్లు
- అయినా విషం చిమ్మిన రామోజీ

- వివరాలు 14లో

సిటీ ఆఫ్ డెస్టినీ..

విశాఖ

- ప్రభావవంతమైన విద్యా సంస్థలు, పరిశ్రమలకు నిలయం
- ఆంధ్రా వైద్య కళాశాల శతాబ్ది ఉత్సవాల్లో ఉపరాష్ట్రపతి

10లో



ఆంధ్ర మెడికల్ కాలేజీ వద్ద విద్యార్థులతో ముచ్చటిస్తున్న ఉప రాష్ట్రపతి జగదీప్

శ్రీవారి సేవలో హైకోర్టు సీజే



ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ శనివారం శ్రీవారిని, తిరుచానూరు పద్మావతి అమ్మవారిని కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. వారికి అధికారులు ప్రసాదాలు, వేద పండితులు ఆశీర్వచనాలు అందజేశారు.

5లో

విజయవాడలోనూ పాస్‌పోర్ట్ ప్రింటింగ్, డిస్పాచ్

జనవరి నుంచి నూతన ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయం

- ఇప్పటి దాకా విశాఖలోనే పాస్‌పోర్ట్ ప్రింటింగ్ సౌలభ్యం
- స్లాట్ బుకింగ్ గడువును నెల నుంచి 5 రోజులకు తగ్గించాం
- నకిలీ వెబ్‌సైట్లు, ఏజెంట్లను నమ్మొద్దు
- విజయవాడ ప్రాంతీయ పాస్‌పోర్ట్ అధికారి శివహర్ష

5లో

రాష్ట్రంలో తేలికపాటి వర్షాలు

ఉరుములు, మెరుపులకు ఆస్కారం

సాక్షి, విశాఖపట్నం: రాష్ట్రంలో కొన్నాళ్లుగా వాతావరణం పొడిగా ఉంది. కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతల్లో మార్పు వల్ల ఉక్కపోత ఉంటోంది. తాజాగా గాలుల దిశ మారిన కారణంగా తూర్పు, ఆగ్నేయ గాలులు రాష్ట్రంపై ప్రభావం చూపుతున్నాయి. దీంతో ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పడుతున్నాయి. అదే సమయంలో తేలికపాటి జల్లులు లేదా వర్షాలకు ఆస్కారం ఉందని భారత వాతావరణశాఖ శనివారం ఓ నివేదికలో తెలిపింది. రానున్న మూడు రోజుల్లో కోస్తాంధ్ర, రాయలసీమల్లో ఒకట్రెండు చోట్ల జల్లులు కురవవచ్చని పేర్కొంది. అదే సమయంలో ఉరుములు, మెరుపులకు ఆస్కారం ఉందని అంచనా వేసింది.


బాపట్ల అంబేడ్కర్ సెంటర్‌లో నిర్వహించిన సామాజిక సాధికార యాత్ర సభలో మాట్లాడుతున్న మంత్రి జోగి రమేశ్

పేదల జీవితాల్లో వెలుగులు

- ఇది ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కృషి ఫలితమే
- సీఎం వైఎస్ జగన్ సామాజిక ధర్మం పాటిస్తున్నారు
- కేబినెట్‌లో 15 మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు అవకాశమిచ్చారు
- దేశంలో మరే ఇతర సీఎం ఇంత భాగం ఇవ్వలేదు
- రాజ్యసభ స్థానాలను చంద్రబాబు రూ.100 కోట్లకు అమ్ముకునే వారు
- పిల్లి సుభాష్ చంద్రబోస్, మోపిదేవిని రాజ్యసభ సభ్యులను చేసిన ఘనత జగన్‌ది
- ఇది గాలియాత్ర కాదు.. ప్రజా వ్యతిరేకులైన చంద్రబాబు అండ్ కోపై దండయాత్ర
- బాపట్ల సామాజిక సాధికార సభలో మంత్రి జోగి రమేష్

సాక్షి ప్రతినిధి, బాపట్ల: రాష్ట్రంలోని పేదల జీవితాల్లో ఇప్పుడే వెలుగులు చూస్తున్నామని, ఇది ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కృషి ఫలితమేనని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ చెప్పారు. సామాజిక సాధికార బస్సు యాత్రలో భాగంగా శనివారం సాయంత్రం బాపట్ల అంబేడ్కర్ సెంటర్‌లో నిర్వహించిన బహిరంగ సభలో మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. వైఎస్ జగన్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, మహిళలు, అగ్రవర్ణ పేదలకు చేసిన మేలును వివరించారు. ఈ సభలో మంత్రి రమేష్ మాట్లాడుతూ.. నాలుగున్నరేళ్ల పాలనలో సీఎం వైఎస్ జగన్ సామాజిక ధర్మాన్ని పాటిస్తున్నారని, అన్ని వర్గాలకు మేలు చేకూర్చారని చెప్పారు. దేశంలోనే తొలిసారిగా బడుగు, బలహీనవర్గాలు సగర్వంగా సామాజిక సాధికార యాత్ర చేసే అవకాశం కల్పించారని తెలిపారు. కేబినెట్‌లో 15 మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు అవకాశం కల్పించారని, దేశంలో మరే ఇతర రాష్ట్రంలో ఇంత స్థాయిలో భాగాన్ని ఇచ్చిన ముఖ్యమంత్రి లేరని అన్నారు. రాజ్యసభ స్థానాలను చంద్రబాబు రూ.100 కోట్లకు అమ్ముకునే వారని, ఈ రోజున పిల్లి సుభాష్ చంద్రబోస్, మోపిదేవి వెంకటరమణారావును రాజ్యసభ సభ్యులను చేసిన ఘనత వైఎస్ జగన్‌కే దక్కుతోందని వివరించారు. మోషేన్ రాజును శాసన మండలి చైర్మన్‌ను చేశారన్నారు. నెట్‌లో చూసి ఇంగ్లిష్ నేర్చుకోవచ్చంటున్న పవన్ కళ్యాణ్.. అతని పిల్లలకూ అలానే నేర్పుతారా అంటూ నిలదీశారు. ఈ యాత్రను లోకేశ్ గాలియాత్ర అంటున్నారని, ఇది గాలియాత్ర కాదని, ప్రజా వ్యతిరేకులైన చంద్రబాబు అండ్ కోపై దండయాత్ర అని చెప్పారు. సాధికార యాత్రకు జనం లేరని రాధాకృష్ణ, రామోజీ, టీవీ 5 బీఆర్ నాయుడు ప్రచారం చేస్తున్నారని, వారికి దమ్ముంటే వచ్చి ఈ యాత్రలకు ప్రభంజనంలా వస్తున్న ప్రజలను చూడాలని సవాల్ చేశారు. జగన్ కటవుట్ చూస్తేనే జనం ఇలా వస్తే.. జగనే స్వయంగా వస్తే బాపట్ల పట్టుద్దా అని అన్నారు.

ప్రతి కుటుంబానికి లబ్ధి: ఎంపీ మోపిదేవి

వైఎస్ జగన్ పాలనలో ప్రతి పేద కుటుంబం ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా లబ్ధి పొందిందని రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణారావు చెప్పారు. వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చేంతవరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు న్యాయం జరగలేదన్నారు. జగన్ పాలనలోనే అందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు పదవులు లభించాయని చెప్పారు.

జగనన్న పాలనలో మహిళా ఆర్థికాభివృద్ధి

సీఎం వైఎస్ జగన్ రాష్ట్రంలో పేదరికం లేకుండా చేసేందుకు పలు కార్యక్రమాలు చేపట్టారని ఎమ్మెల్సీ పోతుల సునీత చెప్పారు. విద్య, వైద్యం, వ్యవసాయంలో దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. మహిళా సాధికారిత జగనన్న పాలనలోనే సాధ్యమైందని చెప్పారు. భువనేశ్వరి ఏనాడూ మహిళల కోసం బయటకు రాలేదని, ఈ రోజు అవినీతి చేసి జైలుకు వెళ్లిన భర్త కోసం బయటకు వచ్చి డ్రామాలు చేస్తోందని ఎద్దేవా చేశారు.

జగన్ పాలన దేశానికే ఆదర్శం: ఎమ్మెల్యే కోన రఘుపతి

రాష్ట్రంలో వైఎస్ జగన్ అందిస్తున్న పరిపాలన దేశానికే రోల్‌మోడల్‌గా ఉందని, దేశం మొత్తం మనవైపే చూస్తోందని బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి చెపాపరు. మన భవిష్యత్తు, మన పిల్లల భవిష్యత్తు గురించి జగనన్న ఆలోచిస్తున్నారన్నారు. పేదల గురించి ఇంతగా ఆలోచించే వ్యక్తిని ఇంతవరకు చూడలేదన్నారు. మనకు జిల్లాను ఇచ్చినందుకు, మెడికల్ కళాశాల ఇచ్చినందుకు తిరిగి జగన్‌ను ముఖ్యమంత్రిని చేసుకోవాల్సి ఉందన్నారు.

జగనన్నతోనే పేదల అభ్యున్నతి

బాపట్ల ఎంపీ నందిగం సురేష్ మాట్లాడుతూ పేద పిల్లల ఉచిత చదువుల కోసం, మహిళల ఆర్థికాభివృద్ధి కోసం, ప్రభుత్వ వైద్యశాలల్లో మెరుగైన వైద్యం కోసం, రైతు భరోసా కోసం మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం అమలు చేసిన ఘనుడు జగనన్న అని చెప్పారు. ఎస్సీలుగా పుట్టాలని ఎవరైనా కోరుకుంటారా అని చంద్రబాబు అవహేళన చేస్తే.. వైఎస్ జగనన్న ఎస్సీలు మేనమామలని అన్నారని గుర్తు చేశారు. అమరావతి భూములతో చంద్రబాబు అవినీతి చేస్తే, ఆ భూములను పేదలకు పంచిన వ్యక్తి జగనన్న అని కొనియాడారు. చంద్రబాబు రూ.370 కోట్లు కాజేస్తే అది చిన్న అమౌంటేనని పవన్ చెప్పడం సిగ్గుచేటుగా పేర్కొన్నారు. చంద్రబాబు ఎస్సీ, బీసీలను దొంగలని జైల్లో పెడితే జగనన్న ఢిల్లీలో కూర్చొపెట్టారని చెప్పారు. వైఎస్ జగన్‌కు భయం పరిచయం చేస్తానని లోకేశ్ అంటున్నాడని, సోనియా గాంధీకే ఆయన భయపడలేదని, పిల్లకుంక లోకేశ్ ఎంత అని ఎద్దేవా చేశారు.


విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గం తగరపువలసలో జరిగిన సభలో మాట్లాడుతున్న మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

అభివృద్ధి పథంలో అన్ని రంగాలు

- జగన్ సీఎం అయ్యాకే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఆత్మగౌరవంతో బతుకుతున్నారు
- బడుగులకు రాజ్యాధికారాన్ని ఇచ్చి అంబేడ్కర్ కలలు నిజం చేస్తున్నారు
- చంద్రబాబు దళితులకు ఏ మేలూ చేయలేదు
- అన్ని వర్గాలను మోసం చేసి, అవమానించిన వ్యక్తి చంద్రబాబు
- మహిళలపైనా బాబు దాడులు చేయించారు
- సామాజిక సాధికార సభలో మంత్రి మేరుగు నాగార్జున

సాక్షి, విశాఖపట్నం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాలను ఆత్మబంధువులా అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని రాష్ట్ర మంత్రి మేరుగు నాగార్జున చెప్పారు. వైఎస్ జగన్ సీఎం అయిన తర్వాతే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఆత్మగౌరవంతో తలెత్తుకొని బతకగలుగుతున్నారని తెలిపారు. వైఎస్సార్‌సీపీ సామాజిక సాధికార యాత్రలో భాగంగా శనివారం భీమిలి నియోజకవర్గం తగరపువలసలో జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. 14 ఏళ్లు సీఎంగా చేసిన చంద్రబాబు దళితులకు ఏ మేలూ చేయలేదని చెప్పారు. పైగా, అన్ని వర్గాలను మోసం చేశారని, మహిళలపై దాడులు చేయించారని, అవమానకరంగా మాట్లాడారని చెప్పారు. వైఎస్ జగన్ సీఎం అయిన తర్వాత ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల బతుకులు బాగు చేశారని తెలిపారు. బడుగులకు రాజ్యాధికారం రావాలన్న అంబేడ్కర్ కలలను సీఎం వైఎస్ జగన్ సాకారం చేస్తున్నారని చెప్పారు. మనసు, మానవత్వంతో ఆలోచించి గిరిజనుడికి, దళితుడికి, బీసీలకు రాజ్యాధికారం ఇచ్చారన్నారు. పేదవాడికి మంచి వైద్యాన్ని, మంచి విద్యను అందిస్తున్నారని, మంచి గూడు ఉండాలన్న ఆలోచనతో ఒక్కో కుటుంబానికి దాదాపు రూ.10 లక్షలు విలువ చేసే ఇళ్ల స్థలాలు ఉచితంగా ఇచ్చి, ఇళ్లు కూడా నిర్మిస్తున్నారని గుర్తుచేశారు. 2014 ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కలిపి 650కు పైగా వాగ్దానాలు ఇచ్చాయని, అధికారంలోకి వచ్చాక చంద్రబాబు వాటిని అమలు చేయకుండా మోసం చేశారని అన్నారు. వారంతా కలిసి మరోసారి మోసం చేయడానికి వస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. రాష్ట్రంలో అన్ని వర్గాల అభ్యున్నతికి మరోసారి వైఎస్ జగన్‌ను ముఖ్యమంత్రిని చేసుకోవాలని చెప్పారు.

ఇంత మంచి ఎప్పుడూ జరగలేదు: మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రాష్ట్రంలో జరుగుతున్న మంచి గతంలో ఎప్పుడూ జరగలేదని పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరావు అన్నారు. పేదింటి పిల్లలు పెద్ద చదువులు చదవాలని సీఎం వైఎస్ జగన్ ఎంతో ముందు చూపుతో ప్రభుత్వ స్కూళ్లలో ఇంగ్లిష్ మీడియం పెట్టారని, ఇది ఇష్టంలేని దత్త పుత్రుడు పవన్ వ్యతిరేకంగా మాట్లాడటం మన దౌర్భాగ్యమని చెప్పారు. ఇటీవల తాను యూఎస్‌లో ఒక సమావేశానికి వెళితే.. ఓ యువకుడు వచ్చి అతని తండ్రి రిక్షా తొక్కే వాడని, వైఎస్సార్ ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకంతో ఉన్నత చదువులు చదివానని, ఇప్పుడు సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నానని ఆనందంతో చెప్పాడన్నారు. ప్రస్తుత సీఎం జగన్ ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని మరింత మందికి అందించడమే కాకుండా, విదేశీ విద్య పథకాన్ని ప్రవేశపెట్టడం చాలా సంతోషకరమని కొనియాడారని తెలిపారు. వైఎస్సార్‌సీపీకి ఓటు వేయనప్పటికీ, జగనన్న సంక్షేమ పథకాల రూపంలో రెండున్నర లక్షల రూపాయలు బ్యాంక్ ఖాతాలో వేశాడని ఓ మహిళ ఇటీవల తనతో చెప్పారన్నారు. ఇలా.. వైఎస్ జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ద్వారా కుల, మత, పార్టీ రహితంగా ఎంతో మంది పేదలు లబ్ధిపొందారన్నారు. సీఎం జగన్ బీసీలకు మంత్రులుగా, ఎమ్మెల్యేలుగా, ఎమ్మెల్సీలుగా, నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు.

మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. సీఎం జగన్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం యావత్ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. విశాఖ పరిపాలన రాజధాని అయితే మొదటిగా అభివృద్ధి జరిగేది భీమిలి నియోజకవర్గమని, రానున్న ఎన్నికల్లో ఇక్కడ అత్యధిక మెజారిటీ ఇచ్చి సీఎం వైఎస్ జగన్‌కు కానుకగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, ఎమ్మెల్సీలు వంశీకృష్ణ శ్రీనివాస్, వరుదు కల్యాణి, మాజీ మంత్రి బాలరాజు, మేయర్ గొలగాని హరివెంకట కుమారి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జె.సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

'దొరికిన దొంగ' చంద్రబాబు: మంత్రి సీదిరి అప్పలరాజు

పేదలకు మేలు జరగడం ఇష్టం లేని ఈనాడు రామోజీరావు, ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ పచ్చ పత్రికల్లో తప్పుడు కథనాలు అచ్చేయడం కాదని, ఈరోజు భీమిలిలో జరిగిన సామాజిక న్యాయాన్ని చూడాలని మంత్రి సీదిరి అప్పలరాజు చెప్పారు. వారు రాస్తున్నట్లు తుస్సుమనే యాత్ర కావాలంటే నారా భువనేశ్వరి యాత్ర చూడాలన్నారు. చంద్రబాబు సీఎంగా ఉండగా మత్స్యకారులమంతా వెళితే.. తాట తీస్తా.. తోలు తీస్తా అంటూ అవమానించారన్నారు. బీసీలు జడ్జీలుగా పనికిరారని అవమానించారు. ఇలా అన్ని వర్గాలను అవమానించిన చంద్రబాబు ఇప్పుడు జైల్లో ఉన్నాడని, ఆయనో 'దొరికిన దొంగ' అని అన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి బీసీ సోదరుడు చంద్రబాబు చేసిన అవమానాలను గుర్తుంచుకుని వచ్చే ఎన్నికల్లో సీఎంగా మరోసారి జగనన్నను ఆశీర్వదించాలన్నారు.

టీడీపీ చరిత్రకు ముగింపు

- 1982లో ఎన్టీఆర్ స్థాపించిన పార్టీ.. 2024లో చంద్రబాబుతో ముగింపు: ఎంపీ విజయసాయిరెడ్డి


సంగుపాలెంకోడూరులో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో ఎంపీ విజయసాయిరెడ్డి

సాక్షి ప్రతినిధి, బాపట్ల: 1982లో ఎన్టీఆర్ స్థాపించిన టీడీపీ చరిత్ర 2024లో చంద్రబాబుతో ముగుస్తుందని, ఆ పార్టీతో పాటు చంద్రబాబు చరిత్ర కూడా ముగుస్తుందని వైఎస్సార్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్, రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి తెలిపారు. బాపట్ల జిల్లా సంగుపాలెంకోడూరులో శనివారం సామాజిక సాధికార యాత్ర ప్రారంభం అనంతరం మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు 14 ఏళ్ల పాలనలో అతని కుటుంబానికి, ఆయన సామాజికవర్గానికి తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని, ఆయన అరెస్ట్ అయి 50 రోజులు గడుస్తున్నా ప్రజలు ఏ మాత్రం సానుభూతి చూపించకపోవడమే దీనికి నిదర్శనమన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన ఈ 53 నెలల కాలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చేసిన అభివృద్ధి.. దేశంలో మరే ఇతర ప్రభుత్వాలు చేయలేదన్నారు. ప్రజలకు ఎలా మేలు చేయాలన్న ఆలోచన లోకేశ్‌కు లేదన్నారు.

విప్లవంలా సామాజిక సాధికారత

30 లక్షల ఇళ్ల స్థలాలిచ్చి, 22 లక్షల ఇళ్లు నిర్మించడంతో పాటు, ఇంటింటికీ పెన్షన్, రేషన్ సరఫరా, రూ.2.38 లక్షల కోట్ల డీబీటీ ద్వారా ప్రజల ఖాతాల్లోకి నేరుగా జమ చేసిన పార్టీ వైఎస్సార్‌సీపీ అని, పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం పనిచేస్తున్న నేత సీఎం జగన్‌ను చూసి వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలని కోరారు. నామినేటెడ్ పదవుల్లో 50% ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఇచ్చారని, అందులోనూ మహిళా సాధికారత కోసం కృషి చేస్తున్న పార్టీ కావడంతో ఎక్కువ శాతం నామినేటెడ్ పదవులు మహిళలకే ఇచ్చారని గుర్తు చేశారు. మంత్రి వర్గం కూర్పులో 68%, ఉప ముఖ్యమంత్రి పదవుల్లో 80 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ఇచ్చారని, ఇవన్నీ చూసి విపక్షాలు తట్టుకోలేకపోతున్నాయన్నారు. రాష్ట్రంలో సామాజిక సాధికారత ఓ విప్లవంలా సాగుతోందన్నారు. బీజేపీ ఏపీ అధ్యక్షురాలు పురందేశ్వరి నిలకడలేని రాజకీయ నాయకురాలని, ఆమె గతంలో కాంగ్రెస్‌లో పనిచేశారని, ఇప్పుడు బీజేపీలో పనిచేస్తున్నారని.. ఆమెకు నైతిక విలువలు, సిద్ధాంతాలు లేవని ఎద్దేవా చేశారు. తనపైనా, వైఎస్సార్‌సీపీ లోక్‌సభ ఫ్లోర్ లీడర్ మిథున్‌రెడ్డి పైనా.. అర్థం లేని ఆరోపణలు చేయడం కాదని, దమ్ముంటే ఆధారాలతో ముందుకు రావాలని, కోర్టులనూ ఆశ్రయించవచ్చన్నారు. సంగుపాలెంకోడూరులోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి సామాజిక సాధికార యాత్రను ప్రారంభించారు. రైస్ మిల్లర్లు, పాస్టర్లు, లాయర్లు, రైతు సంఘాల నేతలు విజయసాయిరెడ్డిని కలిసి సంఘీభావం ప్రకటించారు. మంత్రి జోగి రమేష్, ఎంపీ మోపిదేవి, ఎమ్మెల్యే కోన రఘుపతి, మండలి చీఫ్ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్సీ పోతుల సునీత పాల్గొన్నారు.

బడుగుల ఆత్మగౌరవం సీఎం జగన్

- బాబు హయాంలో బడుగుల పట్ల వివక్ష చూపారు
- బడుగులకు చంద్రబాబు చేసింది శూన్యం
- పైగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను అవమానించారు
- సీఎం జగన్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, మహిళలకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నారు
- డిప్యూటీ సీఎం అంజాద్ బాషా


వైఎస్సార్ జిల్లా ప్రొద్దుటూరులో విలేకరులతో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం అంజద్ బాషా

సాక్షి ప్రతినిధి, కడప: బడుగుల పట్ల నాడు చంద్రబాబు వివక్ష చూపగా, నేడు సీఎం జగన్ అదే బడుగుల ఆత్మగౌరవాన్ని పెంచారని డిప్యూటీ సీఎం ఎస్‌బీ అంజాద్ బాషా చెప్పారు. బీసీలు తమ పేటెంట్ అని చెప్పుకునే చంద్రబాబు వారికి చేసింది శూన్యమని అన్నారు. వైఎస్సార్‌సీపీ చేపట్టిన సామాజిక సాధికార యాత్రలో భాగంగా శనివారం వైఎస్సార్ జిల్లా ప్రొద్దుటూరులో జరిగిన బహిరంగ సభలో అంజాద్ బాషా ప్రసంగించారు. చంద్రబాబు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలను ఎన్నికల్లో వాడుకొని, ఆ తర్వాత అవమానించిన వ్యక్తి అని ఆయన చెప్పారు. ఎస్సీలలో పుట్టాలని ఎవరనుకుంటారంటూ హేళన చేశారని, బీసీలను తోక కత్తిరిస్తానని హెచ్చరించిన ఘనత కూడా బాబుదేనన్నారు. సీఎం జగన్ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు, మహిళలకు అన్ని రంగాల్లో, అన్ని పద వుల్లో అత్యధిక ప్రాధాన్యమిస్తున్నారని, దేశంలోనే సామాజిక విప్లవాన్ని తీసుకువచ్చిన ఏకైక సీఎం అని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలంతా ఆత్మగౌరవంతో బతకాలంటే జగన్‌ను మళ్లీ సీఎంని చేసుకోవాలన్నారు.

బీసీల బలం, ధైర్యం వైఎస్ జగనే : మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్

వెనుకబడిన వర్గాల బలం, ధైర్యం సీఎం వైఎస్ జగనే అని మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ చెప్పారు. దేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల పేటెంట్ హక్కు వైఎస్ జగనే అని తెలిపారు. నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనార్టీ అంటూ ఎంతో మందిని ఆయన రాజకీయంగా ఉన్నత స్థితికి తెచ్చారన్నారు. 2019కి ముందు ఎంతమంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు పదవులు ఉన్నాయి?, ఇప్పుడు ఎంతమందికి ఉన్నాయో బేరీజు వేసుకోవాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు అండగా ఉన్నంతవరకు వైఎస్ జగన్‌ను ఎవరూ అడ్డుకోలేరని తెలిపారు.

జగనన్న సామాజిక న్యాయానికి రోల్ మోడల్ : ఎంపీ మస్తాన్‌రావు

దేశంలో సామాజిక న్యాయానికి రోల్ మోడల్ సీఎం వైఎస్ జగన్ అని రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు అన్నారు. 8 మంది రాజ్యసభ సభ్యుల్లో నలుగురు బీసీలు ఉండటమనేది సీఎం జగన్‌తోనే సాధ్యమైందన్నారు. బీసీ గణన కోసం రాజ్యసభలో ప్రైవేటు బిల్లు వేయాలని తమకు సూచించి, అందుకోసం రాష్ట్రంలో ఒక కమిటీ వేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. బీసీల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ, రూ.లక్ష కోట్ల ప్రత్యేక బడ్జెట్ కోసం పార్లమెంటులో పోరాడాలని సూచించారన్నారు. సీఎం వైఎస్ జగన్ అండతోనే మహిళలకు మూడో వంతు రిజర్వేషన్ కోసం పార్లమెంటులో పోరాడామని చెప్పారు.

కుట్రలు చేసే వారికి గుణపాఠం చెప్పాలి : ఎంపీ గురుమూర్తి

పేదలకు మేలు జరగకుండా కుట్రలు, కుతంత్రాలు చేసే వారికి గుణపాఠం చెప్పాలని తిరుపతి ఎంపీ గురుమూర్తి పిలుపునిచ్చారు. పేదలైన దళిత, బీసీ, మైనార్టీ వర్గాలకు సీఎం వైఎస్ జగన్ సంపన్నులుగా చేస్తున్నారని చెప్పారు. పేదరిక నిర్మూలనను సీఎం వైఎస్ జగన్ ఒక యజ్ఞంలా చేస్తున్నారని మాజీ ఎంపీ బుట్టా రేణుక అన్నారు. సామాజిక సాధికారతకు నిజమైన అర్థం చెప్పారన్నారు. చిన్న పిల్లలు తినే తిండి మొదలుకొని వారి చదువు, వేసుకునే దుస్తులు, పుస్తకాలు, ట్యాబ్‌ల వంటివన్నీ ముఖ్యమంత్రే వ్యక్తిగతంగా పరిశీలించడం గతంలో ఎన్నడూ లేదన్నారు. వైఎస్సార్‌సీపీలో ఉన్న స్వేచ్ఛ, గౌరవం మరే పార్టీలో ఉండదని తెలిపారు. భారతదేశ చరిత్రలో ఇంటి వద్దకే పాలన అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌దేనని కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్ అన్నారు. లంచాలు లేకుండా సంక్షేమం అందిస్తున్నారని చెప్పారు. 'నేను విన్నాను, నేను ఉన్నాను' అంటే ఏమిటో ఇప్పుడు మనం చూస్తున్నామని చెప్పారు. ముస్లిం మైనార్టీలకు 4 ఎమ్మెల్సీలు, 4 ఎమ్మెల్యే సీట్లు ఇచ్చిన చరిత్ర కూడా వైఎస్ జగనన్నదేనన్నారు. సీఎం వైఎస్ జగన్ రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమం భారత దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఎప్పుడూ చూడలేదని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి చెప్పారు. మంచి చేసిన వైఎస్ జగన్‌కి అందరూ అండగా నిలవాలని కోరారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు మునుపెన్నడూ ఈ స్థాయిలో పదవులు దక్కలేదని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, మేయర్ సురేష్‌బాబు అన్నారు. జిల్లాలో 372 మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు పదవులు ఇచ్చిన ఘనత వైఎస్ జగన్‌దేనని చెప్పారు. ఈ సమావేశంలో సాధికార యాత్ర రాయలసీమ ఇన్‌చార్జి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, అన్నమయ్య జిల్లా పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సామాజిక విప్లవ సారథి జగన్‌కు జేజేలు

- మూడో రోజూ ప్రభంజనంలా వైఎస్సార్‌సీపీ సామాజిక సాధికార బస్సు యాత్ర
- భీమిలి, బాపట్ల, ప్రొద్దుటూరు నియోజకవర్గాల్లో యాత్రకు విశేష స్పందన
- రేపు పాడేరు, దెందులూరు, ఉదయగిరి నియోజకవర్గాల్లో బస్సు యాత్ర

సాక్షి, అమరావతి/సాక్షి, విశాఖపట్నం/ సాక్షి, బాపట్ల/సాక్షి, కడప: సామాజిక విప్లవ సారథి వైఎస్ జగన్ పరిపాలనకు ప్రజలు అడుగడుగునా జేజేలు పలుకుతున్నారు. వైఎస్సార్‌సీపీ చేపట్టిన సామాజిక సాధికార యాత్రను హర్షాతిరేకాలతో స్వాగతిస్తున్నారు. 'జగనన్నే మా భవిష్యత్తు.. జగనే రావాలి.. జగనే కావాలి' అంటూ అన్ని వర్గాలూ ఒక్క గళమై నినదిస్తున్నారు. వైఎస్సార్‌సీపీ సామాజిక సాధికార బస్సు యాత్రకు మూడో రోజు శనివారం ప్రజలు నీరాజనం పలికారు. గత 53 నెలలుగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రవర్ణ పేదలకు చేస్తున్న మంచిని వివరించడానికి సీఎం జగన్ నాయకత్వంలో వైఎస్సార్‌సీపీ చేపట్టిన సామాజిక సాధికార యాత్ర శనివారం విశాఖ జిల్లా భీమిలి, బాపట్ల జిల్లా బాపట్ల, వైఎస్సార్ జిల్లా ప్రొద్దుటూరులో జరిగింది. ఈ బస్సు యాత్ర సోమవారం అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు, ఏలూరు జిల్లా దెందులూరు, పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గాల్లో జరగనుంది.

బాపట్లలో అపూర్వ స్పందన

బాపట్ల నియోజకవర్గంలో బస్సు యాత్రకు అపూర్వ స్పందన లభించింది. యాత్రకు ప్రజలు పూల తివాచీలతో ఘనస్వాగతం పలికారు. బస్సు యాత్ర నియోజకవర్గంలోని పిట్టలవానిపాలెం, సంగుపాలెం కోడూరు గ్రామాల మీదుగా మధ్యాహ్నం 1.10 గంటలకు చందోలులోని శ్రీ బండ్లమ్మ అమ్మవారి ఆలయం వద్దకు చేరింది. అక్కడ అమ్మవారికి నేతలు పూజలు చేశారు. పెద్ద మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చందోలులోని నీలి బంగారయ్య ఉన్నత పాఠశాలలో పూర్తి చేసిన నాడు–నేడు పనులను పరిశీలించారు. విద్య, వైద్యం తదితర విభాగాల్లో జరిగిన అభివృద్ధిని ఎంపీ విజయసాయిరెడ్డి ప్రజలకు వివరించారు. యాత్ర రెడ్డిపాలెం, కర్లపాలెం మీదుగా సాయంత్రం 5.30 గంటలకు బాపట్ల చేరుకుంది. నియోజకవర్గంలోని యువకులు అధిక సంఖ్యలో ద్విచక్రవాహనాలతో భారీ ర్యాలీ చేశారు. అంబేడ్కర్ సెంటర్‌లో సభ జరిగింది. వైఎస్ జగన్ సీఎం అయిన తర్వాత బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు చేస్తున్న మేలును మంత్రులు వివరించిన సమయంలో ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.

జనసంద్రంగా మారిన పసిడిపురి

పసిడిపురి ప్రొద్దుటూరులో సామాజిక సాధికార యాత్ర జనజాతరలా సాగింది. వైఎస్సార్ జిల్లా ప్రొద్దుటూరులోని వైవీఆర్ కళ్యాణ మండపం నుంచి ప్రారంభమైన బస్సు యాత్ర బైపాస్ రోడ్డు మీదుగా రామేశ్వరం వైపు సాగింది. ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి నియోజకవర్గ నేతలతో కలిసి బస్సు ముందు నడుస్తుండగా మహిళలు వైఎస్సార్‌సీపీ జెండాలతో స్వాగతం పలికారు. యువత భారీ బైక్ ర్యాలీ చేశారు. రామేశ్వరంలోకి బస్సు చేరుకోగానే బాణాసంచా కాల్చారు. వన్‌టౌన్ పోలీసు స్టేషన్ సమీపంలో ముస్లిం మైనార్టీలు పెద్ద సంఖ్యలో స్వాగతం పలికారు. రాజీవ్ సర్కిల్ వద్ద ప్రజలు గజమాలతో స్వాగతం పలికారు. శివాలయం సెంటర్‌లో అసంఖ్యాక జనం మధ్య బహిరంగ సభ జరిగింది. దసరా ఉత్సవాలకు పసిడిపురి పెట్టింది పేరు. భారీ స్థాయిలో ప్రజానీకం వీటిని వీక్షిస్తుంటారు. శనివారం సామాజిక సాధికార యాత్ర కూడా ఇదే ఉత్సవాలను తలపించింది. శివాలయం సెంటర్ నుంచి కనుచూపు మేర రోడ్డుకు ఇరువైపులా ప్రజానీకం నిల్చొని నేతల ప్రసంగాలను ఆసక్తిగా విన్నారు.

భీమిలిలో 2వేల బైక్‌లతో భారీ ర్యాలీ

భీమిలిలో స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్రను ఎండాడలోని పార్టీ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, మంత్రులు బొత్స సత్యనారాయణ, మేరుగు నాగార్జున, సీదిరి అప్పలరాజు, కారుమూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. అక్కడ నుంచి చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'నాడు–నేడు' పనులను నాయకులు పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించారు. ఆనందపురం మండలం బోయిపాలెం కూడలి నుంచి 2 వేలకు పైగా బైక్‌లు, వందకు పైగా కార్లతో ర్యాలీగా యాత్ర ప్రారంభమై హైవే మీదుగా తగరపువలస చిట్టివలస ఫుట్‌బాల్ గ్రౌండ్ వద్ద బహిరంగ సభాస్థలి వద్దకు చేరింది. అక్కడ కూడలిలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించి బహిరంగ సభ వద్ద వైఎస్సార్ విగ్రహాలకు నివాళర్పించి మంత్రులు ప్రసంగించారు.

క్లుప్తంగా...

శిక్షల శాతం పెరగాలి

డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ సుదర్శన్‌రెడ్డి



కర్నూలు: శిక్షల శాతం పెరిగేలా పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, పోలీసు అధికారులు సమన్వయంతో శ్రమించాలని ఏపీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ జిల్లా సుదర్శన్‌రెడ్డి పిలుపునిచ్చారు. కర్నూలులోని గ్రైడ్ ఫంక్షన్ హాల్‌లో కర్నూలు, నంద్యాల, కడప, అన్నమయ్య, అనంతపురం, సత్యసాయి జిల్లాల పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో శనివారం ఎస్పీ కృష్ణకాంత్ సమీక్ష సమావేశం నిర్వహించారు. సుదర్శన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కోర్టు ట్రయల్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మెలకువలపై దిశానిర్దేశం చేశారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్లు ఎప్పుడైనా సహకరిస్తారని, పోలీసు అధికారులు వారి సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఎస్పీ కృష్ణకాంత్ మాట్లాడుతూ శిక్షల శాతం పెరిగినప్పుడే నేరాలు తగ్గుముఖం పడతాయనీ, బాధితుల నుంచి స్టేట్‌మెంట్ రికార్డు చేసేటప్పుడు పోలీసులు జాగ్రత్తలు పాటించాలన్నారు. అడ్మిన్ అడిషనల్ ఎస్పీ సర్కార్, కర్నూలు, కడప, అనంతపురం జిల్లాల డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ అజకల్, కదిరున్నిసా, రామా నాయక్ పాల్గొన్నారు.

సామాజిక న్యాయాన్ని పాటించిన ఏకైక సీఎం జగన్

ఎంపీ నందిగం సురేష్



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎంపీ సురేష్ తదితరులు

సాక్షి, అమరావతి: దేశంలో సామాజిక న్యాయాన్ని, ధర్మాన్ని పాటించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్‌సీపీ ఎంపీ నందిగం సురేష్ అన్నారు. వచ్చే నెల రెండో తేదీన విజయవాడలో బుడగ జంగాల కృతజ్ఞత సభకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను శనివారం తాడేపల్లిలో ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ సామాజిక న్యాయం అన్న పదానికి సీఎం జగన్ ఈ నాలుగున్నరేళ్ల పాలన ద్వారా సిసలైన నిర్వచనం చెప్పారని ప్రశంసించారు. అసెంబ్లీలో బేడ(బుడగ) జంగం కులాన్ని ఎస్సీ జాబితాలో చేర్చాలని తీర్మానించి కేంద్రానికి పంపినందుకు గాను సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలిపేందుకు విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో సభ నిర్వహిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బేడ(బుడగ) జంగం హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు ఎలమర్తి మధు తెలిపారు. శాసన మండలిలో ప్రభుత్వ విప్ లేళ్ల అప్పిరెడ్డి, ఎమ్మెల్యే నంబూరి శంకర్రావు పాల్గొన్నారు.

చంద్రబాబు ఏ తప్పూ చేయలేదు: నారా లోకేశ్



సాక్షి, రాజమహేంద్రవరం: చంద్రబాబును జైల్లో పెట్టి 50 రోజులైందని, ఏ తప్పూ చేయకున్నా వ్యవస్థలను మేనేజ్ చేసి ప్రజల మధ్యకు రాకుండా చేస్తున్నారని టీడీపీ ప్రధాన కార్యదర్శి లోకేశ్ అన్నారు. స్కిల్ కుంభకోణంలో అరెస్టయి రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్‌లో ఉన్న చంద్రబాబుతో లోకేశ్, భువనేశ్వరి శనివారం ములాఖత్ అయ్యారు. అనంతరం జైలు బయట లోకేశ్ మీడియాతో మాట్లాడారు. స్కిల్ కేసుకు సంబంధం లేని తన తల్లిని జైలుకు పంపుతామని ఓ మహిళా మంత్రి వ్యాఖ్యానించినట్టు చెప్పారు. 50 రోజులు జైల్లో పెట్టి ఒక్క ఆధారమైనా ప్రభుత్వం చూపలేదని, తమ అకౌంట్లు కూడా ప్రజల మధ్య పెట్టామని, దమ్ముంటే ఆధారాలు బయటపెట్టాలన్నారు. చంద్రబాబు జైల్లో 6 కిలోల బరువు తగ్గిన మాట వాస్తవమన్నారు. ఆయనకు గుండె సంబంధిత సమస్య ఉందన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజల్లోకి వెళ్లకుండా బస్సు యాత్ర అంటూ గాలి తిరుగుడు తిరుగుతున్నారని లోకేశ్ అన్నారు.

అంబటిపై దాడి ఘటనలో కేసులు నమోదు

ఖమ్మం మయూరిసెంటర్/ఖమ్మం క్రైం: ఖమ్మంలో శుక్రవారం ఏపీ మంత్రి అంబటి రాంబాబు కాన్వాయ్‌ను అడ్డుకుని కర్రలతో బీభత్సం సృష్టించిన టీడీపీ నాయకులు కేతినేని హరీశ్, కాంపాటి విజయ్‌కుమార్, రామాంజనేయ, జయ, నర్వనేని శంకర్, నాగండ్ల లక్ష్మణ్‌రావు, మందడపు కోటిపై ఖమ్మం వన్‌టౌన్ పోలీసులు కేసులు నమోదు చేశారు. ఘటనపై మంత్రి గన్‌మేన్ జంగం కిరణ్ ఫిర్యాదు మేరకు శనివారం నిందితులపై కేసులు నమోదు చేసినట్లు సీఐ స్వామి తెలిపారు. కాగా, ఏపీ మంత్రి అంబటిని దుర్భాషలాడుతూ దాడికి యత్నించడం గర్హనీయమని మున్నూరుకాపు సంక్షేమ సంఘం ఖండించింది.

పొదుపు మహిళే బ్యాంకర్!

సంఘాలే బ్యాంకులు

సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వ ప్రోత్సాహంతో రాష్ట్రంలో పొదుపు సంఘాల బలోపేతం

లక్షన్నరకు పైగా పొదుపు సంఘాల్లో మినీ బ్యాంకు తరహా కార్యకలాపాలు

మూడు నెలల్లో రూ.2,107 కోట్ల అంతర్గత లావాదేవీలు

పేదింటి మహిళలు పది మంది చొప్పున కలిసి స్వయం సహాయక పొదుపు సంఘాలుగా ఏర్పడటం మనందరికీ తెలుసు. ఈ సంఘాలు బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుని.. వ్యాపార, కుటుంబ అవసరాలకు వినియోగించుకోవడమూ తెలిసిందే. అయితే ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా మన రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఈ సంఘాలు ఇంకో అడుగు ముందుకు వేశాయి. ప్రతి నెలా పోగేసుకున్న సొమ్ముతో స్వయంగా రుణాలిచ్చే దశకు ఎదిగాయి. తద్వారా అంతర్గత ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేసుకుంటున్నాయి. ఈ పరిణామం రాష్ట్రంలో గ్రామీణ ఆర్థిక కార్యకలాపాల వేగాన్ని సూచిస్తోంది. ఇంత వేగంగా గ్రామీణ ఆర్థికాభివృద్ధి ఒక్క మన రాష్ట్రంలోనే కనిపిస్తోంది.



సాక్షి, అమరావతి: అన్నమయ్య జిల్లా మదనపల్లి మండలం బసినకొండ గ్రామంలో 18–19 ఏళ్ల క్రితం తొమ్మిది మంది మహిళలతో రాజరాజేశ్వరి స్వయం సహాయక పొదుపు సంఘం ఏర్పాటైంది. మొదట్లో ఒక్కొక్కరు నెలకు రూ.50 చొప్పున పొదుపు చేయడం ప్రారంభించారు. ఇప్పుడు ప్రతి నెలా రూ.500 చొప్పున దాచుకుంటున్నారు. ఇలా జమ చేసుకున్న సొమ్ము రూ.ఆరున్నర లక్షలకు చేరుకుంది. ఈ డబ్బులను అవసరమైన వారికి నామమాత్రపు వడ్డీకి అప్పుగా ఇవ్వాలని ఈ సంఘం సభ్యులందరూ నిర్ణయించుకున్నారు. దీంతో ఈ సంఘంలో సభ్యులైన నలుగురు మహిళలు ఆరు నెలల క్రితం రూపాయి లోపు వడ్డీతో రూ.ఆరు లక్షలు రుణంగా తీసుకున్నారు. అప్పటి వరకు ఈ సొమ్ము పావలా వడ్డీ కూడా రాని బ్యాంకు సేవింగ్ ఖాతాకే పరిమితమై ఉండింది. ఈ సంఘం నిర్ణయం వల్ల ఇప్పుడు రూపాయి లోపు వడ్డీ వస్తోంది. వడ్డీ రూపంలో వచ్చే మొత్తం తిరిగి సంఘ నిధికే జమ అవుతుంది. సంఘం ఉమ్మడి నిధిలో జమ అయ్యే ఈ సొమ్ములో సభ్యులందరికీ వాటా ఉండటం వల్ల అప్పు తీసుకున్న సభ్యులకు మరింత ఉపశమనం కలుగుతోంది. ఈ విధానం వల్ల అందరం సంతోషంగా ఉన్నామని ఈ సంఘం లీడర్ సీహెచ్ లక్ష్మీకాంతం తెలిపారు. పి.అరుణ అనే సంఘ సభ్యురాలికి ప్రభుత్వం ఇంటి పట్టాతో పాటు ఇంటి నిర్మాణానికి సైతం ఆర్థిక సహాయం మంజూరు చేయగా, అనుకున్న విధంగా ఇల్లు అందంగా కట్టుకునేందుకు అదనంగా రూ.1.65 లక్షలు సంఘమే ఆమెకు అప్పుగా ఇచ్చిందని చెప్పారు. ఇంకొక సభ్యురాలికి ఇంటి నిర్మాణం కోసం రూ.1.65 లక్షలు, మరొకరికి కొత్త వ్యాపార దుకాణం ఏర్పాటుకు రూ.రెండు లక్షలు, ఇంకొకరికి కుటుంబ అవసరాల కోసం రూ.70 వేల రుణం అందజేశామని ఆమె వివరించారు. సంఘ సభ్యులలో ఎవ్వరికీ డబ్బులు అవసరం లేని పక్షంలో తమ చుట్టుపక్కల ఉండే తెలిసిన వారికి తక్కువ వడ్డీకి అప్పులు ఇవ్వాలని నిర్ణయించామని తెలిపారు. ఇదే గ్రామంలోని కల్యాణ స్వయం సహాయక సంఘం సైతం ఇదే రీతిలో ఆర్థిక లావాదేవీలు సాగిస్తోంది. ఈ సంఘం వద్ద రూ.ఏడు లక్షల పొదుపు నిధి ఉండగా.. ఐదు నెలల క్రితం ఇద్దరికి, ఈ నెలలో మరో ఇద్దరు తమ సంఘ సభ్యులకే మొత్తం రూ.నాలుగు లక్షలు రుణంగా ఇచ్చామని సంఘం లీడర్ పద్మావతి తెలిపారు. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో పొదుపు సంఘాలు మినీ బ్యాంకుల తరహాలో లావాదేవీలు సాగిస్తుండటం విశేషం.

అంతర్గత రుణ వ్యవస్థ బలోపేతం

రాష్ట్రంలో నాలుగున్నరేళ్లుగా వైఎస్ జగన్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలతో పేదింటి మహిళల్లో ఆర్థిక భద్రత తొణికిసలాడుతోంది. లక్షల సంఖ్యలో ఉన్న పొదుపు సంఘాలు ప్రస్తుతం ఒక్కొక్కరికి రూ.రెండు మూడు లక్షల చొప్పున అప్పులు ఇచ్చే స్థాయికి ఎదిగాయి. ఒకపక్క ఈ సంఘాల మహిళలు బ్యాంకుల నుంచి తీసుకునే రుణాలను సద్వినియోగం చేసుకుంటూనే, మరోపక్క వేరుగా పెద్ద మొత్తంలో అంతర్గత రుణ వ్యవస్థను పెంపొందించుకున్నాయి. ప్రభుత్వం కల్పించే ప్రోత్సాహంతో ఏడాదిన్నరగా అంతర్గతంగా మినీ బ్యాంకుల తరహా రుణ లావాదేవీలు సాగిస్తుండటం ఆహ్వానించదగిన పరిణామమని ఆర్థిక రంగ నిపుణులు ప్రశంసిస్తున్నారు. రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల్లో 8,45,374 స్వయం సహాయక పొదుపు సంఘాలు ఉండగా.. కేవలం ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో 4.39 లక్షల సంఘాలు తమ సంఘ పొదుపు నిధి నుంచి రూ.866 కోట్లు అంతర్గతంగా రుణాలు ఇచ్చాయి. ఆగస్టులో 1,55,778 పొదుపు సంఘాలు రూ.297 కోట్లు, సెప్టెంబర్‌లో 1,21,672 సంఘాలు రూ.204 కోట్లు, అక్టోబర్‌లో 1,62,259 సంఘాలు రూ.365 కోట్లు రుణంగా ఇచ్చాయి.

3 నెలల్లో రూ.1,241 కోట్లు వసూలు

మరోవైపు.. స్వయం సహాయక పొదుపు సంఘాలు అంతర్గత రుణాల రూపంలో ఇచ్చే రుణాలను నెల వారీ కిస్తీ రూపంలో లేదా ఒకే విడత చెల్లింపునకు వీలుగా అవకాశం కల్పిస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లోని పొదుపు సంఘాలు గతంలో అంతర్గత రుణాల రూపంలో ఇచ్చిన రుణాలకు సంబంధించి గత మూడు నెలల్లో ఏకంగా రూ.1,241 కోట్లు (అసలు, వడ్డీ కలిపి) జమ కావడం గమనార్హం. గతంలో సంఘం నుంచి అంతర్గత రుణాలు పొందిన మహిళలు ఆగస్టులో రూ.493 కోట్లు, సెప్టెంబర్‌లో రూ.386 కోట్లు, అక్టోబర్‌లో రూ.362 కోట్లు చెల్లించారు. మొత్తంగా గత మూడు నెలల్లో బ్యాంకులకు ఏ మాత్రం సంబంధం లేకుండా పేద మహిళలు ఏర్పాటు చేసుకున్న ఆయా పొదుపు సంఘాలలో ఏకంగా రూ.2,107 కోట్ల మేర అంతర్గత రుణ లావాదేవీలు కొనసాగడం ఈ వ్యవస్థలో కొత్తగా చోటు చేసుకున్న పరిణామం. ఇది మరిన్ని సంస్కరణలకు నాంది అని అధికారులు పేర్కొంటున్నారు.

రూ.11,291 కోట్లకు పైగా పొదుపు నిధి

గ్రామీణ ప్రాంతాల్లో మొత్తం 8.45 లక్షల స్వయం సహాయక మహిళా పొదుపు సంఘాల పేరిట పొదుపు నిధి రూపంలో ఏకంగా రూ. 11,291 కోట్ల మేర డబ్బులు ఉన్నాయి. ఇప్పటి దాకా పొదుపు సంఘాలు బ్యాంకుల నుంచి తీసుకునే రుణ మొత్తంలో నాలుగో వంతుకు పైబడి ఆయా సంఘాల పొదుపు డబ్బులు కేవలం ఆయా సంఘాల సేవింగ్ ఖాతాలలో నిరుపయోగంగా ఉండేవని అధికారులు చెబుతున్నారు. పొదుపు సంఘాలలో సభ్యులుగా ఉండే మహిళలు సగటున ఒక్కొక్కరు ప్రతి నెలా రూ.200 చొప్పున దాచుకుంటుంటారు. గ్రామీణ ప్రాంతంలో ఈ మొత్తం ప్రతి నెలా రూ. 110 కోట్ల నుంచి రూ.130 కోట్ల మధ్య ఉంటోంది. అక్టోబర్‌లో రూ.126 కోట్లు ఇలా పొదుపు చేశారు. ఇలా దాచుకున్న డబ్బులు కేవలం పావలా వడ్డీ చొప్పున కూడా రాని బ్యాంకు సేవింగ్ ఖాతాల్లో ఉండిపోవాల్సిన పరిస్థితి నుంచి రాష్ట్ర ప్రభుత్వం తప్పించింది. ఇలా ఉండిపోయిన రూ. 11,291 కోట్ల మొత్తాన్ని రూపాయి దాకా వడ్డీ వచ్చేలా అంతర్గత రుణాలు రూపంలో వినియోగించుకునేలా ప్రభుత్వం మహిళలను ప్రోత్సహిస్తోంది. ఆర్థిక కార్యకలాపాల్లో కీలక అంశమైన దీనిపై పొదుపు సంఘాల మహిళలకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. తద్వారా మహిళలు ప్రతి నెలా పొదుపు రూపంలో దాచుకునే డబ్బులతో అంతర్గత రుణాలు ఇచ్చే వెసులుబాటు ఇవ్వడం వల్ల మొత్తం సంఘాల పొదుపు నిధి భారీగా పెరుగుతుంది. ఇది భవిష్యత్‌లో ఆయా సంఘాల్లోని మహిళలు రుణాల కోసం బ్యాంకుల వద్దకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఆదుకుంటుంది. ఒక్కమాటలో చెప్పాలంటే సంఘాల్లోని సభ్యులు అవసరమైన మేర రుణాలు తీసుకునే స్థాయికి పొదుపు సంఘాల వ్యవస్థను బలోపేతం చేయడం ప్రభుత్వ ఉద్దేశం.

పొదుపు నిధిలో 80-90 శాతం వినియోగం



పొదుపు సంఘాల మహిళలు నెలనెలా దాచుకున్న డబ్బులు పెద్ద మొత్తంలో బ్యాంకుల్లో ఉంచుకొని కూడా అవసరాలకు అదే బ్యాంకుల నుంచి అప్పుగా తీసుకోవడం ద్వారా ఆర్థికంగా నష్టపోతున్నారు. ఇది గుర్తించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. మహిళా సంఘాల పొదుపు డబ్బులపై ఎలాంటి ఆంక్షలు లేకుండా వాళ్ల అవసరాలకు ఉపయోగించుకునేలా వీలు కల్పించాలని ఎస్ఎల్‌బీసీ సమావేశాల్లో బ్యాంకర్లకు సూచించారు. ఉదాహరణకు ఒక పొదుపు సంఘం పేరిట రూ.రెండు లక్షల దాకా పొదుపు నిధి ఉండీ కూడా.. ఆ సంఘ సభ్యులు రూ.పది లక్షలు అవసరం ఉంటే రూ.పది లక్షలు అప్పుగా తీసుకునే బదులు, తమ పొదుపు డబ్బుల్లో రూ.లక్షన్నర వినియోగించుకొని, మిగిలిన రూ.8.50 లక్షలు అప్పుగా తీసుకోవచ్చు. తద్వారా ఆ మహిళలందరికీ ప్రయోజనం ఉంటుంది. ఇందుకు అనుగుణంగా పొదుపు సంఘాల మహిళలు తాము పొదుపు రూపంలో దాచుకున్న డబ్బులతో మొదట అంతర్గతంగా రుణాలు తీసుకుంటే, మిగిలిన మొత్తం బ్యాంకుల నుంచి అప్పు తీసుకునేలా సెర్ప్ ద్వారా మహిళలను ప్రోత్సహించే కార్యక్రమాలు చేపడుతున్నాం. పొదుపు సంఘాల పేరిట ఉండే మొత్తం పొదుపు నిధి రూ.11,291 కోట్లలో 80–90 శాతం నిధులను సంఘాల అంతర్గత రుణ వ్యవస్థలో వినియోగంలోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఇందుకోసం సెర్ప్ ప్రధాన కార్యాలయంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశాం. ఈ కార్యక్రమంపై నిరంతరం జిల్లాలతో సమీక్షిస్తున్నాం.

– ఏఎండీ ఇంతియాజ్, సెర్ప్ సీఈవో

‘ఈవీ’ విప్లవానికి ఏపీ తోడ్పాటు భేష్

- ఆంధ్రప్రదేశ్‌ను అన్ని రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకోవాలి
- సీఈఎస్ఎల్ సీఈవో విశాల్ కపూర్



విశాల్ కపూర్

సాక్షి, అమరావతి: పర్యావరణ పరిరక్షణలో భాగంగా విద్యుత్ వాహనాల విప్లవాన్ని సాధించే జాతీయ లక్ష్యానికి ఆంధ్రప్రదేశ్ అందిస్తున్న తోడ్పాటు బాగుందని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ కన్వర్జెన్స్ ఎనర్జీ సర్వీసెస్ లిమిటెడ్ (సీఈఎస్ఎల్) సీఈవో విశాల్ కపూర్ ప్రశంసలు కురిపించారు. విద్యుత్ వాహనాల(ఈవీ)పై ఎనర్జీ ఎఫిషియెన్సీ సర్వీసెస్ లిమిటెడ్(ఈఈఎస్ఎల్), సీఈఎస్ఎల్ సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లతో ఆయన వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఆ వివరాలను ఈఈఎస్ఎల్ దక్షిణాది రాష్ట్రాల సలహాదారు ఎ.చంద్రశేఖరరెడ్డి శనివారం ‘సాక్షి’కి వెల్లడించారు. ఈ ఏడాది ద్విచక్ర, త్రిచక్ర విద్యుత్ వాహనాల అమ్మకాల్లో 80 శాతం వృద్ధి కనిపిస్తోందని, 2030 నాటికి మొత్తం వాహనాల్లో 30 శాతం ఈవీలే ఉండాలనేది కేంద్రం లక్ష్యమని విశాల్ కపూర్ అన్నారు. తద్వారా రానున్న ఏడేళ్లలో 846 మిలియన్ టన్నుల కర్బన ఉద్గారాలను, 474 మిలియన్ టన్నుల చమురు దిగుమతులను తగ్గించవచ్చని వివరించారు. ఇందులో భాగంగా ఈఈఎస్ఎల్ నేతృత్వంలో దేశవ్యాప్తంగా ఈ–బస్సుల కార్యక్రమాన్ని ప్రధాని మోదీ ప్రారంభించారని చెప్పారు. సాధారణ బస్సులతో పోల్చితే ఈ–బస్సులు తక్కువ ఖర్చుతో మెరుగైన సేవలందిస్తాయన్నారు. విద్యుత్ వాహనాల విప్లవానికి ఏపీ నాంది పలికిందని విశాల్ కపూర్ ప్రశంసించారు. విద్యుత్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు రహదారి పన్ను, రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయింపు వంటి ప్రయోజనాలు కల్పిస్తూ ఉద్యోగులకు లక్ష ఈవీలను వాయిదా పద్ధతిలో ఇచ్చేందుకు ప్రభుత్వం ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఏపీలో ప్రస్తుతం 65 వేల విద్యుత్ వాహనాలుండగా, 2030 నాటికి మొత్తం పెట్రోల్, డీజిల్, గ్యాస్ వాహనాల్లో సగం ఈవీలే ఉండాలని లక్ష్యంగా పెట్టుకున్న ఏపీని ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఇంధన శాఖ అధికారులు మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వం వివిధ ప్రాంతాల్లో 400 ఈవీ చార్జింగ్ స్టేషన్‌లను ఏర్పాటు చేస్తోందని చెప్పారు. ప్రస్తుతం 266 స్టేషన్లు పనిచేస్తున్నాయని, మరో 115 ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయన్నారు.

209 మందికి ప్రభుత్వ ఉద్యోగ నియామకపత్రాల అందజేత



ఉద్యోగ నియామకపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే మల్లాది విష్ణు, డీఆర్ఎం నరేంద్ర ఏ పాటిల్

రైల్వేస్టేషన్(విజయవాడపశ్చిమ): కొత్తగా ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన యువత అంకితభావంతో పనిచేయాలని విజయవాడ డీఆర్ఎం నరేంద్ర ఏ పాటిల్ సూచించారు. విజయవాడలోని రైల్వే ఆడిటోరియంలో శనివారం 10వ రోజ్‌గార్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షుడు, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విజయవాడ పరిసర ప్రాంతాలకు చెందిన 209 మంది పలు ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు పొందారని డీఆర్ఎం చెప్పారు. అనంతరం ఉద్యోగాలు పొందినవారికి మల్లాది విష్ణు, నరేంద్ర ఏ పాటిల్ నియామకపత్రాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జోనల్ మేనేజర్ రవీంద్రబాబు, పోస్టల్‌శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సయ్యద్ అన్సారీ, రైల్వే సీనియర్ డీపీవో బాలమురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు ‘రోస్టర్’లో సమూల మార్పులు

- కొత్త జడ్జిల రాకతో మార్పులు చేసిన సీజే
- బెయిల్ పిటిషన్ల విచారణ జస్టిస్ మల్లికార్జునరావుకు
- ప్రజా ప్రతినిధుల కేసులు కూడా ఆయనకే
- చంద్రబాబు మధ్యంతర బెయిల్‌పై సోమవారం జస్టిస్ మల్లికార్జునరావు విచారణ

సాక్షి, అమరావతి: రాష్ట్ర హైకోర్టులో న్యాయమూర్తులు విచారించే సబ్జెక్టుల్లో (రోస్టర్‌లో) సమూల మార్పులు జరిగాయి. హైకోర్టుకు కొత్తగా నలుగురు న్యాయమూర్తులు వచ్చిన నేపథ్యంలో ప్రధాన న్యాయమూర్తి (సీజే) జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ఈ మార్పులు చేశారు. కొత్త న్యాయమూర్తులు జస్టిస్ మండవ కిరణ్మయి, జస్టిస్ జగడం సుమతి, జస్టిస్ న్యాపతి విజయ్‌లకు సీనియర్ న్యాయమూర్తుల పక్కన ధర్మాసనాల్లో స్థానం కల్పించారు. జస్టిస్ నూనెపల్లి హరినాథ్‌కు సింగిల్ జడ్జిగా బాధ్యతలు అప్పగించారు. కీలకమైన బెయిల్ పిటిషన్లను ఎవరూ ఊహించని విధంగా న్యాయమూర్తి జస్టిస్ తల్లాప్రగడ మల్లికార్జునరావుకు అప్పగించారు. వీటితోపాటు 2019 నుంచి దాఖలైన క్రిమినల్ రివిజన్ పిటిషన్లు, ప్రజా ప్రతినిధులకు సంబంధించిన వ్యాజ్యాలను కూడా జస్టిస్ మల్లికార్జునరావు విచారించాల్సి ఉంటుంది. స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణంలో బెయిల్, మధ్యంతర బెయిల్ కోరుతూ మాజీ సీఎం నారా చంద్రబాబు దాఖలు చేసిన వ్యాజ్యాలు సోమవారం జస్టిస్ మల్లికార్జునరావు ముందు లిస్ట్ అయ్యాయి. అలాగే కీలకమైన క్వాష్ పిటిషన్ల విచారణ బాధ్యతలను జస్టిస్ బీఎస్ భానుమతికి అప్పగించారు. సీఆర్‌పీసీ సెక్షన్ 482 కింద దాఖలు చేసే క్వాష్ పిటిషన్లతో పాటు అధికరణ 226 కింద దాఖలు చేసే క్వాష్ పిటిషన్లను సైతం ఆమే విచారిస్తారు. ఎఫ్ఐఆర్‌లను కొట్టేయాలంటూ 2022 తరువాత దాఖలైన వ్యాజ్యాలను జస్టిస్ భానుమతే విచారిస్తారు. మరో కీలకమైన సాధారణ పరిపాలన శాఖ (జీఏడీ)కు సంబంధించిన కేసులను జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లుకు కేటాయించారు. అమరావతి భూ కుంభకోణం, ఏపీ ఫైబర్‌నెట్ కుంభకోణాలతో పాటు గత ప్రభుత్వం తీసుకున్న విధానపరమైన నిర్ణయాలు, చేపట్టిన ప్రాజెక్టులు తదితరాలపై సమీక్ష జరిపేందుకు మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 1411, మంత్రివర్గ ఉప సంఘం ఇచ్చిన నివేదిక ఆధారంగా ఆ అక్రమాలపై దర్యాప్తు చేసేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేస్తూ జారీ చేసిన జీవో 344ను సవాలు చేస్తూ టీడీపీ నేతలు వర్ల రామయ్య, ఆలపాటి రాజేంద్రప్రసాద్ దాఖలు చేసిన వ్యాజ్యాలపై జస్టిస్ నిమ్మగడ్డ విచారణ జరుపుతారు. రోస్టర్ అమల్లోకి వచ్చే సోమవారం నాడే టీడీపీ నేతల వ్యాజ్యాలు జస్టిస్ నిమ్మగడ్డ ముందుకు విచారణకు రానున్నాయి.

పురపాలక శాఖ, ఏపీసీఆర్‌డీఏ, ఏఎంఆర్‌డీఏ కేసులను జస్టిస్ సత్తి సుబ్బారెడ్డి విచారిస్తారు. రెవెన్యూ, భూ సేకరణ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖల కేసులను జస్టిస్ చీమలపాటి రవికి అప్పగించారు. మొన్నటివరకు బెయిల్ పిటిషన్లను విచారించిన జస్టిస్ కంచిరెడ్డి సురేష్‌రెడ్డికి ఎఫ్ఐఆర్‌లు, చార్జిషీట్‌లను కొట్టేయాలని కోరుతూ 2017 వరకు దాఖలు చేసిన క్రిమినల్ పిటిషన్ల విచారణ బాధ్యతలు అప్పగించారు. 2018 నుంచి దాఖలైన క్రిమినల్ అప్పీళ్లను కూడా జస్టిస్ సురేష్‌రెడ్డి విచారిస్తారు. మొన్నటి వరకు క్వాష్ పిటిషన్లపై విచారణ జరిపిన జస్టిస్ కొనకంటి శ్రీనివాసరెడ్డికి 2017 వరకు దాఖలైన క్రిమినల్ అప్పీళ్లు, కంపెనీ కేసులు, ఒరిజినల్ సివిల్ సూట్‌ల కేసులను అప్పగించారు. జస్టిస్ ప్రతాప వెంకట జ్యోతిర్మయికి చార్జిషీట్లు, ఎఫ్ఐఆర్‌లను కొట్టేయాలంటూ 2020, 2021 సంవత్సరాల్లో దాఖలైన వ్యాజ్యాలను కేటాయించారు.

ఒకట్రెండు రోజుల్లో రోస్టర్‌లో స్వల్ప మార్పులు

హైకోర్టు జడ్జిలు జస్టిస్ చీకటి మానవేంద్రనాథ్ రాయ్, జస్టిస్ దుప్పల వెంకటరమణ బదిలీపై వేరే హైకోర్టులకు వెళుతున్నందున ఈ రోస్టర్‌లో కూడా ఒకటి రెండు రోజుల్లో స్వల్ప మార్పులు జరిగే అవకాశం ఉంది. వారు వెళ్లిన తరువాత తాజా రోస్టర్‌లో కేటాయించిన సబ్జెక్టులను ఇతర న్యాయమూర్తులకు కేటాయిస్తారు. అలాగే కర్ణాటక హైకోర్టు నుంచి బదిలీపై వస్తున్న జస్టిస్ జి.నరేంద్ర ఇక్కడ ప్రమాణం చేసిన తరువాత ఆయనకు కొన్ని సబ్జెక్టులను కేటాయించాల్సి ఉంటుంది. దీంతో తాజా రోస్టర్‌లో కొద్దిపాటి మార్పులు చేయనున్నారు.

కాపుల మీద దాడులపై పవన్ నోరు విప్పాలి

మంత్రి అంబటిపై దాడిని ఖండిస్తూ విజయవాడ, రాజమహేంద్రవరంలో నిరసనలు

భవానీపురం(విజయవాడపశ్చిమ)/రాజమహేంద్రవరం సిటీ: కాపు సామాజికవర్గంపై దాడులు జరుగుతుంటే పవన్‌కళ్యాణ్ ఎందుకు నోరు మెదపడం లేదని వైఎస్సార్‌సీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు ప్రశ్నించారు. కాపులపై పవన్‌కు ప్రేమ ఉంటే మంత్రి అంబటిపై దాడిని ఖండించాలని డిమాండ్ చేశారు. మంత్రి అంబటిపై దాడిని ఖండిస్తూ వైఎస్సార్‌సీపీ కాపు సామాజికవర్గం ఆధ్వర్యంలో శనివారం విజయవాడలో పెద్ద ఎత్తున నిరసన నిర్వహించారు. వెలంపల్లి మాట్లాడుతూ బలహీనంగా ఉన్న టీడీపీని బతికించాలనుకోవడం పవన్ అవివేకమన్నారు. సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషగిరి మాట్లాడుతూ అంబటిపై దాడిని ఖండించారు. నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి నేతలు పాల్గొన్నారు.

రాజమహేంద్రవరంలో కాపు జేఏసీ ర్యాలీ

మంత్రి అంబటిపై దాడి దుర్మార్గమని తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం కాపు జేఏసీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాపు జేఏసీ నేతల ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ చేపట్టారు. కాపు జేఏసీ నేతలు నందెపు శ్రీనివాస్, యాళ్ల సురేష్, మానే దొరబాబు, అడపా అనిల్, రాయవరపు గోపాలకృష్ణ, ఆకుల ప్రకాష్, వలవల దుర్గాప్రసాద్, నామన వాసు, బురిడీ త్రిమూర్తులు, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.



విజయవాడలో నిరసన



రాజమహేంద్రవరంలో ర్యాలీ



ధనము శాశ్వతము కాదు.
కిరీటము తరతరములు ఉండునా?
– క్రైస్తవ ధర్మం

గ్రహం అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, శరదృతువు, ఆశ్వయుజ మాసం, **తిథి:** బ.పాడ్యమి రా.12.32 వరకు, తదుపరి విదియ, **నక్షత్రం:** అశ్వని ఉ.6.55 వరకు, తదుపరి భరణి, **వర్జ్యం:** సా.4.12 నుండి 5.46 వరకు, **దుర్ముహూర్తం:** సా.3.54 నుండి 4.40 వరకు, **అమృతఘడియలు:** రా.1.30 నుండి 3.02 వరకు.

సూర్యోదయం : 6.01
సూర్యాస్తమయం : 5.27
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

పవన్ కల్యాణ్ (జనసేన అధ్యక్షుడు)

రాయని డైరీ

మాధవ్ శింగరాజు

స్ట్రెస్ కాస్త ఎక్కువగా ఉన్నట్లనిపించినప్పుడు.. ఏ ఆదర్శాల కోసమైతే నేను జనసేన పార్టీని స్థాపించానో ఆ ఆదర్శాలను పునరుద్ధరించు కుంటూ ఒక్కణ్ణీ పార్టీ ఆఫీసులో అలా కాసేపో, ఇంకాసేపో, మరికాసేపో కూర్చుండిపోవటం నాకు అలవాటు.

ఆవేళ కూడా అలాగే ఒంటరిగా కూర్చొని ఉన్నాను. నేను, నా ఆదర్శాలు మాత్రమే ఆ సమయంలో పార్టీ ఆఫీసులో ఉన్నాం.

ఆ ఏకాంతపు నిశ్శబ్దంలో... ఎవరో లోపలికి వస్తున్న చప్పుడైంది. ఒకరు కాదు, ఒకరికన్నా ఎక్కువమంది వస్తున్న చప్పుడది. ఎవరు వారు? ప్రజలా? ప్రజలే అయితే నన్ను కలవకుండా వారిని ఎవరు అడ్డుకోగలరు?

నా కోసం, నన్ను వెతుక్కుంటూ జూబ్లీహిల్స్‌లోని జనసేన పార్టీ ఆఫీసుకు వచ్చిన ఆ ప్రజలు ఎవరై ఉంటారు? ఆంధ్రా ప్రజలా? తెలంగాణ ప్రజలా? తెలంగాణలో ఉంటున్న ఆంధ్రా ప్రజలా? ఆంధ్రా తెలంగాణల మధ్య నిరంతరం తిరుగుతూ ఉండే ప్రజలా?

వాళ్లెవరూ కాదు. అచ్చెన్నాయుడు! అచ్చెన్నాయుడి వెంట యనమల రామ



కృష్ణుడు, పయ్యావుల కేశవ్, పితాని సత్యనారాయణ, తంగిరాల సౌమ్య ఉన్నారు.

తొమ్మిదేళ్ల క్రితం పార్టీ పెట్టిన కొత్తలో చంద్రబాబు గారి కాంబినేషన్‌తో తప్ప ఏ పార్టీ నాయకుల్నీ గుర్తుపట్టలేక పోయేవాడిని. పక్కన చంద్రబాబు గారు ఉంటే వాళ్లు టీడీపీ అని, పక్కన చంద్రబాబు గారు లేకుంటే వాళ్లు వైఎస్సార్‌సీపీ అని, పక్కన చంద్రబాబు గారు ఉండీ లేనట్లుంటే వాళ్లు బీజేపీ వాళ్లని నాకొక కొండగుర్తు.

"నమస్తే పవన్ గారూ..." అన్నారు అచ్చెన్నాయుడు.

"నమస్తే... రండి రండి.." అన్నాను.

అంతా వచ్చి కూర్చున్నారు.

మొన్న దసరాకే చరిత్రాత్మకమైన రాజమండ్రి జాయింట్ యాక్షన్ కమిటీ మీటింగులో అందరం కలుసుకున్నాం.

"లోకేశ్‌బాబు, మీరూ కలిసి మళ్లీ ఇంకోసారి రాజమండ్రిలోనే జాయింట్‌గా యాక్షన్ కమిటీ మీటింగ్ పెట్టి టీడీపీ పవర్ ఏంటో జగన్‌కు చూపించాలని రాజమండ్రి జైలు నుంచి నాయుడుగారు ఆకాంక్షిస్తున్నారు పవన్‌గారూ..." అన్నారు అచ్చెన్నాయుడు.

ఆ మాట బాగోలేదనిపించింది నాకు! టీడీపీకే గానీ జనసేనకు లేదా పవర్... జగన్‌కి చూపించడానికి?!

"సరే అచ్చెన్న గారూ! నవంబర్ 1న వరుణ్ పెళ్లికి ఇటలీలో ఉంటాను. నవంబర్ 5న హైదరాబాద్‌లో వరుణ్ పెళ్లి రిసెప్షన్‌లో ఉంటాను. నవంబర్ సెకండ్ వీక్‌లో మీటింగ్ పెట్టుకుందాం. ఆలోపు పెద్దాయన బయటికొస్తే జాయింట్ యాక్షన్ మీటింగ్‌కి ఆయన కూడా జాయిన్ అవుతారు..." అన్నాను.

"మీ నోటి చలవ..." అన్నారు అచ్చెన్నాయుడు.

వచ్చిన వాళ్లు వెళ్లిపోయారు.

నాలో స్ట్రెస్ మరింత ఎక్కువైంది. మూడు రోజులుగా ఉన్న ఆ స్ట్రెస్‌కి మూలం ఏమిటా అని ఆలోచించాను. కిషన్‌రెడ్డి! ఎస్... కిషన్‌రెడ్డే నా స్ట్రెస్‌కి కారణం.

మూడు రోజులక్రితం కిషన్‌రెడ్డి నన్ను స్పెషల్ ఫ్లయిట్‌లో అమిత్ షా దగ్గరికి తీసుకెళ్లి మాట్లాడించారు. "మీ సపోర్ట్ కావాలి పవన్ కల్యాణ్ జీ.." అని అమిత్ షా చేత అనిపించారు.

"తప్పకుండా అమిత్‌జీ..." అని, నేను చెప్పదలచుకున్నదీ చెప్పబోయాను.

"కిషన్‌రెడ్డికి చెప్పండి..." అన్నారు అమిత్!

అప్పుడు మొదలైనట్లుంది నాలో స్ట్రెస్. రాజకీయాలు ఎందుకని ఒక పోరాట యోధుడిని ప్రశాంతంగా ఉండనివ్వవు?

తెలంగాణలో ఈసారి మనం కనీసం 30 మందినైనా నిలబెట్టకపోతే పార్టీని నిలబెట్టుకోవడం కష్టం అని కేడర్ అంటోంది.

కిషన్‌రెడ్డా, క్యాడరా?

ఎవరిది తక్కువ స్ట్రెస్? వీళ్లిద్దరిదీ కాకుండా చంద్రబాబు స్ట్రెస్ గానీ, లోకేశ్ స్ట్రెస్ గానీ పని చేస్తోందా నా లోపల్లోపల!!

సాధికారతే ప్రజాస్వామ్యం!

జనతంత్రం



వర్ధెల్లి మురళి

కులం పునాదుల మీద మనం ఒక జాతిని నిర్మించలేమని డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ ఘంటాపథంగా ప్రకటించారు. భారతీయులందరినీ ఏకతాటి మీదకు తీసుకొని రావాలంటే అందుకు తొలి షరతు కుల నిర్మూలనేనని ఆయన స్పష్టం చేశారు. ఒక మానవ సమూహం నాగరిక పౌరసమాజంగా మన్నన పొందాలంటే, దాని పాలనా విధానంలో ప్రజాస్వామ్యం శోభిల్లాలంటే... ఆ సమూహంలోని ప్రజలంతా ఆత్మగౌరవంతో తల ఎత్తుకొని జీవించే పరిస్థితి ఉండాలి. ఆత్మగౌరవానికి అతిపెద్ద శత్రువు కులమేనని పెరియార్ రామస్వామి నాయకర్ నిగ్గు తేల్చారు. కుల నిర్మూలన కోసం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.

కుల నిర్మూలన ఎలా సాధ్యపడుతుంది? అనాగరికమైన ఈ కుల వ్యవస్థను కూలదోయడానికి ఉపకరించే ఆయుధాలేమిటి? దుర్భర బర్బర సంప్రదాయాల నుంచి సంఘాన్ని విముక్తం చేయడమెట్లా? ఆ యా చారిత్రక కాలమాన పరిస్థితులను బట్టి సంఘ సంస్కర్తలు రకరకాలుగా మార్గదర్శనం చేశారు. సహపంక్తి భోజనాలు చేయాలన్నారు. కులాంతర వివాహాలను ప్రోత్సహించాలన్నారు. పేదకులాల ప్రజలందరూ బాగా చదువుకోవాలని ఉపదేశించారు. వీటన్నిటి సారాంశం ఒక్కటే. పుట్టుక కారణంగా నిమ్నకులం వారుగా ముద్రవేయించుకునే ప్రజలందరూ ధనిక కులాల వారితో ఇంచుమించు సరిసమానమైన సాంఘిక, ఆర్థిక, రాజకీయ హోదాలను అందుకోవాలి. అప్పుడే వారిలో ఆత్మన్యూనత అదృశ్యమై ఆత్మగౌరవం మొగ్గ తొడుగుతుంది.

భారత రాజ్యాంగం ఇదే అభిప్రాయాన్ని తన లిఖితపూర్వక ఆదేశాల్లో ప్రతిఫలింపజేసింది. ప్రజాస్వామ్య వ్యవస్థల్లో ప్రజలందరూ సమాన వాటాదారులు కనుక హెచ్చుతగ్గులు లేని సమాజానికి బాటలు వేయడం రాజకీయ పక్షాల కనీస బాధ్యత. ఆ బాధ్యతను నెరవేర్చడంలో ఇప్పటివరకూ మన ఏలికలు విఫలమవుతూ వస్తున్నారనేందుకు నిమ్నవర్గాల దుఃస్థితే సజీవ సాక్ష్యం. ఆర్థిక, రాజకీయ రంగాల్లో కొన్ని మొక్కుబడి ప్రయోజనాలను కల్పించినప్పటికీ, సామాజిక హోదాను కట్టబెట్టడంలో మన ప్రభుత్వాలు చేసింది పెద్ద గుండుసున్నా మాత్రమే! ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో వున్న వైఎస్ జగన్ ప్రభుత్వం తన 53 నెలల పాలనాకాలంలో ఈ ఒరవడిని మార్చింది. ఆర్థిక, రాజకీయ రంగాల్లో మొక్కుబడి తతంగాలకు స్వస్తి చెప్పి విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది. ఇంతవరకు ఎవరూ పట్టించుకోని సాంఘిక రంగంలో సైతం ఉద్యమ చైతన్యాన్ని రగిలించే ప్రయత్నాలు చేసింది. ఈ ప్రయత్నాలన్నీ సత్ఫలితాలు ఇవ్వడం ప్రారంభమైంది కనుకనే, ప్రజలు గుర్తించడం మొదలుపెట్టారు కనుకనే పార్టీ అధినేత వైఎస్ జగన్ సామాజిక సాధికార యాత్రలకు పిలుపునిచ్చారు. ఈ రథయాత్రలు మరింత జనచేతనను జ్వలింపజేస్తాయని ఆయన ఆశిస్తున్నారు.

రాజకీయ, ఆర్థిక విషయాలకు సంబంధించినంత వరకూ గత కాలపు ప్రభుత్వాల తూతూ మంత్రపు తతంగాల స్థానంలో విప్లవకర విధానాలను ఆయన ప్రవేశపెట్టారు. ఒక్క మాటలో చెప్పాలంటే పేద వర్గాల ప్రజలను సంక్షేమ పథం నుంచి సాధికారత గమ్యం వైపు ఆయన మళ్లించారు. ప్రజలకు ఆ గమ్యాన్ని గుర్తు చేయడం కోసం ఇప్పుడు జరుగుతున్న యాత్రలకు 'సామాజిక సాధికార యాత్ర'లుగా ఆయన నామకరణం చేశారు. పేదవర్గాల ప్రజలందరూ ఈ గమ్యానికి చేరుకోవడమే నిజమైన ప్రజాస్వామ్యానికి అర్థం, సార్థకత.

సమస్త వృత్తి వ్యాపారాలకు ప్రాతినిధ్యం వహించే సకల జనులందరూ నిజమైన స్వేచ్ఛతో, సాధికార స్వరంతో నిర్భయంగా తమ అభిప్రాయాలు వెల్లడించగలిగే దశకు చేరుకున్నప్పుడే ప్రజాస్వామ్యం నూరుశాతం ఫలించినట్టు లెక్క. రాజకీయ వేషాలు వేసుకున్న దొంగలకు, దోపిడీదార్లకు, పిండారీలకు అదుపులేని లైసెన్స్‌లు ఇవ్వడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం. నడిరోడ్ల మీద సభల పేరుతో తొక్కిసలాటలు సృష్టించి జనాన్ని చంపే స్వేచ్ఛ కోసం, నేరం చేసినట్టు ఆధారాలున్నవాడు కూడా అరెస్ట్ కాకుండా ఉండే స్వేచ్ఛ కోసం, సోషల్ మీడియా వేదికగా వ్యక్తిత్వ హననాలకు పాల్పడే స్వేచ్ఛ కోసం ఇప్పుడు జరుగుతున్న ఆరాటాలు, పోరాటాలు ప్రజాస్వామ్యంగా పరిగణించడం సాధ్యం కాదు.

పిల్లలకు తల్లిదండ్రులు ఇచ్చే నిజమైన ఆస్తి చదువేనని ప్రకటిస్తూ పేద తల్లిదండ్రుల పక్షాన ఆ ఆస్తిని సమకూర్చే బాధ్యతను వైఎస్ జగన్ ప్రభుత్వం తలకెత్తుకున్నది. ఆ చదువు నాణ్యమైనదిగా, ఆధునిక సాంకేతికత జోడించినదిగా, అత్యున్నతస్థాయి పాఠశాలల ప్రమాణాలను అందుకునేదిగా ఉండేట్టు



ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇంత బృహత్తరమైన కార్యాచరణలో తల్లిదండ్రుల మీద వీసమెత్తు భారం పడకుండా, పైగా వారికి ప్రోత్సాహకం కూడా లభించేలా ఏర్పాట్లు

రాజకీయ, ఆర్థిక విషయాలకు సంబంధించినంత వరకూ గత కాలపు ప్రభుత్వాల తూతూ మంత్రపు తతంగాల స్థానంలో విప్లవకర విధానాలను జగన్ ప్రవేశ పెట్టారు. ఒక్క మాటలో చెప్పాలంటే పేద వర్గాల ప్రజలను సంక్షేమ పథం నుంచి సాధికారత గమ్యం వైపు ఆయన మళ్లించారు. ప్రజలకు ఆ గమ్యాన్ని గుర్తు చేయడం కోసం ఇప్పుడు జరుగుతున్న యాత్రలకు 'సామాజిక సాధికార యాత్ర'లుగా ఆయన నామకరణం చేశారు. పేదవర్గాల ప్రజలందరూ ఈ గమ్యానికి చేరుకోవడమే నిజమైన ప్రజాస్వామ్యానికి అర్థం, సార్థకత.

సమస్త వృత్తి వ్యాపారాలకు ప్రాతినిధ్యం వహించే సకల జనులందరూ నిజమైన స్వేచ్ఛతో, సాధికార స్వరంతో నిర్భయంగా తమ అభిప్రాయాలు వెల్లడించ గలిగే దశకు చేరుకున్నప్పుడే ప్రజాస్వామ్యం నూరు శాతం ఫలించినట్టు లెక్క. రాజకీయ వేషాలు వేసుకున్న దొంగలకు, దోపిడీదార్లకు, పిండారీలకు అదుపులేని లైసెన్స్‌లు ఇవ్వడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం. నడిరోడ్ల మీద సభల పేరుతో తొక్కిసలాటలు సృష్టించి జనాన్ని చంపే స్వేచ్ఛ కోసం, నేరం చేసినట్టు ఆధారాలున్నవాడు కూడా అరెస్ట్ కాకుండా ఉండే స్వేచ్ఛ కోసం, సోషల్ మీడియా వేదికగా వ్యక్తిత్వ హననాలకు పాల్పడే స్వేచ్ఛ కోసం ఇప్పుడు జరుగుతున్న ఆరాటాలు, పోరాటాలు ప్రజాస్వామ్యంగా పరిగణించడం సాధ్యం కాదు.

చేసింది. ప్రతి బాలికా, బాలుడూ కచ్చితంగా బడికి వెళ్లేలా, ఏ ఒక్కరూ మధ్యలో బడి మానివేసే పరిస్థితి రాకుండా అందరూ ఉన్నత విద్యను అభ్యసించే విధంగా ఒక విప్లవోద్యమం మొదలైంది. ఈ 'ఆస్తి'పరులు తమ చదువును మదుపుచేసి మరో పదేళ్ల తర్వాత నుంచి వరుసగా ప్రతి ఏటా సంపద సృష్టిలో కీలక బాధ్యత వహించబోతున్నారు. తాము పుట్టి పెరిగిన వర్గాన్ని విముక్తం చేయబోతున్నారు.

వైద్యం, వ్యవసాయం, చిన్న–సూక్ష్మ పరిశ్రమలు, చిరు వ్యాపారాలు తదితర రంగాలను కూడా పేదల అనుకూల విధానాలు ఆవహిస్తున్నాయి. ఇప్పుడు చేయూత కోసం ఎదురు చూసే స్థితిలో ఉన్న ప్రజలు రానున్న కాలంలో పదిమందిని చేయిపట్టి నడిపించగల స్థితికి చేరుకుంటారు. జగన్ ప్రభుత్వ విధానాల ఫలితంగా మరో ఐదు, పదేళ్లలో ఆర్థిక వ్యవస్థ అద్భుతాలను చూడబోతున్నది. బలహీన వర్గాలకు రాజకీయ పదవుల కల్పనలో కూడా పాత పద్ధతులకు జగన్ సర్కార్ స్వస్తి చెప్పింది. మంత్రి మండలి శాఖల కేటాయింపుల్లో, శాసనమండలి, రాజ్యసభ సభ్యుల ఎంపికలో, కార్పొరేషన్లు, మేయర్లలో, మునిసిపల్, జడ్పీ చైర్మన్లలో, కార్పొరేషన్ చైర్మన్లలో ఇలా అన్నిరకాల రాజకీయ పదవుల్లో బలహీన వర్గాలకు సింహభాగం కేటాయింపులు చేసిన జగన్ ప్రభుత్వం కొత్త చరిత్రను లిఖించింది. సామాజిక సాధికార యాత్రలో వైసీపీ నాయకులు ఈ గణాంకాలను ఉటంకిస్తూ చేస్తున్న సవాళ్లకు బదులు చెప్పలేక విపక్షం డిఫెన్స్‌లో పడిపోయింది.

ఆర్థిక – రాజకీయ రంగాల్లో చోటు చేసుకుంటున్న మార్పులు ఒక ఎత్తయితే, సామాజిక మార్పులు మరో ఎత్తు. పేదవర్గాలు తల ఎత్తుకొని జీవించడానికి దోహదపడే మార్పులు కొన్ని ఆర్భాటం లేకుండా చోటు చేసుకుంటున్నాయి. ఒక నిశ్శబ్ద విప్లవం కమ్ముకొస్తున్న దృశ్యం ఇప్పుడు జాతీయ దృష్టిని ఆకర్షిస్తున్నది. ఇందులో మూడు అంశాలను మనం స్పష్టంగా చూడవచ్చు. 1. కొత్తగా వెలుస్తున్న వాడల్లో కులజాడలు కన్పించడంలేదు. 2. హిందూ సమాజం అపురూప గౌరవంగా భావించే ఆలయ మర్యాదలు పెద్ద కులాల పరిధుల్ని దాటి బలహీనవర్గాల్లోకి ప్రవేశించాయి. 3. శ్రామిక మధ్యతరగతి మహిళల మాటకు ఇంటాబయటా క్రమంగా మర్యాద మన్నన పెరుగుతున్నది.

ఆంధ్రప్రదేశ్‌లో లక్షల సంఖ్యంలో నిర్మాణమవుతున్న జగనన్న ఇళ్లను పరిశీలించడానికి ఇటీవల బీబీసీ (బ్రిటీష్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్) వెబ్‌సైట్ ప్రతినిధి ఒకరు రాష్ట్రంలో పర్యటించారు. సెమీ అర్బన్ ప్రాంతమైన సామర్లకోటలో వేల సంఖ్యలో నిర్మాణం పూర్తయిన, నిర్మాణ దశలో ఉన్న ఇళ్లను పరిశీలించి అక్కడ నివాసముంటున్న వాళ్లతో మాట్లాడారు. అందులో ఇంజేటి సమర్పణరాజు అనే లబ్ధిదారుడు చెప్పిన మాటలు దేశం దృష్టిని ఆకర్షించాయి. 'మాకు (దళితులకు) గతంలో కాలనీలు వేరుగా ఉండేవి. అవమానంగా ఉండేది. ఇక్కడలా చేయలేదు. మాకు ఇచ్చిన ఇళ్ల పట్టాల నంబర్ల ఆధారంగా డ్రా తీశారు. డ్రాలో వచ్చిన ప్లాట్లను కేటాయించారు. అన్ని కులాల వారూ పక్కపక్కనే వచ్చారు. సంతోషంగా ఉంది.' ఆ ప్రతినిధి పరిశీలించిన అన్ని కాలనీల్లో ఈ మాట వినిపించింది. పశ్చిమ గోదావరి జిల్లా పెదతాడేపల్లి వాస్తవ్యురాలు గుండుగోలు అరుణ అనే దళిత మహిళ మాట్లాడుతూ మాకు వచ్చిన ఇంటికి ఎదురుగానే కమ్మవారికి వచ్చింది. మా పక్కనే తూర్పు కాపులకు వచ్చింది. అందరం కలిసే ఉంటున్నామని చెప్పింది. బలహీన వర్గాల వారికి ప్రభుత్వం కేటాయించే ఇంటి స్థలాల్లో కులాల వారీ కాలనీలు పట్టణ ప్రాంతాల్లో క్రమంగా అంతరించాయిగానీ, గ్రామాల్లో చాలాకాలం కొనసాగాయి. ఆ సంప్రదాయాన్ని 17 వేల జగనన్న కాలనీల్లో స్వస్తి పలికి సమష్టి జీవనానికి శ్రీకారం చుట్టారు.

సంపన్నులకు, పెద్ద కుటుంబాల వారికీ, వ్యాపారులకు మాత్రమే ఆలయ కమిటీల్లో చోటు దొరికేది. పూర్వపు ధర్మకర్తలకు లభించే గౌరవ మర్యాదలు ఈ కమిటీ సభ్యులకు కూడా లభిస్తాయి. ఆలయంలో లభించే గౌరవానికి హిందువులు విశేష ప్రాధాన్యమిస్తారు. 'సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు' అనే సినిమా క్లైమాక్స్ దృశ్యం ఈ అభిప్రాయానికి అద్దం పడుతుంది. విఖ్యాత హిందూ దేవాలయం తిరుమలలో ఆలయ మర్యాదల కోసం సంపన్నులు, మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తహతహలాడిపోవడం మనం చూస్తూనే ఉన్నాము. అటువంటి తిరుమలలో తిరుమలేశుని తొలిదర్శనం చేసుకునే అవకాశాన్ని సన్నిధి గొల్లకు జగన్ మోహన్‌రెడ్డి హక్కుభుక్తం చేశారు. వెనకబడిన కులాల్లో మరింత వెనుకబడిన కులాల వారికి కూడా తిరుమల ఆలయ కమిటీలో సభ్యత్వం కల్పించారు. రాష్ట్రవ్యాప్తంగా దేవాదాయశాఖ పరిధిలోకి వచ్చే వేలాది ఆలయాలకు నియమించిన కమిటీల్లో సగం మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ కులాలవారే! ఇదొక సామాజిక హోదా, గౌరవం. రాష్ట్రవ్యాప్తంగా వేలాదిమంది బలహీనవర్గాల ప్రజలకు ఇప్పుడీ గౌరవం దక్కింది.

ఆ మాటకొస్తే శ్రామిక మహిళలందరూ పోరాట పటిమ గలవారే. 'మదర్ ఇండియా'లే! వారి గౌరవ మర్యాదలను ఇనుమడింపజేయగల కొన్ని ప్రత్యేక పథకాలను వైఎస్ జగన్ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఇప్పుడు రాష్ట్రంలోని స్థానిక సంస్థల అధ్యక్ష పీఠాలపై సగానికి పైగా మహిళలే ఆసీనులయ్యారు. ఆలయ కమిటీల్లోనూ సగానికంటే ఎక్కువమంది ఉన్నారు. అన్ని నామినేటెడ్ పోస్టుల్లో సగం దక్కించుకున్నారు. మంత్రి వర్గంలో కీలక శాఖల అధిపతులుగా ఉన్నారు. రాజకీయ ప్రాతినిధ్యాన్ని గణనీయంగా పెంచడం ఒక భాగం మాత్రమే! 'అమ్మ ఒడి', అమ్మ పేరున 'ఆస్తిపత్రం', అమ్మకు 'చేయూత' అనే మూడు విశిష్ట పథకాలు ఎక్కడా లేనివి. మహిళల ఆత్మగౌరవానికి మకుట ధారణ చేసినవి.

పిల్లల చదువులు, భవిష్యత్తుకు సంబంధించిన నిర్ణయాధికారాన్ని 'అమ్మ ఒడి' పథకం ఆమెకు కట్టబెట్టింది. 30 లక్షల మంది మహిళలకు సంపూర్ణ హక్కులతో ఇంటి పట్టాలను జగన్‌మోహన్ రెడ్డి అందజేస్తున్నారు. ఇంటాబయటా ఆమె గౌరవం పెరిగింది. చేయూత పథకంతో నడివయసులోనూ మహిళలు వ్యాపారస్తులుగా రాణిస్తున్నారు.

మహిళా సాధికారత లేకుండా జన సాధికారత సంపూర్ణం కాదు. అది సంపూర్ణం కాకుండా నిజమైన ప్రజాస్వామ్య వ్యవస్థ అవతరించదు. పేద వర్గాల పురుషులు రాజకీయ, ఆర్థిక, సాంఘిక వివక్షలకు మాత్రమే గురవుతారు. శ్రామిక వర్గ మహిళలు తమ పురుషులతో సమానంగా ఈ వివక్షలను ఎదుర్కొంటూనే లైంగిక అసమానత్వాన్ని కూడా ఎదుర్కొంటున్నారు. ఈ రెట్టింపు వివక్ష ఈనాటిది కాదు. ఈ దేశానికి మాత్రమే పరిమితమైనది కాదు. రెండు శతాబ్దాల క్రితం మాక్సిమ్ గోర్కీ రాసిన రష్యన్ నవల 'అమ్మ' ఇతివృత్తమే ఇది. ప్రపంచంలోని అన్ని ప్రధాన భాషల్లో కోట్లాది మంది చదివి ప్రభావితమైన నవల బహుశా 'అమ్మ' ఒక్కటేనేమో! రెట్టింపు దోపిడీనీ, రెట్టింపు అవమానాల్నీ ఎదుర్కొన్న అమ్మ మాత్రం బేల కాదు. పోరాట పటిమకు పెట్టింది పేరు.

ఆ మాటకొస్తే శ్రామిక మహిళలందరూ పోరాట పటిమ గలవారే. 'మదర్ ఇండియా'లే! వారి గౌరవ మర్యాదలను ఇనుమడింపజేయగల కొన్ని ప్రత్యేక పథకాలను వైఎస్ జగన్ ప్రభుత్వం ప్రవేశ పెట్టింది. ఇప్పుడు రాష్ట్రంలోని స్థానిక సంస్థల అధ్యక్ష పీఠాలపై సగానికి పైగా మహిళలే ఆసీనులయ్యారు. ఆలయ కమిటీల్లోనూ సగానికంటే ఎక్కువమంది ఉన్నారు. అన్ని నామినేటెడ్ పోస్టుల్లో సగం దక్కించుకున్నారు. మంత్రివర్గంలో కీలక శాఖల అధిపతులుగా ఉన్నారు. రాజకీయ ప్రాతినిధ్యాన్ని గణనీయంగా పెంచడం ఒక భాగం మాత్రమే! 'అమ్మ ఒడి', అమ్మ పేరున 'ఆస్తిపత్రం', అమ్మకు 'చేయూత' అనే మూడు విశిష్ట పథకాలు ఎక్కడా లేనివి. మహిళల ఆత్మగౌరవానికి మకుట ధారణ చేసినవి.

పిల్లల చదువులు, భవిష్యత్తుకు సంబంధించిన నిర్ణయాధికారాన్ని 'అమ్మ ఒడి' పథకం ఆమెకు కట్టబెట్టింది. 30 లక్షల మంది మహిళలకు సంపూర్ణ హక్కులతో ఇంటి పట్టాలను జగన్‌మోహన్ రెడ్డి అందజేస్తున్నారు. ఇంటాబయటా ఆమె గౌరవం పెరిగింది. చేయూత పథకంతో నడివయసులోనూ మహిళలు వ్యాపారస్తులుగా రాణిస్తున్నారు. మనుమలు, మనుమరాళ్లకు చిన్నచిన్న బహుమతులు కూడా కొనివ్వలేని నిస్సహాయ స్థితిని వాళ్లిప్పుడు జయించారు. వ్యాపార విజయాల కోసం ఇప్పుడు పాటుపడుతున్నారు. ఈ 53 నెలల కాలంలో వైఎస్ జగన్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు బహుజనులను, మహిళలను సాధికారత పథంలో నిలబెట్టాయి. ఈ పరిణామాన్ని పెత్తందారీ శక్తులు జీర్ణించుకోలేకపోతున్నాయి. తక్షణమే జగన్ ప్రభుత్వాన్ని గద్దె దింపాలన్న లక్ష్యంతో అన్ని వైపుల నుంచీ యుద్ధాన్ని ప్రకటించాయి. తప్పుడు ప్రచారాలతో ఒక విష వృష్టిని కురిపిస్తున్నాయి. సాధికార యాత్రలతో విష ప్రచారాలను ఎండగట్టవలసిన బాధ్యత, పెత్తందారీ కుట్రలను తిప్పి కొట్టవలసిన బాధ్యత బహుజనులూ, మహిళలదే! ఆ బాధ్యతను విజయవంతంగా నెరవేర్చగలిగితేనే కులం జాడలు, వెలివాడలు అదృశ్యమవుతాయి.

vardhelli1959@gmail.com

వేలం పాటలు మొదలయ్యాయి!

అభిప్రాయం




ఈదర శ్రీనివాస రెడ్డి

ఎన్నికల సీజన్ మొదలవడంతో, మళ్లీ మేనిఫెస్టోలను రూపొందించే పనిలో అన్ని రాజకీయ పార్టీలూ తలమునకలు అవుతున్నాయి. మేనిఫెస్టో అనేది రాజకీయ పార్టీలు అవి అధికారంలోకి వచ్చిన తరువాత చేయగల పనులను పేర్కొనే హామీ పత్రం. మేనిఫెస్టోను నమ్మే చాలా మంది ఓట్లు వేస్తూ ఉంటారు. కాని, చాలా రాజకీయ పార్టీలు అధికారంలోకి వచ్చిన తరువాత మేనిఫెస్టోను మరచిపోయి ఇచ్చిన హామీలను గాలికి వదిలేస్తాయి. ఎక్కడో ఒకటో ఆరో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలాంటివి మాత్రం మేనిఫెస్టోను బైబిల్, భగవద్గీత, ఖురాన్‌ల వంటి పవిత్ర గ్రంథాలుగా భావిస్తున్నాయి. ఇచ్చిన ప్రతి హామీని చిత్తశుద్ధితో అమలు చేస్తున్నాయి.

మేనిఫెస్టోలో అనేక సంక్షేమ పథకాలను ప్రకటించటం ప్రతి పార్టీ చేసే పనే. అయితే వాటిని చిత్తశుద్ధితో ఎంత వరకు అమలు చేశారు అనేది ముఖ్యం, చిత్తశుద్ధితో చేసే ఏ పనైనా విజయవంతమవుతుంది. తద్వారా ప్రజలకు మేలు కలిగి పాలకులు వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు. ఒకప్పుడు 'రెండు రూపాయలకు కిలో బియ్యం' తన మేనిఫెస్టోలో పొందుపరిచి, చిత్తశుద్ధితో అమలు పరిచిన నందమూరి తారక రామారావు ఇప్పటికీ ప్రజల గుండెల్లో ఉన్నారు. ఈ పథకం పేరు చెప్పగానే ఆయనే గుర్తుకు వస్తారు. అలాగే ప్రజల ఆరోగ్యం కోసం 'ఆరోగ్యశ్రీ' పథకాన్ని రూపొందించిన డా॥ వై.ఎస్. రాజశేఖర రెడ్డి పేరు చెప్పగానే ఆరోగ్యశ్రీనే గుర్తుకు వస్తుంది. అదేవిధంగా పేద పిల్లల చదువుల కోసం అహర్నిశలూ పాటుపడుతున్న నేటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పేరు చెప్పగానే 'అమ్మ ఒడి' గుర్తుకొస్తుంది. పేదవాడి సంక్షేమం గురించి చిత్తశుద్ధితో ఆలోచించి అమలు పరిచే పథకాలకు ఎప్పటికీ మరణం ఉండదు. అందుకనే ఆ పథ కాలూ, వాటిని అమలు పరిచిన నాయకులు చిరస్మరణీయం. అధికారంలోకి ఏ పార్టీ వచ్చినా ఆ పథకాలను మాత్రం మార్చలేని పరిస్థితికి పార్టీలు వచ్చాయి అంటే అవి ఎంతగా ప్రజలకు మేలు చేస్తున్నాయో అర్థం చేసుకోవచ్చు.

ప్రస్తుత ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను 'మేము అధికారంలోకి వస్తే కొనసాగిస్తాము' అని ప్రతిపక్షాలు ప్రజలకు హామీ ఇస్తున్నాయి అంటే ఆ పథకాలు ఎంతగా ప్రజల్లోకి చొచ్చుకుపోయాయో అర్థం చేసుకోవచ్చు.



ఇటీవల పక్క రాష్ట్రంలో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను మెచ్చి ప్రజలు అక్కడ ఒక రాజకీయ పార్టీకి అధికారం కట్టబెట్టడంతో, అవే హామీలను తెలుగు రాష్ట్రాలలో కూడా కొన్ని పార్టీలు తమ మేనిఫెస్టోలో పొందుపరుస్తున్నాయి. పొందుపరచడమేకాక ఒకరు వంద ఇస్తానంటే మరొకరు రెండు వందలు ఇస్తాం అంటూ వేలం పాటలు మొదలు పెట్టారు. వెయ్యి రూపాయలు ఉన్న వంట గ్యాస్ సిలిండర్ పై ఇటీవల కేంద్ర ప్రభుత్వం రెండు వందలు తగ్గించింది. అంటే ఏడు వందలకే ఇస్తుందన్నమాట. ఇది చూసి మరో రెండు వందలు తగ్గించి, ఐదు వందలకే ఇస్తామని మరో పార్టీ ప్రకటిస్తే, ఇంకో పార్టీ నాలుగొందలకే ఇస్తామని ప్రకటించింది. వృద్ధులకు ఇచ్చే పెన్షన్‌ను ఒక పార్టీ మూడు వేలు అంటే... మరో పార్టీ ఐదు వేలు అంటోంది. ఇలా వేలం పాటల్లో ఇచ్చే హామీలను అధికారం వచ్చిన తరువాత గాలికి వదిలేస్తారు అనటంలో ఏ సందేహం లేదు. మేనిఫెస్టోలో ప్రకటించే సంక్షేమ పథకాలకూ, ఉచిత పథకాలకూ ఉన్న తేడా ప్రజలు గుర్తించాలి.


ఇప్పుడు ఒక అడుగు ముందుకేసి కొన్ని రాజకీయ పార్టీలు గ్యారంటీ నినాదాన్ని అందుకున్నాయి. కొంత మంది భవిష్యత్తుకు గ్యారంటీ అంటే మరి కొంతమంది 'ఆరు స్కీముల' గ్యారంటీ అంటూ ప్రజలను మాయ చేయాలని చూస్తున్నారు. ఒకప్పుడు ఈ పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చకపోవటంతో గ్యారంటీ స్కీములతో ముందుకొచ్చారిప్పుడు ప్రజలను నమ్మించటానికి! మరికొంత మంది ఇంటింటికీ తిరిగి, తమ స్కీముల వల్ల ఎంత లబ్ధి చేకూరుతుందో అంత మొత్తానికి 'బాండ్లు' రాసిస్తామని వాగ్దానాలు చేస్తున్నారు. అంటే ఒక రకంగా ఓట్లు కొనుగోలు చేస్తున్నట్లే!

చిత్తశుద్ధితో ఇచ్చిన హామీలను అమలు చేసే వాళ్ళనే ప్రజలు నమ్ముతారు. ప్రజల నమ్మకం ముందు ఈ గ్యారంటీలు, బాండ్లు ఎందుకూ కొరగావు. ఒకసారి నమ్మకాన్ని పోగొట్టుకుంటే మళ్ళీ తిరిగి రాదు. కొన్నిసార్లు ఇచ్చిన హామీల్లో ఒకటో, రెండో అమలు చేయడం సాధ్యం కాదు. అలాంటప్పుడు నిజాయతీగా ఎందుకు అమలు చేయలేక పోతున్నదీ ప్రజలకు వివరిస్తే అర్థం చేసుకుంటారు. అలా కాకుండా ఉత్తుత్తి హామీలు ఎన్ని ఇచ్చినా ఏ ఉపయోగమూ ఉండదు!

వ్యాసకర్త నాగార్జున యూనివర్సిటీ ఇంజినీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్

హద్దు మీరరాదు!

మొక్కై వంగనిది మ్రానై వంగునా? అని సామెత. పిల్లలుగా ఉన్నప్పుడే పదుగురిలో ప్రవర్తించాల్సిన మంచిచెడులను అర్థమయ్యేలా చెప్పడంలోని ఆవశ్యకతను ఈ సామెత గుర్తుకు తెస్తుంది. దేనికైనా ఒక హద్దు అనేది ఉంటుంది. అతిగా మట్లాడడం, అతిగా నవ్వడం, అతిగా బాధపడడం, అతిగా దూషించడం, అతిగా పొగడడం– ఇలా అతిగా చేయబడే ప్రతిదీ అనర్థానికే దారితీస్తుందని పెద్దలు నమ్మి, ప్రతి విషయంలోనూ హద్దును తప్పనిసరిగా పాటించే విధంగా బాల్యంలోనే తగిన శిక్షణ ఇచ్చే నియమాన్ని పాటించారు. 'అతి సర్వత్ర వర్జయేత్' అనే ఈ ప్రసిద్ధ నియమానికి కట్టుబడి ఉండవలసినది పదుగురిలో ఉన్నప్పుడు పిన్నలు మాత్రమే కాదనీ, పెద్దలు



విధులుగా పాటించే జపతపాదుల విషయంలోనూ ఇది తప్పనిసరి అనీ, అలా పాటించని సందర్భాలలో అది ఊహించని అనర్థానికి దారి తీసే ప్రమాదం ఉంటుందనీ 5 వందల సంవత్సరాల క్రితమే ఎఱ్ఱయ అనే కవి (ఆంధ్రమహాభారతాన్ని తెనిగించిన కవిత్రయములోని ఎఱ్ఱాప్రెగడ కాదు. ఈయన క్రీ.శ. 15వ శతాబ్దికి చెందిన మరొక కవి) తన 'సకల నీతి కథానిధానము' అనే సంకలన గ్రంథం ద్వితీయాశ్వాసంలో ఈ కంద పద్యం ద్వారా చక్కగా చెప్పాడు.


జపములు జేసెడువారును
తపములు తగజేయువారు తత్త్రక్రియలన్
విపరీత చిత్తులైన
న్నపగత ఫలసిద్ధులగుదు రందురు నార్యుల్.

ఏ క్రియకైనా హద్దు ఉంటుంది. పెద్దలు, అనుభవజ్ఞులు చెప్పే మాటల నుండి ఇది గ్రహించాలి. పూర్వులు నిర్దేశించిన నియమాల ప్రకారం హద్దును పాటించకుండా, విపరీతపు ఆలోచనలకు, చేష్టలకు పూనుకుంటే అనర్థాలే ఎదురవుతాయి. 'అపగత ఫలసిద్ధులు' అంటే 'దక్కాల్సిన ఫలం దక్కకుండా పోగొట్టుకున్నవారు' అని అర్థం. నియమాలు పాటిస్తే దక్కవలసిన ఫలం దక్కుతుంది, శుభం చేకూరుతుంది అని పెద్దల మాట!

– భట్టు వెంకటరావు

భయపెడుతున్న బ్రెయిన్ స్ట్రోక్

లక్షణాలు గుర్తించిన నాలుగున్నర గంటల్లోనే ఆస్పత్రికి వెళ్లాలి
బీపీ, మధుమేహం, కొలెస్ట్రాల్ అదుపులో ఉంచుకోవాలి
వ్యాధిపై విస్తృత అవగాహన అవసరం - నేడు వరల్డ్ స్ట్రోక్ డే



లబ్బీపేట(విజయవాడ తూర్పు): ఒకప్పుడు 50 ఏళ్లు దాటిన వారికి పక్షవాతం (బ్రెయిన్ స్ట్రోక్) వచ్చే అవకాశం ఎక్కువగా ఉండేది. కానీ మారిన అలవాట్ల రీత్యా ఇప్పుడు మూడు పదుల వయసులోనే ఈ బ్రెయిన్ స్ట్రోక్ భయపెడుతోంది. ఇది ఎలాంటి ముందస్తు సూచనలు లేకుండా వస్తుందని వైద్యులు చెబుతున్నారు. రక్తప్రసరణలో అవరోధం, నరాలు చిట్లడం బ్రెయిన్ స్ట్రోక్‌కు ప్రధాన కారణాలు. మెదడుకు ఆక్సిజన్, పోషకాలను తీసుకెళ్లే రక్తనాళాలు చిట్లిపోవడం, రక్త ప్రసరణకు అంతరాయం ఏర్పడటం వలన, మెదడులోని ఆ భాగం కణ మరణానికి దారి తీసి స్ట్రోక్‌కు గురవుతారు. ఇలా కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం, ఒకవేళ వస్తే నాలుగున్నర గంటల్లోపే ఆస్పత్రికి చేరుకోవడం కీలకమని వైద్యులు సూచిస్తున్నారు. ప్రపంచ స్ట్రోక్ డే సందర్భంగా స్ట్రోక్ లక్షణాలపై ఈ ఏడాది విస్తృత అవగాహన కలిగించడం, తొలి దశలో చికిత్స పొందేలా చూడటం, రాకుండా ముందుగా జాగ్రత్త పడటం వంటి అంశాలపై వైద్యులు అవగాహన కలిగించనున్నారు.

స్ట్రోక్ లక్షణాలు
- మాట సత్తిగా, ముద్దగా రావడం
- మూతి వంకరపోవడం
- చేయి, కాలు బలహీన పడటం
- కొందరిలో ఫిట్స్ రావడం
- కంటి చూపులో ఇబ్బంది
- జ్ఞాపకశక్తి కోల్పోవడం
- బ్యాలెన్స్ తప్పడం

ఎవరికి వస్తుంది
- బీపీ, మధుమేహం అదుపులో లేని వారు
- అధిక కొలెస్ట్రాల్, ఒబెసిటీ ఉన్న వారు
- గుండె జబ్బులు ఉన్న వారు
- కుటుంబ సభ్యుల్లో స్ట్రోక్ వచ్చిన వారు
- స్మోకింగ్, ఆల్కాహాల్ అలవాట్లు ఉన్న వారు

ఏం చేయాలి
- క్రమం తప్పకుండా మందులు వాడుతూ రక్తపోటు, మధుమేహాన్ని అదుపులో ఉంచుకోవాలి
- జీవనశైలిని మార్చుకుని, వ్యాయామం, యోగా వంటి వాటిపై దృష్టి పెట్టాలి
- ఆల్కాహాల్, సిగరెట్ మానుకోవాలి
- ఆహారపు అలవాట్లలో మార్పులు చేసుకోవాలి
- ఒకసారి స్ట్రోక్ వచ్చిన వారు రెండోసారి రాకుండా మందులు సక్రమంగా వాడటం, బీపీ, మధుమేహం నియంత్రణలో ఉంచుకోవాలి
- అవసరమైతే వైద్యుల సూచన మేరకు రక్తం పలచబడే మందులు వాడాలి

రకాలు: ఇస్కిమిక్, హెమరైజ్డ్

ఇస్కిమిక్: ధమనిలో అడ్డంకుల కారణంగా స్ట్రోక్ వస్తుంది. మెదడు రక్తనాళం సన్నబడటం, అవరోధం ఏర్పడటం వల్ల వస్తుంది. బ్రెయిన్ స్ట్రోక్‌కు గురయ్యే వారిలో 85 శాతం మంది ఈ రకం స్ట్రోక్‌కు గురవుతుంటారు.
- కొందరిలో తాత్కాలిక ఇస్కిమిక్ ఎటాక్ ఉంటుంది. ఐదు నిమిషాల కంటే తక్కువసేపు లక్షణాలు కనిపించి ఎలాంటి నష్టాన్ని కలిగించదు.
- ఈ రకం బ్రెయిన్ స్ట్రోక్ వచ్చిన వారు నాలుగున్నర గంటల్లోపు ఆస్పత్రికి చేరుకుంటే థ్రోంబలైజ్ ఇంజెక్షన్ ద్వారా మెరుగైన ఫలితాలు పొందవచ్చు.

హెమరైజ్డ్: రక్తనాళం లోపలి నుంచి లీకేజీ, ధమని చిట్లడం వలన ఈ రకం స్ట్రోక్ వస్తుంది. మెదడు రక్తస్రావం రక్తనాళాలను ప్రభావితం చేసే అనేక పరిస్థితుల ఫలితంగా ఇది వచ్చే అవకాశం ఉంది.

24 గంటల తర్వాతే వస్తున్నారు



బ్రెయిన్ స్ట్రోక్‌పై మరింత విస్తృత అవగాహన అవసరం. స్ట్రోక్‌కు గురైన నాలుగున్నర గంటల్లో ఆస్పత్రికి వస్తే మెరుగైన ఫలితాలు ఉంటాయి. నేటికీ చాలా మంది స్ట్రోక్‌కు గురైన 24 గంటల తర్వాతే వస్తున్నారు. మూడు పదుల వయసులోనే స్ట్రోక్‌కు గురయ్యే వారిలో ధూమ, మద్యపానం అలవాట్లు ఉన్న వారే ఎక్కువ. ప్రభుత్వాస్పత్రికి రోజూ మూడు నుంచి ఐదుగురు స్ట్రోక్ బాధితులు వస్తున్నారు. ఇక్కడ అత్యాధునిక స్ట్రోక్ యూనిట్ అందుబాటులో ఉంది. ఒకసారి స్ట్రోక్‌కు గురైన వారు, రెండోసారి రాకుండా జాగ్రత్త పడాలి. సక్రమంగా మందులు వాడి, బీపీ, మధుమేహం అదుపులో ఉంచుకోవాలి.

– డాక్టర్ డి.వి. మాధవి కుమారి, న్యూరాలజిస్ట్, ప్రభుత్వాస్పత్రి

విజయవాడ నుంచి ఢిల్లీకి 'అమృత్ కలశ్' ప్రత్యేక రైలు

1.5 కి.మీ.జాతీయ జెండాతో విద్యార్థుల ర్యాలీ



అమృత్ కలశ్ ప్రత్యేక రైలును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వెలంపల్లి, డీఆర్‌ఎం నరేంద్ర ఏ పాటిల్

రైల్వేస్టేషన్(విజయవాడ పశ్చిమ): నా భూమి.. నా దేశం ప్రచారంలో భాగంగా శనివారం విజయవాడ రైల్వేస్టేషన్ నుంచి దేశ రాజధాని ఢిల్లీకి అమృత్ కలశ్‌యాత్ర ప్రత్యేక రైలు బయలు దేరింది. మాజీమంత్రి, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్, డీఆర్‌ఎం నరేంద్ర ఏ పాటిల్ జెండా ఊపి రైలును సాగనంపారు. దేశానికి స్వాతంత్య్రం వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఏడాది పాటు నిర్వహిస్తున్న ఆజాదీ కా అమృత్ మహోత్సవాల్లో భాగంగా 'నా భూమి.. నా దేశం' పేరుతో అక్టోబర్ 30, 31 తేదీలలో దేశ రాజధాని ఢిల్లీలో ముగింపు వేడుకలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్రంలోని 26 జిల్లాల నుంచి 1,100 మంది వలంటీర్లు 824 కలశాలతో రైలులో బయలు దేరారు.ఈ సందర్భంగా 750 మంది విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. 1.5. కి.మీ. పొడవు జాతీయ జెండాతో భారత్ మాతాకు జై.. అంటూ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. సీనియర్ డీసీఎం వి.రాంబాబు, డీఈఎన్ కె.శ్రీధర్, డీసీఎం ఎమ్‌.డి.అలీఖాన్, స్టేషన్ డైరెక్టర్ పీబీఎస్ ప్రసాద్, పీఆర్ఓ నుస్రత్ మండ్రుప్కర్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్త కుమారుడి వైద్యానికి ఆర్థిక సాయం

సీఎం సహాయనిధి నుంచి రూ.14 లక్షల మంజూరు



సొమ్ము మంజూరు పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే తలారి

దేవరపల్లి/ద్వారకా తిరుమల: ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి పార్టీలు, కులాలు, మతాలు అడ్డుకాదని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మరోసారి నిరూపించింది. ఏలూరు జిల్లా, ద్వారకా తిరుమల మండలం, కొమ్మర గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త మానూరి ప్రసాద్ కుమారుడు ప్రశాంత్ తలసీమియా వ్యాధితో బాధపడుతున్నాడు. అతడి వైద్యానికి రూ.14 లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పారు. కూలీనాలీ చేసుకుని జీవిస్తోన్న ప్రసాద్ దంపతులవద్ద అంత సొమ్ము లేకపోవడంతో వారు గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావును కలిసి ప్రశాంత్ ఆరోగ్య పరిస్థితిని వివరించారు. దీనికి ఎమ్మెల్యే స్పందిస్తూ..సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేయించి, వారి కుటుంబ పరిస్థితిని ఇటీవల సీఎం జగన్ దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే సీఎం సహాయనిధి నుంచి రూ.14 లక్షలు మంజూరైనట్లు ఎల్‌వోసీ వచ్చింది. ఈ పత్రాన్ని శనివారం దేవరపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ప్రసాద్ దంపతులకు ఎమ్మెల్యే అందజేశారు.

క్లుప్తంగా...

శ్రీవారి సేవలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి



తిరుచానూరు ఆలయం వెలుపల కుటుంబ సభ్యులతో జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్

తిరుమల/తిరుచానూరు (తిరుపతి జిల్లా): ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ శనివారం శ్రీవారిని దర్శించుకున్నారు. ఆయనకు టీటీడీ జేఈవో వీరబ్రహ్మం స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం ఆలయంలోని రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనాన్ని, అధికారులు ప్రసాదాలు, శ్రీవారి చిత్రపటాన్ని అందించారు. అలాగే, జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ శనివారం కుటుంబ సమేతంగా తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారిని కూడా దర్శించుకున్నారు. కాగా, శ్రీవారిని ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.శ్యాంసుందర్, ఐఏఎస్ అధికారి సంజయ్ బందోపాధ్యాయ దర్శించుకున్నారు.

శ్రీపైడితల్లి అమ్మవారి ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు

- రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహణ
- నేటి నుంచి సాంస్కృతిక సంబరాలు ఆరంభం



ద్వాక్రా బజార్ ప్రారంభిస్తున్న మంత్రి బొత్స, డిప్యూటీ స్పీకర్ వీరభద్రస్వామి తదితరులు

సాక్షి ప్రతినిధి, విజయనగరం: ఉత్తరాంధ్ర కల్పతరువు శ్రీపైడితల్లి అమ్మవారి ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. ఆదివారం నుంచి మూడురోజులు ఈ ఉత్సవాలు జరుగుతాయి. ప్రారంభ ఉత్సవాల్లో భాగంగా శనివారం సైకిల్ ర్యాలీ నిర్వహించారు. చేనేత వస్త్రాలతో డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో స్థానిక మన్సాస్ మైదానంలో భారత ద్వాక్రా బజార్ (సరాస్ ఫెయిర్-2023)ను విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ప్రారంభించారు. ఇలాంటి ఉత్పత్తులతో ద్వాక్రా మహిళలను ప్రోత్సహించాలని ఆయన సూచించారు. 18 రాష్ట్రాలకు చెందిన మహిళలు, వివిధ రకాల వస్తువులతో ఏర్పాటు చేసిన 251 స్టాల్స్ ఆకట్టుకుంటున్నాయని అన్నారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, విజయనగరం జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, కలెక్టర్ నాగలక్ష్మి, మేయరు విజయలక్ష్మి పాల్గొన్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా 30న తోలేళ్ల ఉత్సవం, 31న సిరిమానోత్సవం నిర్వహించేందుకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. భక్తుల తాకిడి భారీగా ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. ఇబ్బందులు లేకుండా చూడాలని డిప్యూటీ స్పీకరు కోలగట్ల వీరభద్రస్వామి అధికారులను ఆదేశించారు. నేటి నుంచి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. మెగా మ్యూజికల్ నైట్, ఆనందోబ్రహ్మ తదితర కార్యక్రమాల కోసం 13 వేదికలను సిద్ధం చేశారు.

అహోబిలేశుడికి కవచ కుండలాలు, కిరీటం సమర్పణ



కవచ కుండలాలు, కిరీటం అందజేస్తున్న ఎమ్మెల్యే బిజేంద్రారెడ్డి, దాత దిలీప్

ఆళ్లగడ్డ: అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామికి శనివారం ఓ దాత కవచ కుండలాలు, కిరీటం సమర్పించారు. బెంగళూరుకి చెందిన దిలీప్ ఎగువ అహోబిలంలో వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామికి రూ.70 లక్షల విలువైన బంగారు పూతతో కవచ కుండాలాతో పాటు కిరీటం తయారు చేయించారు. వీటిని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి చేతుల మీదుగా దేవస్థాన నిర్వాహకులకు అందజేశారు.

దుర్గమ్మ సేవలో రక్షణ మంత్రి సాంకేతిక సలహాదారు

ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమ): కేంద్ర రక్షణ మంత్రి సాంకేతిక సలహాదారు, డీఆర్‌డీవో మాజీ చైర్మన్ డాక్టర్ జి.సతీష్‌రెడ్డి శనివారం విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మను దర్శించుకున్నారు. ఆయనకు ఆలయాధికారులు స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించుకున్న అనంతరం అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేశారు.

ఘాట్ రోడ్డులో ఆర్టీసీ బస్సుకు తప్పిన ప్రమాదం

సీతారామపురం: పోరుమామిళ్ల– సీతారామపురం ఘాట్ రోడ్డు మార్గంలో శనివారం బద్వేల్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సుకు త్రుటిలో పెనుప్రమాదం తప్పింది. వైఎస్సార్ జిల్లా బద్వేలు డిపోకు చెందిన బస్సు ప్రయాణికులతో పామూరుకు ఉదయం 11 గంటలకు బయలు దేరింది. ఘాట్ రోడ్డులో బస్సుకు బ్రేకులు ఫెయిల్ అయ్యాయి. డ్రైవర్ రామస్వామి చాకచక్యంగా వ్యవహరించడంతో బస్సు లోయలో పడకుండా పక్కనే ఉన్న కొండను ఢీకొని ఆగిపోయింది. బస్సులో ఉన్న 26 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. డ్రైవర్ రామస్వామి, కండక్టర్ నాగరాజు స్వల్ప గాయాలతో బయటపడ్డారు.

రాష్ట్రంలో అల్లర్లకు బాబు అండ్‌కో స్కెచ్

1,126వ రోజు రిలే దీక్షలో బహుజన నాయకులు



తాడికొండ: తాను అధికారంలో ఉండగా.. అవినీతి, అక్రమాలు, భూదోపిడీకి పాల్పడి అడ్డంగా దొరికిపోయి జైలు ఊచలు లెక్కపెడుతున్న గజదొంగ చంద్రబాబు బెయిల్‌పై బయటకు వస్తే సాక్ష్యాధారాలు తారుమారు చేసి రాష్ట్రంలో అల్లర్లు సృష్టించే ప్రమాదం ఉందని బహుజన పరిరక్షణ సమితి నాయకులు భయాందోళనలు వ్యక్తం చేశారు. ఇందు కోసం సొంతపుత్రుడు లోకేశ్, దత్తపుత్రుడు ప్యాకేజీస్టార్ పవన్‌కళ్యాణ్ తదితరులు ఇప్పటికే పావులు కదుపుతున్నారని తెలిసిందని చెప్పారు. గుంటూరు జిల్లా తుళ్ళూరు మండలం తాళ్ళాయపాలెం సీడ్ యాక్సిస్ రోడ్డు జంక్షన్‌లో మూడు రాజధానులకు మద్దతుగా బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు శనివారం నాటికి 1,126వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో పలువురు మాట్లాడుతూ.. కులం, మతం, ప్రాంతం, పార్టీలకతీతంగా రాష్ట్రంలోని అన్ని వర్గాలు, అన్ని ప్రాంతాల సమానాభివృద్ధి ద్వారానే సామాజిక సాధికారత సాధ్యమయ్యిందని స్పష్టం చేశారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన నాటినుంచి పేద వర్గాలకు ఆర్థికంగా పరిపుష్టిని కల్పించారని చెప్పారు. కులవాదమే అజెండాగా రాజకీయాలు చేసి తన అనుయాయులు, సామాజికవర్గానికి దోచిపెట్టి పేదలను అణగదొక్కినందుకే బాబు జైలు పాలయ్యాడని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలల్లో టోఫెల్ ఇంగ్లిష్ శిక్షణ ఇవ్వాలనే ప్రభుత్వ నిర్ణయం చరిత్రాత్మకమని, పేద విద్యార్థులకు లైజనింగ్, స్పీకింగ్ నైపుణ్యాలు పెంపునకు ఇది దోహదపడుతుందని తెలిపారు. నాయకులు పెరికే వరప్రసాద్, బేతపూడి సాంబయ్య, మాదిగాని గురునాథం, ఈపూరి ఆదాం పాల్గొన్నారు.

విజయవాడలోనూ పాస్‌పోర్ట్ ప్రింటింగ్, డిస్పాచ్

- జనవరి నుంచి నూతన ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయం
- ఇప్పటి దాకా విశాఖలోనే పాస్‌పోర్ట్ ప్రింటింగ్ సౌలభ్యం
- స్లాట్ బుకింగ్ గడువు నెల నుంచి 5 రోజులకు తగ్గించాం
- నకిలీ వెబ్ సైట్లు, ఏజెంట్లను నమ్మొద్దు..
- విజయవాడ ప్రాంతీయ పాస్‌పోర్ట్ అధికారి శివహర్ష



సాక్షి, అమరావతి : 2024 జనవరి నుంచి విజయవాడలో కొత్త ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రాంతీయ పాస్‌పోర్ట్ అధికారి శివహర్ష వెల్లడించారు. విజయవాడ ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయ(ఆర్‌పీవో) అధికారులతో శనివారం ఆయన సమన్వయ సమావేశం నిర్వహించి.. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఇప్పటి వరకు విజయవాడ ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయం సేవా కేంద్రంగా ఉందని.. గవర్నర్‌పేటలోని ఏజీ ఆఫీస్ కాంప్లెక్స్‌లో వచ్చే జనవరి నుంచి ప్రారంభించే కొత్త ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయం విస్తృత సేవలు అందించనుందని తెలిపారు. ప్రస్తుతం విశాఖపట్నం ప్రాంతీయ కార్యాలయంలోనే పాస్‌పోర్ట్ ప్రింటింగ్ సౌలభ్యం ఉందని, ఇకపై విజయవాడ నూతన కార్యాలయంలోనూ ఈ సేవలు అందుబాటులోకొస్తాయన్నారు. పాస్‌పోర్ట్ ప్రింటింగ్, డిస్పాచ్‌తో పాటు అడ్మినిస్ట్రేషన్(పరిపాలన), పాల సీ సంబంధిత సేవలనూ విజయవాడ కార్యాలయం అందిస్తుందని తెలిపారు.

దరఖాస్తుదారులకు వేగవంతమైన సేవలు

ఏపీలోని 15 జిల్లాలకు చెందిన పాస్‌పోర్ట్ దరఖాస్తుదారులకు విజయవాడ, తిరుపతి పాస్‌పోర్ట్ సేవా కేంద్రాలు(పీఎస్‌కే), 13 పోస్ట్ ఆఫీస్ పాస్‌పోర్ట్ సేవా కేంద్రాల(పీఓపీఎస్‌కే) ద్వారా సేవలందిస్తున్నామని, మిగతా జిల్లాలకు విశాఖ ప్రాంతీయ కార్యాలయం సేవలందిస్తుందని చెప్పారు. దరఖాస్తుదారులకు వేగవంతమైన సేవలు అందించడంలో పాస్‌పోర్ట్, పోస్టల్, పోలీస్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని వివరించారు. గతంలో పాస్‌పోర్ట్ స్లాట్ బుకింగ్‌కు నెల పట్టేదని, ప్రస్తుతం ఐదు నుంచి 12 రోజులే పడుతోందన్నారు. విజయవాడ కార్యాలయ పరిధిలో రోజుకు రెండు వేల పాస్‌పోర్ట్ దరఖాస్తులను క్లియర్ చేస్తున్నట్టు తెలిపారు. ఈ ఏడాది జనవరి నుంచి అక్టోబర్ వరకు మూడు లక్షల దరఖాస్తులకు(పాస్‌పోర్ట్‌లు, పోలీసు క్లియరెన్స్) సేవలందించామన్నారు. పాస్టపోర్ట్ సేవల వినియోగానికి అధికారిక వెబ్‌సైట్‌ను వినియోగించుకోవాలని, నకిలీ వెబ్‌సైట్‌లు, ఏజెంట్లను నమ్మొద్దని శివహర్ష కోరారు.

టీటీడీ డైరీలు, కేలండర్ల విక్రయం

తిరుమల: టీటీడీ ముద్రించిన 2024వ సంవత్సరం డైరీలు, కేలండర్లను తిరుమల, తిరుపతిల్లోని అన్ని టీటీడీ పుస్తక విక్రయశాలల్లో విక్రయిస్తున్నారు. ttdevasthanams.ap.gov.in లో కేలండర్లు, డైరీలు, టేబుల్ టాప్ కేలండర్లను కొనుగోలు చేయవచ్చు. 12 పేజీల కేలండర్ రూ.130, డైరీ (డీలక్స్) రూ. 150, డైరీ (చిన్నది) రూ.120, టేబుల్ టాప్ కేలండర్ రూ. 75, ఆరు పేజీల కేలండర్ రూ.450, శ్రీవారిపెద్ద కేలండర్ రూ.20, శ్రీవారు, శ్రీ పద్మావతి అమ్మవారి కేలండర్ రూ.15, శ్రీ పద్మావతి పెద్ద కేలండర్ రూ.20, తెలుగు పంచాంగం కేలండర్ రూ.30గా ధరను టీటీడీ నిర్ణయించింది. చెన్నైలోని శ్రీ వేంకటేశ్వరస్వామి, శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయాలు, హైదరాబాద్, బెంగళూరు, విజయవాడ, విశాఖల్లోని శ్రీవారి ఆలయాలు, ముంబై, న్యూఢిల్లీ, వేలూరు, కాంచీపురంలోని సమాచార కేంద్రాలు, నెల్లూరు, రాజమహేంద్రవరం, కాకినాడ, కర్నూలుల్లోని టీటీడీ కల్యాణమండపాల్లో కేలండర్లు, డైరీలు విక్రయాల కోసం అందుబాటులో టీటీడీ ఉంచింది.

భారీ చేజింగ్.. ఎర్రచందనం పట్టివేత

ఎస్కార్ట్ అరెస్టు, మరో ఇద్దరు పరార్



కారులో లభ్యమైన ఎర్ర చందనం, పది నంబర్ ప్లేట్లు

పలమనేరు/బైరెడ్డిపల్లి(చిత్తూరు జిల్లా): టాస్క్‌ఫోర్స్ అధికారుల కళ్లుగప్పి కర్ణాటక రాష్ట్రానికి ఎర్రచందనాన్ని తరలించేందుకు యత్నించిన స్మగ్లర్‌ను, ఎర్రచందనం దుంగలున్న వాహనాన్ని వందల కిలోమీటర్లు వెంటాడి పట్టుకున్న ఉదంతం శనివారం చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. కడప జిల్లాలోని శేషాచలం అడవులనుంచి ఎర్రచందనం దుంగలతో ఓ కారు బయలు దేరిందనే సమాచారంతో టాస్క్‌ఫోర్స్ అధికారులు వెంబడించారు. అయితే వీరిని గమనించిన స్మగర్లు కడపనుంచి పీలేరు మీదుగా చౌడేపల్లి, ఆపై పుంగనూరు, మళ్లీ పలమనేరు రోడ్డు మీదుగా బట్టందొడ్డి, గంగవరం మండలంలోని నాలుగురోడ్లు, మళ్లీ బైరెడ్డిపల్లి సమీపంలోని నెల్లిపట్ల మార్గంలోకి వెళ్లారు. అధికారులనుంచి తప్పించుకునేందుకు వందల కిలోమీటర్ల మేర తిరిగి దేవరకొండ మార్గంలో కారును తీసుకెళ్లారు. అక్కడ రోడ్డు డెడ్‌ఎండ్ కావడంతో కొండ కిందే కారును విడిచిపెట్టి కొండపైకి పరుగులు తీశారు. అయితే వీరిని చేజింగ్ చేస్తున్న అధికారులు ఎస్కార్ట్‌గా వ్యవహరిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. దీన్నంతా గమనిస్తున్న కొండపై ఉన్న ఇద్దరు అక్కడినుంచి మేకలనాగిరెడ్డి అడవిలోకి పరారయ్యారు. కారు సీట్లను తొలగించి పేర్చిన 13 ఎర్రచందనం దుంగలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ దుంగల విలువ రూ.25లక్షల దాకా ఉంటుందని అంచనా. కాగా అధికారులకు పట్టుబడకుండా ఉండేందుకు స్మగ్లర్లు కారుకు దాదాపు పదిదాకా నంబరు ప్లేట్లు మార్చినట్లు తెలిసింది. వందలాది కిలోమీటర్లు చేజ్ చేసినా.. వాహనాన్ని ఎక్కడికక్కడ దారి తప్పించడం వెనుక ఆయా ప్రాంతంలోని స్మగర్ల ఏజెంట్లు కీలకంగా వ్యవహరించినట్లు టాస్క్‌ఫోర్స్ అధికారులు భావిస్తున్నారు.

ఎన్నికలకు దూరం: బాబూ మోహన్

తెలంగాణ

- బీజేపీ మొదటి లిస్ట్‌లో టికెట్ ఇవ్వకపోవడం బాధాకరం
- అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చెయ్యను, ప్రచారానికి వెళ్లను

పంజగుట్ట (హైదరాబాద్): తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి, పార్టీకి, ప్రచారానికి దూరంగా ఉంటానని మాజీ మంత్రి, సినీ నటుడు బాబూమోహన్ అన్నారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా, ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా చేసిన తనకు బీజేపీ మొదటి లిస్టులో టికెట్ కేటాయించకపోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మొదటి లిస్టులో పేరు రాకపోవడంతో సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారం చేస్తున్నారని, ఇకనైనా తనపేరుతో ఎలాంటి పోస్టులు వైరల్ చెయ్యరాదని కోరారు. బీజేపీ పెద్దలు ఆహ్వానిస్తేనే తాను పార్టీలోకి వచ్చానని, అందోల్ నియోజకవర్గంలో జీరోగా ఉన్న బీజేపీని ఇప్పుడు నువ్వానేనా అనే స్థాయికి తీసుకొచ్చానని చెప్పారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. అందోల్‌లో అన్ని సర్వేల్లో తానే ముందజలో ఉన్నానని, కాని మొదటి లిస్టులో పేరు రాకపోవడంతో బాబూమోహన్‌కు టికెట్ రావడంలేదు, ఆయన కొడుక్కి వస్తుంది, తండ్రి కొడుకుల మధ్య మాటల యుద్ధం.. అంటూ కొన్ని పత్రికల్లో, టీవీల్లో ప్రచారం చెయ్యడం బాధ కలిగించిందన్నారు. జాబితా వచ్చిన తర్వాత ప్రస్తుత అధ్యక్షుడు, మాజీ అధ్యక్షుడు ఇద్దరికీ ఫోన్ చేసినా స్పందన లేదని, జిల్లా అధ్యక్షుడికి ఫోన్ చేస్తే నిన్నటివరకు మీ పేరు ఉంది నేడు లేకపోవడం ఆశ్చర్యం కలిగించింది అని చెపుతున్నారన్నారు. తనకు టికెట్ ఇచ్చే ఉద్దేశం లేకపోతే అదే విషయం ముందే చెప్పాల్సిందని, ఇలా వెయిటింగ్‌లో పెట్టడం సరికాదని అన్నారు. హై కమాండ్ నిర్ణయం బట్టి పార్టీలో ఉండాలా.. లేదా అన్న విషయం చెపుతానని తెలిపారు. రెండో లిస్టులో తన పేరు ఉన్నా పోటీకి దూరంగా ఉంటానని బాబూ మోహన్ పేర్కొన్నారు.

వచ్చే నెలలో హైదరాబాద్‌లో మోదీ 'బీసీ గర్జన సభ'!

సాక్షి, హైదరాబాద్: బీసీ ఎజెండాతో తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కదనరంగంలోకి దూకిన బీజేపీ.. ప్రధాని మోదీ ఆధ్వర్యంలో 'బీసీ గర్జన' సభ చేపట్టేందుకు కసరత్తు చేస్తోంది. వచ్చే నెలలో ప్రధాని మోదీకి అందుబాటులో ఉండే తేదీని బట్టి హైదరాబాద్‌లో భారీ స్థాయిలో ఈ సభ నిర్వహించాలని నిర్ణయించింది. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే బీసీని సీఎం చేస్తామని బీజేపీ అగ్రనేత, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రకటించిన విషయం తెలిసిందే. తెలంగాణలో 52శాతానికిపైగా ఉన్న బీసీలు, ఎంబీసీల మద్దతు సాధించేందుకు బీజేపీ జాతీయ నాయకత్వం ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్టు పార్టీ వర్గాలు చెప్తున్నాయి. ఈ క్రమంలో మోదీ సభ ద్వారా సందేశం ఇవ్వాలనే భావిస్తున్నట్టు వివరిస్తున్నాయి. ఒకవేళ మోదీ హాజరయ్యే పరిస్థితి లేకుంటే.. బదులుగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా 'బీసీ గర్జన' సభలో పాల్గొంటారని అంటున్నాయి.

ఆరు సభలకు మోదీ.. వచ్చేనెల 3న నామినేషన్ల దాఖలు ప్రారంభమై 28న ప్రచారపర్వం ముగిసేలోగా మొత్తం ఆరు సభల్లో ప్రధాని మోదీ పాల్గొననున్నారు. ఇప్పటికే ఉమ్మడి వరంగల్, మహబూబ్‌నగర్, నిజామాబాద్‌ల పరిధిలో జరిగిన సభల్లో ఆయన ప్రసంగించారు. మిగతా జిల్లాలనూ కవర్ చేస్తూ చివరగా హైదరాబాద్‌లో భారీ సభతో తన కార్యక్రమాలను ముగించనున్నారు. మరోవైపు ఇదే సమయంలో పార్టీ అగ్రనేతలు అమిత్‌షా, జేపీనడ్డా, పలువురు కేంద్ర మంత్రులు, బీజేపీ పాలిత రాష్ట్రాల సీఎంలు, ఇతర ముఖ్యనేతలు విస్తృతంగా పర్యటించేలా షెడ్యూల్‌ను సిద్ధం చేస్తున్నారు.



మూతపడిన తిరుమల ఆలయ మహాద్వారం



విజయవాడ దుర్గమ్మ ఆలయానికి తాళాలు వేస్తున్న అర్చకులు



సింహాచలం ఆలయ తలుపులు మూసివేస్తున్న అర్చకులు, అధికారులు



శ్రీశైలాలయ ద్వారాలను మూసివేసిన అర్చకులు

పాక్షిక చంద్రగ్రహణంతో ప్రధాన ఆలయాల మూసివేత

- నేటి ఉదయం నుంచి దర్శనాలు ప్రారంభం
- గ్రహణ సమయంలో శ్రీకాళహస్తి ఆలయంలో అభిషేకాల నిర్వహణ

తిరుమల/ఇంద్రకీలాద్రి(విజయవాడ పశ్చిమ)/సింహాచలం/శ్రీశైలం/శ్రీకాళహస్తి: పాక్షిక చంద్రగ్రహణం కారణంగా ఏపీలోని ప్రధాన ఆలయాలు మూతబడ్డాయి. తిరుమల శ్రీవారి ఆలయ తలుపులను శనివారం రాత్రి 7.05 గంటలకు మూసివేశారు. ఆదివారం తెల్లవారుజామున 1.05 నుంచి 2.22 గంటల మధ్య చంద్రగ్రహణం పూర్తవుతుంది. తెల్లవారుజామున 3.15 గంటలకు ఆలయాన్ని తెరిచి శుద్ధి చేసి ఉదయం 6 గంటల నుంచి సర్వదర్శనానికి అనుమతిస్తారు. శనివారం సాయంత్రం 6 గంటలకు మూసివేసిన తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనాన్ని ఆదివారం ఉదయం 9 గంటలకు తెరుస్తారు. విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల ఆలయాలను శనివారం సాయంత్రం అమ్మవారికి పంచహారతుల సేవ అనంతరం ఆలయ వైదిక కమిటీ సభ్యులు మురళీధర్ శాస్త్రి ఆలయ ద్వారాలను మూసివేశారు. అమ్మవారి ప్రధాన ఆలయంతో పాటు మల్లేశ్వర స్వామి వారి బాలాలయం, ఉపాలయాలు, ఘాట్‌రోడ్డులోని కామధేను అమ్మవారి ఆలయ ద్వారాలను మూసివేశారు. ఆదివారం ఉదయం 9 గంటలకు దర్శనానికి అనుమతిస్తారు. సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి ఆలయాన్ని శనివారం సాయంత్రం 5.15 గంటలకు మూసివేశారు. ఆదివారం తెల్లవారుజామున 3.30 గంటల సమయంలో ఆలయ తలుపులు తెరిచి సుప్రభాత సేవ, సంప్రోక్షణ, హోమాలు, ఆరాధన, బాలభోగం నిర్వహించి దర్శనానికి అనుమతిస్తారు. శ్రీశైలం ఆలయాన్ని కూడా శనివారం సాయంత్రం 5 గంటలకు మూసివేశారు. ఆదివారం ఉదయం 7 గంటల నుంచి ఆర్జిత అభిషేకాలు, దర్శనాలకు అనుమతించనున్నారు.

గ్రహణం రోజునా తెరిచే శ్రీకాళహస్తి ఆలయం



తెరిచే ఉన్న శ్రీకాళహస్తి ఆలయం

గ్రహణం రోజుల్లో ఆలయాలు అన్నీ మూసివేసినా.. తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తి దేవాలయాన్ని మాత్రం ఆ రోజున తెరిచే ఉంచుతారు. ఇది చాలా కాలంగా వస్తోన్న సంప్రదాయం. ఈ ఆలయం రాహుకేతు క్షేత్రంగా పేరు గాంచింది. గ్రహణం ఏదైనా సూర్యచంద్రులను కబళించేది రాహు కేతువులే కావడంతో ఈ ఆలయాన్ని తెరిచి ఉంచుతామని ఆలయ అర్చకులు తెలిపారు. గ్రహణ సమయంలో ఈ ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేస్తారు. భక్తులు ఆ సమయాల్లో రాహు కేతు దోష నివారణ పూజలు కూడా చేయించుకుంటారు. కాగా, చంద్రగ్రహణం కారణంగా ఆలయంలో శనివారం అర్ధరాత్రి 1-2 గంటల మధ్య వాయులింగేశ్వరుడు, జ్ఞానప్రసూనాంబకు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో స్వామివారికి ప్రారంభ, అంత్య, మధ్య కాలాల్లో 3 అభిషేకాలు నిర్వహించి సంప్రోక్షణ పూజాదికార్యక్రమాలు చేపట్టి ఆలయాన్ని శుద్ధి చేస్తారు. పౌర్ణమి సందర్భంగా స్వామి అమ్మవార్లకు శనివారం అచ్యుతరాయమండపం వద్ద ఊంజల్ సేవ నిర్వహించారు.

క్లుప్తంగా...

ముకేశ్ అంబానీకి బెదిరింపులు

రూ.20 కోట్లు ఇవ్వాలని డిమాండ్

ముంబై: కుబేరుడు, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీకి మరోసారి బెదిరింపులు వచ్చాయి. ఇందుకు సంబంధించి అంబానీ సంస్థకు చెందిన ఓ ఈ–మెయిల్ ఐడీకి శుక్రవారం మెయిల్ వచ్చింది. 'మా దగ్గర మంచి షూటర్లు ఉన్నారు. రూ.20 కోట్లు ఇవ్వకపోతే చంపేస్తాం 'అని ఆ మెయిల్ సారాంశం. దీంతో, ముకేశ్ అంబానీ సెక్యూరిటీ ఇన్‌చార్జ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు షాదాబ్ ఖాన్ అనే వ్యక్తి నుంచి ఆ మెయిల్ వచ్చినట్లు ప్రాథమికంగా గుర్తించారు. అతడి కోసం గాలిస్తున్నారు. గత ఏడాది సైతం ముకేశ్ కుటుంబానికి ఇలాంటి బెదిరింపులు వచ్చాయి. 2022 ఓ వ్యక్తి రిలయన్స్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న హర్‌కిసాన్‌దాస్ ఆస్పత్రికి ఫోన్ చేసి 'ఆసుపత్రిని పేల్చేస్తాం. అంబానీ కుటుంబాన్ని చంపేస్తాం'అని బెదిరించాడు. 2021లో ముంబైలోని అంబానీ నివాసం ఆంటిలియా సమీపంలో పేలుడు పదార్థాలతో కూడిన ఓ స్కార్పియో కారును నిలిపి ఉంచడం తీవ్ర కలకలం సృష్టించిన విషయం విదితమే.

'ఇండియా'లో లోక్‌సభ ఎన్నికల నాటికి ఐక్యత అవసరం

ఎన్‌సీపీ చీఫ్ శరద్ పవార్

ముంబై: త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న కొన్ని రాష్ట్రాల్లో ఇండియా కూటమి ఉమ్మడి అభ్యర్థులను బరిలో నిలపడలంలో సభ పార్టీల మధ్య విభేదాలు తలెత్తాయని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ(ఎన్‌సీపీ)చీఫ్ శరద్ పవార్ చెప్పారు. అయితే, 2024లో లోక్‌సభ ఎన్నికల వేళకు ఇవన్నీ సర్దుకుని, ఉమ్మడిగా పోటీ చేసేందుకు అవకాశాలున్నాయని భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రస్తుత పరిణామాలను బట్టి చూస్తే ప్రతిపక్షపార్టీలకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నట్లు కనిపిస్తోందన్నారు. జాతీయ స్థాయిలో కూడా ఇదే విధమైన మార్పు వస్తుందని చెప్పేందుకు తన వద్ద కచ్చితమైన సమాచారం లేదన్నారు. మెజారిటీ రాష్ట్రాల్లో బీజేపీ ప్రభుత్వాలు లేవని ఆయన గుర్తు చేశారు. కొన్ని రాష్ట్రాల్లో బలంగా కాంగ్రెస్ ఉండగా, మరికొన్ని చోట్ల ప్రాంతీయ పార్టీలు కీలకంగా ఉన్నాయన్నారు. ఇలాంటి సందర్భాల్లో తలెత్తే విభేదాలను పరిష్కరించుకోవాల్సి ఉందన్నారు.

దిగ్విజయ్-కమల్‌నాథ్‌లది జై- వీరూ బంధం

భోపాల్: మధ్యప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కమల్‌నాథ్, సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్‌ల పాత్రపై మరోసారి చర్చ మొదలైంది. దిగ్విజయ్, కమల్‌నాథ్‌ల మధ్య రాజకీయ సమీకరణాలను.. బ్లాక్ బస్టర్ 'షోలే' చిత్రంలోని ధర్మేంద్ర, అమితాబ్ బచ్చన్‌లు పోషించిన జై, వీరూ పాత్రల మధ్య బంధంతో కాంగ్రెస్ పార్టీ పోల్చింది. రాష్ట్రంలో టిక్కెట్ల కేటాయింపులో ఇద్దరు నేతల మధ్య విభేదాల వార్తలపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రణదీప్ సూర్జేవాలా శనివారం పైవ్యాఖ్యలు చేశారు. 'షోలే సినిమాలో ధర్మేంద్ర, అమితాబ్‌ల మధ్య విలన్ గబ్బర్ సింగ్ ఎలా గొడవ పెట్టలేకపోయాడో.. రాష్ట్రంలో గబ్బర్ సింగ్ వంటి బీజేపీ కూడా మధ్య విభేదాలను సృష్టించలేకపోయింది' అంటూ వ్యాఖ్యానించారు.

సిసోడియా బెయిల్‌పై 30న సుప్రీం తీర్పు

న్యూఢిల్లీ: ఢిల్లీలో మద్యం విధానంలో అవకతవకలు, మనీల్యాండరింగ్ కేసులో అరెస్టయిన ఆమ్ ఆద్మీ పార్టీ నేత, మాజీ మంత్రి మనీశ్ సిసోడియా బెయిల్ పిటిషన్‌పై సర్వోన్నత న్యాయస్థానం ఈ నెల 30వ తేదీన తీర్పు వెలువరించనుంది. ఈ కేసును సీబీఐ, ఈడీలు దర్యాప్తు చేస్తున్న విషయం తెలిసిందే. ఫిబ్రవరిలో అరెస్టయిన సిసోడియా తిహార్ జైలులో కస్టడీలో ఉన్నారు. ఆయన బెయిల్ పిటిషన్‌పై అక్టోబర్ 17వ తేదీతో వాదనలు ముగిశాయి. తీర్పు సోమవారం ఉదయం వెలువడుతుందని సుప్రీంకోర్టు వర్గాలు తెలిపాయి.

ఈజిప్టులో పలు వాహనాలు ఢీకొని... 32 మంది మృతి

కై రో: ఈజిప్టులో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో 32 మంది మృత్యువాతపడ్డారు. కైరో–అలెగ్జెండ్రియా ప్రధాన రహదారిపై బెహీరా ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. మొదటగా ప్రయాణికులతో వెళ్తున్న బస్సు రోడ్డు పక్కన నిలిపి ఉంచిన వాహనాన్ని ఢీకొట్టింది. ఆ వెనుకే వస్తున్న కార్లు ఒకదానినొకటి ఢీకొట్టి, మంటలు చెలరేగాయి. మొత్తం 29 వాహనాలు ప్రమాదంలో చిక్కుకోగా బస్సు సహా ఆరు వాహనాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఘటనలో 32 మంది వరకు చనిపోగా మరో 63 మంది గాయపడ్డారు. దట్టంగా కురుస్తున్న మంచు కారణంగానే ప్రమాదం జరిగిందని అధికారులు అంటున్నారు.

గనిలో అగ్ని ప్రమాదం

32 మంది మృతి..14 మంది గల్లంతు

లండన్: కజఖిస్తాన్‌లోని కొస్టెంకో బొగ్గు గనిలో సంభవించిన అగ్ని ప్రమాదంలో 32 మంది కార్మికులు చనిపోగా మరో 14 మంది గల్లంతయ్యారు. లగ్జెంబర్గ్ కేంద్రంగా పనిచేస్తున్న ఆర్సెలర్ మిట్టల్ టెమిర్టా ఈ విషయం తెలిపింది. శనివారం ప్రమాద సమయంలో గనిలో 252 మంది కార్మికులు పనిచేస్తున్నారని వివరించింది. మీథేన్ గ్యాస్ వెలువడటం వల్లే గనిలో మంటలు చెలరేగాయని తెలిపింది. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద స్టీల్ ఉత్పత్తిదారు ఆర్సెలర్ మిట్టల్. ఈ సంస్థకు అనుబంధంగా కజఖిస్తాన్‌లో ఆర్సెలర్ మిట్టల్ టెమిర్టా పనిచేస్తుంది. ఘోర ప్రమాదం నేపథ్యంలో కజఖ్ ప్రభుత్వం ..దేశంలో ఆర్సెలర్ మిట్టల్ టెమిర్టా ఆధ్వర్యంలో ఉన్న ఉక్కు కర్మాగారాలు, బొగ్గు, ఇనుప ఖనిజం గనులను జాతీయం చేసింది.

దాడులు తీవ్రతరం



ఇజ్రాయెల్ దాడుల్లో గాజాస్ట్రిప్‌లోని ఓ ప్రాంతంలో కమ్ముకున్న మంటలు, పొగ

ఇజ్రాయెల్ బాంబుల వర్షం

- అల్లాడిపోతున్న గాజా
- 7,700 దాటిన మృతులు
- కనీస అవసరాలకూ కటకట
- కీలక దశకు యుద్ధం: ఇజ్రాయెల్

జెరూసలేం: హమాస్ మిలిటెంట్ సంస్థ నిర్మూలనే లక్ష్యంగా గాజాపై దాడులను ఇజ్రాయెల్ తీవ్రతరం చేస్తోంది. దానిపై భూతల దాడుల తీవ్రతను శనివారం మరింత పెంచింది. పదాతి దళం, సాయుధ వాహనాలు గాజాకేసి దూసుకెళ్తున్నాయి. వాటికి దన్నుగా విమానాలు, యుద్ధ నౌకల నుంచి భారీ రాకెట్ దాడులు కొనసాగుతున్నాయి. హమాస్ నిర్మించుకున్న భూగర్భ సొరంగాలే లక్ష్యంగా బాంబుల వర్షం కురుస్తోంది. వాటి తీవ్రత యుద్ధం మొదలైన ఈ మూడు వారాల్లో కనీవినీ ఎరగనంత ఎక్కువగా ఉందంటూ గాజావాసులు ఆక్రోశిస్తున్నారు. వాటి దెబ్బకు గాజాలో ఇప్పటిదాకా మిగిలి ఉన్న అరకొర సమాచార వ్యవస్థలన్నీ దాదాపుగా తుడిచిపెట్టుకుపోయాయి. దాంతో గాజాలోని 23 లక్షల మందికి బయటి ప్రపంచంతో సంబంధాలు పూర్తిగా తెగిపోయినట్టేనని భావిస్తున్నారు.

దాడుల ఫొటోల విడుదల

గాజాలోకి నెమ్మదిగా ప్రవేశిస్తున్న యుద్ధ ట్యాంకుల వరుసలు తదితరాల ఫొటోలను ఇజ్రాయెల్ సైన్యం విడుదల చేసింది. భారీ సంఖ్యలో సైన్యం, ట్యాంకులు సరిహద్దులకు చేరుకుంటున్నాయి. ''మా సైన్యాలు గాజాను కమ్ముకుంటున్నాయి. యుద్ధం కొనసాగుతోంది'' అని సైన్యం అధికార ప్రతినిధి రియర్ అడ్మిరల్ డేనియల్ హగరీ ప్రకటించారు. మరోవైపు, యుద్ధం కీలక దశలోకి ప్రవేశించిందని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి యోవ్ గాలంట్ ప్రకటించారు. ''గత రాత్రి గాజాలో భూకంపం పుట్టించాం. నేలమీద, భూగర్భంలో ఉన్న హమాస్ స్థావరాలపై భారీగా దాడులకు దిగాం'' అని వివరించారు. గాజాపై ఇప్పటిదాకా రాత్రిపూట దాడులకే సైన్యం పరిమితమవుతూ వచ్చింది. కానీ ఇక ఆ ప్రాంతమంతటినీ ఆక్రమించడమే ఇప్పుడు ఇజ్రాయెల్ లక్ష్యమని చెబుతున్నారు. అయితే హమాస్ విస్తృత భూగర్భ నెట్‌వర్క్ తదితరాలను నాశనం చేసేందుకు చాలా సమయం పడుతుందన్న సైన్యం వ్యాఖ్యల నేపథ్యంలో పోరుకు ఇప్పట్లో తెర పడే సూచనలు కన్పించడం లేదు...!

ఆస్పత్రే హమాస్ కేంద్రం!

గాజాలోని అతి పెద్ద ఆస్పత్రి అయిన షిఫా నిజానికి హమాస్ మిలిటెంట్ సంస్థ ప్రధాన కార్యాలయమని ఇజ్రాయెల్ ఆరోపించింది. ఆస్పత్రి కిందే దాని ప్రధాన స్థావరం దాగుందని పేర్కొంది. ఇందుకు సంబంధించి తమ దగ్గరున్న సమాచారం ఆధారంగా రూపొందించిన ఓ సిమ్యులేటెడ్ వీడియోను కూడా సైన్యం విడుదల చేసింది. వందలాది మంది హమాస్ మిలిటెంట్లు ఆస్పత్రి కింద తలదాచుకున్నారని పేర్కొంది. ''ఆస్పత్రి కింద లెక్కలేనన్ని భూగర్భ కాంప్లెక్సులున్నాయి. ఉగ్రవాదులు వాటిని యథేచ్ఛగా వాడుకుంటున్నారు'' అని ఆరోపించింది. ఆస్పత్రి కింద ఉన్న నెట్‌వర్క్ మొత్తాన్నీ బట్టబయలు చేసి తుడిచి పెట్టి తీరుతామని ప్రకటించింది. షిఫా ఆస్పత్రి కాంప్లెక్స్‌పై భారీ దాడికి సైన్యం సిద్ధమవుతున్నట్టు వార్తలు వస్తుండటం తెలిసిందే. హమాస్ దురాగతాలు ఐసిస్‌ను మించిపోయాయని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ దుయ్యబట్టారు. ఆస్పత్రులనే ప్రధాన స్థావరాలుగా మార్చుకునే నైచ్యానికి ఒడిగట్టారని మండిపడ్డారు. ఈ ఆరోపణలను హమాస్ ఖండించింది.

గాజాకు స్టార్‌లింక్ కనెక్టివిటీ

గాజాలో పాలస్తీనియన్లకు కనీస సౌకర్యాలు అందించేందుకు ప్రయత్నిస్తున్న అంతర్జాతీయ సంస్థలకు స్టార్‌లింక్ నెట్‌వర్క్ ద్వారా ఇంటర్నెట్ తదితర కనెక్టివిటీ సౌకర్యం కల్పిస్తామని టెస్లా చీఫ్ ఎలాన్ మస్క్ శనివారం ప్రకటించారు. గాజాలో అన్ని సమాచార సదుపాయాలనూ ధ్వంసం చేయడం దారుణమంటూ అమెరికా నేత అలెగ్జాండ్రియా ఒకాసియో కొరెట్జ్ చేసిన వ్యాఖ్యలకు స్పందనగా మస్క్ ఈ మేరకు ప్రకటన చేశారు. స్టార్ లింక్ మస్క్ తాలూకు అంతరిక్ష ప్రయోగాల సంస్థ స్పేస్ ఎక్స్‌కు చెందిన ఉపగ్రహ నెట్‌వర్క్ వ్యవస్థ.

7,700 దాటిన మృతులు

- అక్టోబర్ 7న మొదలైన ఇజ్రాయెల్–హమాస్ పోరాటంలో గాజాలో మృతి చెందిన పాలస్తీనియన్ల సంఖ్య ఇప్పటికే 7,700 దాటింది.
- వీరిలో చాలామంది బాలలు, మహిళలేనని పాలస్తీనా ప్రకటించింది.
- శుక్రవారం సాయంత్రం నుంచే కనీసం 550 మందికి పైగా మరణించినట్టు సమాచారం.
- గతంలో ఇజ్రాయెల్–హమాస్ మధ్య జరిగిన నాలుగు పోరాటాల్లోనూ కలిపి దాదాపు 4,000 మంది మరణించినట్టు అంచనా!
- అక్టోబర్ 7న హమాస్ జరిపిన మెరుపు దాడిలో 1,400 మంది దాకా ఇజ్రాయెలీలు మరణించడం తెలిసిందే. వీరిలో 311 మంది సైనికులని ప్రభుత్వం ప్రకటించింది.

సర్వం స్తంభించింది...

ఇజ్రాయెల్ దాడుల ధాటికి గాజాలో సమాచార వ్యవస్థ పూర్తిగా కుప్పకూలింది. దాంతో వైద్య సేవలు పూర్తిగా పడకేసినట్టు ఆరోగ్య శాఖ అధికార ప్రతినిధి అష్రఫ్ అల్‌ఖిద్రా తెలిపారు.

- అంబులెన్స్‌లకు సమాచారమివ్వడం అసాధ్యంగా మారిపోయింది.
- అవసరమైన చోట్లకు ఎమర్జెన్సీ బృందాలను పంపడం నిలిచిపోయింది.
- ఇజ్రాయెల్ సైనిక వాహనాల హోరు, బాంబుల మోతల మధ్యే వైద్య బృందాలతో కూడిన వాహనాలు క్షతగాత్రుల కోసం చెదురుమదురుగా వెదుకులాడుతున్నాయి.
- చాలాచోట్ల గాయపడ్డవారిని పౌరులే తమ వాహనాలపై ఆస్పత్రులకు చేరుస్తున్నారు.
- బాంబు దాడుల ధాటికి నేలమట్టమవుతున్న ఒక వీధిలో నుంచి పాలస్తీనియన్లు హాహాకారాలు చేస్తూ పరుగులు తీస్తుండటం స్థానిక మీడియా విడుదల చేసిన వీడియోలో కనిపిస్తోంది. గాయాలతో కుప్పకూలి అల్లాడుతున్న ఒక వ్యక్తి అంబులెన్స్ అని అరుస్తుండటం అందులో కనిపిస్తోంది.
- తాము కేవలం హమాస్ మిలిటెంట్‌లను మాత్రమే లక్ష్యం చేసుకుని దాడులకు దిగుతున్నామని ఇజ్రాయెల్ స్పష్టం చేసింది. కానీ వారు పౌరులను అడ్డుపెట్టుకుంటున్నారని ఆరోపించారు.

బందీల బంధువుల నిరసన

అక్టోబర్ 7న హమాస్ మిలిటెంట్లు చెరపట్టిన 200 మంది పై చిలుకు ఇజ్రాయెలీల బంధువులు టెల్ అవీవ్ నగరంలో నిరసనకు దిగారు. ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ వచ్చి తమ గోడు వినాలంటూ నినాదాలు చేశారు. బందీలను విడిపించి వెనక్కు తీసుకొచ్చే ఆలోచన ఎవరూ చేయడం లేదంటూ మండిపడ్డారు.

- హమాస్ చెరలో 229 మంది ఉన్నట్టు సైనిక అధికార ప్రతినిధి హగరీ నిర్ధారించారు. అయితే వారిని విడుదల చేస్తే కాల్పులు విరమిస్తామని ప్రతిపాదించినట్టు వస్తున్న వార్తలను తోసిపుచ్చారు.
- ఖతర్, ఈజిప్ట్ మధ్యవర్తిత్వం ఫలితంగా నలుగురు బందీలను హమాస్ ఇటీవల విడుదల చేయడం తెలిసిందే.



దక్షిణ గాజా నుంచి వలస వచ్చిన వారి కోసం రఫాలో గ్యాస్ కొరతతో కట్టెల పొయ్యిలపై సిద్ధమవుతున్న వంటలు



గాజా స్ట్రిప్‌లో తాగు నీటి కోసం పాలస్తీనియన్ల అవస్థలు

నవంబర్ 2న హాజరుకండి

- ఇక గడువు పొడిగించేది లేదు
- ఎంపీ మొయిత్రాకు తెలిపిన ఎథిక్స్ కమిటీ

న్యూఢిల్లీ: డబ్బులు తీసుకుని పార్లమెంట్‌లో ప్రశ్నలు అడిగినట్లు వచ్చిన ఆరోపణలపై మౌఖిక సాక్ష్యమిచ్చేందుకు నవంబర్ 2న తమ ముందుకు రావాలని టీఎంసీ ఎంపీ మహువా మొయిత్రాను ఎథిక్స్ కమిటీ కోరింది. వివిధ కార్యక్రమాల్లో బిజీగా ఉన్నందున అక్టోబర్ 31కి బదులుగా నవంబర్ 5న హాజరయ్యేందుకు అవకాశమివ్వాలని శుక్రవారం ఎంపీ మొయిత్రా ఎథిక్స్ కమిటీకి లేఖ రాసిన విషయం తెలిసిందే. దీనిపై ఎథిక్స్ కమిటీ చైర్ పర్సన్, బీజేపీ ఎంపీ వినోద్ కుమార్ సోంకార్ స్పందించారు. పార్లమెంటు, ఎంపీల గౌరవానికి సంబంధించిన అంశమైనందున నవంబర్ 2వ తేదీన తప్పనిసరిగా హాజరు కావాలని ఎంపీని కోరారు. ఆ తర్వాత గడువు పొడిగించేది లేదని స్పష్టం చేశారు. కాగా, ఎంపీ మొయిత్రాపై లంచం ఆరోపణలు చేసిన బీజేపీ ఎంపీ దుబే, మొయిత్రా ఒకప్పటి స్నేహితుడు, లాయర్ జై అనంత్ దేహద్రాయ్ గురువారం ఎథిక్స్ కమిటీ ఎదుట హాజరయ్యారు.

హీరానందానీకి లాగిన్ ఐడీ ఇచ్చింది నిజమే

లంచం ఆరోపణలపై ఎంపీ మొయిత్రా పీటీఐతో మాట్లాడారు. తనపై వారిద్దరూ తప్పుడు, పరువు నష్టం ఆరోపణలు చేసినందున కమిటీ ఎదుట హాజరై వాదన వినిపిస్తానన్నారు. అదానీ గ్రూప్‌తో పాటు మోదీని టార్గెట్ చేసేందుకు మొయిత్రాకు లంచం ఇచ్చారనే ఆరోపణలను అంగీకరిస్తూ హీరానందానీ ఎథిక్స్ కమిటీకి అఫిడవిట్ సమర్పించిన విషయం ప్రస్తావించగా.. దీని వెనుక అదానీ గ్రూప్ హస్తం ఉందని మొయిత్రా అన్నారు. పార్లమెంటరీ పోర్టల్ ఐడీ వివరాలను వ్యాపారి హీరానందానికి ఇచ్చిన విషయం నిజమేనని ఆమె ఒప్పుకున్నారు. తనకు సౌకర్యంగా ఉండేందుకే ఆయనకిచ్చానే తప్ప, ఈ విషయంలో ఎటువంటి లాభాపేక్ష లేదని పేర్కొన్నారు. లాగిన్ ఐడీ వివరాలను ఇతరులకు వెల్లడించడం దేశ భద్రతకు ప్రమాదకరం అంటూ దుబే ఆరోపణలు చేశారు.

తీర్మానానికి భారత్ దూరం

- ఉగ్రవాదం మాయని మచ్చే
- హింస పరిష్కారం కాదు
- భారత ప్రతినిధి పటేల్

ఐక్యరాజ్యసమితి: గాజాపై ఇజ్రాయెల్ దాడికి వ్యతిరేకంగా ఐక్యరాజ్యసమితిలో ప్రవేశపెట్టిన తీర్మానంపై ఓటింగ్‌కు భారత్ దూరంగా ఉంది. మొత్తం 193 దేశాలున్న ఐరాస జనరల్ అసెంబ్లీలో 45 దేశాలు ఓటింగ్‌కు దూరంగా ఉండగా 120 దేశాలు తీర్మానానికి మద్దతుగా, 14 దేశాలు వ్యతిరేకంగా ఓటేశాయి. మిగతావి ఓటింగ్‌లో పాల్గొనలేదు. అయితే ఉగ్రవాదం మానవాళి పట్ల ఎప్పటికీ మాయని మచ్చేనని భారత్ పునరుద్ఘాటించింది. ''ఉగ్రవాదానికి సరిహద్దుల్లేవు. జాతి, జాతీయత లేవు. అందుకే కారణమేదైనా సరే, మతిలేని ఉగ్రవాద చర్యలకు ఎవరూ మద్దతివ్వరాదు. ఈ విషయంలో ప్రపంచమంతా ఒక్కతాటిపై ఉండాలి''అని పిలుపునిచ్చింది. ఇజ్రాయెల్, హమాస్ తక్షణం పోరుకు స్వస్తి చెప్పాలని తీర్మానం పిలుపునిచ్చింది. గాజాకు అన్ని రకాల సాయం నిర్నిరోధంగా, పూర్తిస్థాయిలో, సురక్షితంగా అందేలా చర్యలు తీసుకోవాలని కోరింది. బందీలను తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేసింది. తీర్మానాన్ని జోర్డాన్ రూపొందించింది. అందులో హమాస్ పేరును ప్రస్తావించకపోవడాన్ని అమెరికా తప్పుబట్టింది.

చర్చలతోనే పరిష్కారం: భారత్

ఐరాసలో మన దేశ ఉప శాశ్వత ప్రతినిధి యోజనా పటేల్ తీర్మానంపై చర్చలో భారత్ తరఫున పాల్గొన్నారు. అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ దాడికి దిగడం ప్రపంచాన్ని షాక్‌కు గురి చేసిన పరిణామమన్నారు. దాన్ని అందరూ ఖండించాల్సి ఉందని చెప్పారు. విభేదాలు, వివాదాలను చర్చల ద్వారానే పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. 'అలాగాకుండా పలు దేశాలు పరస్పరం హింసాకాండకు దిగుతుండటం ఆందోళనకరం. మానవతా విలువలకు పాతరేసే స్థాయిలో హింస, ప్రాణ నష్టం చోటుచేసుకుంటుండటం శోచనీయం. రాజకీయ లక్ష్యాల సాధనకు హింసను మార్గంగా చేసుకోవడం శాశ్వత పరిష్కారాలు ఇవ్వజాలదు'అని స్పష్టం చేశారు. 'ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించరాదు. ఈ విషయంలో దేశాలు పరస్పర విభేదాలను కూడా పక్కన పెట్టాలి'అని పిలుపునిచ్చారు. ఐరాస జనరల్ అసెంబ్లీలో జరిగని చర్చలు ఉగ్రవాదానికి, హింసకు వ్యతిరేకంగా స్పష్టమైన సందేశమిచ్చాయని అభిప్రాయపడ్డారు. తక్షణం బందీలను విడిచిపెట్టాలని హమాస్‌కు సూచించారు. గాజాకు భారత్ కూడా మానవతా సాయం అందించిందని పటేల్ తెలిపారు. స్వతంత్ర పాలస్తీనా దేశం ఏర్పాటే ఘర్షణకు పరిష్కారమన్నది ముందునుంచీ భారత్ వైఖరి అని స్పష్టం చేశారు. 38 టన్నుల మేరకు ఔషధాలు, పరికరాలు, నిత్యావసరాలను పంపినట్టు చెప్పారు. ఇరుపక్షాలు హింసకు స్వస్తి చెప్పి తక్షణం నేరుగా చర్చలు మొదలు పెట్టాలని కోరారు.

హమాస్ పేరు ప్రస్తావించనందుకే...!



ఐరాసలో జోర్డాన్ ప్రవేశపెట్టిన తీర్మానంలో హమాస్ పేరును ప్రస్తావించనందుకే దానిపై ఓటింగ్‌కు భారత్ దూరంగా ఉన్నట్టు సమాచారం. ఇజ్రాయెల్, అమెరికా తదితర దేశాలు తీర్మానానికి వ్యతిరేకంగా ఓటేశాయి. చైనా, ఫ్రాన్స్, రష్యా తదితర దేశాలు అనుకూలంగా ఓటేయగా భారత్‌తో పాటు కెనడా, జర్మనీ, బ్రిటన్, జపాన్, ఉక్రెయిన్ తదితర దేశాలు దూరంగా ఉన్నాయి. తీర్మానానికి కెనడా ప్రతిపాదించిన కీలక సవరణకు భారత్ మద్దతిచ్చింది. ''ఇజ్రాయెల్‌పై హమాస్ దాడిని, వందల మందిని బందీలుగా తీసుకోవడాన్ని ఏకగ్రీవంగా ఖండిస్తున్నాం. వారిని తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం ''అని తీర్మానంలో చేర్చాలని భారత్ కోరింది. భారత్‌తో పాటు మొత్తం 87 దేశాలు సవరణకు అనుకూలంగా, 55 దేశాలు వ్యతిరేకంగా ఓటేశాయి. 23 దేశాలు దూరంగా ఉన్నాయి. మూడింట రెండొంతుల మెజారిటీ రాకపోవడంతో సవరణ ఆమోదం పొందలేదు.

అంత పెద్ద పేరా.. కుదరదు

మాడ్రిడ్: స్పెయిన్‌లోని ఓ రాచకుటుంబానికి చెందిన రాకుమారుడు తన కుమార్తెకు ఏకంగా 157 అక్షరాలతో సుదీర్ఘంగా ఉండే వెరైటీ పేరు పెట్టారు. స్పెయిన్‌లోని ఆల్బా రాజ్య వారసుడు, 17వ హ్యూస్కర్ డ్యూక్ ఫెర్నాండో ఫిట్జ్–జేమ్స్ స్టువర్ట్, సోఫియా దంపతులకు ఇటీవల కూతురు జన్మించింది. ఫెర్నాండో ఆమెకు ప్రత్యేకంగా ఉండే ఏకంగా 25 పదాలు, 157 అక్షరాలతో కూడిన.. పొడవాటి పేరు పెట్టారు. అదేమిటంటే.. సోఫియా ఫెర్నాండా డొలొరెస్ కయెటనా టెరెసా ఏంజెలా డీ లా క్రుజ్ మికేలా డెల్ శాంటిసిమో సక్రామెంటో డెల్ పర్పెటువో సొకొర్రో డీ లా శాంటిసిమా ట్రినిడాడ్ వై డీ టొడొస్ లాస్ సాంటోస్'. ఇంతవరకు బాగానే ఉన్నా, ఈ పేరును అధికారికంగా రిజిస్టర్ చేసేందుకు స్పెయిన్ అధికారులు మాత్రం అంగీకరించడంలేదు. నిబంధనలకు లోబడి చిన్నగా ఉండే పేరును కూతురికి పెట్టుకోవాలని, అప్పుడే రికార్డుల్లో నమోదు చేస్తామని రాకుమారుడికి అధికారులు సూచించారు. దీనిపై రాకుమారుడు స్పందించాల్సి ఉంది.

ఆ ఇరాన్ యువతి మృతి



దుబాయ్: ఇరాన్‌లో కొద్ది వారాల కింద హిజాబ్ ధరించకుండా మెట్రో రైల్లో ప్రయాణిస్తూ అంతుబట్టని రీతిలో తీవ్ర గాయాలపాలైన టీనేజ్ యువతి మరణించింది. కొద్ది రోజుల కోమా అనంతరం ఆమె తుదిశ్వాస విడిచినట్టు ప్రభుత్వ మీడియా శనివారం ఈ మేరకు వెల్లడించింది. అర్మిత గెర్వాండ్ అనే ఆ యువతి అక్టోబర్ 1న టెహ్రాన్‌లో మెట్రోలో ప్రయాణిస్తూ గాయపడింది. ఆమె ట్రైన్‌లోంచి ప్లాట్‌ఫాంపైకి వచ్చి పడుతున్న వీడియో బయటికి వచ్చింది. మెట్రోలో ఏమైందో ఇప్పటిదాకా బయటికి రాలేదు. హిజాబ్ ధరించనందుకే పోలీసులు ఆమెకు ఈ గతి పట్టించి ఉంటారని హక్కుల సంఘాలు మండిపడుతున్నాయి. ఏడాది కింద ఇలాగే హిజాబ్ ధరించనందుకు 22 ఏళ్ల మహ్సా అమినీని మోరల్ పోలీసులు తీవ్రంగా కొట్టడం, ఆమె జైల్లో మరణించడం, దానిపై దేశవ్యాప్తంగా తీవ్రస్థాయిలో నిరసనలు, ఆందోళనలు పెల్లుబుకడం తెలిసిందే. ఈ నేపథ్యంలో గెర్వాండ్ మృతితో మళ్లీ అలాంటి పరిస్థితులు తలెత్తుతాయన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

పెరుగుతున్న ఉల్లి ఘాటు

సాక్షి, న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా ఉల్లి ఘాటెక్కుతోంది. ఉత్తర భారతంలోని ఢిల్లీ సహా ఉత్తర్‌ప్రదేశ్, హరియాణా రాష్ట్రాల్లో నవరాత్రులు ముగిసిన అనంతరం నుంచి ధరలు పెరుగుతున్నాయి. పది రోజుల కిందటి వరకు ఢిల్లీలో కిలో ఉల్లి ధర రూ.30–40 వరకు ఉండగా ఇప్పుడు రూ.60–70కి చేరుకుంది. ఈ ధర నవంబర్ తొలివారం ముగిసేనాటికి ఏకంగా రూ.100 మార్కును చేరే ప్రమాదం ఉందని మార్కెట్ వర్గాలు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఉల్లి సరఫరాలో కీలకంగా ఉన్న మహారాష్ట్రలోని నాసిక్ మార్కెట్లకు సరఫరా తగ్గిందని, ఈ కారణంగా ధరలు పెరుగుతున్నాయని వారు వాదిస్తున్నారు. ధరల దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం బఫర్ స్టాక్ నుంచి 1.70 లక్షల టన్నుల ఉల్లి నిల్వలను మార్కెట్‌లోకి విడుదల చేసింది. మరింత స్టాక్‌ను విడుదల చేసే అవకాశాలున్నాయని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. శనివారం ఢిల్లీలోని 400 సఫల్ రిటైల్ స్టోర్లలో కేజీ ఉల్లి రూ.67కు విక్రయించారు. బుధవారం ఇవే స్టోర్లలో రూ.54–56 పలికిన కిలో ఉల్లి ఇప్పుడు హఠాత్తుగా పైకి ఎగిసింది. నేషనల్ కోఆపరేటివ్ కన్జ్యూమర్స్ ఫెడరేషన్(ఎన్‌సీసీఎఫ్), జాతీయ వ్యవసాయ సహకార మార్కెటింగ్ సమాఖ్య(నాఫెడ్) సొంత ఔట్‌లెట్లు, వాహనాల్లో మాత్రం సబ్సిడీ రేటుకే కేజీ ఉల్లిని రూ.25కే విక్రయిస్తుండం విశేషం. కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం శనివారం దేశవ్యాప్తంగా కేజీ ఉల్లి సగటు ధర రూ.45 మాత్రమే.

మళ్లీ అధికారమిస్తే ఉచిత విద్య

ఛత్తీస్‌గఢ్‌లో రాహుల్ గాంధీ హామీ



రాయ్‌పూర్: కాంగ్రెస్‌కు మరోసారి అధికారమిస్తే పాఠశాల, కళాశాల విద్యను ఉచితంగా అందజేస్తామని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రకటించారు. తునికాకు సేకరించే వారికి ఏడాదికి రూ.4 వేలు అందజేస్తామని కూడా ఆయన హామీ ఇచ్చారు. గిరిజన ప్రాబల్య బస్తర్ ప్రాంతంలోని కాంకేర్ జిల్లా భానుప్రతాప్‌పూర్ నియోజకవర్గంలో శనివారం జరిగిన ఎన్నికల ర్యాలీలో ఆయన ప్రసంగించారు. 'కాంగ్రెస్ పార్టీని మళ్లీ గెలిపిస్తే మీ కోసం మేం పెద్ద నిర్ణయం తీసుకుంటాం. కేజీ నుంచి పీజీ వరకు ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఉచిత విద్యను అందిస్తాం. ఒక్క పైసా కూడా చెల్లించనవసరం లేకుండా చదివిస్తాం' అని రాహుల్ చెప్పారు. తునికాకులు సేకరించే వారికి ఏడాదికి రూ.4 వేలు అందజేస్తామన్నారు. కేంద్రంలో తమ పార్టీ అధికారంలోకి వస్తే కులగణన చేపడుతుందని స్పష్టం చేశారు. ఎప్పుడూ ఓబీసీల (ఇతర వెనుకబడిన కులాలు) గురించి మాట్లాడే ప్రధాని మోదీ, కులగణన అంటే ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. బీజేపీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం ఇద్దరు, ముగ్గురు పారిశ్రామిక వేత్తల లబ్ధి కోసమే పనిచేస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ రైతులు, దళితులు, కార్మికులు, ఆదివాసీల కోసం పనిచేస్తుందని హామీ ఇచ్చారు. ఆదివాసీలను బీజేపీ వనవాసీలుగా పేర్కొనడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇది ఆదివాసీల చరిత్ర, భాష, సంస్కృతిపై జరుగుతున్న దాడిగా పేర్కొన్నారు.

ఆ హంతకుడు చనిపోయాడు

అమెరికా కాల్పుల నిందితుని ఆత్మహత్య!

లెవిస్టన్ (అమెరికా): అమెరికాలో రెండు రోజుల క్రితం విచ్చలవిడి కాల్పులతో 18 మందిని పొట్టన పెట్టుకున్న హంతకుడు రాబర్ట్ కార్డ్ (40) మరణించాడు. కాల్పుల ఘటన జరిగిన లిస్బన్‌కు సమీపంలోనే శుక్రవారం రాత్రి అతని మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నట్టు మైనే రాష్ట్ర గవర్నర్ జానెట్ మిల్స్, కమిషనర్ ఆఫ్ పబ్లిక్ సేఫ్టీ మైకేల్ సౌషుక్ ప్రకటించారు. 'అక్కడి రీ సైక్లింగ్ సెంటర్ సమీపంలో చెట్ల పొదల్లో శవాన్ని గమనించి స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. అది రాబర్ట్‌దిగా తేలింది. అతని శరీరంపై తూటా గాయాలున్నాయి' అని వివరించారు. రాబర్ట్ కాల్చుకుని చనిపోయిన్నట్టు భావిస్తున్నారు. దాంతో స్థానికులంతా ఊపిరి పీల్చుకున్నారు. ఆ రీ సైక్లింగ్ సెంటర్లో రాబర్ట్ గతంలో పని చేసినట్టు సమాచారం. రెండు రోజులుగా మూతబడ్డ స్కూళ్లు, దుకాణాల వంటివన్నీ రాబర్ట్ మృతి వార్త నేపథ్యంలో తెరుచుకున్నాయి. టెన్‌పిన్ బౌలింగ్ వేదిక వద్ద, సమీపంలోని బార్ అండ్ రెస్టారెంట్లో రాబర్ట్ విచ్చలవిడిగా కాల్పులకు దిగడం తెలిసిందే. ఈ ఘటనలో గాయపడ్డ 13 మందిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. రాబర్ట్ తన కొడుక్కు రాసిన సూసైడ్ లెటర్‌ను కూడా అతని ఇంట్లో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

సాక్షి 24|7 కర్ణాటక
KARNATAKA
ఆదివారం : 29 : అక్టోబర్ : 2023



జయ చాముండి

శనివారం సాయంత్రం మైసూరు చాముండి కొండపై చాముండేశ్వరి అమ్మవారి తెప్పోత్సవం. రథోత్సవం సందర్భంగా ఈ వేడుకను నిర్వహించారు

న్యూస్‌రీల్

దసరా ఉత్తమ శకటాలు ఇవే



మైసూరు: మైసూరు దసరా మహోత్సవాల్లో జంబూసవారీ ఊరేగింపులో పాల్గొన్న జిల్లాల శకటాల్లో విజేతలను ప్రకటించారు. ప్రథమ- ధార్వాడ, ద్వితీయ- చిక్కమగళూరు, తృతీయ- చామరాజనగర జిల్లాల శకటాలు నిలిచాయి. హాసన్, మండ్య, శివమొగ్గ శకటాలకు ప్రోత్సాహక బహుమతులను ప్రకటించారు. వివిధ శాఖల అధికారుల కమిటీ ఈ మేరకు నిర్ణయించింది.

తాళం ఇచ్చివెళ్తే.. బంగారం చోరీ

దొడ్డబళ్లాపురం: ఇంటికి వేసిన తాళం అలాగే ఉంది, కానీ ఇంట్లో దాచిన బంగారం మాయమైంది. ఈ సంఘటన నెలమంగల తాలూకా దాబస్‌పేట పరిధిలో చోటుచేసుకుంది. టీచర్స్ కాలనీలో నివసిస్తున్న శశికళ అనే మహిళ మైసూరు దసరా ఉత్సవాలకు కుటుంబంతో సహా వెళ్లారు. 48 గ్రాముల మాంగల్యం చైను, 9 గ్రాముల మరో చైను వంటింట్లోని స్టీల్ వాటర్ జగ్గులో దాచారు. ఇంటి తాళాన్ని అదే ఇంట్లో అద్దెకు ఉండే పునీత్ అనే యువకునికి ఇచ్చి వెళ్లారు. 26న రాత్రి ఇంటికి తిరిగి వచ్చి చూడగా జగ్గులోని బంగారు సొత్తు మాయమైంది. పునీత్‌ను ప్రశ్నిస్తే తాను ఇంటి తాళంచెవి తలుపుల వద్ద ఉన్న పాత్రలో ఉంచానని, ఏమీ తెలియదని చెప్పాడు. శశికళ దాబస్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

కేపీఎస్సీ పరీక్షల్లో ముగ్గురు అరెస్టు



బెంగళూరులోని ఓ కేంద్రంలో పరీక్ష రాస్తున్న అభ్యర్థులు

రాయచూరు రూరల్: వివిధ ప్రభుత్వ పోస్టుల భర్తీ కోసం రాష్ట్రమంతటా పరీక్షలు నిర్వహించారు. యాదగిరి జిల్లాలో కూడా శనివారం అభ్యర్థులు కర్ణాటక పబ్లిక్ సర్వీస్ కమిషన్(కేపీఎస్సీ) పరీక్షలను రాశారు. కొందరు అభ్యర్థులు ప్రభుత్వ కొలువుల కోసం కాపీ కొట్టేందుకు వెనుకాడలేదు. జిల్లాలో అఫ్జల్‌పూర్‌కు చెందిన పుట్ట అనే అభ్యర్థితో పాటు మరో ఇద్దరు బ్లూటూత్ వాడి పరీక్షలు రాస్తుండగా ఇన్విజిలేటర్ పట్టుకొని పోలీసులకు అప్పగించారు. ఈ ఘటనలో సూత్రధారులెవరు? అనేది, బ్లూటూత్ వాడి పరీక్షలు రాసిన అభ్యర్థులను విచారిస్తున్నట్లు యాదగిరి జిల్లా ఎస్పీ తెలిపారు.

40 అక్రమ కట్టడాలకు నోటీసులు

బనశంకరి: బెంగళూరు మహదేవపురలో ఒక బిల్డర్ నిర్మిస్తున్న 40 అక్రమ కట్టడాలను తొలగించాలని బీబీఎంపీ అధికారులు ఆదేశించారు. మహదేవపుర వలయంలోని వైట్ రోజ్ లేఔట్‌లో 40కి పైగా అనధికార కట్టడాలు నిర్మిస్తున్నట్లు నిర్ధారణ కావడంతో నోటీసులు జారీచేశామన్నారు. డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ సూచనల మేరకు సదరు బిల్డర్ చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఈ మేరకు మహదేవపు జాయింట్ కమిషనర్ దాక్షాయణి నోటీసులు జారీచేశారు. పేయింగ్ గెస్ట్ వసతికట్టడం, వాణిజ్య కట్టడం ఇక్కడ నిర్మాణంలో ఉన్నాయి. తప్పుడు సమాచారం ఇచ్చి వాటికి ప్లాన్ మంజూరు, కరెంటు, కొళాయి వసతులను పొందారని తెలిపారు.

హస్తంలో మథనం





అధికార కాంగ్రెస్‌లో ఓ విధమైన వేడి అలముకొంది. ఒకవైపు ఎమ్మెల్యేలను కూడగట్టి సర్కారును పడదోయాలని ప్రతిపక్ష బీజేపీ కుట్ర పన్నుతోందని ఆరోపణలు. మరోవైపు తమ నాయకుడు డీకే శివకుమారే, రెండున్నరేళ్ల కాలానికి ఆయనే సీఎం అని కొందరు ఎమ్మెల్యేలు గళమెత్తారు. ఈ రెండింటిని ఎలా ఎదుర్కోవాలా అని సీఎం సిద్దరామయ్య తన సన్నిహిత మంత్రులతో హోంమంత్రి ఇంట్లో మంతనాలు జరిపారు.

- ఇంటా, బయటా శరవేగంగా పరిణామాలు
- సీఎం, కొందరు మంత్రుల విందు భేటీ
- ఆపరేషన్, డీకే గురించి చర్చలు!
- ఆపరేషన్ కమలం వృథా: డీసీఎం శివ



డీకే, సిద్ధు.. ఎవరి టైం ఎలా ఉందో మరి!

శివాజీనగర: బెంగళూరులో హోం మంత్రి జీ.పరమేశ్వర్ ఇంటిలో ముఖ్యమంత్రి సిద్దరామయ్య, కొందరు మంత్రులు విందు సమావేశం కావడం రాజకీయంగా కుతూహలానికి కారణమైంది. సీఎం సిద్దరామయ్య, జీ.పరమేశ్వర్, ప్రజాపనుల శాఖ మంత్రి సతీశ్ జార్కిహొళి, సాంఘిక సంక్షేమ మంత్రి హెచ్.సీ.మహదేవప్పలు విందు భేటీ జరిపారు. ఇందులో డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ లేకపోవడం ఆయన వర్గాన్ని అసంతృప్తికి గురిచేస్తోంది. రాష్ట్ర సర్కారును పడగొట్టేందుకు బీజేపీ ప్రయత్నాలు చేస్తోందనే ఆరోపణలు, అలాగే డీకే శివకుమార్ సీఎం కావాలని పలువురు ఎమ్మెల్యేల డిమాండ్లు ఇందులో చర్చకు వచ్చినట్లు సమాచారం. డిప్యూటీ సీఎం పోస్టులు తమకూ కావాలని సతీశ్ జార్కిహొళి, పరమేశ్వర్‌లు అప్పుడప్పుడు చెబుతున్నారు. సర్కారు ఏర్పడి ఇంకా ఆరు నెలలే అయ్యింది. ఇంతలోనే అస్థిరత ఏర్పడినట్లు వదంతులు చెలరేగుతున్నాయి. వాటితో పాటు కాంగ్రెస్‌లోని గందరగోళాలకు తెర దించేందుకు సీఎం, మంత్రులు చర్చించారని తెలిసింది. కాగా, సీఎం స్పందిస్తూ, ఈ విందులో ఎలాంటి రాజకీయ చర్చ జరుపలేదు. పరమేశ్వర్ భోజనానికి ఆహ్వానిస్తే, వెళ్లాం. దీనికి రాజకీయ రంగును పూయవద్దు అన్నారు. పరమేశ్వర్ కూడా ఇదే మాటలు చెప్పడం గమనార్హం.

బీజేపీ కుట్రలు ఫలించవు: డీకేశి

రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు బీజేపీ జరిపే ప్రయత్నాలు ఫలించవని డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ అన్నారు. శనివారం హైదరాబాద్‌కు వెళ్లే ముందు ఆయన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. మా ప్రభుత్వాన్ని కూల్చేందుకు బీజేపీ జరుపుతున్న కుట్ర తెలుసు. దీని వెనుక పెద్ద పెద్ద నాయకులు ఉన్నారు. అయినా కానీ సర్కారును కూల్చలేరు అన్నారు. మొదటి నుంచి బీజేపీ మా ఎమ్మెల్యేలను ప్రలోభపెడుతోందని మండ్య ఎమ్మెల్యే రవి గణిగ చేసిన ఆరోపణలను ప్రస్తావించారు. ప్రలోభాలను అసెంబ్లీలోనే బహిర్గతం చేస్తామన్నారు. కాగా, నేను సీఎం కావాలని ఎవరైనా ఎమ్మెల్యే ప్రకటిస్తే కేపీసీసీ చీఫ్‌గా వారికి క్రమశిక్షణా నోటీస్ జారీ చేయనున్నట్లు డీకే హెచ్చరించారు. ఇప్పటికే ఎమ్మెల్యేలు, నాయకులకు పార్టీ అంతర్గత విషయాలను మీడియా ముందు మాట్లాడరాదని సూచించామన్నారు.

మంత్రి పదవి, రూ. 50 కోట్ల ఆఫర్: గణిగ

బీజేపీ నాయకులు తమ ఎమ్మెల్యేల వద్ద మాట్లాడిన ప్రలోభాల సాక్ష్యాలను మరో రెండు రోజుల తరువాత మీడియా ముందు పెడతానని మండ్య కాంగ్రెస్ ఎమ్మెల్యే రవి గణిగ తెలిపారు. మండ్యలో శనివారం విలేకరులతో మాట్లాడిన ఆయన, ప్రభుత్వాన్ని కూల్చేందుకు ఒక్కో కాంగ్రెస్ ఎమ్మెల్యేకు మంత్రి పదవి, రూ. 50 కోట్ల ఆఫర్ ఇచ్చారు. సీఎం, డీసీఎంతో మాట్లాడిన రెండు రోజుల తరువాత మీడియా ముందు వస్తానన్నారు. ఒక ఎమ్మెల్సీ, యడియూరప్ప పీఏ సంతోష్, బెళగావి మాజీ మంత్రి ఒకరు బెంగళూరులోని గోల్డ్ ఫించ్ హోటల్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కలిసి ప్రలోభాలకు గురి చేశారని ఆరోపించారు.

డీకేశి వెంట 70 మంది ఎమ్మెల్యేలు: శివగంగ

డీసీఎం డీకే శివకుమార్‌కు కాంగ్రెస్‌లో 70 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉందని దావణగెరె జిల్లా చన్నగిరి కాంగ్రెస్ ఎమ్మెల్యే శివగంగా బసవరాజ్ అన్నారు. ఈ ఐదేళ్లలో ఆయనను తప్పకుండా ముఖ్యమంత్రిని తప్పకుండా చేస్తామని ప్రకటించి హస్తంలో వేడిని పెంచారు. అధికార పంపకం, పార్టీ, ప్రభుత్వం గురించి ఎమ్మెల్యేలు, నాయకులు బహిరంగ వ్యాఖ్యలు చేయరాదని శనివారం ఉదయమే సీనియర్లు కఠినమైన హెచ్చరికలు చేశారు. వీటిని బేఖాతరు చేస్తూ శివగంగా విలేకరులతో ఘాటుగా మాట్లాడారు. డీ.కే.శివకుమార్ వంద శాతం సీఎం అవుతారు. పార్టీలో 60- 70 మంది ఎమ్మెల్యేలు డీకేకి మద్దతుకు ఉన్నామని నేను మామూలుగానే చెప్పాను. ఆ మాటకొస్తే 135 మంది ఎమ్మెల్యేలు డీకేకి అండగా ఉన్నారు అని అన్నారు. అలాగని తాను మరొకరికి వ్యతిరేకం కాదన్నారు.

కళాకారుల జల నిరసన



మండ్య: తమిళనాడుకు కావేరి నీటిని వదలరాదంటూ మండ్య నగరంలో జిల్లా రైతు హితరక్షణ సమితి ఆధ్వర్యంలో ధర్నా సత్యాగ్రహం కొనసాగుతోంది. రైతులకు మద్దతుగా శనివారం డొళ్లు కుణిత కళాకారులు పాల్గొన్నారు. సర్ ఎంవి విగ్రహం వద్ద దీక్షా శిబిరానికి వచ్చి డోళ్లు వాయిస్తూ, నృత్యాలు చేస్తూ నిరసన తెలిపారు. సంతె కసలగెరె, కారసవాడిలకు చెందిన కళాకారులు తరలివచ్చారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

మత్తులో పర్యాటకుల రభస

దొడ్డబళ్లాపురం: మంచనబెలె డ్యాంకు వచ్చిన యువకుల గుంపు మద్యం మత్తులో స్థానిక యువకులపై దాడిచేసి పరారయ్యారు. మాగడి తాలూకాలోని మంచనబెలె డ్యాంకు వచ్చిన నలుగురు యువకులు బాగా మద్యం తాగి నిర్లక్ష్యంగా కారు నడిపారు. దీనిని ఇద్దరు స్థానిక యువకులు ప్రశ్నించగా వారిని ఇష్టానుసారం కొట్టారు. గాయపడ్డ యువకులు స్థానిక ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. పర్యాటకులు దాడి చేసిన వీడియోలు వ్యాప్తి అయ్యాయి. పోలీసులు నలుగురు యువకులను అరెస్టు చేశారు.



శనివారం రాష్ట్రమంతటా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. రాయచూరులో భారీ ఊరేగింపు

మతాధికారి ఇంట్లో జంతు చర్మాలు

యశవంతపుర: చిక్కమగళూరు జిల్లా బాబా బుడన్ గిరి దర్గాలో మతాధికారిగా పనిచేసే వ్యక్తి ఇంట్లో అటవీశాఖ అధికారులు తనిఖీలు చేయగా ఒక చిరుత చర్మం, జింక చర్మం లభించాయి. ఏసీఎఫ్ మోహన్, సిబ్బంది కలిసి చిక్కమగళూరు నగరంలోని మార్కెట్ రోడ్డులోని షాకాద్రి గౌస్ మోయిద్దీన్ ఇంటిలో సోదాలు చేశారు. ఆ సమయంలో ఆయన బెంగళూరుకు వెళ్లినట్లు తెలిసింది. చర్మాలను సీజ్ చేసి కేసు నమోదు చేశారు.



పట్టుబడిన చిరుత, జింక చర్మాలు

ఇళ్లలో ఉండడం సహజం

పశ్చిమ ఘాట్‌లలో నివసించే వారిళ్లలో పులిగోర్లు ఉండటం సహజమని మాజీ ఎమ్మెల్యే కుమారస్వామి అన్నారు. ఆయన శనివారం బెంగళూరులో విలేకర్లతో మాట్లాడారు. పులిగోరు వివాదంపై మాట్లాడుతూ నేను కూడా మలెనాడు ప్రాంతానికి చెందిన వ్యక్తినే. మానవుడు ఆదికాలం నుంచి వేటాడి జీవించాడు. 25 ఏళ్ల నుంచి అలాంటి వేటలు జరగడం లేదు. మలెనాడు ప్రాంతాలలో ఏదో ఒక వన్యజీవి వస్తువు ఇంటిలో ఉండటం సహజమన్నారు. వాటిని వేటాడి తెచ్చినదిగా భావించవద్దన్నారు.

చంద్ర గ్రహణం.. ఆలయాలకు తాళం

బనశంకరి: ఈ ఏడాది చివరి చంద్ర గ్రహణం శనివారం అర్ధరాత్రి 1.05 గంటల నుంచి మొదలై సుమారు 1:20 గంటల సేపు కొనసాగింది. గజకేసరి యోగంలో, అశ్విని నక్షత్రంలో వచ్చిన ఈ గ్రహణం 30 ఏళ్లకు ఒకసారి మాత్రమే ఏర్పడుతుందని పండితులు తెలిపారు. గ్రహణ నియమాల ప్రకారం బెంగళూరుతో పాటు రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాలు సాయంత్రం పూజల తరువాత మూసివేశారు. శ్రీరంగపట్టణ రంగనాథస్వామి, నిమిషాంబ ఆలయం మూసివేశారు. మంత్రాలయంలో మధ్యాహ్నం 12 తరువాత మూసివేశారు. కానీ స్వామి దర్శనానికి భక్తులకు అవకాశం కల్పించారు. మైసూరు చాముండేశ్వరి ఆలయంలో దర్శనాలను బంద్ చేశారు. ఆలయాల్లో అన్నదానాలు జరగలేదు.



ముందే అమ్మవారి తెప్పోత్సవం

సాధారణంగా శనివారం రాత్రి వెన్నెల రేయిలో జరపాల్సిన మైసూరు చాముండేశ్వరి దేవి తెప్పోత్సవాన్ని సాయంత్రం 5 గంటలకే నిర్వహించారు. బెంగళూరులోని బనశంకరీ దేవస్థానంలో పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక శాంతి పూజ నిర్వహించి మధ్యాహ్నం 3 గంటల నుంచి మూసివేశారు. ఆదివారం తెల్లవారు 4 గంటలకు మళ్లీ తెరుస్తారు. అలాగే మల్లేశ్వరం కాడు మల్లేశ్వర గుడిని సాయంత్రం 6 గంటల తరువాత మూసివేశారు. గవి గంగాధరేశ్వరస్వామి ఆలయంలో ఉదయం హోమం జరిపి భక్తులకు దర్శనాలు కల్పించాక 11 గంటలకు మూసివేశారు.



శీగె హున్నిమి సందర్భంగా హంపీ సమీపంలో హులిగె వద్ద తుంగభద్ర తీరాన భక్తుల పూజలు (కింద) హులిగె ఆలయంలో అమ్మవారి దర్శనానికి భక్తుల క్యూ



ఉత్సాహంగా.. ఉల్లాసంగా

- తుమకూరులో ఉద్యోగుల రాష్ట్రస్థాయి ఆటల పోటీలు

తుమకూరు: విధి నిర్వహణలో ఫైళ్లతో కుస్తీ పడుతూ ఉండే ఉద్యోగులు క్రీడామైదానంలో ఉత్సాహంగా గడిపారు. క్రీడలు అనేవి ప్రతి ఒక్క మనిషికి చాలా అవసరమని, అందువల్ల ఆటల్లో పాల్గొనడం ద్వారా మానసికంగా, దైహికంగా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని హోం మంత్రి జీ పరమేశ్వర్ అన్నారు. తుమకూరు నగరంలో ఉన్న మహాత్మగాంధీ క్రీడా మైదానంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల రాష్ట్ర స్థాయి క్రీడా, సాంస్కృతిక పోటీలను ఆయన ప్రారంభించారు. జిల్లాలో ఆటలకు పెద్దపీట వేస్తున్నట్లు, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో రాణించిన క్రీడాకారులు ఎంతోమంది ఉన్నారని చెప్పారు.

నృత్యాలు, ఆటల పోటీలు

ఈ సందర్భంగా మహిళా ఉద్యోగుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అన్ని జిల్లాల నుంచి పెద్దసంఖ్యలో పోటీదారులు పాల్గొన్నారు. ఉద్యోగుల కవాతు అలరించింది. కబడ్డీ, పరుగు, హైజంప్, గుండు విసరడం తదితర ఆటల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని సత్తా చాటుకున్నారు. సోమవారం సాయంత్రంతో ఈ పోటీలు ముగుస్తాయి.



మహిళా ఉద్యోగుల నృత్య ప్రదర్శన



కాగడాతో హోంమంత్రి, ఉద్యోగులు



వివిధ జిల్లాల ఉద్యోగుల కవాతు



కబడ్డీ పోటీలో ఆటగాళ్లు

సీసీ కెమెరాలు తప్పనిసరి

- హోటళ్లు, షాపులకు నగర పోలీస్ కమిషనర్ సూచన

బనశంకరి: బెంగళూరు నగర పరిధిలోని హోటల్స్, బార్ అండ్ రెస్టారెంట్, షాపుల్లో తప్పనిసరిగా సీసీటీవీ కెమెరాలను అమర్చాలి, లేదంటే యజమానులకు జరిమానా విధించడంతో పాటు వారిపై చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ బీ దయానంద హెచ్చరించారు. యలహంక ఉపనగర అంబేడ్కర్‌భవన్‌లో ఏర్పాటుచేసిన జన సమావేశంలో కమిషనర్ మాట్లాడారు. ప్రజా భద్రతా చట్టం ప్రకారం రోజుకు 100 మందికి పైగా ప్రజలు వచ్చే దుకాణాల్లో కచ్చితంగా సీసీటీవీ కెమెరా అమర్చాలనే నిబంధన ఉంది. ఆ సీసీ కెమెరాలను పోలీసుల మార్గదర్శనంలో అమర్చాలని తెలిపారు. నాణ్యమైన చిత్రాలు ఇచ్చే కెమెరాలను ఉపయోగించాలని సూచించారు. ఒక్కో సీసీ కెమెరా ఒక పోలీస్ వంటిందని అన్నారు.



కమిషనర్ దయానంద

రోడ్లపై పార్కింగ్ బెడద

సమావేశంలో పాల్గొన్న ప్రజలు పలు సమస్యలను ప్రస్తావించారు. రోడ్లపై వాహనాలను ఎక్కడపడితే అక్కడ నిలిపివేయడం వల్ల సమస్యలు వస్తున్నాయన్నారు. హోటల్, రెస్టారెంట్ల వద్ద ఇబ్బందిగా ఉంటోందన్నారు. దీనిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు కమిషనర్ ఆదేశించారు. అలాగే బేకరీల వద్ద యువకులు అడ్డాలుగా మార్చుకుని పొగ తాగడం, ఆడపిల్లలను వేధించడం ఎక్కువైందని పలువురు తెలిపారు. దీనిపై చాలా ఫిర్యాదులు అందాయని, బేకరీల వద్ద ధూమపానం నిషేధించామన్నారు. నో స్మోకింగ్ బోర్డులను బేకరీల్లో అమర్చాలని ఆదేశించారు. ప్రతి నెలా చివరి రోజు పోలీసులు అన్ని స్కూళ్లు, కాలేజీలకు వెళ్లి డ్రగ్స్ ముప్పుపై జాగృతం చేస్తారని తెలిపారు.



కలెక్షన్ మాస్టర్

యశవంతపుర: సీఎం అంటే కలెక్షన్ మాస్టర్ అనే బోర్డుతో ఫేస్‌బుక్‌లో పోస్టు పెట్టి సీఎం సిద్దరామయ్యను కించపరిచారంటూ బీజేపీ ఎమ్మెల్యే హరీశ్ పూంజపై బెళ్తంగడి పోలీసులు కేసు నమోదు చేశారు. సీఎం ఇంటి గేట్‌కు కలెక్షన్ మాస్టర్ సిద్దరామయ్య అనే బోర్డు ఉన్నట్లు ఎడిట్ చేసి పోస్టు చేశారు. దీనిపై కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారు.

క్లుప్తంగా

కవి శివారెడ్డికి ఘన సన్మానం



ప్రముఖ కవి శివారెడ్డిని సత్కరిస్తున్న దృశ్యం

బళ్లారిటౌన్: నగరంలో సమతా సాహితీ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ కవి కే.శివారెడ్డిని స్థానిక రాఘవ కళామందిరంలో ఘనంగా సత్కరించారు. అనంతరం శివారెడ్డి మాట్లాడుతూ ఇటీవల మానవ సంబంధాలు క్షీణిస్తుండడంతో మానవతను మరచి పోతున్నారన్నారు. మానవుడు విశ్వ మానవుడిగా ఎదిగేందుకు సాహిత్యం, కవిత్వం దోహదపడతాయన్నారు. మనిషిగా తీర్చేదిద్దేది విద్య అన్నారు. రాఘవ స్మారక సమితి కోశాధికారి ధనుంజయ, సమతా సాహితీ సభ్యులు రామాంజినేయులు, జీఆర్ వెంకటేశులు, ఎస్.వెంకమాంబ, సత్యనారాయణరెడ్డి, ఎర్రెప్ప, ప్రవీణ్‌కుమార్, లాల్‌రెడ్డి, రమణప్ప, రవీంద్ర, శ్రీనివాసులు, సురేంద్రబాబు, జీ.ప్రభాకర్, వెంకోబాచారి, మాధవీలత తదితరులు పాల్గొన్నారు.

సీఎం యోగితో నిఖిల్ భేటీ

బనశంకరి: జేడీఎస్ నేత నిఖిల్ కుమారస్వామి శుక్రవారం యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌ని లక్నోలో కలిసినట్లు ట్విట్టర్లో తెలిపారు. కర్ణాటకల ఇరుపార్టీల లోక్‌సభ ఎన్నికల పొత్తుల గురించి ప్రస్తావించారు. ఇది ఉత్తమ మార్గానికి నాంది అని యోగి అభినందించారని, ఆయన ఎంతో ప్రేమగా మాట్లాడారని నిఖిల్ తెలిపారు. యోగి ఆదిత్యనాథ్‌కు సీతారామ లక్ష్మణ ఆంజనేయ విగ్రహాలను అందజేశారు.

ఆపరేషన్ కమల కాంగ్రెస్ సృష్టే

• మాజీ మంత్రి శ్రీరాములు



హొసపేటె: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి స్పష్టమైన మెజార్టీ ఉన్నప్పుడు ఆపరేషన్ కమల చేయాల్సిన అవసరం లేదు, ఆ ఆరోపణలు కేవలం కాంగ్రెస్ ఎమ్మెల్యేల సృష్టి అని మాజీ మంత్రి బీ.శ్రీరాములు అన్నారు. శనివారం సాయంత్రం నగరంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో ఇప్పుడు 135 మంది ఎమ్మెల్యేలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు పెద్ద సంఖ్యలో ఉండడంతో ఎమ్మెల్యేలెవరికీ నిధులు రావడం లేదు. అందుకే ప్రజల దృష్టిని మళ్లించేందుకు కొందరు ఎమ్మెల్యేలు ఆపరేషన్ కమలాన్ని ప్రతిపాదిస్తున్నారన్నారు. కాంట్రాక్టర్ల నుంచి రూ.వందల కోట్లు ఐటీ దాడుల్లో చిక్కినా ప్రజలను దృష్టి మళ్లించేందుకు సొంత ఎమ్మెల్యేల ద్వారానే ఆపరేషన్ కమల నడుస్తోందని వ్యాఖ్యలు చేయిస్తున్నారన్నారు. కాంగ్రెస్‌లో సిద్దరామయ్య, డీకే శివకుమార్, పరమేశ్వర్, బీకే హరిప్రసాద్ తదితర వర్గాలు ఉన్నాయి. గతంలో కాంగ్రెస్ ఇంటికి 2 తలుపులు అనేవారు. ఇప్పుడు ఆరు తలుపులు ఉన్నాయని చమత్కరించారు.

డిజిటల్ విద్యకు పెద్దపీట వేయాలి

• గవర్నర్ గెహ్లాట్



మాట్లాడుతున్న గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్

సాక్షి,బళ్లారి: వర్సిటీలు గ్రామ స్థాయి నుంచి డిజిటల్ విద్యాభివృద్ధికి ప్రాధాన్యతను ఇవ్వాలని, మన సంస్కృతి, వారసత్వాలను కాపాడాలని గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్ అన్నారు. ఆయన శనివారం బెళగావి విశ్వేశ్వరయ్య టెక్నలాజికల్ యూనివర్సిటీ(వీటీయూ)లోని డాక్టర్ ఏ.పీ.జే అబ్దుల్ కలాం సభాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. పరిశోధనాధారిత ఉన్నత విద్యను కాపాడుకునేందుకు ప్రతి ఏటా ఇలాంటి ప్రత్యేక సమ్మేళనాలు నిర్వహించాలన్నారు. కాలానుగుణంగా ఉన్నత విద్య ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటోందన్నారు. దేశాభివృద్ధిలో, ఉన్నత విద్యలో డిజిటల్ సాంకేతికత గొప్ప పాత్ర పోషిస్తోందన్నారు. పేద విద్యార్థులకు ఉన్నత సాంకేతిక విద్య అత్యవసరం అన్నారు. దేశ ఆర్థికస్థితి పెంచేందుకు ఇలాంటి చర్యలు ఎంతో ఉపకరిస్తున్నాయన్నారు. ప్రస్తుతం ప్రపంచంలోనే ఆర్థికంగా 5వ స్థానంలో ఉన్నా, త్వరలో 3వ స్థానానికి చేరుకుంటామన్నారు. నేటి యువత స్వయం ఉపాధిపై దృష్టి సారించాలన్నారు.

వృద్ధులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు

హుబ్లీ: హుబ్లీ నవనగర్ సిటీ పార్క్ సమీపంలోని వివేకానంద ఆశ్రమంలో వృద్ధులకు ఉచిత ఆరోగ్య పరీక్షలను శనివారం నిర్వహించారు. ఏకదంత చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లా ఆస్పత్రి యువ వైద్యులు ఆశ్రమంలోని సుమారు 25 మంది అవ్వ, తాతలకు, ఇతర సిబ్బందికి ఈ పరీక్షలను జరిపారు. అందరూ వాకింగ్ చేయడం , మనశ్శాంతిగా ఉండటం అలవరుచుకోవాలని సూచించారు. అనంతరం ఉచిత మందులను కూడా పంపిణీ చేశారు. ఆశ్రమ ఉద్యోగులు రుద్రేష్, బసవరాజు పాల్గొన్నారు.

చెన్నపట్టణలో చెత్త ఉండొద్దు

దొడ్డబళ్లాపురం: చెన్నపట్టణ పరిధిలో నవంబరు 5 లోపు చెత్త సమస్య పరిష్కరించాలని ఎమ్మెల్యే హెచ్‌డీ కుమారస్వామి డిమాండ్ చేశారు. చెత్త సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఏ రోజు చెత్త ఆ రోజు తొలగించాలని తహసీల్దార్, నగరసభ కమిషనర్‌కు సూచించారు. చెత్త యార్డులుగా ఉన్న ప్రభుత్వ స్థలాలను స్వాధీనంలోకి తీసుకుని కంచె వేసి కాపాడాలని తెలిపారు. 13 ఏళ్ల నుంచి చెన్నపట్టణలో చెత్త సమస్య అలాగే ఉందని విమర్శించారు.

వాల్మీకి రామాయణం.. ఆదర్శప్రాయం



హొసపేటెలో మాట్లాడుతున్న మాజీ మంత్రి శ్రీరాములు



వాల్మీకి జయంతి ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే భరత్‌రెడ్డి తదితరులు



గంగావతిలో వాల్మీకి జయంతిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గాలి జనార్దన్‌రెడ్డి తదితరులు

• వాడవాడలా ఘనంగా ఆదికవి జయంతి
• పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు, సమాజ ప్రముఖులు, ప్రజలు

సాక్షి,బళ్లారి: ఆదికవి వాల్మీకి లిఖించిన రామాయణం అందరికీ ఆదర్శప్రాయమని పలువురు వక్తలు కొనియాడారు. వారు శనివారం నగరంలో ఏర్పాటు చేసిన వాల్మీకి జయంతిలో మాట్లాడారు. సంస్కృతంలో రామాయణాన్ని రాసిన తొలికవి కావడంతో ఆయన్ను ఆదికవిగా కీర్తిస్తున్నారన్నారు. 24 వేల పద్యాలను సంస్కృతంలో రాసిన ఘనత మహర్షి వాల్మీకికే దక్కుతుందన్నారు. తన నివాసంలో వాల్మీకి చిత్రపటానికి మాజీ మంత్రి శ్రీరాములు పూజలు చేసి నివాళి అర్పించారు. కాగా నగరంలో వివిధ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు, బ్యానర్లు వేసి వాల్మీకి జయంతిని జరిపారు. వాల్మీకి సర్కిల్ వద్ద మహర్షి వాల్మీకి విగ్రహానికి పెద్ద ఎత్తున పూలమాలలు వేసి జయంతిని ఆచరించారు. మున్సిపల్ హైస్కూల్ మైదానం నుంచి వాల్మీకి రథ యాత్రను నగర ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి ప్రారంభించగా, జిల్లాధికారి ప్రశాంత్‌కుమార్, ఎస్పీ రంజిత్‌కుమార్, మేయర్ త్రివేణి తదితరులు పాల్గొన్నారు. నల్లచెరువు ప్రాంతంలోని వాల్మీకి భవన్‌లో ఏర్పాటు చేసిన వాల్మీకి మహర్షి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన వాల్మీకి జయంతిలో పాఠశాల అభివృద్ధి సమితి అధ్యక్షుడు రమణప్ప భజంత్రి, తిమ్మప్ప పాల్గొన్నారు.

గంగావతిలో..

గంగావతి: నగరంలోని వాల్మీకి సర్కిల్‌లో శనివారం మహర్షి వాల్మీకి జయంతిని ఘనంగా జరిపారు. కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గాలి జనార్దన్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాల్మీకి మహర్షి రామాయణం అనే గ్రంథాన్ని ప్రజలకు అర్పించిన మహాపురుషుడన్నారు. మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు ఇచ్చి సన్మానించారు. వేదికపై మాజీ ఎమ్మెల్సీ హెచ్ఆర్ శ్రీనాథ్, మాజీ మంత్రి మల్లికార్జున నాగప్ప, మాజీ ఎమ్మెల్యే పరణ్ణ మునవళ్లి, వాల్మీకి సమాజ ప్రముఖులు జోగద నారాయణప్ప నాయక్, వడ్డరహట్టి వీరభద్రప్ప నాయక్, హనుమంతప్ప నాయక్, దళపతి, తహసీల్దార్ మంజునాథ్ భోగావతి తదితర ప్రముఖులు పాల్గొన్నారు. అనంతరం వాల్మీకి మహర్షి చిత్రపటాన్ని ట్రాక్టర్‌పై ఉంచి డప్పుల వాయిద్యాలతో నగరవీధుల గుండా ఊరేగించారు.

రాయచూరులో..

రాయచూరు రూరల్: నగరంలో మహర్షి వాల్మీకి జయంతిని శనివారం నిర్వహించారు. వాల్మీకి సర్కిల్ వద్ద మహర్షి వాల్మీకి చిత్రపటానికి ఎమ్మెల్యేలు శివరాజ్ పాటిల్, బసనగౌడ పూలమాలలు వేసి ఘనంగా జయంతిని ఆచరించారు. అనంతరం వాల్మీకి భవన్‌లో ఏడీసీ దురుగేష్, ఎస్పీ నిఖిల్, జెడ్పీ సీఈఓ రాహుల్ తుకారాం పాండే, ఏసీ మెహబూబి, కన్నడ సంస్కృతి శాఖ అధికారిణి మంగళ నాయక్, ఏపీఎంసీ అధ్యక్షుడు మల్లికార్జునగౌడ, దేవన్న నాయక్, రాజా వెంకటప్ప నాయక్, శాంతప్ప, తాయన్న నాయక్, భీమరాయలున్నారు. కళాకారుల ఊరేగింపు చూపరులను ఆకట్టుకుంది.

వాల్మీకులు ఉన్నత స్థాయికి ఎదగాలి

హొసపేటె: వాల్మీకి సోదరులు విద్యావంతులై ఉన్నత స్థాయికి ఎదగాలని మాజీ మంత్రి, బీజేపీ నేత బీ.శ్రీరాములు తెలిపారు. శనివారం నగరంలో సహకార కళ్యాణ మంటపంలో ఏర్పాటు చేసిన మహర్షి వాల్మీకి జయంతిలో ఆయన మాట్లాడారు. వాల్మీకులకు 7 శాతం వరకు రిజర్వేషన్ లభించినా కొందరు ఫేక్ సర్టిఫికెట్లు పొందుతున్నారని, ఈ విషయంపై జిల్లాధికారి గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. అంతకు ముందు వాల్మీకి చిత్రపటాన్ని వాహనంలో ఉంచి ఊరేగించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఆనంద్ సింగ్, ఎమ్మెల్యేలు గణేష్, గవియప్ప, జిల్లాధికారి దివాకర్, అదనపు జిల్లాధికారి అనురాధ, జెడ్పీ సీఈఓ సదాశివ ప్రభు, ఎస్పీ శ్రీహరిబాబు, వివిధ కార్యాలయ అధికారులు, సిబ్బంది, సమాజ ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.



హొసపేటెలో వాల్మీకి జయంత్యుత్సవంలో పాల్గొన్న అశేష జనసందోహం



రాయచూరులో నిర్వహించిన వాల్మీకి జయంతి ఊరేగింపులో పాల్గొన్న కళాకారుల బృందం



రాయచూరులో వాల్మీకి జయంతి ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే, అధికారులు

విజయపుర మార్పు తగదు

• మంత్రి శివానందపాటిల్

సాక్షి,బళ్లారి: విజయపుర జిల్లా పేరును బసవణ్ణ లేదా బసవేశ్వర జిల్లాగా మార్చాలని పలువురు సూచించడం రాజకీయ లబ్ధి కోసమేనని మంత్రి శివానంద పాటిల్ పేర్కొన్నారు. ఆయన శనివారం విజయపురలో విలేకరులతో మాట్లాడారు. విశ్వగురు బసవణ్ణ ఒక జిల్లా, ఒక ప్రాంతానికి, ఒక దేశానికి చెందిన వ్యక్తి కాదన్నారు. ఆయన యావత్ ప్రపంచానికే పేరొందిన మహానుభావుడని గుర్తు చేశారు. ఒక జిల్లాకు బసవణ్ణ పేరు పెట్టినంత మాత్రాన ఆయన్ను గుర్తించినట్లు కాదన్నారు. ఆయన సిద్ధాంతాలు, ఆశయాలను కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత కూడల సంగమ, బసవ జన్మభూమి అభివృద్ధి కాలేదని ఆ వైపు దృష్టి సారించాలన్నారు. బసవణ్ణపై ప్రమాణం చేసి మంత్రులు, ముఖ్యమంత్రులు అయిన వారు కూడా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయలేదన్నారు. తన అభిప్రాయం ప్రకారం బసవేశ్వర జిల్లాగా పేరు మార్చాల్సిన అవసరం లేదన్నారు. రాజకీయ జిమ్మిక్కుల కోసం పేరు మార్చడం సరికాదన్నారు.

30న కర్ణాటక వర్సిటీ స్నాతకోత్సవం

హుబ్లీ: కర్ణాటక విశ్వవిద్యాలయం 73వ స్నాతకోత్సవం ఈనెల 30న జరగనుంది. ఈ సందర్భంగా ముగ్గురు సాధకులకు గౌరవ డాక్టరేట్లు ప్రదానం చేస్తామని ఆ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ కేవీ.గుడసి తెలిపారు. శనివారం నగరంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. బసవతత్వాల ప్రచారంలో సాధన చేసిన అరవింద జత్తి, ఆరోగ్యం, విద్యా రంగంలో విశేష సేవలు అందించిన రవిశంకర్, సమాజ సేవ అందించిన అర్చనా సురానాకు గౌరవ డాక్టరేట్‌లను ప్రదానం చేస్తామన్నారు. వివిధ రంగాలకు చెందిన 15 మంది పేర్లను సిఫార్సు చేయగా, వీటిలో ముగ్గురి పేర్లను గవర్నర్ ఖరారు చేశారన్నారు. ఆ రోజు ఉదయం 10.30 గంటలకు విశ్వవిద్యాలయంలోని గాంధీభవన్‌లో జరిగే స్నాతకోత్సవంలో గౌరవ డాక్టరేట్లు అందజేస్తారన్నారు. కార్యక్రమంలో గవర్నర్ థావర్‌చంద్ గెహ్లోట్, రాష్ట్ర ఉన్నత విద్యా శాఖా మంత్రి డాక్టర్ ఎంసీ సుధాకర్ పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా 254 స్వర్ణ పతకాలను, 49 పారితోషికాలు, 63 స్కాలర్‌షిప్‌లు, 265 పీహెచ్‌డీ పట్టాలను ప్రదానం చేస్తారన్నారు. స్నాతకోత్సవంలో ఖాదీ వస్త్రాల ధారణ తప్పనిసరి అన్నారు.

ఐదు రాష్ట్రాల్లో మాకే మొగ్గు: ఖర్గే

సాక్షి,బళ్లారి: ప్రస్తుతం జరగనున్న మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మిజోరం, తెలంగాణ రాష్ట్రాల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అనుకూలమైన వాతావరణం ఏర్పడిందని, ఖచ్చితంగా తామే అధికారం దక్కించుకుంటామని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. ఆయన శనివారం కలబుర్గి ఎయిర్‌పోర్టులో విలేకరులతో మాట్లాడారు. తాను ఏడాది క్రితం ఏఐసీసీ అధ్యక్షుడిగా బాధ్యత తీసుకొన్న తర్వాత కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెప్పించామన్నారు. ప్రస్తుతం జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కూడా కర్ణాటక ఫలితాలు పునరావృతం అవుతాయన్నారు. దేశంలో మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ నేతలపై ఈడీ, ఐటీలను ఉపయోగించుకొని రాజకీయంగా ప్రయోజనం పొందాలని చూస్తున్నారని మండిపడ్డారు. రెండేళ్ల తరువాత సీఎం సిద్ధరామయ్యను మారుస్తారా అని విలేకరులు ప్రశ్నించగా, ఆయన సమాధానం దాటవేస్తూ ఈ విషయాన్ని సీఎంనే అడగాలని సూచించారు.

ఎస్టీ వర్గాలకు ప్రత్యేక సచివాలయం



రాయచూరులో వాల్మీకి జయంతి ఊరేగింపు



మైసూరులో బృహత్ ర్యాలీ

• సీఎం సిద్ధు హామీ
• అంతటా ఘనంగా వాల్మీకి జయంతి

శివాజీనగర: షెడ్యూల్డ్ వర్గాల (ఎస్టీ) సముదాయం అభివృద్ధి కోసం ప్రత్యేక సచివాలయాన్ని స్థాపించనున్నట్లు సీఎం సిద్దరామయ్య ప్రకటించారు. శనివారం విధానసౌధ బ్యాంక్వెట్ హాల్‌లో జరిగిన మహర్షి వాల్మీకి జయంతి వేడుకలో పాల్గొని నివాళులర్పించారు. ప్రత్యేక సచివాలయం ఉండాలన్న డిమాండ్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. తద్వారా ఎస్టీల ప్రగతి మరింత వేగవంతమవుతుందన్నారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీల జనసంఖ్య 24 శాతం ఉండగా, ఈ జనసంఖ్యకు అనుగుణంగా నిధులను ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు.

8 మందికి పురస్కారాలు

రిటైర్డు జడ్జి ఎస్.వై.హనుమంతప్పతో పాటుగా 8 మంది సాధకులకు వాల్మీకి అవార్డులను సీఎం ప్రదానం చేశారు. పుణ్యానందపురి స్వామి తల్లి మహాదేవమ్మ, బెళగావి విద్యావేత్త రామణ్ణ మహాదేవప్ప గస్తి, హాసన్ జిల్లాకు చెందిన జీఓ మహంతప్ప, మైసూరు జిల్లావాసి సోమణ్ణ, రాయచూరు గైనకాలజిస్టు డాక్టర్ శారదా ప్రభు హులినాయక, కవయిత్రి సుకన్య మారుతి, బళ్లారి జిల్లా బయలాట కళాకారిణి సుజాతమ్మలకు అవార్డులతో సన్మానించారు. ఒక్కొక్కరికి రూ.5 లక్షలు నగదు, 20 గ్రాముల బరువు కలిగిన బంగారు పతకం అందజేశారు. రాష్ట్రమంతటా వాల్మీకి జయంతి వేడుకలు ఆనందోత్సాహాలతో నిర్వహించారు. భారీ ర్యాలీలు, వేడుకలు జరిగాయి.

పునీత్ పేరు పెట్టే విధంగా ఒత్తిడి తీసుకురండి



ఎంపీ ఆదాల ప్రభాకరరెడ్డికి పునీత్ పుస్తకాన్ని అందిస్తున్న దృశ్యం

బనశంకరి: ఫ్రేజర్‌టౌన్ భూగర్భ మెట్రోస్టేషన్‌కు కన్నడ పవర్‌స్టార్, దివంగత డాక్టర్ పునీత్‌రాజ్‌కుమార్ పేరును పెట్టే విధంగా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని కర్ణాటక బహుజన సమాఖ్య (కేబీఎఫ్) అధ్యక్షుడు జీహెచ్.శంకర్, పార్లమెంటు సభ్యుడికి విజ్ఞప్తి చేశారు. శనివారం బెంగళూరు నగరంలో పొట్టి శ్రీరాములు జిల్లా నెల్లూరు లోక్‌సభ సభ్యుడు ఆదాల ప్రభాకరరెడ్డిని కేబీఎఫ్ అధ్యక్షుడు జీహెచ్.శంకర్ కలిసి వినతిపత్రంతో పాటు పునీత్‌రాజ్ కుమార్ ప్రత్యేక పుస్తకాన్ని అందజేశారు. పునీత్‌రాజ్‌కుమార్ పేరు మెట్రోస్టేషన్‌కు నామకరణం చేయాలని నిరంతరం పోరాటం చేస్తున్నామని, అదే విధంగా పేద విద్యార్థులకు విద్య అందించేందుకు శ్రమిస్తున్నామని గుర్తుచేశారు. మెట్రో స్టేషన్‌కు పునీత్‌కుమార్ పేరు పెట్టే విధంగా తన వంతు ప్రయత్నం చేస్తానని, కేబీఎఫ్ కార్యక్రమాలకు అండగా ఉంటానని ఆదాల ప్రభాకరరెడ్డి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నెల్లూరు విజయ డెయిరీ అధ్యక్షుడు కొండారెడ్డి రంగారెడ్డి, నెల్లూరు గ్రామీణ నియోజకవర్గ 30, 31 వార్డు నేతలు ఐడీ సుబ్బారెడ్డి, గోళ్ల ఆదిరెడ్డి, అఖిల భారత ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీవర్గాల సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి కంటపల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విగ్రహం తొలగింపుపై ధర్నా

మైసూరు: మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా పార్కులో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయబోతే పాలికె అధికారులు అడ్డుకున్నారంటూ కార్పొరేటర్ లోకేష్ ప్రియా ఆధ్వర్యంలో ధర్నా చేశారు.నజరాబాద్‌లో మినీ విధానసౌధ ముందున్న పార్కులో శుక్రవారం రాత్రి ఐదడుగుల వాల్మీకి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అనుమతి లేదంటూ పాలికె అధికారులు తొలగించారు. శనివారం ఉదయం కార్పొరేటర్ సహా వాల్మీకి వర్గీయులు వచ్చి చూస్తే విగ్రహం లేకపోయేసరికి ధర్నాకు కూర్చున్నారు. సాయంత్రం వరకు నిరసన కొనసాగింది. నగర పోలీస్ కమిషనర్ వచ్చి వారికి నచ్చచెప్పినా కూడా పట్టించుకోలేదు. చివరకు కలెక్టర్ వచ్చి, త్వరలో పాలికె సమావేశంలో అనుమతి తీసుకుని ఏర్పాటు చేయాలని నచ్చజెప్పడంతో ధర్నా విరమించారు.

కోలారు వార్తలు...

చంద్రగ్రహణంతో ఆలయాలు మూత

కోలారు: చంద్రగ్రహణాన్ని పురస్కరించుకుని శనివారం ఉదయం పూజాధికాలను పూర్తి చేసిన అనంతరం జిల్లాలోని పలు ప్రముఖ దేవాలయాలను మూసివేశారు. ముళబాగిలు తాలూకాలోని పురాణ ప్రసిద్ధ కురుడుమలై వినాయక ఆలయం, ముళబాగిలు నగరంలోని ఆంజనేయస్వామి ఆలయం, కోలారులోని ప్రసన్న సోమేశ్వర ఆలయం, అంతరగంగ కాశీ విశ్వనాథ స్వామి ఆలయం, మాలూరు తాలూకా చిక్కతిరుపతిలోని శ్రీప్రసన్న వెంకటరమణ స్వామి ఆలయంతోపాటు పలు ఆలయాలను సాయంత్రం వరకు మూసి వేశారు. భక్తులు ఉదయమే వెళ్లి దర్శనం చేసుకున్నారు.

అక్రమ మార్గం మూసివేతకు వినతి



వినతిపత్రం సమర్పిస్తున్న దృశ్యం

కోలారు: తమ అనుకూలం కోసం నగర సమీపంలోని టమక వద్ద ఓ హోటల్ యజమానులు అక్రమంగా నిర్మించిన మార్గాన్ని మూసివేయించాలని రైతు సంఘం పదాధికారులు శనివారం జిల్లా డిప్యూటీ కలెక్టర్ శంకర్ వణిక్యాల్‌కు వినతిపత్రం సమర్పించారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కోటిగానహళ్లి గణేష్ మాట్లాడుతూ జాతీయ రహదారిపై ఆర్ఎల్ జాలప్ప ఆస్పత్రి పేరు చెప్పుకుని హోటల్ యజమాని తన వ్యక్తిగత అనుకూలం కోసం అక్రమంగా మార్గాన్ని నిర్మించుకున్నారు. ఈ మార్గం వల్ల ఆస్పత్రికి ఏమాత్రం అనుకూలం కాకపోగా హోటల్ యజమానికి మాత్రమే అనుకూలం అవుతుందన్నారు. సంబంధిత అధికారుల అనుమతి కూడా తీసుకోకుండా మార్గాన్ని నిర్మించారని ఆరోపించారు. మార్గ నిర్మాణం వల్ల వాహనాల ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉన్నందున ఆ మార్గాన్ని మూసి వేయించాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా కేసీపీ నాగరాజ్, కెంబోడి రవి, దొడ్డహళ్లి నారాయణప్ప, కెంబోడి కృష్ణేగౌడ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న స్తబ్ధ చిత్రాల ఊరేగింపు



కోలారులో ఊరేగింపును ప్రారంభిస్తున్న దృశ్యం



కోలారులో వాల్మీకి స్తబ్ధ చిత్రాలను ఊరేగిస్తున్న దృశ్యం



శ్రీనివాసపురంలో విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందించిన దృశ్యం

కోలారు: నగరంలో వాల్మీకి జయంతి వేడుకలను శనివారం వైభవంగా నిర్వహించారు. ఉదయం 9 గంటలకు నగరంలోని టి.చెన్నయ్య రంగమందిరంలో జిల్లాధికారి అక్రం పాషా వాల్మీకి స్తబ్ధ చిత్రాల ఊరేగింపును ప్రారంభించారు. తాలూకాలోని వివిధ జీపీల నుంచి వచ్చిన స్తబ్ధ చిత్రాల ఊరేగింపు నగరంలోని ప్రధాన వీధుల్లో సాగింది. రంగమందిరం నుంచి ప్రారంభమైన ఊరేగింపు బంగారుపేట సర్కిల్, ఎంజీ రోడ్డు, బస్టాండు సర్కిల్, మెక్కె సర్కిల్ ద్వారా తిరిగి టి.చెన్నయ్య రంగమందిరానికి చేరుకుంది. ఊరేగింపులో వాల్మీకి మహర్షి వేషధారణలు, వివిధ కళా బృందాల ప్రదర్శనలు నగర ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం టి.చెన్నయ్య రంగమందిరంలో వేదిక కార్యక్రమాన్ని ప్రారంభించి ఎమ్మెల్యే కొత్తూరు మంజునాథ్ మాట్లాడుతూ వాల్మీకి మహర్షి ఏదో ఒక సముదాయానికి పరిమితమైన వ్యక్తి కాదన్నారు. ఆయన అన్ని సముదాయాలకు ఆదర్శనీయుడన్నారు. వాల్మీకి జయంతిని అన్ని సముదాయాలు కలిసి కట్టుగా చేయాలన్నారు. రామాయణ రచన ద్వారా ఆయన అన్ని సముదాయాలకు చేరువ అయ్యారన్నారు. ఆయన తత్వ సిద్ధాంతాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శం కావాలన్నారు. జెడ్పీ సీఈఓ పద్మ బసవంతప్ప, తహసీల్దార్ హర్షవర్ధన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వాల్మీకి మహర్షి ఒక జ్ఞాన నిధి

శ్రీనివాసపురం: వాల్మీకి మహర్షి ఒక కవి మాత్రమే కాదు ఆయన ఒక జ్ఞాన భాండాగారమని ఎమ్మెల్యే జీకే వెంకటశివారెడ్డి శ్లాఘించారు. శనివారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు నిర్వహించిన వాల్మీకి జయంతిలో ఆయన మాట్లాడారు. వాల్మీకి సముదాయం అన్ని విధాలుగా ముందడుగు వేయాలన్నారు. ఈసందర్భంగా వాల్మీకి చిత్రపటాలను పట్టణంలో ఊరేగించారు. అనంతరం పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శిరీన్‌తాజ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రామాయణం ద్వారా జగత్తుకు వాల్మీకి ఆదర్శం

మాలూరు: వాల్మీకి మహర్షి రామాయణం రచించడం ద్వారా యావత్ ప్రపంచానికే ఆదర్శప్రాయుడయ్యారని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సి.లక్ష్మీనారాయణ తెలిపారు. శనివారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన వాల్మీకి జయంతిని ప్రారంభించి ఆయన మాట్లాడారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ వాల్మీకి మహర్షి తత్వ సిద్ధాంతాలను అలవర్చుకోవాలన్నారు. అనంతరం ప్రతిభావంత విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందించారు. తహసీల్దార్ కె రమేష్, టీపీ ఈఓ కృష్ణప్ప, ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వి.మునేగౌడ, సునీల్ నంజేగౌడ, ఎన్.వెంకటరామన్ తదితరులు పాల్గొన్నారు.

మహా మానవతావాది వాల్మీకి మహర్షి

కేజీఎఫ్: హిందూ ధర్మానికి రామాయణం వంటి మహాకావ్యాన్ని అందించిన మహా మానవతావాది మహర్షి వాల్మీకి అని ఎమ్మెల్యే రూపా శశిధర్ కొనియాడారు. శనివారం నగరసభ ప్రాంగణంలో నిర్వహించిన వాల్మీకి జయంతిలో ఆమె మాట్లాడారు. భగవాన్ శ్రీరాముడి జీవిత చరిత్రను రామాయణ మహాకావ్యంగా వాల్మీకి తీర్చిదిద్దారన్నారు. వాల్మీకి నాయక సముదాయ కార్యకలాపాల కోసం ఎకరా విస్తీర్ణంలో కట్టడ నిర్మాణం కోసం నిధులు విడుదల చేయిస్తామన్నారు. అనంతరం వాల్మీకి చిత్రాపటాల పల్లకీల ఊరేగింపును ఎమ్మెల్యే రూపా శశిధర్ ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ హరి ప్రసాద్, నగరసభ కమిషనర్ పవన్‌కుమార్, టీపీ ఈఓ మంజునాథ్ హర్తి తదితరులు పాల్గొన్నారు.

బాల్యవివాహాల్ని అరికడదాం



ప్రతిజ్ఞా విధిని స్వీకరిస్తున్న దృశ్యం

కోలారు: పిల్లల విద్యా ప్రగతిని అడ్డుకునే బాల్య వివాహాలను అరికట్టాలని తాలూకాలోని అరాభికొత్తనూరు పాఠశాల విద్యార్థులు శనివారం ప్రతిజ్ఞా విధిని స్వీకరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని సిద్దేశ్వరి మాట్లాడుతూ బాల్య వివాహాలను అరికట్టడానికి ప్రతి ఒక్కరూ చేతులు కలపాలన్నారు. బాల్య వివాహం జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులు, సంబంధిత అధికారుల దృష్టికి తేవాలన్నారు. బాల్య వివాహాలు పిల్లల మానసిక, శారీరక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయన్నారు. వీటిని నివారించడం ప్రతి ఒక్కరి కర్తవ్యమన్నారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాల గురించి సమాజాన్ని జాగృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇటీవల బాల్య వివాహాలు అధికమవుతుండడం ఆందోళనకరమన్నారు. బాల్య వివాహాలు చేయడం వల్ల పిల్లల మౌలిక హక్కులను కాలరాసినట్లు అవుతుందన్నారు. ఇది శిక్షార్హ అపరాధమన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు గోపాలకృష్ణ, భవాని, వెంకటరెడ్డి, శ్వేతా, సుగుణా, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

సీఎం మార్పుపై చర్చించలేదు

• మంత్రి ఆర్‌బీ తిమ్మాపూర్

సాక్షి,బళ్లారి: కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రి సిద్దరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే.శివకుమార్ అనే ఇద్దరు నేతలకు ప్రత్యేక వర్గాలు ఏమీ లేవని, అందరూ కలిసి కట్టుగా పని చేస్తున్నామని మంత్రి ఆర్‌బీ తిమ్మాపూర్ పేర్కొన్నారు. ఆయన శనివారం బాగల్‌కోటెలో విలేకరులతో మాట్లాడారు. సీఎం మార్పునకు సంబంధించి వస్తున్న వదంతులన్నీ మీడియా సృష్టేనని, తాము ఎప్పుడూ చర్చించలేదన్నారు. హోం మంత్రి జీ.పరమేశ్వర్ స్వగృహంలో మంత్రులు ఎవరూ డిన్నర్‌లో పాల్గొనలేదన్నారు. ఆయన సహజంగానే పిలిచి ఉంటారని, ఇందులో ప్రత్యేకత ఏమీ లేదన్నారు. కొందరు ఎమ్మెల్యేలు రెండున్నరేళ్ల తర్వాత డీకే.శివకుమార్ సీఎం అవుతారని పేర్కొంటున్న విషయంపై ఆయన స్పందిస్తూ ఈ విషయాలన్నీ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ, అగ్రనేత రాహుల్‌గాంధీ చూసుకుంటారన్నారు.

యమపాశాలుగా విద్యుత్ తీగలు

- మూడేళ్లలో 42 గజరాజుల మృత్యువాత
- విద్యుత్ ఫెన్సింగ్‌లకు బలవుతున్న వైనం



విద్యుదాఘాతానికి బలైన ఏనుగులు (ఫైల్)



బనశంకరి: రాష్ట్రంలో చాలావరకు ఏనుగులు విద్యుత్ షాక్‌తో మృతి చెందుతున్నాయి. గత మూడేళ్లలో 42 గజరాజులు ఈ విధంగా మృత్యువాతపడ్డాయి. హాసన, చామరాజనగర, సకలేశపురతో పాటు కాఫీపంట, ఉద్యాన పంటలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో ఈ ప్రమాదాలు ఎక్కువగా చోటుచేసుకుంటున్నాయి. తోటల చుట్టూ వేసిన విద్యుత్ ఫెన్సింగ్, గ్రామీణ ప్రాంతాల్లో పంటలను ఏనుగుల బారినుంచి కాపాడుకోవడానికి వేసిన విద్యుత్ వైర్లతో ఏనుగులు విద్యుత్‌ఘాతానికి గురై ప్రాణాలు కోల్పోతున్నాయి.

పంట రక్షణ కోసం కరెంట్ ఫెన్సింగ్ :

ఆహారం కోసం గ్రామాల వైపు వచ్చే ఏనుగులు పంట పొలాలపై విరుచుకుపడి నాశనం చేస్తున్నాయి. అరటి, కొబ్బరి, మామిడి, కూరగాయల పంటలను తొక్కి ధ్వంసం చేస్తున్నాయి. దీంతో రైతులు లక్షల్లో నష్టపోతున్నారు. ఈ నేపథ్యంలో పంటలను రక్షించుకునేందుకు వారు పొలాలు చుట్టూ ఫెన్సింగ్ నిర్మించి విద్యుత్ కనెక్షన్లు ఇచ్చారు. ఆహారం కోసం వచ్చిన ఏనుగులు పొలాల్లోకి వెళ్లే క్రమంలో విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోతున్నాయి. ఇలా 2017–18లో 10 ఏనుగులు, 2018–19లో 9, 2019–20లో 8, 2021లో 13, 2022లో 12, 2023 అక్టోబరు వరకు 7 ఏనుగులు మృతి చెందాయి.

అటవీ పరిసర ప్రాంతాల్లో రైతులు పంటలు కాపాడుకోవడానికి తుపాకులతో ఏనుగులు కాలుస్తున్నారు. సీసపు ముక్కలతో తయారు చేసిన బుల్లెట్లతో ఏనుగులను బలితీసుకుంటున్న ఘటనలు ఉన్నాయి. ఈ విధంగా గత మూడేళ్లలో ఐదు ఏనుగులు మృతి చెందాయి.

జాగ్రత్తం కల్పిస్తున్నాం :

అటవీ పరిసర ప్రాంతాల్లో రైతులు తమ పంటలను ఏనుగులు బారి నుంచి కాపాడుకోవడానికి భూమి నుంచి విద్యుత్‌వైర్లు కరెంటు స్తంభానికి అమరుస్తున్నారు. దీంతో ఏనుగులు బలవుతున్నాయి. దీని పట్ల రైతుల్లో జాగృతం కల్పిస్తున్నామని మలెమహదేశ్వరకొండ అటవీ డీసీఎఫ్ సంతోష్‌కుమార్ తెలిపారు. వన్య జీవులు మృతికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అటవీశాఖామంత్రి ఈశ్వర్‌ఖండ్రే తెలిపారు.

మృతి చెందిన ఏనుగుల వివరాలు

సంవత్సరం	సహజ మరణాలు	అసహజ మరణాలు
2021	65	18
2022	56	16
2023	29	08
మొత్తం	150	42

క్లుప్తంగా

నూతన భవనాల ప్రారంభం



సోమిశెట్టిహళ్ళిలో పాఠశాల వంటగది ప్రారంభిస్తున్న దృశ్యం

గౌరిబిదనూరు: ఎమ్మెల్యే పుట్టస్వామిగౌడ తాలూకాలో పర్యటించి 19 భవనాలను ప్రారంభించారు. తాలూకాలో గ్రామీణాభివృద్ధి శాఖ, పంచాయత్‌రాజ్,గ్రా.పం.తా.పం, జి.పం , శాఖల నిధులతో 13 గ్రా.పం.లలో 16 గ్రామాలలో 19 భవనాలను ప్రారంభించారు. తాలూకాలోని వాటంకొత్తపల్లి చెరువు నుండి నీటిని తెచ్చి గ్రామాలకు 2024 లోగా మంచి నీటిని అందిస్తామన్నారు. కార్యక్రమంలో తా.పం .ఇఒ హరీశ్, జీపీ అధికారులు కరియప్ప, నరసింహప్ప, సరస్వతమ్మ, లక్ష్మణరావ్, రామకృష్ణ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

దొంగ అరెస్ట్, బైక్‌లు స్వాధీనం



పోలీసులు స్వాధీనం చేసుకున్న బైక్‌లు

తుమకూరు: తుమకూరు జిల్లాలో బైక్‌లను అపహరిస్తున్న వ్యక్తిని తుమకూరు పోలీసులు అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి రెండు బైక్‌లు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని శిరా తాలూకా బువనహళ్లి తిప్పేశ్‌గా గుర్తించారు. ఈనెల 19న తమకూరు నగరంలో అమానికెరె సమీపంలో ఇంటి వద్ద నిలిపి ఉంచిన బైక్ చోరీ అయ్యింది. బాధితుడు వెంకటేశ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని తిప్పేష్‌ను అరెస్ట్ చేశారు.

తెల్లవారుజామున కిరాతకం

- వ్యక్తి దారుణహత్య



రక్తపు మడుగులో మహేంద్ర మృతదేహం

తుమకూరు: తుమకూరు జిల్లా తిపటూరు నగరంలో శనివారం తెల్లవారుజామున దారుణం చోటుచేసుకుంది. మండ్యకు చెందిన ఓ వ్యక్తిని గుర్తు తెలియని వ్యక్తులు దారుణంగా హత్య చేశారు. హతుడిని మండ్య జిల్లా మద్దూరు తాలూకా కొప్ప సమీపంలోని హూసకెరె గ్రామానికి చెందిన మహేంద్ర (35)గా గుర్తించారు. ఇతను రక్తపు మడుగులో పడి ఉండటం చూసి స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు మహేంద్రను వెంటపడి మరీ హత్య చేసినట్లు పోలీసులకు స్థానికులు తెలిపారు. ఆర్తనాదాలు మధ్య పరుగులు పెట్టించి మరి హత్య చేశారు. ఈ ఘటన ఆ ప్రాంతంలో కలకలం సృష్టించింది.

యువకుడి ఆత్మహత్య

మైసూరు: వ్యాపారంలో పూర్తిగా నష్టం రావడంతో ఆవేదనకు గురైన యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన మైసూరు నగరంలో చోటు చేసుకుంది. నగరంలోని విద్యారణ్యపురంలో నివాసం ఉంటున్న సూర్యకుమార్ (25) ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. చాట్ వ్యాపారంలో నష్టం రావడంతో ఆవేదనతో తన గదిలో ఉరి వేసుకున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

ఏనుగు దాడిలో రైతుకు గాయాలు

అడవి ఏనుగు దాడిలో రైతు తీవ్రంగా గాయపడిన ఘటన మైసూరు జిల్లా నంజనగూడు తాలూకా కడబూరు గ్రామ సమీపంలో చోటుచేసుకుంది. శెట్టిహళ్లి గ్రామానికి చెందిన బోళయ్య (65) శనివారం బంధువుల వ్యవసాయ పొలానికి వెళ్తున్న సమయంలో అడవి ఏనుగు దాడి చేసింది. తొండంతో ఎత్తి విసిరేసింది. ఆయన గట్టిగా కేకలు వేయడంతో సమీపంలోని రైతులు అక్కడికి చేరుకోవడంతో ఏనుగు పారిపోయింది. ఈ ఘటనలో బోళయ్య కారు విరిగింది. ఆయన్ను హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

నదిలో దూకి వ్యక్తి...

కుటుంబంలో ఏర్పడిన గొడవలతో మనస్తాపం చెందిన ఓ వ్యక్తి నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన మైసూరు జిల్లా టీ నరసిపుర తాలూకా తలకాడులో చోటుచేసుకుంది. మహేంద్ర (56) ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి. కుటుంబంలో తరచూ గొడవలు జరుతుండటంతో తీవ్ర మనోవేదనకు గురైన మహేంద్ర కావేరి నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు కేసు నమోదు చేశారు.

ఘనంగా పౌర్ణమి రథోత్సవం



చింతామణి: తాలూకాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ క్షేత్ర కైవార సద్గురు శ్రీ యోగినారేయణ మఠం ఆవరణలో పౌర్ణమిని పురస్కరించుకొని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ అమరనారేయణస్వామి తాతయ్య ఉత్సవ మూర్తులకు అభిషేకం, అష్టావధాన సేవలను ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

నెమలి ఈకలకు మినహాయింపు

శివాజీనగర: నెమలి ఈకలకు సెక్షన్ 43 కింద మినహాయింపు కల్పించడమైనదని అటవీశాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రె తెలిపారు. నెమలి ఈకల నుండి తయారు చేసిన ఏ వస్తువులను ఎగుమతి చేయటాన్ని భారత ప్రభుత్వం, సీఐటీఇఎస్ నిషేధించింది. అయితే నైసర్గికంగా నెమలిల నుండి రాలిన ఈకెలను సేకరించటం, దేశంలోనే అమ్మకం చేయటం చట్ట ఉల్లంఘన కాదు. అయితే నెమలిలకు హింసించి ఈకలు తొలగిస్తే శిక్షార్హమని స్పష్టం చేశారు. కేవలం హిందూ నమ్మకాలనే టార్గెట్ చేయరాదు. నెమలి ఈకలను పెట్టుకొన్న దర్గాలను కూడా పరిశీలించాలని అన్నారు.

అటవీ అధికారులు ధరించినా కఠిన చర్యలు:

పులిగోరు లాకెట్‌ను అటవీ అధికారులే ధరించటం నేరమే. అటవీ అధికారులు పులి గోరు లాకెట్ ధరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకొంటామని ఇదే సమయంలో మంత్రి స్పష్టం చేశారు. పులి గోరు తరహా పెండెంట్ ధరించిన కేసు మధ్య నెమలి గోరు తరహా పెండెంట్ కేసులో బిగ్‌బాస్ పోటీదారుడు వర్తురు సంతోష్ అరెస్ట్ తరువాత రాష్ట్రంలో అటవీ అధికారులు కార్యాచరణకు దిగారు. పులి గోరు తరహా పెండెంట్ ధరించినవారి ఇళ్లకు వెళ్లి గాలింపు చేపడుతున్నారు.

పాతకక్షలతో వ్యక్తి హత్య

- ముగ్గురు నిందితుల అరెస్ట్



అరెస్టయిన నిందితులు

గౌరిబిదనూరు: పాతకక్షలతో వ్యక్తి హత్య జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. చన్నబైరేనహళ్లికి చెందిన సత్యనారాయణ (45) హత్యకు గురయ్యాడు. వివరాలు... సత్యనారాయణ బైక్ రిపేరీ కోసం కల్లూడిలో ఉన్న మెకానిక్ దగ్గరకు తీసుకువచ్చాడు. మరమ్మతు పూర్తయిన తరువాత డబ్బుల విషయంలో బైక్ మెకానిక్ చేతన్, సత్యనారాయణ మధ్య వాగ్వాదం జరిగింది. ఈనెల 25న ఇంటి ముందు ఉన్న సత్యనారాయణను చేతన్, అతని స్నేహితులు జ్యోతేంద్ర, అదే గ్రామానికి చెందిన చేతన్‌లు దాడి చేసి పరారయ్యారు. తీవ్రంగా గాయపడిన సత్యనారాయణను ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం శుక్రవారం రాత్రి బెంగళూరు తరలిస్తుండగా మృతి చెందాడు. పోలీసులు శనివారం నిందితులను అరెస్ట్ చేశారు.

ఏఎస్‌ఐపై కేసు


యశవంతపుర: ఓ పోలీసు అధికారి ఇద్దరు వ్యక్తులపై దాడి చేసిన ఘటన చోటు చేసకుంది. ఈ నెల 27న రాత్రి విజయనగర ఆర్‌పీసీ లేఔట్ 6వ క్రాస్ మెయిన్‌రోడ్డులో దయానంద, శశిధర్ అనే వ్యక్తులపై మాగడి రోడ్డు పోలీసుస్టేషన్‌లో ఏఎస్‌ఐగా పని చేస్తున్న శ్రీనివాస్ దాడి చేసినట్లు విజయనగర పోలీసులకు బాధితులు ఫిర్యాదు చేశారు. వివరాలు...దయానంద, శశిధర్ అనే వ్యక్తులు ఈ నెల 25న రాత్రి మద్యం మత్తులో ఆనంద్ అనే వ్యక్తిని దూషించారు. ఏ ఊరంటూ నిలదీశారు. కావాలంటే రా ఇళ్లు చూపిస్తానంటూ ఆనంద్ చెప్పారు.

ఇద్దరి మధ్య వాగ్వాదం పెరగటంతో ఆనంద్ తన ఆటోలో దయానంద, శశిధర్‌లను కుర్చోపెట్టుకొని ఏఎస్‌ఐ అయిన తన చిన్నాన్న శ్రీనివాస్ ఇంటికి తీసుకెళ్లాడు. అనంతరం శ్రీనివాస్ తన పోలీసు ప్రతాపాన్ని చూపించారు. జరిగింది ఏమి అనే విషయం తెలుసుకోకుండా శ్రీనివాస్ ఇద్దరిని చితకబాదాడు. దాడి చేస్తున్న దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డయ్యాయి. తక్షణం రంగంలోకి దిగిన విజయనగర హొయ్సళ సిబ్బంది గాయపడిన ఇద్దరిని ఆస్పత్రికి తరలించారు. ఏఎస్ఐ శ్రీనివాస్‌పై విజయనగర పోలీసులు కేసు నమోదు చేసుకోవటంతో అతను పరారయ్యాడు.

పోస్టాఫీసులో చోరీ

యశవంతపుర: కోర్టు కార్యాలయంలో ఉన్న పోస్టాఫీసులో చోరీ జరిగింది. నృపతుంగ రోడ్డులోని ఎసీఎంఎం కోర్టు కాంప్లెక్స్ ఆవరణంలోని పోస్టాఫీసులో ఈ నెల 21న చోరీ జరిగింది. ఆరోజు సిబ్బంది విధులు ముగించుకుని తాళం వేసుకొని వెళ్లారు. 23న కార్యాలయానికి వచ్చి చూడగా చోరీ విషయం బయట పడింది. కిటికీ గ్రిల్‌ను కత్తరించి లాకర్‌లోని రూ. 10 వేల నగదు ఎత్తుకెళ్లారు. ఈ ఘటనపై పోస్టుమాస్టర్ లక్ష్మీ హలసూరు గేటు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

కన్నడ భాండాగారం కేఎల్ రెడ్డి



పుస్తకావిష్కరణలో మంత్రి రామలింగారెడ్డి తదితరులు

బొమ్మనహళ్లి: ఆంగ్లభాషలో ఉన్న అనేక విలువైన పుస్తకాలను కన్నడ భాషలోకి అనువాదం చేయడం ద్వారా వాటిని మన కన్నడ ప్రజలకు చేరువ చేస్తున్న గొప్ప భాండాగారం, ప్రముఖ సైకియాట్రిస్ట్ డాక్టర్. కే.ఎల్ రెడ్డి అని మంత్రి రామలింగారెడ్డి అన్నారు. శనివారం నగరంలోని బీటీఎం లేఔట్‌లోని విల్సన్ గార్డెన్ ఎడ్యుకేషన్ సొసైటీలోని హొంబెగౌడ పాఠశాల సమావేశం హాల్లో డాక్టర్. కే.ఎల్. రెడ్డి రచించిన ఇమ్మోర్టాలిటి, అండ్ పర్పస్ ఆఫ్ లైఫ్, అమరత్వం, దాని ప్రయోజనం గురించి రచించిన పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రి పాల్గొని మాట్లాడుతూ... ప్రముఖ వైద్యుడైన డాక్టర్. కే.ఎల్ అన్ని రంగాల్లో నిపుణులని, ఆయన ఆంగ్లం నుంచి కన్నడలోకి అనేక పుస్తకాలను అనువాదం చేశారని అన్నారు. మాజీ రాజ్యసభ సభ్యుడు డి.కుపేంద్రరెడ్డి, సీనియర్ న్యాయవాది కే.ఎస్. సుబ్బారెడ్డి, రఘునాథ్, డాక్టర్. అనిల్ రెడ్డి, రామప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

స్మారకం కోసం మట్టి సేకరణ

మండ్య: ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా నా దేశం నా మట్టి నినాదం కార్యక్రమం సందర్భంగా మండ్య జిల్లాలో సేకరించిన మట్టిని బీజేపీ కార్యకర్తలు శనివారం మండ్య నగరంలో బీజేపీ వికాస భవనంలో పార్టీ అధ్యక్షుడు సీపీ ఉమేశ్‌కు అప్పగించారు. వీర మరణం పొందిన సైనికుల స్మారక నిర్మాణం కోసం ఈ మట్టిని సేకరించడం జరిగిందని నాయకులు తెలిపారు.

వినికిడి పరికరాల అందజేత



వినికిడి యంత్రాలు పంపిణీ చేస్తున్న మంత్రి

మండ్య: శ్రవణ లోపం ఉన్న 300 మందికి వినికిడి పరికరాలు అందజేసినట్లు మంత్రి చెలువరాయస్వామి అన్నారు. శనివారం మండ్య జిల్లా పంచాయతీ ఆధ్వర్యంలో శ్రవణ దోష నివారణ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి 300 మందికి వినికిడి యంత్రాలు పంపిణీ చేశారు. లయన్స్ సంస్థకు చెందిన దేవెగౌడ విజ్ఞప్తి మేరకు జిల్లాలో శ్రవణ దోషంతో బాధ పడుతున్నవారికి ప్రభుత్వం ఆధ్వర్యంలో శ్రవణ యంత్రాలను అందజేశామన్నారు.

వాల్మీకి జీవితం ఆదర్శం



వాల్మీకి చిత్రపటానికి మంత్రి పూజలు



తుమకూరు నగరంలో కళాబృందాల ఊరేగింపు

తుమకూరు: సమానత్వం, సమన్యాయం, ధర్మం గురించి తెలియజేసిన మహర్షి వాల్మీకి జీవితం ఎందరికో ఆదర్శమని హోం మంత్రి పరమేశ్వర్ అన్నారు. శనివారం మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా పాలికె ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వాల్మీకి చిత్రపటానికి ఆయన పూజలు చేసి మాట్లాడారు. అనంతరం వివిధ రంగాల్లో ఉత్తమ సేవలు అందించిన వారికి సన్మానించడంతో పాటు ప్రతిభావంత విద్యార్థులకు పురస్కారాలు అందజేశారు. అనంతరం నగరంలో వాల్మీకి చిత్రపటాన్ని ఊరేగించారు.

శివమొగ్గలో: శివమొగ్గ నగరంలో శనివారం మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహించారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో వాల్మీకి చిత్రపటాన్ని ఊరేగించారు. వేడుకలను ఎంపీ బీ.వై. రాఘవేంద్ర ప్రారంభించారు. ఊరేగింపులో జిల్లా అధికారి సెల్వమణి తదితర అధికారులు పాల్గొన్నారు.

చిక్కబళ్లాపురంలో: వాల్మీకి మహర్షి రచించిన రామాయణ మహా కావ్యాన్ని ప్రతి ఒక్కరు చదవాలని మంత్రి సుధాకర్ అన్నారు. శనివారం నగరంలోని ఒక్కలిగ కళ్యాణ మంటపంలో వాల్మీకి జయంతిలో ఆయన చిత్రపటానికి పూజలు చేసి మాట్లాడారు. వాల్మీకి మహాముని రచించిన రామాయణ కావ్యం ఎంతో ఆదర్శనీయమన్నారు. ఎమ్మెల్యే ప్రదీప్ ఈశ్వర్ మాట్లాడుతూ...వాల్మీకి సముదాయం పిల్లలు చాలా వెనుకబడి ఉన్నారని, వారికి ఎటువంటి సాయం కావాల్సి ఉన్నా తాను వ్యక్తిగతంగా చేస్తామని హామీ ఇచ్చారు. అంతకు ముందు నగరంలోని వాబసంద్ర నుండి పూల పల్లకీలలో మహర్షి వాల్మీకి చిత్రపటాన్ని ఊరేగించారు. అనంతరం ఎస్ఎస్ఎల్‌సీ, పీయూసీలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కలెక్టర్ రవీంద్ర, ఎస్పీ నాగేశ్ తదితరులు పాల్గొన్నారు.





చిక్కలో వాల్మీకి చిత్రపటానికి మంత్రి, ఎమ్మెల్యే పూజలు, శివమొగ్గలో వాల్మీకి చిత్రపటం ఊరేగింపు

హోసూరు వార్తలు..

విద్యార్థుల అదృశ్యంపై ఫిర్యాదు

కెలమంగలం: అన్నదమ్ముల అదృశ్యంపై తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాలు... డెంకణీకోటకు చెందిన సుబ్రమణి కొడుకులు సురేంద్ర (16), రాకేష్ (14). అదే ప్రాంతంలోని ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్నారు. వీరికి చదువుపై ఆసక్తి లేకపోవడంతో తల్లిదండ్రులు మందలించడంతో రెండు రోజుల క్రితం ఇంటి నుంచి బయటకెళ్లి తిరిగి రాలేదు. చుట్టుపక్కల, బంధువుల ఇళ్లలో గాలించినా జాడ తెలియకపోవడంతో తండ్రి సుబ్రమణి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

వాహనాలు ఢీ, విద్యార్థి దుర్మరణం

- మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

క్రిష్ణగిరి: ద్విచక్ర వాహనాలు నేరుగా ఢీకొన్న ప్రమాదంలో కళాశాల విద్యార్థి మృతి చెందగా మరో ఇద్దరు తీవ్రంగా గాయపడిన ఘటన ఉద్దనపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకొంది. వివరాలు ... హోసూరు సమీపంలోని తొరపల్లి అగ్రహారం ప్రాంతానికి చెందిన జయరామన్ కొడుకు సంతోష్ (19). హోసూరులోని ప్రైవేట్ కళాశాలలో బికాం చదువుతున్నాడు. శుక్రవారం సాయంత్రం అదే ప్రాంతానికి చెందిన మిత్రులు మనోజ్ (17), తిమ్మరాజ్ (17)లతో కలిసి ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా ఉప్పరతమండ్రపల్లి వద్ద ఎదురుగా వచ్చిన మరో ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలేర్పడిన ముగ్గురిని స్థానికులు హోసూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సంతోష్ మృతి చెందాడు. ఉద్దనపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నారు.

ఆఫీసుల్లో కలెక్టర్ తనిఖీ

హోసూరు: జిల్లా కేంద్రం క్రిష్ణగిరి తాలూకా కార్యాలయంలో పలు కార్యాలను కలెక్టర్ శరయు శనివారం పరిశీలించారు. తాలూకాఫీసులోని ఈసేవా కేంద్రం ద్వారా మహిళా హక్కు నిధి దరఖాస్తుల ఆన్‌లైన్ భర్తీని, ప్రజలు అందజేస్తున్న వినతులపై అధికారులు చేపడుతున్న పరిష్కార పనులను, ఉద్యోగుల రిజిస్టర్ పట్టిక తదితర పనులను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ తాలూకాలోని ప్రజలు చిట్టా, పట్టా, రేషన్ కార్డు, ఇళ్ల పట్టాలపై అందజేసే ఫిర్యాదులను పరిశీలించి తక్షణ చర్యలు చేపట్టాలని, పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులను పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో డీఆర్‌వో సాధన కురల్, అధికారులు బాబు, శేఖర్, రమేష్ కుమార్, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

కుక్కె ఆలయం కిటకిట

యశవంతపుర: పాక్షిక చంద్రగ్రహణం నేపథ్యంలో దక్షిణ కన్నడ జిల్లాలోని పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. కద్రి శ్రీ మంజునాథ స్వామికి ఏడు చెరువుల తీర్థాలతో పూజలు నిర్వహించారు. ఇక ధర్మస్థల, కుక్కె సుబ్రమణ్య స్వామి ఆలయాల్లో కూడా భక్తులు పోటెత్తారు. శనివారం సాయంత్రం 6:30 గంటల వరకే భక్తులకు దర్శనానికి అవకాశం కల్పించారు. కుక్కేలో ఆశ్లేష బలి తరువాత భక్తులకు అన్నదానం నిర్వహించారు.

వసతుల్లేని చిన్నమఠంపల్లి



చిన్నమఠంపల్లి గ్రామం,



గ్రామంలో రోడ్లు లేని దృశ్యం

- ఆదుకోవాలని గ్రామస్తుల మొర

కెలమంగలం: రోడ్లు, డ్రైనేజీలు, మంచినీరు వంటి కనీస వసతులు లేవని సూళగిరి తాలూకాలోని చిన్నమఠంపల్లి గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సూళగిరి యూనియన్‌లోని కాళింగవరం గ్రామపంచాయతీ చిన్నమఠంపల్లి గ్రామంలో సుమారు 50 కుటుంబాలున్నాయి. వసతులు లేకపోవడంతో విద్యార్థులు, వ్యాపారులు, ఉద్యోగులతో పాటు గర్భిణీ మహిళలు, వృద్దులు తీవ్ర ఇబ్బందులెదుర్కొంటున్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్ల వసతి లేకపోవడంతో విద్యార్థులు ఆరుబయటకెళ్లుతున్నారని గ్రామస్తులు వాపోయారు. పాఠశాల శిథిలావస్థకు చేరుకుందని తెలిపారు. సరైన రహదారులు, మంచినీరు, డ్రైనేజీ తదితర సౌలభ్యాలను కల్పించాలని రెండు నెలల క్రితం హోసూరు సబ్‌కలెక్టర్ కార్యాలయంలో, క్రిష్ణగిరిలోని కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రాలు అందజేశామని చెప్పారు. కానీ ఏ అధికారి, ప్రజాప్రతినిధి గ్రామం వైపు కన్నెత్తి కూడా చూడలేదని ఆరోపించారు.

ఎన్నికల సమయాల్లో మాత్రం పలు రాజకీయ నేతలు గ్రామానికొచ్చి ఉచిత సలహాలు ఇచ్చి వెళ్తుంటారని చెప్పారు. నిండు గర్భిణులను ఆస్పత్రికి తరలించాలంటే సుమారు రెండు కిలోమీటర్ల దూరం మోసుకెళ్లవలసి వస్తుందని చెప్పారు. రెండు కిలోమీటర్ల వరకు రోడ్డు వసతి లేకపోవడంతో ద్విచక్రవాహనదారులు, పాఠశాలకు వెళ్లే అవస్థలు పడుతున్నట్లు తెలిపారు. గుంతలమయంగా మారిన మట్టి రోడ్డుకు మరమ్మతులు కూడా చేపట్టలేదన్నారు.

ఉపాధ్యాయురాలి కిడ్నాప్

హోసూరు: క్రిష్ణగిరి, హోసూరు ప్రాంతంలో ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయురాలితో పాటు ముగ్గురు కిడ్నాప్‌నకు గురయ్యారు. వివరాలు .. క్రిష్ణగిరి జిల్లా మత్తూరు ప్రాంతానికి చెందిన 24 ఏళ్ల మహిళ అదే ప్రాంతంలోని ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తోంది. రెండు రోజుల క్రితం విధులకెళ్లిన ఈమె తిరిగి రాలేదు. చుట్టుపక్కల, బంధువుల ఇళ్లలో గాలించినా జాడ తెలియలేదు. స్థానికుల సమాచారం మేరకు సిద్దాండికొటాయ్ గ్రామానికి చెందిన అరుణ పాండ్యన్ (26) కిడ్నాప్ చేసినట్లు తెలిసింది. ఈ ఘటనపై మత్తూరు పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నారు. హోసూరు సమీపంలోని నంజాపురం ప్రాంతానికి చెందిన 16 ఏళ్ల బాలిక గత రెండు రోజులుగా కనిపించలేదు. నంజాపురం గ్రామానికి చెందిన నారాయణ (22) కిడ్నాప్ చేసినట్లు తెలిసింది. అదే విధంగా హోసూరు ప్రాంతానికి చెందిన 23 ఏళ్ల మహిళను ధర్మపురికి చెందిన అరవింద్ కిడ్నాప్ చేసినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

నగదు, నగలు చోరీ

హోసూరు: ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుర్తు తెలియని దుండగులు చొరబడి నగలు, నగదును దోచుకెళ్లిన ఘటన మత్తిగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకొంది. వివరాలు... హోసూరు కార్పొరేషన్ మత్తిగిరి సమీపంలోని టైటాన్ టౌన్‌షిప్ ప్రాంతానికి చెందిన విజయ్ (40), ఇతని భార్య మధుమతి ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయినిగా పనిచేస్తోంది. రెండు రోజుల క్రితం కర్ణాటక పర్యటన కోసం వెళ్లారు. శుక్రవారం రాత్రి తిరిగి వచ్చిన వీరికి ఇంటిలో చోరీ జరిగినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. రూ. లక్ష నగదు, 15 పౌన్ల బంగారు నగలు చోరీ అయినట్లు పేర్కొన్నారు.

పోలీసులపై ఘరానా దొంగ దాడి

- కాల్పులు జరిపి పట్టివేత



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పోలీసులు

నిందితుడు

హోసూరు: దోపిడీ కేసులో పరారీలో ఉన్న దొంగను తీసుకొచ్చి విచారిస్తుండగా కత్తితో దాడి చేయడంతో ముగ్గురు పోలీసులు గాయాలపాలయ్యారు. ఈ ఘటన శుక్రవారం సాయంత్రం హోసూరు ప్రాంతంలో చోటు చేసుకొంది. వివరాల మేరకు ఆంధ్రకు చెందిన ఘరానా దొంగ షేక్‌నామ్‌దార్ ఉస్సేన్ ((34) ముంబైని కేంద్రంగా చేసుకుని దేశ వ్యాప్తంగా దోపిడీలకు పాల్పడుతున్నాడు. కొన్నిరోజుల క్రితం హోసూరు ప్రాంతంలో దారిదోపిడీకి పాల్పడి పరారయ్యాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొన్న హడ్కో పోలీసులు గాలింపు చేపట్టి ఏపీలో అతన్ని అదుపులోకి తీసుకొన్నారు. హోసూరుకు తీసుకొచ్చిన ఇతన్ని రాత్రి 8 గంటల ప్రాంతంలో రహస్య స్థలంలో ఉంచి ఎస్ఐ వినోద్‌కుమార్, పోలీసులు రామస్వామి, విశియరసు తదితరుల ప్రశ్నిస్తుండగా నిందితుడు వారిపై తిరగబడి కత్తితో దాడి చేసి పరారయ్యాడు. వెంటనే పోలీసుల వద్ద ఉద్ద తుపాకీతో కాల్చి పట్టుకొన్నారు. గాయాలేర్పడిన పోలీసులను, దొంగను హోసూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. నలుగురికి ప్రభుత్వ ఆస్పత్రిలో తీవ్ర చికిత్సవలందజేస్తున్నారు.

సొంతపార్టీపై రేణుకాచార్య ధ్వజం

శివాజీనగర: శాసనసభ ఎన్నికల్లో ఓటమి తరువాత సొంత పార్టీపై మాజీ మంత్రి రేణుకాచార్య మరోసారి ధ్వజమెత్తారు. శనివారం ఆయన పార్టీ నాయకుల వల్లనే ఈ దుస్థితి వచ్చిందని అన్నారు. బీజేపీలో ఉన్న కొందరు నాయకుల దురంహకారంతో ప్రజలు విసుగెత్తారని ఆయన మండిపడ్డారు. గత ఎన్నికల్లో ఓటమిపాలైన నాయకులను పార్టీ నాయకులు పిలిచి మాట్లాడేవారు. ఇప్పుడు అటువంటి పరిస్థితి లేదు. యడ్యూరప్ప మాత్రం ఓటమి పాలైనవారిని పిలిచి మాట్లాడారు. పార్టీకి యడ్యూరప్పలాంటి నాయకులు కావాలి. తనకు యడ్యూరప్పనే గాడ్ ఫాదర్. ఆయన ద్వారానే ఎదిగాం. పార్టీ విడిచిపెట్టనని చెప్పినా కూడా కొందరు తన గురించి దుష్ప్రచారం చేస్తున్నారని రేణుకాచార్య అసంతృప్తిని వ్యక్తం చేశారు.

దేవనహళ్లి హైవేపై ఘోర రోడ్డు ప్రమాదం

- తునాతునకలైన డ్రైవర్ దేహం



ధ్వంసమైన బొలెరో వాహనం

దొడ్డబళ్లాపురం: చిక్కబళ్లాపురం వద్ద హైవేపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 13 మంది మృతి చెందిన దారుణ సంఘటన మరువకముందే దేవనహళ్లి హైవేపై అలాంటి ప్రమాదమే ఒకటి చోటు చేసుకుంది. శుక్రవారం రాత్రి దేవనహళ్లి హైవేపై చప్పరకల్లు వద్ద రోడ్డుపక్కన రిపేరీ కారణంగా నిలిపి ఉన్న లారీని బొలెరో వాహనం ఒకటి వేగంగా ఢీకొనడంతో డ్రైవర్ దేహం తునాతునకలయ్యింది. డ్రైవర్ సీటు పక్కన కూర్చున్న మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. మృతుడిని దొడ్డ తాలూకా లఘుమేనహళ్లి నివాసి నరసేగౌడగా పోలీసులు గుర్తించారు. విశ్వనాథపుర పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

దుబాయ్‌కు హెచ్‌డీకే, హైదరాబాద్‌కు డీకేశి

దొడ్డబళ్లాపురం: మాజీ సీఎం హెచ్‌డీ కుమారస్వామి దుబై బయలుదేరి వెళ్లారు. శనివారం కెంపేగౌడ ఎయిర్‌పోర్టు నుండి దుబై వెళ్లారు. దుబైలో కెంపేగౌడ సంఘం సభలో హాజరవడానికి కుమారస్వామి వెళ్లినట్లు తెలిసింది. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన వేరే విశేషం ఏమీలేదన్నారు. కుమారస్వామి కంటె ముందు ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తెలంగాణలో ఎన్నికల నేపథ్యంలో విమానంలో హైదరాబాద్ వెళ్లారు.

జగనన్న ఆరోగ్య సురక్ష

జగనన్న ఆరోగ్య సురక్ష

21 వ రోజు

నిర్వహించిన మొత్తం శిబిరాలు	12,457
నమోదైన ఓపీలు	54,19,369
నిర్వహించిన వైద్య పరీక్షలు	6,35,78,622
మెరుగైన వైద్యం కోసం ఆస్పత్రులకు రెఫర్ చేసినవారి సంఖ్య	80,629


చిత్తూరు జిల్లా గంగాధరనెల్లూరు మండలం వెజ్జుపల్లిలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో వైద్యపరీక్షలు చేయించుకుంటున్న స్థానికులు


కర్నూలు జిల్లా ఆదోనిలోని ఎస్కేడి కాలనీలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో ఓపీ నమోదు చేసుకుంటున్న స్థానికులు


నెల్లూరు పట్టణం వెంగళరావునగర్‌లో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది


విజయనగరం జిల్లా తునివాడలో వైద్య శిబిరానికి హాజరైన గ్రామస్తులు


విశాఖ జిల్లా నమ్మివానిపేటలోని వైద్య శిబిరంలో పరీక్షలు చేస్తున్న సిబ్బంది


కృష్ణాజిల్లా బాపులపాడు మండలం కోడూరుపాడులో నిర్వహించిన 'జగనన్న ఆరోగ్య సురక్ష' వైద్య శిబిరంలో ప్రజలను పరీక్షిస్తున్న వైద్యులు


పశ్చిమగోదావరి జిల్లా పెదతాడేపల్లి-2 సచివాలయం పరిధిలో నిర్వహించిన వైద్య శిబిరంలో ఆరోగ్య పరీక్షలు


శ్రీకాకుళం జిల్లా బద్రి గ్రామంలో కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు


పల్నాడు జిల్లా గండిగనుమలలో రక్త పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది


అనంతపురం జిల్లా బెళుగుప్ప మండలం నరసాపురంలో వైద్య పరీక్షలు చేయించుకుంటున్న స్థానికులు


కాకినాడ జిల్లా కొత్తపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మందులు అందజేస్తున్న వైద్య సిబ్బంది

నిబంధనలు పాటించినా ఏడుపే!?

- పారదర్శక టెండర్ల ద్వారా తక్కువకు కోట్ చేసిన సంస్థ నుంచే ట్రాన్స్‌ఫార్మర్ల కొనుగోలు
- పక్క రాష్ట్రంలో టూ–స్టార్ రేటెడ్.. మన రాష్ట్రంలో ఫైవ్‌స్టార్ రేటెడ్ ట్రాన్స్‌ఫార్మర్లు
- ఫైవ్‌స్టార్‌వల్ల విద్యుత్ వినియోగం తక్కువ.. ఆదా ఎక్కువ
- వాస్తవాలు దాచిపెట్టి 'సోమిరెడ్డి' ఆరోపణలు
- టీడీపీ నేత అబద్ధాలతో ఈనాడు, పచ్చ పత్రికల్లో తప్పుడు కథనాలు

సాక్షి, అమరావతి: సంప్రదాయేతర ఇంధన ప్రాజెక్టుల కేటాయింపు, వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు, విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కం)లకు ట్రాన్స్‌ఫార్మర్ల సరఫరా కాంట్రాక్టు నిర్ధారణతో సహా అన్ని విషయాల్లో ప్రస్తుత ప్రభుత్వం, విద్యుత్ సంస్థలు అత్యంత పారదర్శకతతో వ్యవహరించాయి. అన్ని అంశాల్లో అత్యంత పకడ్బందీగా నిబంధలను పాటించినప్పటికీ ఈనాడుతో సహా కొన్ని పచ్చ పత్రికలు ప్రభుత్వం, ఇంధన సంస్థలపై పదేపదే అసత్య ప్రచారం చేస్తూ బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయి. ట్రాన్స్‌ఫార్మర్ల కొనుగోలులో భారీ కుంభకోణం జరిగిందని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆరోపించినట్లు శుక్రవారం వార్తలు ప్రచురించాయి. అయితే, సోమిరెడ్డి మాటల్లో నిజంలేదని, ఈనాడు, ఇతర పచ్చపత్రికల్లో రాతలన్నీ పచ్చి అబద్ధాలని ఆంధ్రప్రదేశ్ మధ్య ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీసీపీడీసీఎల్) సీఎండీ పద్మజనార్ధన రెడ్డి స్పష్టంచేశారు.

ఆరోపణ : ట్రాన్స్‌ఫార్మర్ల కొనుగోళ్ల పేరుతో జగన్ ప్రభుత్వం భారీ కుంభకోణానికి పాల్పడింది..

వాస్తవం : కేంద్ర ప్రభుత్వానికి చెందిన గవర్నమెంట్ ఈ–మార్కెట్ ప్లేస్ (జీఈఎం) పోర్టల్, ఏపీ ప్రభుత్వ ఈ–ప్రొక్యూర్‌మెంట్ ద్వారా ట్రాన్స్‌ఫార్మర్ల కొనుగోలు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించారు. దేశంలో అర్హత గల ప్రతి గుత్తేదారు (కాంట్రాక్టరు) పాల్గొనే అవకాశం కల్పించారు. రివర్స్ టెండరింగ్ జరిపిన తర్వాతే ఏపీఎస్పీడీసీఎల్ పరికరాలను కొనుగోలు చేస్తోంది. అన్ని నిబంధనలు పరిశీలించిన తరువాత, ఈ ప్రక్రియలో పాల్గొన్న అందరిలో ఎల్–1గా ఉన్న గుత్తేదారుని ఎంపిక జరుగుతుంది. నామినేషన్ పద్ధతిలో ట్రాన్స్‌ఫార్మర్లను కొనుగోలు చేయడమనేది అసలు వీలుపడదు.

ఆరోపణ : ఎలాంటి అనుభవంలేని సంస్థకు ప్రభుత్వం వేల కోట్ల ప్రాజెక్టులు కట్టబెట్టింది..

వాస్తవం : షిరిడీ సాయి ఎలక్ట్రికల్స్ అనేది చిన్న సంస్థ ఏమీకాదు. ఈ సంస్థకు 25 ఏళ్లుగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల తయారీలో అనుభవం ఉంది. నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ టెస్టింగ్ అండ్ కాలిబ్రేషన్ లేబొరేటరీస్ (ఎన్ఏబీఎల్) గుర్తింపుతో ఆసియాలోనే అతిపెద్ద ట్రాన్స్‌ఫార్మర్ల తయారీ సంస్థ. 2022 సంవత్సరానికి ప్రతిష్టాత్మక రాష్ట్రపతి అవార్డు వచ్చిన విషయం బహుశా సోమిరెడ్డికి తెలియదేమో.

ఆరోపణ : ఏపీసీపీడీసీఎల్ పరిధిలో 611.40 కోట్ల విలువైన పనులకుగానూ రూ.380 కోట్ల విలువైన పనులకు షిరిడీ సాయికే కట్టబెట్టింది..

వాస్తవం : తక్కువ ధరకు కోట్‌చేసిన సంస్థలు టెండర్లు దక్కించుకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఈ–ప్రొక్యూర్‌మెంట్ ప్రక్రియను ప్రారంభించినప్పటి నుంచి అత్యంత పారదర్శకంగా టెండర్ల ప్రక్రియ సాగుతోంది. చంద్రబాబు ప్రభుత్వ హయాంలో వివిధ కెపాసిటీల కు సంబంధించి 53,003 ట్రాన్స్‌ఫార్మర్ల కొనుగోళ్ల టెండర్లను షిరిడిసాయి సంస్థ దక్కించుకుంది. అలాగే, ప్రస్తుత ప్రభుత్వ హయాంలో 35,911 ట్రాన్స్‌ఫార్మర్ల కొనుగోళ్ల టెండర్లనూ పొందింది. గత ప్రభుత్వంలోనే హెచ్‌వీడీఎస్, వివిధ సబ్–స్టేషన్ల నిర్మాణ పనులకు సంబంధించి రూ.2,799.38 కోట్ల విలువైన పనులను షిరిడిసాయి సంస్థ కైవసం చేసుకుంది. నిజంగా ఇది సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి కావాల్సిన వారి సంస్థ అయితే గత ప్రభుత్వ హయాంలో ఎందుకు టెండర్లు కట్టబెట్టారు?

ఆరోపణ : రామాయపట్నం పోర్టు దగ్గర రూ.42 వేల కోట్ల ప్రాజెక్టు షిరిడీ సాయికి ఇచ్చింది..

వాస్తవం : రామాయపట్నం పోర్టు దగ్గర సోలార్ ప్యానల్ తయారీ పార్కు అనేది కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన ప్రాజెక్టు. దీని కేటాయింపులో రాష్ట్ర ప్రభుత్వ ప్రమేయంలేదు. దీనిబట్టే ఈ కంపెనీ అన్ని అర్హతలున్న పెద్ద సంస్థ అని, దిగ్గజ సంస్థలను కాదని కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టు దక్కించుకుందని అర్థమవుతోంది. రాష్ట్రంలో సంప్రదాయేతర విద్యుత్ ప్రాజెక్టుల కేటాయింపులన్నీ పూర్తి చట్టబద్ధంగా జరిగాయి.

ఆరోపణ : పక్కపక్క రాష్ట్రాలు కొన్న ట్రాన్స్‌ఫార్మర్ల ధరల్లో వ్యత్యాసం ఉందంటే దోపిడీ జరిగినట్లే కదా..

వాస్తవం : ట్రాన్స్‌ఫార్మర్ ధర దానిలో ఉపయోగించే వైండింగ్ వైర్ డయామీటర్, కాయిల్స్ డయామీటర్, ఇన్సులేషన్, క్లియరెన్స్, ట్యాంక్ డైమెన్షన్, ట్రాన్స్‌ఫార్మర్, ఆయిల్ క్వాంటిటీ, కోర్ సైజు వంటి నాణ్యతలను బట్టి ఉంటుంది. టెండర్లు వేసిన సమయంలో కోవిడ్, ఉక్రెయిన్ యుద్ధంవల్ల ట్రాన్స్‌ఫార్మర్లలో ఉపయోగించే పరికరాల ధరలు అధికంగా ఉండేవి. ఏపీఎస్పీడీసీఎల్ కొనుగోలు చేసిన నియంత్రికల్లో నష్టాలు ఇండియన్ స్టాండర్డ్స్ (ఐఎస్) కన్నా చాలా తక్కువ. వివిధ కంపెనీల ట్రాన్స్‌ఫార్మర్లను బెంగుళూరులోని సెంట్రల్ పవర్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సీపీఆర్ఎస్ఐ) టెస్ట్‌చేసి షిరిడిసాయి, తోషిబా నియంత్రికల్లో నష్టాలు ఐఎస్ ప్రకారం వున్నాయని ధృవీకరించడం విశేషం. ఇతర కంపెనీల ఉత్పత్తిదారుల ట్రాన్స్‌ఫార్మర్లు ఈ టెస్టులో ఫెయిలయ్యాయి. బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ (బీఈఈ) నిర్దేశించిన విధంగా మన డిస్కంలు ప్రస్తుతం ఫైవ్‌స్టార్ రేటింగ్ ట్రాన్స్‌ఫార్మర్లు కొనుగోలు చేస్తున్నాయి. దీనివల్ల ట్రాన్స్‌ఫార్మర్ల వైఫల్యాలు బాగా తగ్గాయి. రైతులకు వ్యవసాయ విద్యుత్ సరఫరా సమస్యలు తగ్గుముఖం పట్టాయి. కానీ, సోమిరెడ్డి మాత్రం టూ–స్టార్‌తో ఫైవ్‌స్టార్ ధరను సరిపోల్చారు. తెలంగాణ డిస్కంలు టూ స్టార్ రేటింగ్ ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లు కొనుగోలు చేశాయి.

ఆరోపణ : కడప కంపెనీదే హవా..

వాస్తవం : ట్రాన్స్‌ఫార్మర్ల కొనుగోలు టెండరు పొందింది షిరిడిసాయి సంస్థ ఒక్కటే కాదు.. దీనితో పాటు హైపవర్ ఎలక్ట్రికల్ ఇండస్ట్రీస్, కన్యకాపరమేశ్వరీ ఇంజినీరింగ్ లిమిటెడ్ (మెదక్ జిల్లా), బీఎస్సార్ పవర్ కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (తెనాలి), సాయిబాబా ఫ్లేమ్ ప్రూఫ్ స్విచ్‌గేర్, ట్రాన్స్‌కాన్ ఇండస్ట్రీస్, తోషిబా ట్రాన్స్‌మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్, ట్రినిటీ క్లీన్‌టెక్(హైదరాబాద్), ఎస్వీఆర్ ఎలక్ట్రికల్స్, విజయ్ ట్రాన్స్‌ఫార్మర్స్ (గుంటూరు) సంస్థలు కూడా కాంట్రాక్టు పొందిన వాటిలో ఉన్నాయి.

ఆరోపణ : వ్యవసాయ మీటర్లకు ఉచితంగా స్మార్ట్ మీటర్లు అమర్చుతామని చెబుతున్న ప్రభుత్వం ఆ భారాన్ని ప్రజలపై వేస్తోంది..

వాస్తవం : దేశవ్యాప్తంగా అమలవుతున్న కేంద్ర ఇంధన శాఖ నిబంధనల మేరకే స్మార్ట్‌మీటర్ల ఏర్పాటుకు టెండరు నిబంధనావళి తయారైంది. వ్యవసాయ మోటార్లకు స్మార్ట్‌మీటర్లు ఉచితమే. ఇక ఏపీ ఈఆర్‌సీ నిర్ణయించిన దాని ప్రకారమే ట్రూఅప్ వంటి విద్యుత్ చార్జీలు ఉంటాయి.

పంచతంత్రం

గాడిద సవారీతో నామినేషన్‌కు..

భోపాల్: మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు నామినేషన్ల పర్వం ఊపందుకుంది. కొందరు అభ్యర్థులను వినూత్న మార్గాల్లో నామినేషన్లు వేస్తున్నారు. బుర్హాన్‌పూర్ నియోజకవర్గానికి ప్రియాంక్ ఠాకూర్ అనే స్వతంత్ర అభ్యర్థి గాడిదపై వచ్చి నామినేషన్ సమర్పించారు. 'అన్ని రాజకీయ పార్టీలు తమ ఆశ్రితులకే టికెట్లు ఇస్తున్నాయి. ప్రజలను గాడిదలుగా, అంటే మూర్ఖులుగా తయారు చేస్తున్నాయి. అందుకే గాడిదపై సవారీ చేస్తూ వచ్చి నామినేషన్ వేయాలనుకున్నాను' అని ఆయన అన్నారు. ఇదే



సీటుకు కాంగ్రెస్ అభ్యర్థి ఠాకూర్ సురేంద్ర సింగ్ ఎడ్ల బండిపై మద్దతుదారులతో కలిసి వచ్చి నామినేషన్ వేశారు. బీజేపీ ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలపై నిరసన తెలిపేందుకే ఇలా చేసినట్లు చెప్పుకున్నారు. సన్వేర్ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి రీనా బొరాసి ట్రాక్టర్‌పై వచ్చి నామినేషన్ దాఖలు చేశారు. రైతుల సమస్యలను తెలిపేందుకే ఇలా చేశానన్నారు. రాష్ట్ర మంత్రి, బీజేపీ అభ్యర్థి విశ్వాస్ సారంగ్ స్కూటర్‌పై వచ్చి నరేలా నియోజకవర్గానికి నామినేషన్ పత్రాలను అందజేశారు. నామినేషన్ల దాఖలుకు ఈ నెల 30 చివరి తేదీ.

మధ్యప్రదేశ్, రాజస్తాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల పోరు కీలక దశకు చేరుతోంది. ఆ రాష్ట్రాల్లో బీజేపీలో ముగ్గురు కీలక నేతల పరిస్థితి ఆసక్తికరంగా మారింది. శివరాజ్‌సింగ్ చౌహాన్, వసుంధర రాజె సింధియా, రమణ్‌సింగ్ గతంలో అన్నీ తామై ఒంటి చేత్తో ఎన్నికల భారం మోసేవారు. కానీ ఇప్పుడు పరిస్థితి తారుమారైంది. బీజేపీ అధిష్టానం కొత్తగా తెరపైకి తెచ్చిన సమష్టి నాయకత్వ సూత్రాన్ని మూడు రాష్ట్రాల్లోనూ ప్రయోగాత్మకంగా అమలు చేస్తోంది. దీని అసలు ఉద్దేశం వారు ముగ్గురినీ పక్కన పెట్టడమేనని చెబుతున్నారు. అక్కడ సీఎం అభ్యర్థులుగా ఎవరినీ ప్రకటించకపోవడం అందులో భాగమేనని అంటున్నారు.

పొమ్మనలేక పొగ!

శివరాజ్, వసుంధర, రమణ్‌లకు తగ్గిన ప్రాధాన్యం

- ముఖ్యమంత్రి అభ్యర్థులుగా ప్రకటించని బీజేపీ
- పక్కన పెడుతున్నారనేందుకు నిదర్శనమే!







శివరాజ్‌కు బై బై...!

మధ్యప్రదేశ్‌లో శివరాజ్ రెండు దశాబ్దాల పాటు రాష్ట్ర రాజకీయాలను శాసించారు. బీజేపీలో తిరుగులేని నేతగా ఎదిగారు. ముఖ్యంగా సీఎంగా ఉమాభారతి దారుణమైన పనితీరు అనంతరం బాబూలాల్ గౌర్‌కు అవకాశమిచ్చి భంగపడ్డాక చివరికి శివరాజ్‌కు ప్రభుత్వ పగ్గాలను పార్టీ అప్పగించింది. దాన్ని ఆయన రెండు చేతులా అందిపుచ్చుకున్నారు. వరుసగా రెండుసార్లు పార్టీని గెలిపించి 13 సంవత్సరాలపాటు ముఖ్యమంత్రిగా కొనసాగారు. నరేంద్ర మోదీ ప్రాభవానికి ముందు జాతీయ స్థాయిలో బీజేపీలో కీలక నేతగా ఎదిగేలా కనిపించారు. కానీ 2018 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఓటమితో ఆయన గ్రాఫ్ ఒక్కసారిగా పడిపోవడం ప్రారంభమైంది. కమల్‌నాథ్ సారథ్యంలోని కాంగ్రెస్ సర్కారు కుప్పకూలి 2020లో నాలుగోసారి శివరాజ్ ముఖ్యమంత్రి అయిన తర్వాత కూడా ఆయన ఇమేజీ, ఆదరణ ఈ మూడు సంవత్సరాల్లో క్రమంగా తగ్గుముఖమే పడుతూ వచ్చాయి. దాంతో మోదీ–అమిత్ షా ద్వయం ఆయనపై బాగా అసంతృప్తిగా ఉన్నట్టు పార్టీ వర్గాల్లో చర్చ కొనసాగుతోంది. అందుకే ఈసారి శివరాజ్ సారథ్యంలో అసెంబ్లీ ఎన్నికలకు వెళ్లరాదని నిర్ణయించారని తెలుస్తోంది. ఈసారి ఎన్నికలకు కొద్ది నెలల ముందునుంచే శివరాజ్ ప్రాధాన్యం మరింత తగ్గుతూ వచ్చింది. పలువురు కేంద్ర మంత్రులతో పాటు సీనియర్ ఎంపీలను అసెంబ్లీ ఎన్నికల బరిలోకి దింపడం ఆ దిశగా మరింత బలమైన సంకేతాలే అని చెప్పొచ్చు.

- ఈసారి బీజేపీ నెగ్గినా కేంద్ర మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ లేదా జాతీయ ప్రధాన కార్యదర్శి కైలాశ్ విజయ వర్గీయ ముఖ్యమంత్రి అభ్యర్థులవుతారని చెబుతున్నారు.
- లేదంటే మూడు సంవత్సరాల క్రితం కాంగ్రెస్‌ను వీడి బీజేపీలో చేరడం ద్వారా కమల్‌నాథ్ సర్కారు పుట్టి ముంచిన జ్యోతిరాదిత్య సింధియాకు కుర్చీ దక్కినా ఆశ్చర్య పోవాల్సిన పనిలేదు.

వసుంధరకు వీడ్కోలే..!

రాజస్తాన్‌లో రెండుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన సీనియర్ నాయకురాలు వసుంధర రాజె సింధియాదీ దాదాపు అదే పరిస్థితిలా ఉంది. భైరాన్‌సింగ్ షెకావత్ అనంతరం రాష్ట్రంలో పార్టీని సమర్థంగా నడిపిన నాయకురాలిగా ఆమె మంచి పేరు తెచ్చుకున్నారు. వాస్తవానికి ఈ రోజుకూ రాజస్తాన్ బీజేపీలో కరిష్మా ఉన్న నాయకురాలు వసుంధరా రాజె మాత్రమే. అంతేగాక ప్రజాదరణ విషయంలో ఇప్పటికీ ఆమెకు తిరుగులేదనే చెప్పాలి. ఆమెకు ప్రత్యామ్నాయంగా బీజేపీ నాయకత్వం తెరపైకి తెస్తున్న అర్జున్‌రామ్ మెఘ్వాల్, సతీశ్ పునియా, సీపీ జోషీ, గజేంద్ర సింగ్ షెకావత్, ఓం బిర్లా తదితరులెవరూ సామాన్య ప్రజానీకంలో మంచి ప్రజాదారణ ఉన్న నాయకులు కాదు. పైగా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో వారికి పెద్ద ఆదరణ లేదు. అయినా సరే, బీజేపీ ఈసారి వసుంధరకు పెద్దగా ప్రాధాన్యమివ్వకుండానే ఎన్నికల బరిలోకి దిగింది! కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో నెలకొన్న అసంతృప్తి, ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్, ఆయన మంత్రివర్గ సహచరులపై వెల్లువెత్తుతున్న అవినీతి ఆరోపణలకు ప్రధానిగా మోదీ కరిష్మా తోడై సులువుగా గెలుస్తామని నమ్ముతోంది. అనంతరం రాష్ట్రంలో కొత్త నాయకులను తీర్చిదిద్దుకోవడం కష్టమేమీ కాదనే భావనలో ఉంది.

రమణ పర్వానికి తెర!

కాంగ్రెస్ పాలిత ఛత్తీస్‌గఢ్‌లో బీజేపీ పరిస్థితి మరీ ఆశావహంగా ఏమీ లేదు. ముఖ్యమంత్రి భూపేశ్ బఘేల్ దూకుడు మీదున్నారు. రకరకాల సంక్షేమ పథకాలతో దూసుకుపోతున్నారు. గత ఎన్నికల హామీల సమర్థ అమలు ఆయనకు మరింతగా కలిసొస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఏకంగా 15 సంవత్సరాలపాటు ముఖ్యమంత్రిగా చేసిన రమణ్‌సింగ్‌ను బీజేపీ అధిష్టానం పక్కన పెట్టినట్టుగా వ్యవహరిస్తుండటం ఆశ్చర్యం కలిగించేదే. ఫలితంగా బీజేపీకి ఒకరకంగా రాష్ట్రస్థాయి కీలక నాయకత్వమంటూ లేకుండా పోయింది. ఏదేమైనా రాష్ట్రంలో పార్టీకి కొత్త రక్తాన్ని ఎక్కించడమే మోదీ–అమిత్ షా ద్వయం ఉద్దేశంగా కనిపిస్తోంది. ఫలితంగా ఇక్కడ కేవలం మోదీ కరిష్మా మీదే భారం వేసి బీజేపీ ఎన్నికల ప్రచారం సాగుతోంది. కానీ హిమాచల్ ప్రదేశ్‌లోనూ, అనంతరం కర్ణాటకలోనూ ఇదే ప్రయోగం చేసి చేతులు కాల్చుకున్న వైనాన్ని తలచుకుని బీజేపీ నేతల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

- సాక్షి, నేషనల్ డెస్క్

సిటీ ఆఫ్ డెస్టినీ.. విశాఖ


ఏఎంసీ సెంటినరీ బృందంతో ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్

ఆంధ్రా వైద్య కళాశాల శతాబ్ది ఉత్సవాల్లో ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్

- ఏపీ తరహాలో దేశంలో మరిన్ని వైద్య కళాశాలలు రావాలి: గవర్నర్ నజీర్
- త్వరలో విశ్వవిద్యాలయంగా ఏఎంసీ: మంత్రి విడదల రజని

సాక్షి, విశాఖపట్నం: అత్యంత ప్రభావవంతమైన విద్యాసంస్థలు, పరిశ్రమలతోపాటు ఆకర్షణీయమైన బీచ్‌లు ఉన్న విశాఖ నగరం నిజంగా 'సిటీ ఆఫ్ డెస్టినీ' అని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ కొనియాడారు. ముఖ్యంగా హైటెక్ వైద్య పరికరాల తయారీ, ఎగుమతుల్లో విశాఖపట్నంలోని ఏపీ మెడ్‌టెక్ జోన్ ప్రపంచంలోనే కీలక పాత్ర పోషిస్తోందన్నారు. మరింత పురోభివృద్ధి సాధించేందుకు అవసరమైన నిపుణులు రాష్ట్రంలో ఉన్నారని ప్రశంసించారు. ఆంధ్రా వైద్య కళాశాల (ఏఎంసీ) శతాబ్ది ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరయ్యేందుకు ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ శనివారం విశాఖ చేరుకున్నారు. ముందుగా ఐఎన్ఎస్ డేగాలో తూర్పు నౌకాదళం, రాష్ట్ర ప్రభుత్వం అందించిన గార్డ్ ఆఫ్ ఆనర్, గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం అక్కడి నుంచి నేరుగా ఆంధ్రా వైద్య కళాశాలకు చేరుకున్న ఉపరాష్ట్రపతి ఏఎంసీ శతాబ్ది ఉత్సవాల పైలాన్‌ని గవర్నర్ అబ్దుల్ నజీర్, మంత్రులు విడదల రజని, గుడివాడ అమర్‌నాథ్, ఎంపీలు ఎంవీవీ సత్యనారాయణ, సత్యవతితో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఏఎంసీలో రూ.20 కోట్లతో నిర్మించనున్న క్లినికల్ అండ్ బయోమెడికల్ రీసెర్చ్ సెంటర్‌కు జగదీప్ ధన్‌కర్ శంకుస్థాపన చేసి.. కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఆ తర్వాత బీచ్ రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన ఉత్సవాల సదస్సులో పాల్గొన్నారు. ఏఎంసీ సెంటినరీ కాఫీ బుక్, పోస్టల్ కవర్, స్టాంప్‌ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన జగదీప్ ధన్‌ఖడ్ ఆంధ్రా వైద్య కళాశాల (ఏఎంసీ).. వైద్య నిపుణులను అందిస్తూ వైద్య రంగానికి బెంచ్‌మార్క్‌గా నిలుస్తోందని కొనియాడారు. 12 మంది పద్మ అవార్డుల్ని అందుకున్న ఏకైక వైద్య కళాశాలగా దేశంలోనే ఏఎంసీ చరిత్ర సృష్టించిందన్నారు. కోవిడ్ సమయంలో హెల్త్ వారియర్స్‌గా నిలిచిన వైద్యులు మరిన్ని పరిశోధనలు చేయాలని సూచించారు. వైద్య రంగంలో భారత్‌ను నంబర్‌వన్‌గా తీర్చిదిద్దే బాధ్యతను ఏఎంసీ వంటి వైద్య కళాశాలలు తీసుకోవాలని కోరారు.

సీఎం వైఎస్ జగన్ సరికొత్త విప్లవం సృష్టించారు..

వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని మాట్లాడుతూ వైద్య కళాశాలల ఏర్పాటుతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏపీలో సరికొత్త విప్లవాన్ని సృష్టించారని తెలిపారు. క్యాన్సర్ వ్యాధికి సమగ్ర చికిత్స అందించేందుకు కృషి చేస్తున్నామని వెల్లడించారు. ఇందుకోసం ఒక క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్, నాలుగు క్యాన్సర్ కేర్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. 2030 నాటికి ఏపీకి చెందిన ఒక్క క్యాన్సర్ పేషెంట్ కూడా వైద్యం కోసం రాష్ట్రం దాటి వెళ్లాల్సిన అవసరం ఉండదని చెప్పారు. త్వరలోనే ఏఎంసీ.. ఆంధ్రా మెడికల్ యూనివర్సిటీగా మారే దిశగా అడుగులు పడుతున్నాయన్నారు. ఎంపీలు జీవీఎల్ నరసింహారావు, సీఎం రమేశ్, ఏఎంసీ సెంటినరీ కమిటీ చైర్మన్ డా.రవిరాజు, ఏఎంసీ ప్రిన్సిపాల్ జి.బుచ్చిరాజు, డీఎంఈ నరసింహంతోపాటు వైద్య ప్రముఖులు, వివిధ దేశాల నుంచి వచ్చిన పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

వైద్య రంగంలో ఉన్నత స్థాయి పరిశోధనలు జరగాలి..

గవర్నర్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ ప్రపంచానికి వైద్యులు, ఆరోగ్య సంరక్షణ సిబ్బందిని అందించడంలో భారత్ అగ్రభాగంలో ఉందన్నారు. యూఎస్, యూకే, తదితర దేశాలతోపాటు యూరప్‌లో 70 వేలకు పైగా వైద్యులు భారత్ నుంచి వెళ్లినవారేనని తెలిపారు. అయినప్పటికీ వైద్య విద్యా కార్యక్రమాల రూపకల్పన, నిర్వహణ ఇంకా మెరుగు పడాల్సిన అవసరం ఉందన్నారు. వైద్య రంగంలో ఉన్నత స్థాయి పరిశోధనలు అవసరమని చెప్పారు. ఏటా 25 వేల మంది భారతీయ విద్యార్థులు మెడిసిన్ చదివేందుకు విదేశాలకు వెళ్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో ఏపీ తరహాలో దేశంలో మరిన్ని వైద్య కళాశాలలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా 10 వేల మందికి పైగా పూర్వ విద్యార్థులు ఉండటం ఏఎంసీకి గర్వకారణమన్నారు.



అమ్మా నాన్న ఒక ఆరిల్

సినిమాలకు దూరమైనా సరే, నటులపై ఆసక్తి మాత్రం దూరం కాదు. 'ఫలానా నటుడు ఇప్పుడు ఏం చేస్తున్నాడో తెలుసా? 'ఫలానా కథానాయిక ఇప్పుడు ఏ దేశంలో ఉంటుందో తెలుసా?'... ఇలాంటి విషయాలు అభిమానులకు ఎప్పుడూ ఆసక్తికరమే.

'గజిని' 'అమ్మా నాన్న ఒక తమిళ అమ్మాయి' 'ఘర్షణ'... మొదలైన సినిమాలతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన ఆశిన్ పెళ్లి తరువాత నటనకు దూరమైంది.

కొన్ని నెలల క్రితం... ఆసిన్ భర్త నుంచి విడాకులు తీసుకుందని, మళ్లీ సినిమాలలో నటించనుందని రూమర్స్ సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టాయి. 'అలాంటిది ఏమీ లేదండీ బాబూ. నేను మళ్లీ సినిమాల్లో నటించడం లేదు' అని ఆసిన్ స్వయంగా ప్రకటించింది.

తాజాగా... ప్యారిస్‌లో జరిగిన కుమార్తె ఆరిన్ పుట్టినరోజు వేడుకలకు సంబంధించిన ఫొటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసింది ఆసిన్. వీటిలో ఆమె భర్త రాహుల్ శర్మ కూడా ఉన్నాడు. ఇక రూమర్స్‌కు ఫుల్‌స్టాప్ పడినట్లే కదా!



తల్లి ప్రేమకు సరిహద్దులు లేవు

అమెరికన్ మహిళ మేఘన్ గత సంవత్సరం అక్టోబర్‌లో మన దేశానికి చెందిన బీదింటి చిన్నారిని దత్తత తీసుకొని 'అమీ' అని పేరు పెట్టింది. అమీకు డౌన్‌సిండ్రోమ్ ఉంది. దత్తత తీసుకొని సంవత్సరం పూర్తయిన సందర్భంగా హృదయాన్ని కదిలించే వీడియోను మేఘన్ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది. మేఘన్‌కు ఇద్దరు అబ్బాయిలు. వీరితో కలిసి అమీ సంతోషంగా ఆడుకుంటున్న దృశ్యాలు ఈ వీడియోలో కనిపిస్తాయి.

గత ఫిబ్రవరిలో ఇంటిని దీపావళి పండగ అలంకరణలతో ముస్తాబు చేసి అమీ బర్త్‌డేను ఘనంగా జరిపారు.

'చిలిపి, తెలివైన, అందమైన చిన్నారికి తల్లి అయినందుకు గర్వపడుతున్నాం. మా ఫ్యామిలీ పజిల్ నుంచి తప్పిపోయి మళ్లీ దొరికిన మిస్సింగ్ పీస్ అమీ' అంటూ రాసింది మేఘన్.

'మీ సంతోషం సంగతి ఎలా ఉన్నా మీరు ఒక అమ్మాయికి అందమైన, అద్భుతమైన భవిష్యత్తును ఇచ్చారు. దయార్ద్ర హృదయం ఉన్న మిమ్మల్ని దేవుడు చల్లగా చూడాలి' అంటూ నెటిజనులు స్పందించారు.

వైరల్



జయకు పాస్‌పోర్ట్ వచ్చి..ం..దహో!

హమ్మయ్య! జయకు పాస్‌పోర్ట్ అండ్ వీసా వచ్చింది. జయ ఇక హాయిగా నెదర్లాండ్స్‌కు వెళ్లవచ్చు. కొత్త జీవితాన్ని మొదలు పెట్టవచ్చు. ఇంతకీ సదరు జయ మనిషి కాదు. వీధి శునకం. ల్యాబ్రడార్, జర్మన్ షెపర్డ్, పమేరియన్‌లను ముద్దు చేసే వాళ్లలో చాలామంది వీధికుక్కలను మాత్రం 'అసుంట' అంటారు. మెరల్ మాత్రం అలా అనుకోలేదు.

నెదర్ ల్యాండ్స్‌కు చెందిన మెరల్ మన దేశానికి వచ్చింది. వారణాసిలో ఆమెకు ఒక వీధికుక్క కనిపించింది. ఈ శునకంపై వేరే శునకాలు దాడి చేయడానికి ప్రయత్నించినప్పుడు వాటి బారినుంచి మెరల్ దానిని కాపాడింది. ఆ కృతజ్ఞతతో మెరల్ ఎటు వెళితే అటు వచ్చేది కుక్క. ఆ కుక్కను చూస్తే మెరల్‌కు జాలిగా అనిపించింది. దాని చురుకుదనం, అందం మెరల్‌కు నచ్చి, ఆ కుక్కను దత్తత తీసుకొని నెదర్లాండ్స్‌కు తీసుకు పోవాలని డిసైడైపోయింది. దత్తత, పాస్‌పోర్ట్, వీసా ప్రక్రియ కోసం కొంతకాలం అదనంగా మన దేశంలో ఉంది. 'పెద్ద ప్రక్రియ పూర్తయి పోయింది. ఎట్టకేలకు జయను నాతో పాటు తీసుకువెళుతున్నందుకు సంతోషంగా ఉంది' అంటూ కామెంట్ పెట్టింది మెరల్.



బై'స్కిల్'లుడు

సైకిల్‌ను మధ్యలోకి మడిచి కారు డిక్కీలో పెట్టుకోవచ్చా? 'బేషుగ్గా' అంటున్నాడు ఆనంద్ మహీంద్రా. ఎక్కడ 'స్కిల్' కనిపించినా ఆ విశేషాన్ని సోషల్ మీడియాలో షేర్ చేసే పారిశ్రామిక దిగ్గజం ఆనంద్ మహీంద్రా తాజాగా సైకిల్ తొక్కుతున్న ఫొటోలను ట్విట్టర్‌లో పోస్ట్ చేశాడు. ఇది మామూలు సైకిల్ కాదు. ప్రపంచంలోనే తొలి ఫోల్డబుల్ డైమండ్ ఫ్రేమ్ ఇ-బైసికిల్. ఐఐటీ బాంబే స్టూడెంట్స్ ఈ బైసికిల్‌ను తయారు చేశారు.

'మరోసారి మనం గర్వించేలా ఐఐటీ బాంబే స్టూడెంట్స్ సృష్టించిన వాహనం ఇది' అని కాప్షన్ పెట్టాడు మహీంద్రా. 'ఇంప్రెసివ్ ఇనోవేషన్... రివల్యూషన్ ఆన్ వీల్స్' అంటూ యూజర్‌లు స్పందించారు.

జై భజరంగ భళీ!

ఆకాశంలోకి చూస్తే గాల్లో ఎగురుతున్న హనుమంతుడు కనిపిస్తే ఎంత వింత!

ఛత్తీస్‌గఢ్‌లోని అంబికాపూర్‌లో ఇలాంటి దృశ్యమే కనిపించి ప్రజలను ఆశ్చర్యానందాలకు గురి చేసింది. ఆ నగరంలోని ఒక ఉత్సవ కమిటీ వాళ్లు గాల్లో ఎగురుతున్నట్లు ఉండే హనుమాన్ రూపాన్ని డ్రోన్‌కు బిగించారు. ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ఈ వీడియో వైరల్ అయింది.

కొన్ని సంవత్సరాల క్రితం పంజాబ్‌లోని లుధియానాలో ఇలాంటి దృశ్యమే కనువిందు చేసింది. దానినుంచి స్ఫూర్తి పొంది ఈ వీడియో చేశారేమో తెలియదుగానీ ప్రజలు మాత్రం ఆకాశానికేసి చూస్తూ 'జై భజరంగభళీ' అంటూ నినదించారు.





అరరే... ఎంత పనైపాయే!

ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన పోలీస్ కానిస్టేబుల్ ప్రియాంక మిశ్రా ఊరకనే ఉండి ఉంటే వైరల్ అయ్యేది కాదు. సదరు కానిస్టేబుల్ ఇన్‌స్టాగ్రామ్ రీల్ చేసి వైరల్ అయింది. ఈ రీల్‌లో ప్రియాంక మిశ్ర 'కర్తవ్యం' సినిమాలో విజయశాంతిని గుర్తు తెచ్చేలా ఓ లెవెల్లో నటించింది. సహజత్వం కోసం సర్వీస్ గన్‌ను ఉపయోగించి మరీ నటించింది. ఈ వీడియో వైరల్ కావడం మాట ఎలా ఉన్నా పోలీస్ డిపార్ట్‌మెంట్ మాత్రం 'చాల్లేండి సంబడం' అంటూ ఆమెను సస్పెండ్ చేసింది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా మళ్లీ పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో పని చేయడానికి ప్రియాంక దరఖాస్తు చేసుకుంది. ఆమె దరఖాస్తు ఆమోదం పొందింది. ఆగ్రాలో పోస్టింగ్ కూడా ఇచ్చారు. అయితే 48 గంటల్లోనే ఆమె నియామకాన్ని పోలీస్ కమిషనర్ ప్రీతిందర్‌సింగ్ రద్దు చేశారు.

ప్రియాంక మిశ్రాపై సోషల్ మీడియాలో సానుభూతి చూపుతున్నవారితో పాటు, సానుభూతి చూపుతూనే 'స్వయంకృతాపరాధం' అని విమర్శించిన వాళ్లు కూడా ఉన్నారు.



షేన్ వాట్సన్ ఇళయరాజా పాట

ఒక ఇంటర్వ్యూలో 'డూ యూ హ్యావ్ ఎనీ స్పెషల్ టాలెంట్స్?' అనే ప్రశ్నకు సమాధానంగా గిటారు చేతిలోకి తీసుకున్నాడు ఆస్ట్రేలియన్ క్రికెటర్ షేన్ వాట్సన్. ఆంగ్ల పాట ట్యూన్ ఏదో ప్లే చేస్తాడు అని మనం అనుకునేలోపే ఇళయరాజా పాట 'ఎన్ ఇనియ పొన్నిలావే' కొంచెం ప్లే చేసి ఆశ్చర్యానికి గురి చేశాడు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది.

హెల్త్

అక్టోబరు రొమ్ము క్యాన్సర్ అవగాహన మాసం



మహిళల్లో వచ్చే క్యాన్సర్లలో రొమ్ముక్యాన్సర్ కేసులు ఎక్కువగా కనిపిస్తుంటాయి. గ్లోబల్ క్యాన్సర్ అబ్జర్వేటరీ (గ్లోబోకాన్) గణాంకాల ప్రకారం మన దేశంలో ప్రతి నాలుగు నిమిషాలకొక కొత్త కేసు నమోదవుతోందని ఒక అంచనా. ఏటా 1,78,000 కొత్త కేసులొస్తున్నాయంటూ ఆ సంస్థ వెల్లడించింది. ప్రతి లక్షమంది మహిళల్లో 30 మంది కొత్తగా రొమ్ముక్యాన్సర్ బారిన పడుతున్నారు. గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే నగరాల్లో దీని విస్తృతి ఎక్కువ. మహిళల్లో ఇంతగా కనిపించే రొమ్ముక్యాన్సర్‌ను తొలిదశల్లోనే కనుగొంటే, దాని నుంచి పూర్తిగా విముక్తి పొందవచ్చు. ఈ నెల (అక్టోబరు) 'రొమ్ము క్యాన్సర్ అవగాహన మాసం' సందర్భంగా మహిళలను వెన్నాడే ఈ ఆరోగ్య సమస్య నివారణ, విముక్తిమార్గాల వంటి అంశాలతో ఓ కథనం.

రొమ్ముక్యాన్సర్ ముందుగా తెలిస్తే... ముప్పు తప్పించవచ్చు

అన్ని క్యాన్సర్‌లలాగే రొమ్ముక్యాన్సర్ వ్యాప్తినీ డాక్టర్లు నాలుగు దశలుగా పేర్కొంటారు. ఇందులోని తొలిదశ లేదా రెండోదశల్లో దీన్ని గుర్తిస్తే వ్యాధిని సులభంగానే తగ్గించవచ్చు. మూడు, నాలుగు దశల్లో కూడా విముక్తి పొందేందుకు చాలావరకు అవకాశమున్నా... చికిత్స ఒకింత కష్టమవుతుంది. రొమ్ముక్యాన్సర్ నుంచి పూర్తిగా నయమయ్యేవారి సంఖ్య ఇటీవల చాలా ఎక్కువ.

కొన్ని కారణాలు

రొమ్ముక్యాన్సర్‌కు ప్రధానంగా రెండు రకాల కారణాలుంటాయి. మొదటిది నివారించలేనివీ, రెండు... నివారించగలిగే కారణాలు.

● వయసు పెరుగుతున్నకొద్దీ రొమ్ముక్యాన్సర్ ముప్పూ పెరుగుతూ ఉంటుంది. ఇది నివారించలేని కారణం. ఇక కొందరు మహిళల్లో హార్మోన్లు ఎక్కువగా స్రవించడం. ఇవి మినహా మిగతావన్నీ దాదాపుగా నివారించదగిన కారణాలే. ఉదాహరణకు...

● ఉండాల్సినదానికి మించి బరువు పెరగడం (ఊబకాయం). ● ఆధునిక జీవనశైలిలో భాగంగా ఆహారాల్లో కొవ్వులు, కొలెస్ట్రాల్ ఎక్కువగా తీసుకోవడం.

● పెళ్లి, తొలిచూలు బిడ్డ పుట్టడంలో ఆలస్యం జరగడం.

ముప్పు ఎవరెవరిలో...

● రెండు రొమ్ముల్లోనూ క్యాన్సర్ వచ్చిన కుటుంబాల వారిలో ఆ కుటుంబాల్లో ఒకవేళ పురుషుల్లోనూ అదే క్యాన్సర్ వస్తే బాగా దగ్గరి బంధువుల్లో (అమ్మ, అమ్మమ్మలు, అక్కచెల్లెళ్లు, మేనత్తల్లో) రొమ్ము క్యాన్సర్ ఉండటం. వారిలోనూ 40 ఏళ్లకి తక్కువ వయసులోనే దీని బారిన పడటం. ఆ కుటుంబ సభ్యుల్లోనే ఇతర క్యాన్సర్‌లు ఎక్కువగా కనిపించడం (ముఖ్యంగా అండాశయాల క్యాన్సర్స్ రావడం) ● జీన్ మ్యుటేషన్స్ కనిపించడం, పదేళ్ల వయసుకు ముందే రజస్వల కావడం అలాగే 50 ఏళ్లు పైబడినా నెలసరి ఆగకపోవడం.

ముందస్తు నివారణ ఇలా...

మామూలుగా క్యాన్సర్ నివారణ దాదాపు అసాధ్యమే అయినా... తొలి రెండు దశల్లో గుర్తించడం ఇంచుమించు నివారణతో సమానం. కొందరిలో రొమ్ము క్యాన్సర్ ముప్పు ఎక్కువ. ఇలాంటివారు కొన్ని పరీక్షలు ద్వారా తమ ముప్పును ముందే గుర్తించవచ్చు. ఇలా గుర్తించగలిగితే, వ్యాధి నుంచి ఇంచుమించు పూర్తిగా తప్పించుకున్నట్లే.

● ఊబకాయాన్ని తగ్గించుకోవడం (ఇందుకోసం ఆరోగ్యకరమైన జీవనశైలి, ఆహార, వ్యాయామాలతో ఎత్తుకు తగినట్లు బరువును నియంత్రించుకోవాలి). ● కుటుంబ ఆరోగ్య చరిత్రలో రొమ్ము క్యాన్సర్ వచ్చినవారు ఉన్నప్పుడు... బీఆర్‌సీఏ1, బీఆర్‌సీఏ2 అనే జన్యు పరీక్షలు చేయించుకోవాలి. ఈ జన్యుపరీక్షల్లో పాజిటివ్ ఫలితాలు వస్తే రొమ్ము క్యాన్సర్ వచ్చేందుకు అవకాశాలు చాలా ఎక్కువ. ఆ రిపోర్టుల ఆధారంగా డాక్టర్‌ల కౌన్సెలింగ్‌తో... రొమ్ములు గానీ, ఫెలోపియన్ ట్యూబులు, అండాశయాలు తొలగించడం వల్ల రొమ్ముక్యాన్సర్ రాకుండానే నివారించవచ్చు. ● నివారించదగిన కారణాలను గుర్తించి, జీవన శైలిని మెరుగుపరచుకోవడం ద్వారా నివారించుకోవచ్చు.

తొలిదశలోనే రొమ్ముక్యాన్సర్ గుర్తింపు ఇలా...

● సెల్ఫ్ బ్రెస్ట్ ఎగ్జామినేషన్ (ఎస్‌బీఈ) అనే సొంతంగా చేసుకునే పరీక్షల ద్వారా రొమ్ముల్లోని తేడాలను బట్టి...చాలావరకు ఎవరికివారే రొమ్ము క్యాన్సర్‌ను గుర్తించడం సాధ్యమే. అందుకు చేయాల్సినవి... ● మహిళలు తమ రొమ్ముల్ని తాకుతూ పరీక్షించుకున్నప్పుడు అంతకు ముందు లేని గడ్డల వంటివి చేతికి / స్పర్శకు తెలుస్తున్నప్పుడు వాటిని నిర్లక్ష్యం చేయకూడదు. నెలసరి అయిన ఏడవరోజున, స్నానం చేస్తున్నప్పుడు సబ్బుచేతితో చూసుకోవాలి.

● చర్మంపై నుంచి తాకినప్పుడు రొమ్ములోపల గడ్డ తగులుతూ ఉన్నా లేదా రొమ్ము ఆకృతిలో మార్పు కనిపించినా, చంకల్లో ఏదైనా గడ్డ కనిపించినా డాక్టర్‌కు తెలపాలి. ● ఇలాంటి గడ్డల్లో నొప్పి లేకపోయినా, రొమ్ములో సొట్టలు ఉన్నా, రొమ్ము పరిమాణంలో మార్పులు గమనించినా డాక్టర్ల దృష్టికి తీసుకెళ్లాలి.

ఇక నిపుల్ విషయానికి వస్తే... అది ముడుచుకున్నట్లుగా లోపలివైపునకు తిరిగి ఉన్నా, నిపుల్ నుంచి రక్తస్రావం కనిపిస్తున్నా, పుండ్ల వంటివి కనిపించినా డాక్టర్‌ను సంప్రదించాలి.


అవసరమయ్యే వైద్యపరీక్షలు...

తొలుత డాక్టర్లు భౌతికంగా పరీక్షలు చేయడం, తర్వాత మామోగ్రఫీ / ఎమ్మారై / అల్ట్రాసౌండ్, కోర్ బయాప్సీ (సూది పరీక్ష), అవసరమైనతే జెనెటిక్ స్క్రీనింగ్‌తో నిర్ధారణ చేస్తారు.

అన్ని సందర్భాల్లోనూ ఈస్ట్రోజెన్ రిసెప్టార్, ప్రొజెస్టిరాన్ రిసెప్టార్, హర్-2 పరీక్షలూ; కొన్ని సందర్భాల్లో ఫ్రోజెన్ సెక్షన్ ఎగ్జామినేషన్ ● ఛాతీ ఎక్స్‌రే ● కడుపు స్కానింగ్‌తో పాటు అవసరమైతే ఎముకల స్కానింగ్ (మూడో దశలో) లేదా పెట్‌స్కాన్ చేస్తారు. ●

చికిత్స

మహిళల్లో రొమ్ము క్యాన్సర్ తగ్గదనేది కేవలం అపోహ మాత్రమే. తొలి లేదా రెండో దశలో ఉన్న రొమ్ము క్యాన్సర్‌ను దాదాపుగా పూర్తిగా తగ్గించవచ్చు. ఇక కొన్ని సందర్భాల్లో శస్త్రచికిత్స, రేడియేషన్, హార్మోనల్ థెరపీ, కీమోథెరపీ, టార్గెటెడ్ థెరపీ వంటి చికిత్సలు అవసరం పడవచ్చు. క్యాన్సర్ తొలిదశలో ఉంటే రొమ్మును రక్షిస్తూ, క్యాన్సర్ ఇతర అవయవాలకు వ్యాపించకుండా ఆపవచ్చు. అప్పుడు మొదట సర్జరీ చేసి, వ్యాప్తి నివారణ కోసం ఆ తర్వాత హార్మోన్ థెరపీ, కీమోథెరపీ, రేడియోథెరపీలను చేస్తారు. రొమ్ము క్యాన్సర్‌ను మొదటిదశలోనే కనుగొంటే అంకోప్లాస్టీ అనే శస్త్రచికిత్సతో రొమ్మును పూర్తిగా రక్షించడమూ సాధ్యమే.



డా॥ సింహాద్రి చంద్రశేఖర్ రావు, సీనియర్ సర్జికల్ ఆంకాలజిస్ట్.


థొరాసిక్ అయోర్టిక్ అన్యురిజమ్!

మన దేహంలోని ప్రతి కణానికి అందాల్సిన మంచి రక్తాన్ని గుండె నుంచి వెలువడే 'అయోర్టా' అనే ధమని అందిస్తుంది. గుండె నుంచి బయటకు వచ్చే మంచి రక్తం ఈ అయోర్టా ద్వారా ఛాతీ, మెడ, కడుపు, అక్కడ్నుంచి అనేక రక్తనాళాలుగా చీలిపోయి రెండు కాళ్లకూ అందిస్తుంది. దీని పరిమాణం సాధారణంగా 2.5 సెం.మీ. ఉంటుంది. కొన్నిసార్లు ఈ ప్రధాననాళం నుంచి చీలిన రక్తనాళాల గోడలు కొన్ని చోట్ల పలచబడవచ్చు. ఇలా పలచబడ్డ చోట్ల బెలూన్‌లా ఉబ్బే ప్రమాదం ఉంది. ఇలా రక్తనాళాలు ఉబ్బినట్లు కావడాన్ని వైద్య పరిభాషలో 'అన్యురిజమ్స్' అంటారు. ఛాతీ భాగంలో రక్తనాళం ఉబ్బడాన్ని థొరాసిక్ అన్యురిజమ్ అంటారు. వీటి వల్ల అకస్మాత్తుగా ప్రాణాపాయ పరిస్థితి ఏర్పడవచ్చు. ఇలా జరగడానికి కారణాలూ, అందాల్సిన చికిత్స వంటి అనేక అంశాలపై అవగాహన కోసం ఈ కథనం.

అయోర్టా రక్తనాళం... దాని నుంచి వెలువడే శాఖలు... మెదడు, కడుపు మొదలుకొని, కాళ్ల వరకూ ఎక్కడైనా బెలూన్‌లా ఉబ్బవచ్చు. అవి ఉబ్బిన చోటును బట్టి దానికి పేరు పెడతారు. ఉదాహరణకు ఇలా పలచబడి ఉబ్బడం (పరిమాణం పెరగడం) అన్నది కడుపులో జరిగితే దాన్ని 'అబ్డామినల్ అన్యురిజమ్' అని, ఛాతీలోనైతే 'థొరాసిక్ అన్యురిజమ్'గా పేర్కొంటారు.

నిజానికి తొలిదశల్లో అన్యురిజమ్స్‌తో ఎలాంటి అనర్థాలూ, లక్షణాలు... అంటే నొప్పి, ఇతరత్రా ఇబ్బందులు కనిపించవు. పలచబడిన చోట మరింత బలహీనపడుతూ, ఉబ్బు మరింతగా పెరుగుతూ పోతుంటుంది. అన్యురిజమ్ బాగా పరిమాణం పెరిగి, పక్కనున్న అవయవాలపై ఒత్తిడి కలిగించవచ్చు. లేదా బాగా పలుచబడిపోయిన రక్తనాళం అకస్మాత్తుగా చిట్లవచ్చు. దీన్ని అయోర్టిక్ డిసెక్షన్ అంటారు.

కారణాలు : అన్యురిజమ్స్‌కు కొన్ని కారణాలివి... ● హైబీపీ ● పొగతాగే అలవాటు ● రక్తనాళాల గోడలు మందంగా మారడం; రక్తనాళాల్లో కొవ్వు, కొలెస్ట్రాల్ పేరుకుపోవడం. ● వృద్ధాప్యం (వయసు పెరుగుతున్న కొద్దీ రక్తనాళాల గోడల్లో మార్పులు వస్తూ అవి బిరుసుగా, మందంగా మారుతుంటాయి) ● గతంలో సిఫిలిస్ వంటి వ్యాధులు వచ్చి, వాటికి చికిత్స అందకపోవడం ● జన్యుపరమైన కారణాలతో పుట్టుకతోనే వచ్చే మార్ఫన్ లేదా ఎహ్లర్-డాన్లోస్ సిండ్రోమ్ వంటి వ్యాధులు.



లక్షణాలు

అన్యురిజమ్ ఉన్న ప్రదేశాన్ని బట్టి లక్షణాలు ఏర్పడతాయి. చిన్నగా ఉన్నప్పుడు ఎలాంటి లక్షణాలూ కనిపించనప్పటికీ, అవి పెరిగి పక్కనున్న భాగాలపై ఒత్తిడి కలిగిస్తే కనిపించే కొన్ని లక్షణాలు.

● గొంతు బొంగురుపోవడం, మాట కష్టంగా రావడం ● మింగడంలో ఇబ్బంది ● గొంతులో వాపు ● ఛాతీపై భాగంలో లేదా వీపు భాగంలో నొప్పి ● వికారం, వాంతులు ● గుండె వేగంగా కొట్టుకోవడం

నిర్ధారణ

ఛాతీ ఎక్స్‌-రే, ఈసీజీ, గుండె, అయోర్టా కనిపించేలా అల్ట్రాసౌండ్, సీటీ స్కాన్, ఎమ్మారై వంటి పరీక్షలతో నిర్ధారణ చేస్తారు. సీటీ, ఎమ్మారైలతో అన్యురిజమ్ వచ్చిన ఖచ్చితమైన ప్రదేశం, సరైన పరిమాణం, ఎంతభాగం ఉబ్బిందనేది తెలుస్తాయి.

చికిత్సలు

● అన్యురిజమ్ కనుగొనగానే తక్షణం శస్త్ర చికిత్స అవసరం ఉండదు. అయితే అది చిట్లిపోకుండా జాగ్రత్త తీసుకోవడం కోసం రక్తపోటు నియంత్రణ మందులు వాడతారు. అప్పట్నుంచీ దాని పెరుగుదలను తరచూ సీటీ స్కాన్‌తో గమనిస్తూ ఉండేందుకు క్రమం తప్పకుండా ఫాలో అప్‌లో ఉండాలి. ● ఏడాదిలో అది 0.5 సెం.మీ. నుంచి 1 సెం.మీ. పెరిగితే, అప్పుడు దానికి రిపేరు చేయాలి. (సైజు ఎంతన్నది కాకుండా దాని పెరుగుదల రేటును బట్టి ఈ రిపేరు జరగాలి).

● అన్యురిజమ్ 6 సెం.మీ. సైజుకు పెరిగితే చిట్లేందుకు అవకాశాలు ఎక్కువ. అందుకే సాధారణంగా అన్యురిజమ్ సైజు 5.5 సెం.మీ.కి పెరిగినప్పుడు డాక్టర్లు శస్త్రచికిత్స ద్వారా దాన్ని రిపేరు చేసేందుకు పూనుకుంటారు. ఉబ్బిన భాగాన్ని తొలగించి కృత్రిమమైన ట్యూబ్ అమర్చుతారు. ఇది క్లిష్టమైన శస్త్రచికిత్స. కానీ ముందస్తుగా కనుగొని చికిత్స చేస్తే మంచి ఫలితాలు వస్తాయి. ఆధునిక సాంకేతికత సహాయంతో కొన్ని సందర్భాల్లో ఆపరేషన్ లేకుండానే చికిత్స చేయవచ్చు. ● బాధితులు పొగతాగడం మానేయాలి. ఇక వారు బరువులెత్తడం, ఫర్నిచర్ కదపడం, ఛాతీపై బరువు పడే పని చేయడం వంటి అంశాలు అన్యురిజమ్‌పై ప్రభావం చూపవచ్చు. ఈ సమయాల్లో అన్యురిజమ్ హఠాత్తుగా చిట్లితే, కార్డియోథొరాసిక్ సర్జన్లు ఆకస్మికంగా శస్త్రచికిత్స నిర్ణయాన్ని తీసుకోవాల్సి వస్తుంది.

కొన్ని సందర్భాల్లో శస్త్రచికిత్సను ఆలస్యం చేసేందుకు స్టెంటింగ్, ఆర్టిఫిషియల్ గ్రాఫ్టింగ్ వంటి ప్రత్యామ్నాయ చికిత్సలనూ డాక్టర్లు ఆలోచిస్తారు. అనేక అంశాల ఆధారంగా డాక్టర్లు ఏ చికిత్స సరైనదో ఎంచుకుంటారు. ఆధునిక శస్త్రచికిత్సతో థొరాసిక్ అన్యురిజమ్‌లాంటి క్లిష్టమైన సమస్యకు ఇప్పుడు మంచి ఫలితాలు దొరికే అవకాశం ఉంది. ●



డా॥ ఏ.ఆర్. కృష్ణప్రసాద్, సీనియర్ కన్సల్టెంట్ కార్డియోథొరాసిస్ సర్జన్.



మెడి టిప్

ఓవర్ యాక్టివ్ బ్లాడర్ నివారణకు...

'ఓవర్ యాక్టివ్ బ్లాడర్' సమస్య ఉన్నవారు మూత్రవిసర్జనకు చాలా వేగంగానూ, అత్యవసరంగా వెళ్లాల్సిరావడం, మామూలు ఫ్రీక్వెన్సీతో పోలిస్తే చాలా ఎక్కువ సార్లు బాత్‌రూమ్‌కు వెళ్లడం, మూత్రవిసర్జన ఫీలింగ్‌తో బాత్‌రూమ్‌కు వెళ్లడం కోసం రాత్రిళ్లు మాటిమాటికీ నిద్రలేవడం (నాక్ట్యూరియా), మూత్రం ఆపుకోలేకపోవడం (ఇన్‌కాంటినెన్స్) వంటి సమస్యలను ఎదుర్కొంటుంటారు. వైద్యసహాయం లేకుండానే ఈ సమస్యల నివారణకు అధిగమించడానికి మార్గాలివి...

● జీవనశైలి మార్పుల్లో భాగంగా... దేహానికి అవసరమైనన్ని నీళ్లు మాత్రమే తాగాలి. కొంత పరిశీలన, అభ్యాసం ద్వారా తమకు రోజుకు ఎంత పరిమాణంలో నీళ్లు అవసరమో తెలుసుకోవచ్చు. నీళ్లు తక్కువైనప్పుడు డీహైడ్రేషన్ వల్ల కండరాలు బిగుసుకుపోవడం (మజిల్ క్రాంప్స్) వంటివి కనిపిస్తాయి. ఈ పరిస్థితి రానంత మేర నీళ్లు తాగుతూ తమకు ఎన్ని నీళ్లు అవసరమో గుర్తించవచ్చు. ● నిద్రపోవడానికి రెండు గంటల ముందుగా నీళ్లు తాగాలి. ● పొగతాగే అలవాటు, కెఫిన్ మోతాదు ఎక్కువగా ఉండే కాఫీలూ, కోలాడ్రింక్స్, ఆల్కహాల్ వంటి అలవాట్లు 'ఓవర్ యాక్టివ్ బ్లాడర్'ను ప్రేరేపిస్తాయి. పైగా ఇవన్నీ సాధారణ ఆరోగ్యానికి కూడా హానికరం కాబట్టి ఆ అలవాట్లకు దూరంగా ఉండాలి.

● కొన్ని మందులు వాడగానే మూత్రం ముదురు పసుపురంగులోనూ, తీవ్రమైన వాసనతోనూ రావచ్చు. ఇలాంటి మందుల్ని డాక్టర్ సలహా లేకుండా, తమంతట తామే (ఓవర్ ద కౌంటర్) కొని, వాడకూడదు. ఇలాంటి కొన్ని చర్యలతో ఓవర్ యాక్టివ్ బ్లాడర్ నివారణ/నియంత్రణకు వీలవుతుంది. అయితే ఈ జాగ్రత్తల తర్వాత కూడా సమస్య తగ్గకపోతే తప్పక డాక్టర్‌ను సంప్రదించాలి. ●

'సిక్సర్' వేటలో భారత్!

- నేడు ఇంగ్లండ్‌తో వరల్డ్ కప్ మ్యాచ్
- తీవ్ర ఒత్తిడిలో డిఫెండింగ్ చాంపియన్
- మ.గం. 2.00 నుంచి స్టార్ స్పోర్ట్స్, హాట్ స్టార్‌లలో ప్రత్యక్ష ప్రసారం


అశ్విన్‌తో కలిసి పిచ్‌ను పరిశీలిస్తున్న రోహిత్


బట్లర్

లక్నో: భారత్‌కు చెలగాటం...ఇంగ్లండ్‌కు ప్రాణసంకటం...ప్రపంచ కప్ పోరులో నేడు సరిగ్గా ఇదే పరిస్థితి కనిపించనుంది. ఆడిన ఐదు మ్యాచ్‌లలోనూ గెలిచి సిక్సర్‌పై (ఆరో విజయం)పై దృష్టి పెట్టిన టీమిండియా ఒక వైపు... నాలుగు మ్యాచ్‌లు ఓడి మరొకటి ఓడితే లీగ్ దశలోనే నిష్క్రమించే అవకాశం ఉన్న డిఫెండింగ్ చాంపియన్ మరో వైపు...ఆదివారం మరో ఆసక్తికర పోరుకు రంగం సిద్ధమైంది. ఏక్నా స్టేడియంలో జరిగే ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్‌తో భారత్ తలపడనుంది. ఫామ్, బలాబలాలు చూస్తే ఇంగ్లండ్‌కంటే అన్ని విధాలా భారత్‌దే పైచేయి కాగా, పరువు కాపాడుకునే ప్రయత్నంలో ఉన్న బట్లర్ బృందం ఎలాంటి పోటీనిస్తుందనేది ఆసక్తికరం.

అశ్విన్‌కు చాన్స్!

జోరు మీదున్న భారత జట్టులో ఎవరి గురించి ఆందోళన లేదు. రోహిత్ అద్భుతమైన ఆరంభం అందిస్తుండగా, గిల్, కోహ్లి దానిని కొనసాగిస్తున్నారు. అయ్యర్, రాహుల్‌ల ఆటతో టీమ్ పటిష్టంగా కనిపిస్తోంది. ఈ మ్యాచ్‌కూ పాండ్యా దూరమైనా సూర్యకుమార్ తనకు లభించిన మరో అవకాశాన్ని ఉపయోగించుకోవాల్సి ఉంది. ఇప్పటి వరకు అజేయంగా ఉన్న టీమ్ అదే జోరును కొనసాగించాలని భావిస్తోంది. బౌలింగ్‌లో పదునైన దళం భారత్‌కు ఉంది. బుమ్రాను ఎదుర్కోవడం ప్రత్యర్థులకు అంత సులువు కాకపోగా, తానేంటో షమీ గత మ్యాచ్‌లోనే చూపించాడు. జడేజాతో పాటు సొంతగడ్డపై ఆడనున్న కుల్దీప్ ప్రభావం చూపించగలరు. లక్నో మొదటినుంచీ స్పిన్‌కు కాస్త అనుకూలమైన పిచ్ కాబట్టి సిరాజ్ స్థానంలో అశ్విన్‌ను ఆడించే అవకాశాన్ని మేనేజ్‌మెంట్ పరిశీలిస్తోంది.

గెలిపించేదెవరు?

గత చాంపియన్ ఇంగ్లండ్ పరిస్థితి మాత్రం ఘోరంగా ఉంది. ఐదు మ్యాచ్‌లు ఆడినా జట్టులో ఒక్క ప్లేయర్ కూడా ఆశించిన రీతిలో స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేదు. ముఖ్యంగా బట్లర్, రూట్, బెయిర్‌స్టో వరుసగా విఫలమయ్యారు. అందుబాటులో ఉన్న 15 మందిని మార్చి మార్చి ఇంగ్లండ్ ఇప్పటికే ప్రయత్నించింది కానీ ఫలితం దక్కలేదు. ఇప్పుడు మరో ప్రత్యామ్నాయం లేక మరోసారి బౌలింగ్ ఆల్‌రౌండర్లనే ఆ జట్టు నమ్ముకుంటోంది. స్పిన్‌ను సమర్థంగా ఎదుర్కోలేకపోతే మాత్రం జట్టు కుప్పకూలడం ఖాయం. బౌలింగ్‌లో కూడా ఆ జట్టు బాగా బలహీనంగా ఉంది. వోక్స్, విల్లీ, అట్కిన్సన్ లాంటి వాళ్లు భారత్‌పై ప్రభావం చూపించడం సందేహమే.

పిచ్, వాతావరణం

ఐపీఎల్‌నుంచీ ఇది స్పిన్నర్ల పిచ్. సీమర్లు ఆరంభంలో మాత్రం కాస్త ప్రభావం చూపగలరు. స్పిన్‌ను సమర్థంగా ఎదుర్కొంటే పరుగులు రాబట్టవచ్చు. మ్యాచ్‌కు వర్షసూచన లేదు.

తుది జట్ల వివరాలు (అంచనా)

భారత్: రోహిత్ (కెప్టెన్), గిల్, కోహ్లి, అయ్యర్, రాహుల్, సూర్యకుమార్, జడేజా, కుల్దీప్, షమీ, బుమ్రా, సిరాజ్/అశ్విన్.

ఇంగ్లండ్: బట్లర్ (కెప్టెన్), బెయిర్‌స్టో, మలాన్, రూట్, స్టోక్స్, బ్రూక్, లివింగ్‌స్టోన్, వోక్స్, విల్లీ, అట్కిన్సన్, రషీద్.

ధర్మశాలలో ధమాకా


హెడ్
నీషమ్‌ను రనౌట్ చేసిన ఆనందంలో ఆసీస్ ఆటగాళ్లు

ఆస్ట్రేలియాతో మ్యాచ్‌లో న్యూజిలాండ్ విజయలక్ష్యం 389... ఇంత భారీ స్కోరు చూడగానే సాధారణంగా ఛేదన చేసే జట్టు మానసికంగా ముందే ఓటమికి సిద్ధమవుతుంది. కానీ న్యూజిలాండ్ తలవంచకుండా చివరి వరకు పోరాడింది... ఒక వైపు వికెట్లు పడుతున్నా, మరో వైపు జోరు తగ్గించలేదు. చివరకు ఆఖరి ఓవర్లో 19 పరుగులు చేయాల్సిన స్థితి వరకు మ్యాచ్‌ను తీసుకొచ్చింది. ఇక్కడా అవకాశం ఉన్నా... ఆస్ట్రేలియా అద్భుత ఫీల్డింగ్‌తో కివీస్‌ను నిలువరించడంలో సఫలమైంది. బౌండరీని దాటగలిగే రెండు బంతులను మెరుపు వేగంతో దూసుకెళ్లి ఆపడంతో పాటు రెండో పరుగు కోసం చేసిన ప్రయత్నాన్ని రనౌట్‌తో పడగొట్టింది! దాంతో ఆఖరికి 5 పరుగుల తేడాతో గెలిచి ఆస్ట్రేలియా ఊపిరి పీల్చుకుంది. రచిన్, నీషమ్‌ల పోరాటం చివరకు వృథా అయింది. అంతకు ముందు తన తొలి ప్రపంచకప్ మ్యాచ్‌లో హెడ్ మెరుపు సెంచరీ, వార్నర్ దూకుడు వెరసి ఆసీస్‌కు భారీ స్కోరును అందించాయి. వరల్డ్ కప్‌లో వరుసగా రెండో రోజు అభిమానులకు ఉత్కంఠభరితమైన మ్యాచ్ చూసే అవకాశం దక్కగా... ఈ మ్యాచ్‌లో ఇరు జట్లు కలిపి చేసిన 771 పరుగులు ప్రపంచకప్ చరిత్రలో అత్యధిక మొత్తం కావడం విశేషం.

- పరుగుల వరదలో ఆసీస్‌దే పైచేయి
- 5 పరుగులతో ఓడిన న్యూజిలాండ్
- హెడ్ సెంచరీ... రచిన్ శతకం వృథా


రచిన్

ధర్మశాల: మ్యాచ్ మ్యాచ్‌కూ మరింత పదునెక్కుతున్న ఆస్ట్రేలియా ప్రపంచకప్‌లో మరో కీలక విజయాన్ని అందుకుంది. ఐదు సార్లు విజేత అయిన ఆసీస్‌కు ఈ టోర్నీలో ఇది వరుసగా నాలుగో విజయం కాగా, వరుసగా మూడో మ్యాచ్‌లోనూ ఆ జట్టు 350 పరుగుల స్కోరు దాటగలిగింది. శనివారం జరిగిన ఈ మ్యాచ్‌లో ఆసీస్ 5 పరుగుల తేడాతో న్యూజిలాండ్‌ను ఓడించింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన ఆసీస్ 49.2 ఓవర్లలో 388 పరుగులకు ఆలౌటైంది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' ట్రవిస్ హెడ్ (67 బంతుల్లో 109; 10 ఫోర్లు, 7 సిక్స్‌లు) వన్డేల్లో నాలుగో శతకం సాధించగా, డేవిడ్ వార్నర్ (65 బంతుల్లో 81; 5 ఫోర్లు, 4 సిక్స్‌లు) వరుసగా మూడో సెంచరీ అవకాశాన్ని చేజార్చుకున్నాడు. వీరిద్దరు తొలి వికెట్‌కు 115 బంతుల్లోనే 175 పరుగులు జోడించడం విశేషం. అనంతరం న్యూజిలాండ్ 50 ఓవర్లలో 9 వికెట్లకు 383 పరుగులు సాధించింది. రచిన్ రవీంద్ర (89 బంతుల్లో 116; 9 ఫోర్లు, 5 సిక్స్‌లు) టోర్నీ రెండో సెంచరీ సాధించగా... జేమ్స్ నీషమ్ (39 బంతుల్లో 58; 3 ఫోర్లు, 3 సిక్స్‌లు), డారిల్ మిచెల్ (51 బంతుల్లో 54; 6 ఫోర్లు, 1 సిక్స్) రాణించారు.

వరల్డ్ కప్ కోసం ఆసీస్ ప్రకటించిన 15 మంది సభ్యుల జట్టులో ట్రవిస్ హెడ్ ఉన్నాడు. అయితే అనూహ్యంగా అతని చేతికి గాయమైంది. అయినా సరే అతని స్థానంలో మరొకరిని తీసుకోకుండా 14 మందితోనే ఆసీస్ జట్టును కొనసాగించింది. తొలి ఐదు మ్యాచ్‌లకు దూరమైన అతను తనపై ఉంచి నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ వచ్చీ రాగానే తన విలువేంటో చూపించాడు. హెడ్, వార్నర్ కలిసి కివీస్ బౌలర్లపై విరుచుకుపడటంతో తొలి 10 ఓవర్లలోనే ఆసీస్ ఏకంగా 118 పరుగులు చేసింది. ఈ క్రమంలో వార్నర్ 28 బంతుల్లో, హెడ్ 25 బంతుల్లో అర్ధ సెంచరీలు పూర్తి చేసుకున్నారు. 19 ఓవర్ల తర్వాత ఆసీస్ స్కోరు 175/0 కాగా, ఈ స్కోరు వద్ద జోడీని విడదీయడంలో కివీస్ సఫలమైంది. అనంతరం 59 బంతుల్లోనే హెడ్ శతకాన్ని అందుకున్నాడు. ఈ దశలో ఆసీస్ మిడిలార్డర్ తడబాటుకు లోనై తక్కువ వ్యవధిలో వరుసగా వికెట్లు కోల్పోయింది. అయితే చివర్లో మ్యాక్స్‌వెల్ (24 బంతుల్లో 41; 5 ఫోర్లు, 2 సిక్స్‌లు), ఇన్‌గ్లిస్ (28 బంతుల్లో 38; 4 ఫోర్లు, 1 సిక్స్), ప్యాట్ కమిన్స్ (14 బంతుల్లో 37; 2 ఫోర్లు, 4 సిక్స్‌లు) కలిసి పరిస్థితిని చక్కదిద్దారు. ఛేదనను కివీస్ దూకుడుగానే ఆరంభించింది. ఓపెనర్లు యంగ్ (28), కాన్వే (28) సరైన ఆరంభాన్ని ఇవ్వగా, రచిన్ ఆ జోరును కొనసాగించాడు. రచిన్, మిచెల్ కలిసి 96 పరుగుల భాగస్వామ్యంతో జట్టును గెలుపు దిశగా నడిపించారు. 77 బంతుల్లోనే రచిన్ సెంచరీ పూర్తయింది. 59 బంతుల్లో 96 పరుగులు చేయాల్సిన దశలో రచిన్ వెనుదిరగ్గా... ఆ తర్వాత నీషమ్ బాధ్యత తను తీసుకున్నాడు. కానీ దురదృష్టవశాత్తూ అతని రనౌట్ జట్టు ఓటమిని ఖాయం చేసింది.

ప్రపంచకప్ పాయింట్ల పట్టిక

జట్టు	ఆ	గె	ఓ	పా	నె.ర.రే.
దక్షిణాఫ్రికా	6	5	1	10	2.032
భారత్	5	5	0	10	1.353
న్యూజిలాండ్	6	4	2	8	1.232
ఆస్ట్రేలియా	6	4	2	8	0.970
శ్రీలంక	5	2	3	4	-0.025
పాకిస్తాన్	6	2	4	4	-0.387
అఫ్గానిస్తాన్	5	2	3	4	-0.969
నెదర్లాండ్స్	6	2	4	4	-1.277
బంగ్లాదేశ్	6	1	5	2	-1.338
ఇంగ్లండ్	5	1	4	2	-1.634

నోట్: ఆ-ఆడినవి, గె-గెలిచినవి, ఓ-ఓడినవి, పా-పాయింట్లు, నె.ర.రే-నెట్ రన్‌రేట్

స్కోరు వివరాలు

ఆస్ట్రేలియా ఇన్నింగ్స్: వార్నర్ (సి) అండ్ (బి) ఫిలిప్స్ 81; హెడ్ (బి) ఫిలిప్స్ 109; మార్ష్ (బి) సాన్‌ట్నర్ 36; స్మిత్ (సి) బౌల్ట్ (బి) ఫిలిప్స్ 18; లబుషేన్ (సి) రవీంద్ర (బి) సాన్‌ట్నర్ 18; మ్యాక్స్‌వెల్ (సి) బౌల్ట్ (బి) నీషమ్ 41; ఇన్‌గ్లిస్ (సి) ఫిలిప్స్ (బి) బౌల్ట్ 38; కమిన్స్ (ఎల్బీ) (బి) బౌల్ట్ 37; స్టార్క్ (సి) నీషమ్ (బి) హెన్రీ 1; జంపా (బి) బౌల్ట్ 0; హాజల్‌వుడ్ (నాటౌట్) 0; ఎక్స్‌ట్రాలు 9; **మొత్తం (49.2 ఓవర్లలో ఆలౌట్) 388. వికెట్ల పతనం:** 1-175, 2-200, 3-228, 4-264, 5-274, 6-325, 7-387, 8-388, 9-388, 10-388. **బౌలింగ్:** హెన్రీ 6.2-0-67-1, బౌల్ట్ 10-0-77-3, ఫెర్గూసన్ 3-0-38-0, సాన్‌ట్నర్ 10-0-80-2, ఫిలిప్స్ 10-0-37-3, రచిన్ 8-0-56-0, నీషమ్ 2-0-32-1.

న్యూజిలాండ్ ఇన్నింగ్స్: కాన్వే (సి) స్టార్క్ (బి) హాజల్‌వుడ్ 28; యంగ్ (సి) స్టార్క్ (బి) హాజల్‌వుడ్ 32; రచిన్ (సి) లబుషేన్ (బి) కమిన్స్ 116; మిచెల్ (సి) స్టార్క్ (బి) జంపా 54; లాథమ్ (సి) హాజల్‌వుడ్ (బి) జంపా 21; ఫిలిప్స్ (సి)లబుషేన్ (బి) మ్యాక్స్‌వెల్ 12; నీషమ్ (రనౌట్) 58; సాన్‌ట్నర్ (సి) మ్యాక్స్‌వెల్ (బి) జంపా 17; హెన్రీ (సి) హాజల్‌వుడ్ (బి) కమిన్స్ 9; బౌల్ట్ (నాటౌట్) 10; ఫెర్గూసన్ (నాటౌట్) 0; ఎక్స్‌ట్రాలు 26; **మొత్తం (50 ఓవర్లలో 9 వికెట్లకు) 383. వికెట్ల పతనం:** 1-61, 2-72, 3-168, 4-222, 5-265, 6-293, 7-320, 8-346, 9-383. **బౌలింగ్:** స్టార్క్ 9-0-89-0, హాజల్‌వుడ్ 9-0-70-2, కమిన్స్ 10-0-66-2, మ్యాక్స్‌వెల్ 10-0-62-1, జంపా 10-0-74-3, మార్ష్ 2-0-18-0.

111 పతకాలు... ఐదో స్థానం

- ఆసియా పారా క్రీడల్లో భారత్ ఘనత
- ముగిసిన క్రీడలు



హాంగ్జౌ: పారా ఆసియా క్రీడల్లో భారత అథ్లెట్లు సత్తా చాటారు. మునుపెన్నడు లేని విధంగా ఈ క్రీడల్లో తొలిసారి పతకాల సెంచరీని సాధించారు. చైనా ఆతిథ్యమిచ్చిన ఈ ఆసియా మెగా ఈవెంట్‌లో ఏకంగా 111 పతకాలతో భారత్ టాప్-5లో నిలిచింది. ఇందులో 29 స్వర్ణాలు, 31 రజతాలు, 51 కాంస్య పతకాలున్నాయి. ఇటీవలే ఆసియా క్రీడల్లో భారత్ 107 పతకాలతో నాలుగో స్థానం సాధించగా...ఇప్పుడు భారత బృందానికి ఐదో స్థానం లభించింది.

నీరజ్ స్వర్ణంతో...

ఆఖరి రోజు శనివారం పోటీల్లో నీరజ్ యాదవ్ జావెలిన్ త్రో (ఎఫ్55)లో 33.69 మీటర్లతో రికార్డు దూరం విసిరి బంగారం నిలబెట్టుకున్నాడు. 39 ఏళ్ల నీరజ్ గత 2018 పారా ఈవెంట్‌లోనూ పసిడి పట్టాడు. ఈ క్రీడల్లో సహచరుడు టెక్ చంద్ (30.36 మీ.) కాంస్యంతో తృప్తిపడ్డాడు. తర్వాత దిలీప్ మహాదు పురుషుల 400 మీటర్ల పరుగులో విజేతగా నిలిచాడు. మహిళల 1500 మీటర్ల రేసులో పూజ కాంస్యం నెగ్గింది. వ్యక్తిగత ర్యాపిడ్-6 బీ1 ఈవెంట్‌లో సతీశ్ ఇనాని, ప్రధాన్ కుమార్, అశ్విన్‌భాయ్ కంచన్ వరుసగా స్వర్ణ, రజత, కాంస్య పతకాలతో క్లీన్‌స్వీప్ చేశారు. బీ2/బీ3 ఈవెంట్‌లో కిషన్ కాంస్యం, ఇదే టీమ్ ఈవెంట్‌లో కిషన్, ఆర్యన్, సోమేంద్రలతో కూడిన బృందం కాంస్య పతకం గెలుచుకుంది. మహిళల టీమ్ ఈవెంట్‌లో వృతి జైన్, హిమాన్షి, సంస్కృతి కాంస్యం నెగ్గారు.

టాప్-5 పట్టికలో...

ఆతిథ్య చైనా పారా అథ్లెట్లు 521 పతకాలతో పట్టికలో అగ్ర స్థానంలో నిలిచారు. రెండో మూడు స్థానాల్లో ఇరాన్ (131), జపాన్ (150) వరుసగా నిలిచాయి. దక్షిణ కొరియా (103) మనకన్నా తక్కువ పతకాలు సాధించినప్పటికీ ఒకే ఒక్క స్వర్ణం తేడాతో నాలుగో స్థానంలో నిలిచింది. కొరియా 30 బంగారు పతకాలు నెగ్గితే... భారత్ 29 గెలిచింది.

భారత్‌కు మరో విజయం


వందన

రాంచీ: భారత అమ్మాయిల హాకీ జట్టు ఎదురులేని ప్రదర్శనతో దూసుకెళుతోంది. ఆసియా మహిళల హాకీ చాంపియన్స్ ట్రోఫీ టోర్నమెంట్‌లో భారత్ 5-0తో మలేసియాపై ఘనవిజయం సాధించింది. వందన కటారియా (7, 21వ నిమిషాల్లో) చక్కని ఆటతీరుతో రెండు గోల్స్ చేసింది. సంగీత కుమారి (28వ ని.), లాల్‌రెమ్‌సియామి (28వ ని.) క్షణాల వ్యవధిలోనే చెరో గోల్ సాధించిపెట్టారు. మూడో క్వార్టర్‌లో జ్యోతి (38వ ని.) కూడా గోల్ చేయడంతో భారత్ ఏకపక్ష విజయం సాధించింది. తొలి లీగ్‌లో భారత్ 7-1తో థాయ్‌లాండ్‌పై నెగ్గింది.

షూటింగ్‌లో భారత్‌కు మరో బెర్తు

న్యూఢిల్లీ: ఆసియా షూటింగ్ చాంపియన్‌షిప్‌లో రాణించడం ద్వారా స్టార్ షూటర్ మను భాకర్ పారిస్ ఒలింపిక్స్ బెర్తు సాధించిపెట్టింది. షూటింగ్‌లో ఓవరాల్‌గా ఇది 11వ కోటా బెర్తు కావడం విశేషం. కొరియాలో జరుగుతున్న ఈ టోర్నీలో శనివారం మహిళల 25 మీటర్ల స్పోర్ట్స్ పిస్టల్ ఈవెంట్‌లో మను భాకర్ ఐదో స్థానంలో నిలిచింది. ఫైనల్ షాట్‌లో 24 పాయింట్లు రాగా షూటాఫ్‌కు దూరమైంది. దీంతో పతకం గెలిచే అవకాశాన్ని కోల్పోయింది. పతకం రాకపోయినప్పటికీ కోటా బెర్తు మాత్రం సాధించింది. మహిళల 25 మీటర్ల టీమ్ ఈవెంట్‌లో మను, ఇషా, రిథమ్‌లతో కూడిన జట్టు రెండో స్థానంలో నిలిచి రజతం చేజిక్కించుకుంది. 10 మీ. ఎయిర్‌రైఫిల్ మిక్స్‌డ్ ఈవెంట్‌లో దివ్యాన్ష్ సింగ్-రమిత జిందాల్ జోడీ కూడా రజతంతో తృప్తిపడింది.

భారత్‌తో టి20 సిరీస్‌కు సారథిగా వేడ్

మెల్‌బోర్న్: భారత గడ్డపై త్వరలోనే జరిగే ద్వైపాక్షిక టి20 సిరీస్‌కు ఆస్ట్రేలియా సారథిగా వెటరన్ వికెట్ కీపర్ మాథ్యూ వేడ్‌ను నియమించారు. టెస్టు, వన్డే కెప్టెన్ కమిన్స్ సహా స్టార్క్, హాజల్‌వుడ్, మార్ష్, కామెరాన్ గ్రీన్‌లు ఈ సిరీస్‌నుంచి తప్పుకున్నారు. ఐదు మ్యాచ్‌ల టి20ల సిరీస్ నవంబర్ 23న వైజాగ్‌లో జరిగే తొలి మ్యాచ్‌తో మొదలై... డిసెంబర్ 3న హైదరాబాద్‌లో జరిగే ఆఖరి పోరుతో ముగుస్తుంది. 26న తిరువనంతపురం, 28న గువాహటి, డిసెంబర్ 1న నాగ్‌పూర్‌లో వరుసగా రెండు, మూడు, నాలుగో టి20లు జరుగుతాయి.

జట్టు వివరాలు: వేడ్ (కెప్టెన్), వార్నర్, హెడ్, స్మిత్, మ్యాక్స్‌వెల్, షార్ట్, స్టొయినిస్, డేవిడ్, ఇన్‌గ్లిస్, బెహ్రెన్‌డార్ఫ్, అబాట్, ఎలిస్, జాన్సన్, జంపా, సంఘా.

బంగ్లాకు నెదర్లాండ్స్ షాక్

- 87 పరుగుల తేడాతో డచ్ విజయం
- రాణించిన ఎడ్వర్డ్స్, మీకెరెన్



కోల్‌కతా: ప్రపంచకప్‌లో ఇదివరకే పటిష్టమైన దక్షిణాఫ్రికాను కంగుతినిపించిన నెదర్లాండ్స్ తాజాగా మరో షాకిచ్చింది. ఈ సారి బంగ్లాదేశ్‌ను 87 పరుగుల తేడాతో చిత్తు చేసింది. ముందుగా నెదర్లాండ్స్ నిర్ణీత 50 ఓవర్లలో 229 పరుగులకే ఆలౌటైంది. కెప్టెన్ స్కాట్ ఎడ్వర్డ్స్ (89 బంతుల్లో 68; 6 ఫోర్లు) రాణించాడు. వెస్లీ బారెసి (41 బంతుల్లో 41; 8 ఫోర్లు), సైబ్రాండ్ (61 బంతుల్లో 35; 3 ఫోర్లు) మెరుగ్గా ఆడాడు. అనంతరం సులువైన లక్ష్యమే ఎదురైనా... బంగ్లాదేశ్ 42.2 ఓవర్లలో 142 పరుగులకే కుప్పకూలింది. మెహిదీ హసన్ మిరాజ్ (40 బంతుల్లో 35; 5 ఫోర్లు, 1 సిక్స్) టాప్ స్కోరర్ కాగా మిగతావారంతా విఫలమయ్యారు. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' పాల్ వాన్ మీకెరెన్ (4/23) బంగ్లాను కుప్పకూల్చాడు.

స్కోరు వివరాలు

నెదర్లాండ్స్ ఇన్నింగ్స్: విక్రమ్‌జీత్ (సి) షకీబ్ (బి) తస్కీన్ 3; ఓ డౌడ్ (సి) తన్‌జీద్ (బి) షరీఫుల్ 0; వెస్లీ (సి) షకీబ్ (బి) ముస్తఫిజుర్ 41; అకెర్మన్ (సి) ముస్తఫిజుర్ (బి) షకీబ్ 15; ఎడ్వర్డ్స్ (సి) మిరాజ్ (బి) ముస్తఫిజుర్ 68; లీడ్ (సి) ముష్ఫికర్ (బి) తస్కీన్ 17; సైబ్రాండ్ (ఎల్బీ) మెహదీ హసన్ 35; వాన్ బీక్ నాటౌట్ 23; షారిజ్ రనౌట్ 6; ఆర్యన్ (సి) మిరాజ్ (బి) షరీఫుల్ 9; మీకెరెన్ (ఎల్బీ) (బి) మెహదీ హసన్ 0; ఎక్స్‌ట్రాలు 12; **మొత్తం (50 ఓవర్లలో ఆలౌట్) 229. వికెట్ల పతనం:** 1-3, 2-4, 3-63, 4-63, 5-107, 6-185, 7-185, 8-194, 9-212, 10-229. **బౌలింగ్:** షరీఫుల్ 10-0-51-2, తస్కీన్ 9-1-43-2, షకీబ్ 10-1-37-1, మిరాజ్ 4-0-17-0, ముస్తఫిజుర్ 10-1-36-2, మెహదీ హసన్ 7-0-40-2.

బంగ్లాదేశ్ ఇన్నింగ్స్: లిటన్ (సి) ఎడ్వర్డ్స్ (బి) ఆర్యన్ 3; తన్‌జీద్ (సి) ఎడ్వర్డ్స్ (బి) వాన్ బీక్ 15; మిరాజ్ (సి) ఎడ్వర్డ్స్ (బి) లీడ్ 35; నజ్ముల్ (సి) వాన్ బీక్ (బి) మీకెరెన్ 9; షకీబ్ (సి) ఎడ్వర్డ్స్ (బి) మీకెరెన్ 5; ముష్ఫికర్ (బి) మీకెరెన్ 1; మహ్మదుల్లా (సి) ఆర్యన్ (బి) లీడ్ 20; మెహదీ హసన్ రనౌట్ 17; తస్కీన్ (సి) లీడ్ (బి) మీకెరెన్ 11; ముస్తఫిజుర్ (బి) అకెర్మన్ 20; షరీఫుల్ నాటౌట్ 0; ఎక్స్‌ట్రాలు 6; **మొత్తం (42.2 ఓవర్లలో ఆలౌట్) 142. వికెట్ల పతనం:** 1-19, 2-19, 3-45, 4-63, 5-69, 6-70, 7-108, 8-113, 9-142, 10-142. **బౌలింగ్:** ఆర్యన్ దత్ 10-3-26-1, వాన్ బీక్ 9-1-30-1, అకెర్మన్ 7-1-25-1, మీకెరెన్ 7.2-0-23-4, లీడ్ 7-0-25-2, షారిజ్ అహ్మద్ 2-0-13-0.

సినిమా


సందీప్ కిషన్, వర్ష

కిక్కెక్కుతోందే జన్మ...

సందీప్ కిషన్ హీరోగా, కావ్యా థాపర్, వర్ష బొల్లమ్మ హీరోయిన్లుగా వీఐ ఆనంద్ దర్శకత్వంలో రూపొందుతున్న ఫ్యాంటసీ అడ్వెంచరస్ ఫిల్మ్ 'ఊరు పేరు భైరవకోన'. అనిల్ సుంకర సమర్పణలో రాజేశ్ దండా నిర్మిస్తున్నారు. ఈ సినిమాలోని 'నా వల్ల కాదే బొమ్మ.. నీ కళ్లు చూస్తే అమ్మా.. కిక్కెక్కుతోందే జన్మ..' అంటూ సాగే పాట లిరికల్ వీడియోను శనివారం విడుదల చేశారు. ఈ చిత్రం మ్యూజిక్ డైరెక్టర్ శేఖర్ చంద్ర, తిరుపతి జావన లిరిక్స్ అందించిన ఈ పాటను రామ్ మిరియాల పాడారు. ఈ సినిమాకు సహనిర్మాత: బాలాజీ గుత్తా.


విజయ రామరాజు

ఓ చాంపియన్ కథ

భారతదేశానికి 1980లలో ప్రాతినిధ్యం వహించిన కబడ్డీ ఆటగాడు అర్జున్ చక్రవర్తి జీవితం ఆధారంగా రూపొందిన ద్విభాషా (తెలుగు, తమిళం) చిత్రం 'అర్జున్ చక్రవర్తి: జర్నీ ఆఫ్ యాన్ అన్‌సంగ్ ఛాంపియన్'. విజయ రామరాజు టైటిల్ రోల్‌లో, సిజా రోజ్ కీ రోల్‌లో విక్రాంత్ రుద్ర దర్శకత్వంలో శ్రీని గుబ్బల ఈ చిత్రాన్ని నిర్మించారు.


ప్రియాంక

డిటెక్టివ్ తీక్షణ

'రణరణమున రథము నిలిపి, రుధిర నదిని ఎదురు మలిపి..'' అంటూ సాగుతుంది 'డిటెక్టివ్ తీక్షణ' చిత్రంలోని 'రేజ్ ఆఫ్ తీక్షణ' పాట. చిత్ర సంగీత దర్శకుడు పెద్దపల్లి రోహిత్ రాసిన ఈ పాటను హైమత్ మొహమ్మద్, సాయి చరణ్ భాస్కరుని, అరుణ్ కౌండిన్య పాడారు. ప్రియాంకా ఉపేంద్ర టైటిల్ రోల్‌లో ఈ చిత్రానికి త్రివిక్రమ్ రఘు దర్శకత్వం వహించారు. గుత్తాముని ప్రసన్న, ముని వెంకట చరణ్, పురుషోత్తం .బి కోయురు నిర్మించిన ఈ చిత్రం కన్నడ, తెలుగు, హిందీ, తమిళ, మలయాళ, బెంగాలీ, ఒరియా భాషల్లో రిలీజ్ కానుంది.

వాస్తు కోసం బాగా ప్రాక్టీస్ చేశా!
– చైతన్యా రావు

చైతన్యా రావు, బ్రహ్మానందం, రాగ్ మయూర్, తరుణ్ భాస్కర్, విష్ణు, జీవన్, రవీంద్ర విజయ్, రఘురామ్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'కీడా కోలా'. తరుణ్ భాస్కర్ దర్శకత్వంలో రానా సమర్పణలో కె. వివేక్ సుధాంశు, సాయికృష్ణ గద్వాల్, శ్రీనివాస్ కౌశిక్, శ్రీపాద్ నిర్మించిన ఈ చిత్రం నవంబరు 3న రిలీజ్ కానుంది. ఈ చిత్రంలో ఓ కీ రోల్ చేసిన చైతన్యా రావు మాట్లాడుతూ– ''ఈ చిత్రంలో టూరెట్ సిండ్రోమ్ (నత్తిగా మాట్లాడటం, మాట్లాడుతున్నప్పుడు మధ్యలో ఆగడం)తో ఇబ్బందిపడే వాస్తు పాత్ర చేశాను. మనకు ఓ సమస్య ఉన్నప్పటికీ, అందరిలానే మాములు జీవితం గడపొచ్చనేది నా పాత్రలో ఉన్న సందేశం. యూ ట్యూబ్ వీడియోలు, హాలీవుడ్ సినిమాలు చూసి వాస్తు పాత్రకు ప్రాక్టీస్ చేసుకుని ఆడిషన్‌కు వెళ్లాను'' అని అన్నారు.



మర్డర్ మిస్టరీ


రాజేశ్, మేఘా

'సత్యం' రాజేశ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'టెనెంట్'. వై. యుగంధర్ దర్శకత్వంలో మొగుళ్ల చంద్రశేఖర్ రెడ్డి నిర్మిస్తున్న చిత్రం ఇది. ''ఫ్యామిలీ ఎమోషనల్ మర్డర్ మిస్టరీ నేపథ్యంలో ఈ చిత్రం ఉంటుంది. ఆడవాళ్లు చూడాల్సిన సినిమా ఇది'' అని చిత్ర యూనిట్ పేర్కొంది. మేఘా చౌదరి, చందన పయ్యావుల, భరత్ కాంత్, తేజ్ దిలీప్, 'ఆడుకాలం' నరేన్ కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: సాహిత్య సాగర్, సహ–నిర్మాత: ఎస్. రవీందర్ రెడ్డి.



భవిష్యత్‌లో డైరెక్టర్ అవుతాను
– కామాక్షి

'సత్యం' రాజేశ్, డా. కామాక్షీ భాస్కర్ల హీరో హీరోయిన్లుగా 'గెటప్' శ్రీను, రాకేందు మౌళి, బాలాదిత్య కీలక పాత్రల్లో నటించిన చిత్రం 'మా ఊరి పొలిమేర 2'. అనిల్ విశ్వనాథ్ దర్శకత్వంలో గౌరు గణబాబు సమర్పణలో గౌరికృష్ణ నిర్మించిన ఈ సినిమాను నందిపాటి వంశీకృష్ణ నవంబరు 3న రిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా కామాక్షి మాట్లాడుతూ– ''మా నాన్నగారు కెమెరామేన్. రంభ, కల్పనా రాయ్‌లు మాకు దూరపు బంధువులు. నేను క్లాసికల్ డ్యాన్స్ నేర్చుకున్నాను. మెడిసిన్ చేసినా నటిగానూ చేయాలనుకుంటున్నాను. 'మిస్ ఇండియా' సినిమాతో నా జర్నీ మొదలైంది. 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్, రౌడీ బాయ్స్, ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం, మా ఊరి పొలిమేర 1, విరూపాక్ష' వంటి సినిమాలు, 'ఆహా' ఓటీటీలో మూడు వెబ్ సిరీస్‌లు చేశాను. ఇక 'మా ఊరి పొలిమేర 1'లో సహనం ఉన్న లక్ష్మీ పాత్ర చేశాను. రెండో భాగంలో నా పాత్ర ఎగ్రెసివ్‌గా ఉంటుంది. భవిష్యత్‌లో డైరెక్టర్ అవుతాను'' అన్నారు.


ఉపేంద్ర, సావిత్రి

వినోదం.. సందేశం

కంచర్ల ఉపేంద్ర, సావిత్రీ కృష్ణ జంటగా ఎస్కే ఆర్యన్ సుభాన్ దర్శకత్వంలో కంచర్ల అచ్యుత రావు నిర్మించిన చిత్రం 'ఉపేంద్ర గాడి అడ్డా'. ఈ చిత్రాన్ని నవంబరులో విడుదల చేయాలనుకుంటున్నారు. ఈ చిత్రం విలేకర్ల సమావేశంలో సంగీత దర్శకురాలు ఎమ్ఎమ్ శ్రీలేఖ టీజర్‌ను రిలీజ్ చేశారు. ''సోషల్ మీడియాలో మంచిని పెంపొందిస్తే సమాజానికి మేలు జరుగుతుందనే సందేశాన్ని ఈ సినిమాలో చూపిస్తాం. అలాగే 75 శాతం వినోదం కూడా ఉంటుంది'' అన్నారు ఆర్యన్ సుభాన్. అచ్యుత రావుతో పాటు చిత్ర సహనిర్మాతలు కంచర్ల సుబ్బలక్ష్మి, కంచర్ల సునీత పాల్గొన్నారు.

నో లిమిట్స్

ధన్‌రాజ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'బుజ్జీ.. ఇలా రా 2'. 'బుజ్జీ ఇలా రా' (2022)కి ఇది సీక్వెల్. 'నో లిమిట్స్' ఉపశీర్షిక. తెలుగు, తమిళ భాషల్లో రూపొందుతున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్ అంజి దర్శకుడు. ''తండ్రీ కూతుళ్ల ఎమోషన్ నేపథ్యంలో సాగే థ్రిల్లర్ ఫిల్మ్ ఇది'' అని యూనిట్ పేర్కొంది. ఈ చిత్రానికి కెమెరా: సర్వేశ్ మురారి.


ధన్‌రాజ్

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు.** కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను



రజక/కట్నం ప్రసక్తి లేదు/B.Tech/MBA/ Govt.ACTO / గ్రూప్-I ఆఫీసర్/90,000/-PM/5'10"ఎత్తు/29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 8341650195 [HA-14105]

మున్నూరు కాపు/36/6"/B.Com, MBA/ Own Business/2L PM /వెల్ సెటిల్డ్ వరుడికి డిగ్రీ & గుడ్ లుకింగ్ సాంప్రదాయమైన వధువు కావలెను. Ph: 7036964474 [HA-14105]

రజక/కట్నం ప్రసక్తిలేదు/M.Tech/ కెనరా బ్యాంక్ మేనేజర్/80000/- PM/ 5'9" ఎత్తు/ 29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 7013449343 [HA-12509]

SC మాల/కట్నం ప్రసక్తిలేదు/28 / 5'10"/ M.Tech (IIT), Group Officer 18 Lakhs P/A వెల్‌సెటిల్డ్ వరుడికి తగిన వధువు కావలెను. అర్జెంట్. Ph: 8074766368 [HA-12509]

మాల/28/5'10"/ M.Tech IIT State Govt. Mandal Planning Officer 17 Lakhs P/A వరుడికి తగిన వధువు కావలెను. No Brokers. Ph: 9493285326 [HA-12509]

SC మాల/M.Tech/Govt.AE/మిషన్ భగీరథ/ 80,000/-PM / 5'8"ఎత్తు/ 30 సం॥ల వరుడికి తగిన వధువు కావలెను. Ph: 8897389698 [HA-14107]

యాదవ/M.Tech / Govt. A.E / ట్రాన్స్‌కో/1,50,000/-PM /5'8"ఎత్తు /29 సం॥ ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9963757612 [HA-14107]

క్రిస్టియన్ మాల/కట్నం ప్రసక్తి లేదు/ 28/5'9"/B.Tech/Govt. A.E.E / ట్రాన్స్‌కో/90,000/-PM/ అందమైన వరునికి వధువు కావలెను. Ph: 6309258463 [HA-14107]

రజక/28/5'9"/B.Tech / C.Govt. Asst మేనేజర్ / SBI / 1 Lakh. PM / అందమైన వరుడికి వధువు కావలెను. Ph : 6309258463 [HA-14107]

బ్రాహ్మణ: 2వ పెళ్లి/గుడ్ లుకింగ్ & ఫ్యామిలీ/ 45/5'10"/ MBA, BE/ SWE/6LPM/ కోట్ల ఆస్తి గల వరునికి 1st మ్యారేజ్ బ్రాహ్మణ వధువు కావలెను. Ph: 8367619529/ 9515349877 [HA-14107]

ముదిరాజ్ 29/5'9"/B.TECH MBA SWE JOB. 28-L P/A (10 cr) ఆస్తి. వరుడికి తగిన వధువు కావలెను. (కట్నం ప్రసక్తి లేదు).9390933661 [HA-12511]

K.C. రెడ్డి మ్యారేజ్ బ్యూరో ప్రై॥ లి॥

రెడ్డి మ్యారేజ్ బ్యూరో India, Abroad Matches Fast Settlement: Deals with all regions in A.P. & Telangana (For Reddy's only) Cont: K.C. Reddy, Address: 106, A K Enclave, Phase II, 8-2-350, Road No. 3, Banjara Hills (Near Furniture Mall), Hyderabad. Ph: 9849321309 / 9347807015. PLEASE CHECK MY WHATSAPP STATUS. Email: koreddy43@gmail.com, Facebook.com/koreddymarriagebureau

వధువు కావలెను

Reddy/B.Tech (DAIICT) MBA (IIM)/ 1996/ 5'6"/40L/yr/20Cr *BITS/BE/ MBA (ISB)/ 1992/5'9"/85 L/yr. * Cont: K.C. Reddy-Hyd- Ph: 9347807015/9849321309

Reddy/B.Tech/NIT/MBA ISB HYD, MBA USA (GOIZUETA Business School) Studying Most Brilliant Boy 1993/5'11"/100Cr Only For Reddys. * Cont: K.C.Reddy-Hyd. Ph: 9347807015

Reddy/B.Tech (Business) 1995/6'/150Cr *1994/5'10" / 100Cr *1997/5'11"/100Cr * 1997/6'/400Cr *1995 / 5'8"/250Cr. * Cont: K.C.Reddy Ph: 9849321309/ 9347807015

Reddy/Business / B.Tech/ 1991/6'/80Cr *1988/5'8"/200Cr * 1994/5'11"/150Cr *1995/ 5'10"/80Cr *1994/5'11"/250Cr. * Cont : K.C. Reddy Ph:9849321309/9347807015

Reddy/Business/B.Tech/MBA/1995/6'/100 Cr *1991/5'11"/200Cr *1990/6'/1000Cr *1989/ 5'11"/500Cr *2001/5'8"/1000Cr * Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph: 9347807015

Reddy/MBBS/MD/ DM/MCH *1995/ 5'10"/ 400Cr*1994/5'10"/75Cr *1993/ 5'10"/50Cr *1989/5'9"/30Cr *1990/ 5'11"/100Cr. * Cont: K.C. Reddy / Ph: 9849321309/9347807015

Reddy/USA Doctor *1990/6'/50Cr *1991/5'10"/ *1989/5'9"/* 1992/5'11"/ *1998/5'8" *1995/5'8" *Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/B.Tech (IIT)/MS / USA *1995/5'7"/ 300K* 1991/5'10"/200Cr *1995/6'/200 K/20Cr *1992/5'11"/400K *1992/6'/330K. *Cont : K.C. Reddy -Mar-Bureau-Hyd. Ph: 9347807015

Reddy/B.Tech/MS/H1 / USA *1991/5'11"/ 200Cr *1994/5'10"/150Cr *1997/5'9"/60Cr* 1995/5'9"/50Cr *1991/5'7"/60Cr. * Cont : K.C.Reddy-Hyd- Ph:9849321309/ 9347807015

Reddy/(Divorcee) B.Tech/ MBA *1981/ 5'8"/ 500Cr *1989/5'9"/300Cr *1994/ 5'9"/ 300Cr *MBBS/ MD/ 1994/ 5'9"/50Cr. * Cont: K.C. Reddy-Hyd Ph: 9849321309 [P-629]

వరుడు కావలెను

Reddy/MBBS/PG &Both Merit seats/ 1993/5'2"/20Cr *1998/5'5"/15Cr *MDS / 1996/5'8" *MD/ 1990/ 5'3"/ 6Cr. * Cont: K.C. Reddy- Ph: 9347807015

Reddy/Divorcee/MBBS/MD/ 1991/ 5'2"/ 40Cr *B.Tech/1993/10Cr *1988/5'6"/30Cr *1985/5'5"/400Cr *MD/1994/5'5"/50Cr. * Cont: K.C. Reddy-Hyd. Ph: 9347807015

Reddy/B.Tech/1994/5'5"/15 Cr * 1994/ 5'6"/ 100Cr * 1995/5'8"/100Cr *MS/ 1994/ 5'3"/ 200Cr *1999/5'8"/15Cr. *Cont: K.C. Reddy-Hyd. Ph: 9347807015/ 9849321309

Reddy/B.Tech/1996/5'7"/ 50Cr *1995/ 5'5"/120Cr *1995/5'5"/70Cr *1993/ 5'3"/ 500Cr *1997/5'4"/150Cr. * Cont: K.C. Reddy-Hyd-Ph: 9849321309/9347807015

Reddy/B.Tech/1996/5'4" / 30Cr * 1998/ 5'5"/ 100Cr *1996/5'7"/40Cr *1995/ 5'7"/ 10Cr *1998/5'4"/30Cr. *Cont: K.C. Reddy-Hyd- Ph: 9849321309/ 9347807015

Reddy/B.Tech/1993/5'6"/50Cr *1990/5'4"/ 50Cr *1992/5'4"/25Cr *1996/5'5"/100Cr/ 1993/5'7"/100Cr. * Cont: K.C. Reddy-Hyd- Ph: 9849321309/9347807015

Reddy/B.Tech/1992 / 5'31 / 2"/40Cr / *BA/1988/5'3"/200Cr *B.Tech/1990/ 5'3"/ 50Cr *1987/5'5"/100Cr. * Cont: K.C. Reddy. Ph: 9849321309/9347807015

Reddy/MBBS /PG *1995/5'5" / 100Cr *1994/5'6"/100Cr *1998/5'7"/50Cr *1997/ 5'6"300Cr *1996/5'5"/70Cr * Cont: K.C. Reddy-Hyd- Ph: 9347807015

Reddy/B.Tech/MS/H1/USA *1994/5'4"/10 Cr *1997/5'5"/10Cr *1997/5'8"/12Cr *1998/ 5'4"/30Cr *1996/5'5"/15Cr. *Cont: K.C. Reddy-Hyd-Ph: 9849321309/ 9347807015

Reddy/(Divorcee)USA/B.Tech/1995/5'5" "/8Cr *1993/5'7"/15Cr *1986 /5'6"/30Cr * 1991/5'4"/10Cr * MD/1992/5'3"/9Cr. * Cont: K.C. Reddy-Hyd. Ph: 9347807015

కాపు 30 / 5'10"/ B.TECH IIT కాన్పూర్ 25-L P/A SWE JOB. Well Settled వరుడికి తగిన వధువు కావలెను. ఫోన్: 6301621607 [HA-12511]

2వ పెళ్లి/కుల ప్రసక్తి లేదు / 50yrs / PG / Govt. ఆఫీసర్ ఇరిగేషన్ (Dept EE 3 లక్షల (pm)/పిల్లలు లేని ఏ బాధర బందీలేని 100 కోట్ల ఆస్తి గల వెల్ సెటిల్డ్ వరుడికి వధువు కావలెను (పిల్లలు ఉన్నా OK) : 7396213324 [H-793603]

గౌడ్స్/34Y/ 5'9" / ఫెయిర్ / M.Tech/ Software Well Settled Hyd వరుడుకు గౌడ్స్/other Caste 1వ & 2వ వధువు కావలెను డైరెక్ట్ : 9848065087 [H-793603]

40 సం॥ వయసు కలిగి, అవివాహితుడైన PG చదివిన 5.7" ఎత్తు, 25 లక్షల ఆదాయం, హైదరాబాద్‌లో సెల్ఫ్ ఎంప్లాయి వరునికి వధువు కావలెను. సం॥ 9985637279 [WB-30813]

కాపు, CNB, 31, 5'9", M.Tech, 200 Cr. ఆస్తి, సొంత వ్యాపారం గల అందమైన వరునకు Any PG డాక్టర్ / Any PG ఇంజనీర్ వధువుగా కావలెను. డైరెక్ట్. 96429 57888 [B-788038]

మాల : B.Tech., MS (USA), 5'11 / 30 Y / V. Fair/120 K/Well Settled/H1 Visa USAలో జాబ్ చేస్తున్న వరుని కొరకు (అర్జంట్‌గా) సంప్ర సెల్ : 81065 01199, 92484 94810. [M-278]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి California, BE, MS, 27, 5' 9", SWE, Apple, 50 Crores, H1. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Australia, BE, MS, 29, 5' 10", SWE, 15 Crores, Handsome. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, M Tech (BITS), 28, 5' 9", SWE, 24 L P/A, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Atlanta, BE, MS, 24, 5' 8", Robotic Engineer, 40 Crores. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి MBBS, 24, 5' 4", Doctor, 150 Crores, Hyderabad, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి B Pharm, 22, 5' 3", Hyderabad, Rich Family, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి California, BE, MS, 26, 5' 5", Sr SWE, 120 K, H1, Rich. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 28, 5' 8", Data Engineer, 110 K, H1, USA, Rich. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.



రెడ్డి BE, MBA, 29, 5' 8", Sr Analyst, 31 L P/A, Hyderabad, Rich. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Dallas, BE (NIT), MS, 30, 5' 9", Data Engineer, 10 Crores. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 29, 5' 7", PG Doctor, 30 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce, CFA, 49, 5'6", Sr Consultant, 18 L P/A, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BS, 24, 5' 5", Analyst, 75K, H1, USA, Rich Family, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Dallas, BE, MS, 29, 5' 4", SWE, 72 K, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 26, 5' 2", PG Doctor, 15 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce MBBS, MD, 32, 5' 2", PG Doctor, 40 Crores, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818. LETTER

కమ్మ, 56Y, 5'10H, Fair, NRI Doctor ఇక్కడే స్థిరపడిన అతనికి ఏ బాదర బంధీ లేని అందమైన వధువుకున్న 45 సం॥లోపు ఇంట్లో ఉండిపోయే యువతి కావలెను. CNB Ph : 80746 87749 [V-1162484]

Telugu Christian Boy age 32, 6ft, IITian, NRI Managing own Company seeks good looking Educated Girl from a Well Settled family. Contact: 9821097962 [HA-793604]

★

36 సంవత్సరాల బిజినెస్ చేస్తున్న వరుడికి వధువు కావలెను. రెండవ/ విడో పిల్లలు ఉన్నవారు అయినా సంప్రదించండి. చౌరీ కుల ప్రసక్తిలేదు. Ph: 6301055248, 9618923654 [HA-31153]

★★


నో క్యాస్ట్, 40 సం.లోపు, పేద అమ్మాయి కావలెను. చదువు, అందం, కట్నం వద్దు. నేను వైశ్య. 42Y, 5'.3" ప్రైవేటు జాబ్, రైటర్ NGO, డైరెక్ట్ – తెనాలి . 63015 54541. [B-1206352]

రెడ్డి Male, 33 సం॥ Fair 5'-10", M.Tech, M.S (USA) 2.5 Cr ప్రోపర్టీ Rs. 3.L / PM గల వరుడుకి డిగ్రి చదివిన వధువు కావలెను. Cont: 94932 42896 [G-786001]

కమ్మ, 39/MBA/5'9", 90k pm / బిజినెస్ చేయు వరుడికి తగిన మొదటి, రెండవ, విడో, డివోర్స్ వధువు కావలెను. పిల్లలు ఉన్న ok, కుల ప్రసక్తి లేదు. ఫోన్ : 80746 74048 [V-778146]

Haji Engineer Saudi retired 67/ 5'.6", Excellent health very active exceptionally well settled family deen duneya need Bride 9309053592. [C-1263364]

వరుడు కావలెను



2వ పెళ్లి/ 44Y/ పిల్లలు లేని అందమైన ఎంప్లాయి వధువుకు తగిన 60Y లోపు కుల పట్టింపు లేని వరుడు కావలెను. Ph: 8340059430 [HA-14105]

క్రిస్టియన్/కుల ప్రసక్తి లేదు/ 2వ పెళ్లి/ MCA/SWE/60,000/-PM/5'4" ఎత్తు/35 సం॥ల పిల్లలు లేని వధువుకు కుల ప్రసక్తి లేని వరుడు కావలెను. Ph: 9550650024 [HA-14105]

SC మాల/B.Tech/C.Govt. బ్యాంక్ Asst. మేనేజర్/ఆంధ్రా బ్యాంక్/ 55000/-PM/5'4" ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8341650195 [HA-14105]

రెడ్డి విడో/కుల, మత, ఆస్తి ప్రసక్తిలేదు/ వయస్సు: 30, Qly: డిగ్రీ/ సొంత వ్యాపారం కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను. 1st (or) 2nd అయినా (ఇల్లరికం Ok). Ph: 8143011223 [HA-12509]

కుల పట్టింపులేదు/విడో/ 48y/ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆఫీసర్ 1.5L P/M/Own Villa/ 30 ఎ॥ ల్యాండ్/ కోట్ల ఆస్తి గల ఆర్థికంగా స్థిరపడిన వధువుకు వరుడు కావలెను. Ph: 8019641527 [H-793517]

రెడ్డి/28y / B.Tech / 3L P/M (Rents) కోట్ల ప్రాపర్టీ గల అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 6309344166 [H-793517]

రెడ్డి/లేట్ మ్యారేజ్/33y/5'4"/M.A/ Group-1 ఆఫీసర్ 94,000/-P/M / Own Plots గల అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 9553652167 [H-793517]

కాపు/26y/5'5"/ Fair/ B.Tech, MBA/ SWE/ TCS 16 Lakhs P/A కోట్ల ప్రాపర్టీ గల సాంప్రదాయ కుటుంబపు వధువుకు వరుడు కావలెను. Ph: 9848226983 [H-793517]

రెడ్డి: విడో/58y/ప్రభుత్వ రిటైర్డ్/సొంత ఇల్లు గల వెల్‌సెటిల్డ్ ఒంటరి వధువుకు, స్నేహస్వభావం కల వరుడు కావలెను. కులప్రసక్తిలేదు. Ph: 8977079749 [H-793376]

బ్రాహ్మణ: /33y/5'2"/ఇంటర్/29yrs/5'4"/ డిగ్రీ/25yrs/5'2"MBA వధువులకు వరులు కావలెను/రిటైర్మెంట్/PVT, Govt జాబ్ & పురోహితం అయిన OK Ph: 9959725419 [H-793376]

బ్రాహ్మణ: /విడో/60yrs/ తక్కువ చదువు సొంతవ్యాపారం మంచి ఆర్థిక స్తోమత గల వెల్‌సెటిల్డ్ వధువుకు వరుడు కావలెను కులప్రసక్తి లేదు. Ph: 7416286926 [H-793376]

రెడ్డి: విడో/52y/5'5"/ V.Fair/ Govt Teacher/ సొంత ఇల్లు & రెంట్స్ 25 ఎకరాల మాగాణి/2L/PM ఏ బాదర బందీలేని సంప్రదాయక వధువుకు వరుడు కావలెను. ఇల్లరికం OK. కుల, ఆస్తిప్రసక్తిలేదు. Ph: 9492718486 [H-793376]

బలిజనాయుడు: CNB/ 35/ 5'6"/ MBBS, MS OBG ఇన్ఫెర్టిలిటీ ఫెలోషిప్/ HYD అమ్మాయికి తగిన సునంద స్థిరమైన కుటుంబము నుండి వరుడు కావలెను. సం॥ శుభ మస్తు DSNR HYD. S.రాములు గౌడ్ Ph: 8790690309 [H-793376]

వడ్డెర/ఏకైక కుమార్తె/ B.Tech/ C. Govt. బ్యాంక్ క్లర్క్/SBI/40,000/-PM/5'4" ఎత్తు/ 26 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9618579861 [HA-14107]

గౌడ/B.Tech / Govt.Jr. అకౌంటెంట్ ఆఫీసర్/ 50,000/-PM / 5'4"ఎత్తు/24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 7032058965 [HA-14107]

ఆర్య వైశ్య/23y & 25y & 27y & 28y & 29y 31y & 32y & 34 y & 36y & 37y & 38y & 39y & 41y & 42y & 44y & 46y & 48y & 50y & 53y & 55y & 56y & 58y & 60y & 62y. జి. సుప్రజా గుప్తా "మా సేవ" (Since : 1998) Ph/WA: 9291503648 [HA-14107]

రజక/24/5'4"/M.Sc/Govt.A.E.O/అగ్రికల్చర్ Dept / 50,000/-PM అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 6309258463 [HA-14107]

బ్రాహ్మణ/24/5'3"/B.Sc *27/5'4"/MBA *30/5'3"/ B.Sc *27/5'2"/ఇంటర్ *32/5'2"/ ఇంటర్ వధువులకు వరులు కావలెను. జాబ్/ బిజినెస్/పురోహితులకు మ్యారేజెస్ త్వరగా కుదుర్చబడును. Ph: 7842635086 [HA-14107]

2వ పెళ్లి: 35yrs Govt ఎంప్లాయ్ 2,00,000/- (PM) వెల్ సెటిల్డ్, కుల ప్రసక్తి లేని అందమైన వధువుకు వరుడు కావలెను (పిల్లలు ఉన్న OK) సంప్ర: 7386550413/ 9133715309 [H-793604]

కాపు: 50yrs /కులపట్టింపు లేదు/2nd మ్యారేజ్, Govt ఎంప్లాయ్ 1 లక్ష (PM), వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ బిజినెస్ & సొంత ఇల్లు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను(ఇల్లరికం OK) సంప్ర: 9492081545 [H-793604]

రెడ్డి: 45yrs/కులపట్టింపు లేదు/2ndమ్యారేజ్ /ఫెయిర్/ Govt ఎంప్లాయ్ 1.50లక్ష(PM), వెల్‌సెటిల్డ్ ఫ్యామిలీ & 2 సొంత ఇల్లులు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను(ఇల్లరికం OK) సంప్ర: 8374802603 [H-793604]

కాపు: 30yrs /కులపట్టింపు లేదు/1st మ్యారేజ్/ Govt ఎంప్లాయ్ 80K (PM)/ వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ & 3 సొంత ఇళ్లులు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం OK) సంప్ర: 7095282404 [H-793604]

MALA 27/5'4"/M.TECH JOB (LECTURER) 18-L P/A (ONLY Daughter) సెటిల్డ్ in HYD అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. 7702195227 [HA-12511]

గౌడ అమ్మాయి 27/5'4"/M.TECH Govt Job. 15-L P/A Well Settled Family in HYD. అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 6281925716 [HA-12511]

CNB డైవర్స్ II Match 35/5'4"/B.Tech Govt Job 15-L P/A Own House Hyd (No Issues) అందమైన వధువుకు వరుడు 1st/IInd కావలెను. ఫోన్: 8897091964 [HA-12511]

కాపు/40yr/5'4"/కుల పట్టింపు లేదు/ ఫెయిర్/ M.Com/Govt.ఎంప్లాయ్ 75K (PM)/వెల్ సెటిల్ ఫ్యామిలీ & సొంత ఇల్లు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను. (ఇల్లరికం OK) సంప్ర : 8008474869 [H-793603]

కుల, ఆస్తి పట్టింపు లేదు/జాబ్, బిజినెస్. 2L PM. 5 కోట్ల ప్రాపర్టీ అందమైన వధువుకి 1వ, 2వ వరుడు కావలెను. ముఖాముఖి కల్పించి ఖచ్చితంగా కుదుర్చబడును. ఇల్లరికం OK. సంప్ర : 9704477206 [H-793603]

2వ పెళ్లి/38yrs/B.Tech/Govt.ఆఫీసర్ ఎలక్ట్రిసిటీ Dept (DE) 2 లక్షలు (pm) పిల్లలు లేని సొంత ఇల్లు+కార్ ఏ బాధరబందీలేని 50 కోట్ల ఆస్తి గల v.ఫెయిర్ వెల్ సెటిల్డ్ వధువుకి వరుడు కావలెను (పిల్లలు ఉన్నా & ఇల్లరికం OK) : 7396213324 [H-793603]

బ్రాహ్మణ/25/10th/నియోగులు/28 / ఇంటర్/ పేద వధువులకు, బ్రాహ్మణ వరులు కావలయును. పురోహిత్యము/ ప్రైవేట్ జాబ్/OK. సంప్ర: 89855 80896 [L-798871]

★★

అదృష్టవంతమైన ఆధ్యాత్మికమైన కాపు వరుడు కావలెను. అందమైన విద్యావంతురాలైన ఐశ్వర్యవంతురాలైన 26 సం॥ విశాఖపట్నం మూగ వధువుకి. Cell: 7032375388, 8341014640 [S-771189]

యాదవ/31yrs/5'.4"/ B.Tech /ప్రభుత్వ ఉద్యోగినికి తగిన ప్రభుత్వ ఉద్యోగి / ఆర్థిక స్తోమత గల వరుడు కావలెను. డైరెక్ట్ సంప్ర: 7997486067, నో బ్రోకర్స్. [T-1177915]

వేదికలు



ధృవ మ్యారేజెస్. అన్ని కులాల వారికి 1/2/విడో/డైవర్స్ తగిన సంబంధాలు చూడబడును. 22 నుండి 60 సం॥ వారికి. 9949395407 [H-189438]

కావ్య మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ, లేట్ మ్యారేజెస్, డైవర్స్, విడోస్, విడోయర్స్, పెన్షనర్స్, అన్ని కులాలవారికి త్వరగా కుదుర్చబడును స్త్రీలకు ఫ్రీ. Ph: 7702526428 [H-793517]

మంచి సర్వీస్‌తో అన్ని కులాల వారికి సకాలంలో ఫస్ట్, సెకండ్, అలయ్స్, NRI, రిచ్ సంబంధాలను సెట్ చేయబడును. కాంటాక్ట్: 9281083696 (Registration Fee Pay చేసిన వారికి మాత్రమే సర్వీస్ ఇవ్వబడును). [HA-12509]

మాల, మాదిగ స్పెషల్ : IAS, IPS, IFS, IRS, గ్రూప్-I, II, PG, డాక్టర్స్, బ్యాంక్ PO, Govt. ఆఫీసర్స్, USA, UK, Ph : 73969 15712 (A). [M-10275]

18 సం.ల అనుభవం. జాతక లగ్నంలో వివాహ సమస్య-పరిష్కారములతో సాఫ్ట్‌వేర్, డాక్టర్స్, NRI,Govt., రిచ్ వార్కి పెళ్లి సంబంధాలు ఫాస్ట్ సెటిల్మెంట్. పూర్ణ మాట్రిమోని, తిరుపతి, ఒక నమ్మకం. నమో వెంకటేశాయ. 7093722724. [T-1953]

★

Free Registration బ్రాహ్మణ మరియు అన్నికులాల SWE, Govt. Doctors, MNC Matches, Late & 2nd Matches కై సంప్రదించండి: 9704656103, 9533608887 (Whatsapp). [HA-546]

కుల పట్టింపులు లేని 1,2 & Late వరునికి / వధువునకు & ఇంకా పెళ్లికాని (రెడ్డి కులం) వరులకు & పేదింటి వధువులకు పెళ్లి సంబంధాలు చూడడం మా ప్రత్యేకత. Ph: 8019965137 / 8121065137 [H-788389]

★★

మీకు పెళ్లి కావాలా ! మీకు కోసం మేము ఉన్నాము. అన్ని కులాల వారికి మొదట, రెండవ, లేటు పెళ్లి సంబంధములు చూడబడును. విశాఖపట్నం, మురళీనగర్ : 94917 52862 [V- 11245]

ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి.. ఆరుగురి అరెస్ట్

- నెల్లూరు జిల్లా కావలి వద్ద ఘటన

కావలి/సాక్షి, అమరావతి: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి వద్ద ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి చేసిన కేసులో పోలీసులు శనివారం ఆరుగురిని అరెస్టు చేశారు. మిగిలినవారి కోసం ముమ్మరంగా గాలిస్తున్నారు. ఘటన జరిగిన వెంటనే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసిన పోలీసులు 24 గంటల్లోపే నిందితులను అదుపులోకి తీసుకున్నారు. నిందితులపై హత్యాయత్నం సహా పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. అరెస్టు చేసిన ఆరుగురిని ఆదివారం మీడియా ముందు ప్రవేశపెట్టే అవకాశం ఉందని తెలుస్తోంది. మిగిలిన నిందితులను వీలైనంత త్వరగా అదుపులోకి తీసుకునేందుకు ఏఎస్పీ నేతృత్వంలోని ప్రత్యేక బృందాలు విస్తృతంగా గాలిస్తున్నాయి. కాగా దాడి ఘటనకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే.. బెంగళూరు నుంచి విజయవాడ వెళ్తున్న ఆర్టీసీ బస్సు(ఏపీ16జెడ్0702) డ్రైవర్ బి.రామ్‌సింగ్ కావలి ట్రంక్‌రోడ్డు వద్ద కారును పక్కకు తీయాలంటూ హారన్ మోగించాడు. దీంతో కారు యజమాని ఆర్టీసీ డ్రైవర్‌తో వాగ్వాదానికి దిగాడు. స్థానికులతో పాటు అక్కడే ఉన్న కానిస్టేబుల్ సర్దిచెప్పడంతో అతడు అక్కడి నుంచి కోపంగా వెళ్లిపోయాడు. అనంతరం తన స్నేహితుడైన దేవరకొండ సుధీర్‌తో పాటు మరికొందరికి ఫోన్ చేశాడు. వారంతా కారు, ద్విచక్రవాహనాల్లో బస్సును వెంబడించి మద్దూరుపాడు వద్ద అడ్డుకున్నారు. డ్రైవర్ రామ్‌సింగ్‌ను బస్సు నుంచి కిందకు దించి విచక్షణారహితంగా దాడి చేశారు. అనంతరం నిందితులంతా అక్కడి నుంచి పారిపోయారు. అటుగా వెళ్తున్న కావలి రూరల్ సీఐ ఎం.రాజేశ్ ప్రయాణికులు రోడ్డుపై ఉండటాన్ని గమనించి వివరాలు ఆరా తీశారు. గాయపడిన డ్రైవర్ రామ్‌సింగ్‌ను చికిత్స నిమిత్తం వెంటనే కావలి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. బాధితుడితో మాట్లాడి నిందితులపై హత్యాయత్నం కేసు నమోదు చేశారు.

డీఎస్పీ ఎం.వెంకటరమణ మాట్లాడుతూ.. దాడి ఘటనకు సంబంధించి దేవరకొండ సుధీర్, విల్సన్, శివారెడ్డి, మల్లి, కిరణ్ సహా మొత్తం 10 మందిపై హత్యాయత్నం సహా పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. నెల్లూరు జిల్లా ఏఎస్పీ హిమవతి నేతృత్వంలో కావలి డీఎస్పీ, ముగ్గురు సీఐలు, ఐదుగురు ఎస్ఐలు, 50 మంది కానిస్టేబుళ్లు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి వివిధ ప్రాంతాల్లో నిందితుల కోసం తీవ్రంగా గాలించారు.

కావలిలో ఆర్టీసీ కార్మికుల ఆందోళన

కాగా ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి ఘటనను వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. కావలిలో ఆర్టీసీ కార్మికులు ఆందోళన నిర్వహించి.. నిందితులను శిక్షించాలని డిమాండ్ చేశారు.


సాగు పరిశోధనల్లో ఏఐ

- రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే లక్ష్యం
- చీడపీడల నివారణ, నూతన వంగడాల అభివృద్ధి దిశగా అడుగులు



సాక్షి, అమరావతి : పంటల సాగులో కర్షకులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఉద్యాన పరిశోధక విద్యార్థులు (రీసెర్చ్ స్కాలర్లు) బాటలు వేస్తున్నారు. పరిశోధనా స్థానాల్లో శాస్త్రవేత్తల కృషికి ఊతమిచ్చేలా సాగుతున్న వీరి పరిశోధనలు సత్ఫలితాలిస్తున్నాయి. చీడపీడల నివారణ, వంగడాల అభివృద్ధితో పాటు కృత్రిమ మేథస్సు (ఏఐ) ద్వారా పంట కీటకాల వర్గీకరణ, గుర్తింపు, నానో జీవ రసాయనాల ద్వారా కీటకాల నియంత్రణా చర్యలు, మార్కర్ టెక్నాలజీ ద్వారా పరమాణు స్థాయిలో అంచనా వేయడం వంటి నూతన ఆవిష్కరణలు పలు రకాల సాగు సమస్యలకు చక్కటి పరిష్కార మార్గాలను వారు చూపిస్తున్నారు. సంప్రదాయ పంటలతో పాటు సంప్రదాయేతర పంటలైన అవకాడో, స్ట్రాబెర్రీ, గోల్డెన్ బెర్రీ, చియా, లిసియాంతస్, ట్యూలిప్స్ వంటి పంటలను మన వాతావరణ అనుకూలంగా లాభసాటి సాగుకు ఉన్న అవకాశాలను విశ్లేషిస్తున్నారు. అత్యాధునిక పరికరాలు, రసాయన విశ్లేషణ సాధనాలతో పాటు క్రోమోటోగ్రఫీ, ఫోటోమెట్రీ డీఎన్ఏ యాంప్లిఫికేషన్ వంటి అత్యాధునిక సౌకర్యాలతో ఈ పరిశోధనలు సాగుతున్నాయి. సీసీఆర్ (నాగ్‌పూర్), ఐఐహెచ్ఆర్ (బెంగళూరు), ఎన్ఆర్‌సీ (త్రిచీ), ఐఐవీఆర్ (వారణాశి), డీఎఫ్ఆర్ (పూణే), ఐఐఓపీఆర్ (ఆయిల్ పామ్) వారి సహకారంతో వీరు సాగిస్తున్న పరిశోధనలు రైతు క్షేత్రాల్లో విజయవంతమవుతున్నాయి.


ఏఐ ద్వారా కీటకాల గుర్తింపు.. వర్గీకరణ



కృత్రిమ మేథస్సు (ఏఐ) ద్వారా కన్వల్యూషనల్ న్యూరల్ నెట్‌వర్క్‌ల (సీఎన్ఎన్) ఆధారంగా ఉద్యాన పంటల కీటకాల గుర్తింపు, వర్గీకరించేందుకు కొత్త పద్ధతిని కనుగొన్నారు. ఉద్యాన పంటల కీటకాలను ముందస్తుగా గుర్తించడంవల్ల వాటిని నియంత్రించడమే కాదు.. వాటి ద్వారా వచ్చే తెగుళ్ల అణిచివేతకు కూడా సత్వర నివారణా చర్యలు తీసుకునేందుకు ఉపయోగపడుతుందని పరిశోధనలో గుర్తించా.

– ఎస్ సాయికుమార్, పీహెచ్‌డీ విద్యార్థి


రైతులకు మేలు చేకూర్చే పరిశోధనలు



స్నాతకోత్తర విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు పరిశోధనల్లో అద్భుత ఫలితాలు సాధిస్తున్నారు. వంగడాల అభివృద్ధి, నూతన పంటల అనుకూలత, కృత్రిమ మేథస్సు ద్వారా తక్కువ సమయంలో కీటకాలను గుర్తించి వర్గీకరించడం, నానో టెక్నాలజీ, డ్రోన్స్ ద్వారా పురుగు మందుల దుష్ప్రభావాలను తగ్గించే దిశగా చేస్తున్న పరిశోధనలు సత్ఫలితాలనిస్తున్నాయి. ఇవి రైతులకు ఎంతగానో మేలు చేకూర్చేలా ఉన్నాయి.

– డాక్టర్ టి. జానకీరామ్, వీసీ, వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం


టిష్యూ కల్చర్ ద్వారా పూలసాగు



ప్రజ్వల రకానికి చెందిన లిల్లీ పువ్వులపై పరిశోధనలు చేశా. పువ్వుల భాగాల నుంచి టిష్యూ కల్చర్ (కణజాల ప్రవర్ధనం) ద్వారా మొక్కలు ఉత్పత్తి చేయవచ్చని కనుగొన్నా. అలాగే, నాణ్యమైన నాటు దుంపల సాగులో దిగుబడి నష్టాలకు గురిచేస్తున్న నెమటోడ్ల సమస్యకు పరిమిత జన్యు వైవిధ్యం కారణంగా గుర్తించాం. కణజాల ప్రవర్ధనం ద్వారా ఈ సమస్యను అధిగమించవచ్చునని నిరూపించా.

– పీ.ప్రణతి, పీహెచ్‌డీ విద్యార్థి

అడవిజాతి వంగతో సంకరం..



గోదావరి జిల్లాల్లో వంకాయలో ఫ్యూసెరియం విల్ట్ వ్యాధి, కాయతొలిచే పురుగు అధికంగా ఉంటుంది. రైతులకు తీవ్ర నష్టానికి గురిచేస్తున్న ఈ సమస్య పరిష్కారానికి స్థానిక వంకాయ (సోలనం మెలోంగెనా)తో అడవి వంకాయ జాతులను అంటుకట్టుటపై పరిశోధన చేశా. సోలనమ్ తోర్వుం అనే అడవి జాతి రకం వంకాయలో రోగ నిరోధక శక్తి అత్యధికంగా ఉంది. ఇలా చేయడంవల్ల వంకాయలో వచ్చే ఫ్యూసెరియం విల్ట్ వ్యాధిని, కాండం తొలిచే పురుగును పూర్తిగా అరికట్టవచ్చు.

– ఎం. జస్మిత, పీహెచ్‌డీ విద్యార్థి

వైరస్ నిరోధక టమాటా, బెండ అభివృద్ధి



'లీఫ్ కర్ల్' వైరస్ నిరోధక హైబ్రీడ్ రకం టమాటాతో పాటు వైరస్ తెగులు (వైవీఎంవీ)ను తట్టుకునే కొత్త రకం హైబ్రీడ్‌ను అభివృద్ధి చేశా. పర్యావరణంలో అసాధారణ మార్పులను తట్టుకుంటూ నాణ్యమైన దిగుబడినిచ్చేలా వీటిని తీర్చిదిద్దాం.

– టి. నవీన్‌కుమార్, పీహెచ్‌డీ విద్యార్థి

వైఎస్సార్‌సీపీ కార్యకర్తపై టీడీపీ నేత హత్యాయత్నం

- మచ్చు కత్తితో మెడపై నరికిన తెలుగుయువత పట్టణ అధ్యక్షుడు భరత్‌రెడ్డి
- వైఎస్సార్ జిల్లా ప్రొద్దుటూరులో దారుణం



తీవ్ర రక్తస్రావంతో కుప్పకూలిన బెనర్జీ

ప్రొద్దుటూరు క్రైం: వైఎస్సార్‌సీపీ కార్యకర్తపై టీడీపీ నేత కత్తితో హత్యాయత్నానికి తెగబడ్డాడు. మెడపై నరకడంతో వైఎస్సార్‌సీపీ కార్యకర్త బెనర్జీ తీవ్ర రక్తస్రావంతో కుప్పకూలిపోయాడు. ఈ ఘటన వైఎస్సార్ జిల్లా ప్రొద్దుటూరులో కలకలం సృష్టించింది. వివరాల్లోకి వెళ్తే.. ప్రొద్దుటూరు రామేశ్వరం ప్రాంతానికి చెందిన బెనర్జీ పుట్టపర్తి సర్కిల్‌లో నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ సామాజిక సాధికార బస్సు యాత్ర సభ ఏర్పాట్లను పరిశీలించేందుకు శనివారం తన మిత్రుడు రామిరెడ్డితో కలిసి బైక్‌పై వెళ్లాడు. అక్కడ సభా ప్రాంగణాన్ని పరిశీలించిన బెనర్జీ అనంతరం గాంధీరోడ్డు వైపు బయలుదేరాడు. ప్రొద్దుటూరు టీడీపీ ఇన్‌చార్జి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి కార్యాలయం వద్ద ఉన్న పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు భరత్‌రెడ్డి.. బెనర్జీని గమనించి బైక్‌తో వెంబడించాడు. గాంధీ రోడ్డులోని డ్రైనేజీ కాలువ వద్ద బైక్‌ను అడ్డం పెట్టి బెనర్జీని అడ్డుకుని వాగ్వాదానికి దిగాడు. ఈ క్రమంలో పక్కనే టెంకాయల షాపులో ఉన్న మచ్చుకత్తిని తీసుకొని వైఎస్సార్‌సీపీ బస్సు యాత్రను శవ యాత్ర చేస్తానని అరుస్తూ బెనర్జీపై కత్తితో దాడికి తెగబడ్డాడు. అందరూ కేకలు వేస్తూ వద్దని వారిస్తున్నా వినిపించుకోకుండా మచ్చుకత్తితో బెనర్జీ మెడపై నరికాడు. ఆ తర్వాత అక్కడి నుంచి పరారయ్యాడు. కత్తి దాడిలో తీవ్ర రక్తస్రావమై కిందపడిపోయిన బెనర్జీని స్థానికులు హుటాహుటిన చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. బెనర్జీ స్నేహితుడు రామిరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు త్రీ టౌన్ పోలీసులు తెలిపారు. దాడి నేపథ్యంలో జిల్లా ఎస్పీ సిద్దార్థ కౌశల్ శనివారం సాయంత్రం ప్రొద్దుటూరుకు వచ్చారు. ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా పికెట్ ఏర్పాటు చేయాలని పోలీసులను ఆదేశించారు. పోలీసు గస్తీని ముమ్మరం చేయాలని డీఎస్పీ నాగరాజుకు సూచించారు. ఘటన నేపథ్యంలో పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఏఆర్ పోలీసులు పహరా కాస్తున్నారు.

రేయ్ సీఐ బయటకు రారా.. నీ అంతుచూస్తా...

- దళిత పోలీస్ అధికారిపై టీడీపీ నేత సుధీర్‌రెడ్డి బూతుపురాణం
- నీతో పాటు పోలీస్ స్టేషన్‌ను దహనం చేస్తానంటూ బెదిరింపులు
- అట్రాసిటీ కేసు నమోదు



ధర్నా చేస్తున్న బొజ్జల సుధీర్ రెడ్డి

శ్రీకాళహస్తి (తిరుపతి జిల్లా): 'రేయ్ సీఐ బయటకు రారా.. నీ అంతు చూస్తా' అంటూ టీడీపీ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌చార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి శ్రీకాళహస్తిలో పోలీస్‌స్టేషన్ ఎదుట శనివారం హల్‌చల్ చేశారు. డీఎస్పీ భీమారావు, సీఐ మల్లికార్జున విక్రమ్, అంజుయాదవ్ ఎంత వారించినా వినకుండా 'ఆ వెధవని బయటకు పంపించాలి.. వాడి అంతు చూడందే కదలను. ఖాకీ చొక్కాలు వేసుకుంటే పెద్ద పుడింగిలా మీరు? మేము అనుకుంటే అతనితో కలిపి పోలీస్‌స్టేషన్‌ను దహనం చేస్తా' అంటూ దళిత అధికారి అయిన రూరల్ సీఐ అజయ్‌పై రెచ్చిపోయారు. అక్కడే టెంటు వేసుకుని భోజనాలు చేశారు. సీఐని బయటకు పంపకపోతే తాము వెళ్లేది లేదంటూ నాలుగు గంటల పాటు హైడ్రామా నడిపారు. పోలీసులు ఎంత నచ్చజెప్పినా.. వినకుండా 'ఆరు నెలల్లో మా ప్రభుత్వం వస్తుంది. మీ అంతు చూస్తాం' అంటూ బెదిరించారు. ఈ విషయమై సీఐను వివరణ కోరగా ఈ నెల 23న కమ్మకొత్తూరులో సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్నారన్న సమాచారంతో కౌన్సెలింగ్ ఇచ్చేందుకు వెళితే.. వారు లేకపోవడంతో కుటుంబ సభ్యులకు చెప్పి స్టేషన్‌కు రమ్మన్నట్టు తెలిపారు. వారు రాకపోవడంతో ఫోన్‌చేసి అలాంటి కార్యక్రమం చేస్తే క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించామని, ఆ సమయంలో వారు బొజ్జల సుధీర్‌రెడ్డికి ఫోన్ ఇచ్చారని, ఆయన ఫోన్ తీసుకుని అమర్యాదగా మాట్లాడారని, దీంతో వారికి కౌన్సెలింగ్ ఇచ్చేందుకు పిలిచినట్టు తెలిపారు. దీంతో సుధీర్‌రెడ్డి కొంతమందితో స్టేషన్ వద్దకొచ్చి దళిత అధికారినని.. తెలిసి తొడగొట్టి నానా దుర్భాషలాడినట్టు తెలిపారు. సుధీర్‌రెడ్డిపై అట్రాసిటీ, ఇతర సెక్షన్ల కింద కేసులు నమోదుచేశామని చెప్పారు.

క్లుప్తంగా...

త్వరలో ఫార్మసీ కౌన్సెలింగ్

• అడ్మిషన్ల కన్వీనర్ నాగరాణి

సాక్షి, అమరావతి: ఫార్మసీ కళాశాలల అనుమతి పొడిగింపునకు ప్రభుత్వం అంగీకరించిందని, రాష్ట్రంలోని బి-ఫార్మసీ, ఫార్మ్-డీ కోర్సుల ప్రవేశాల షెడ్యూల్‌ను త్వరలోనే విడుదల చేస్తామని సాంకేతిక విద్యాశాఖ కమిషనర్, అడ్మిషన్ల కన్వీనర్ చదలవాడ నాగరాణి శనివారం తెలిపారు. ఎంపీసీ అభ్యర్థులకు మొదట ఐదు రోజులు అడ్మిషన్ల ప్రక్రియ నిర్వహిస్తామని, వీరికి సీట్ల కేటాయింపు పూర్తయిన వెంటనే బైపీసీ విద్యార్థుల ప్రవేశాలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. బి-ఫార్మసీ, ఫార్మ్-డీ కోర్సుల్లో ప్రవేశం కోసం అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన అన్ని ధ్రువీకరణపత్రాలతో సిద్ధంగా ఉండాలని కన్వీనర్ వివరించారు. ఒకసారి షెడ్యూలు విడుదలైన తర్వాత ప్రక్రియ వేగంగా ముగుస్తుందని నాగరాణి తెలిపారు.

నేడు 16 బార్లకు ఈ-వేలం

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో రెండేళ్ల (2023-25) కాలపరిమితితో 16 బార్లకు ఈ-వేలం, ఆన్‌లైన్ బిడ్డింగ్ పద్ధతిలో లైసెన్స్‌ల మంజూరుకు నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ మేరకు ఎక్సైజ్ శాఖ కమిషనర్ వివేక్ యాదవ్ ఒక ప్రకటన విడుదల చేశారు. మొదట విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం శనివారం నిర్వహించాల్సిన ఆన్‌లైన్ బిడ్డింగ్ ప్రక్రియ అనివార్య సాంకేతిక కారణాల వల్ల వాయిదా పడిందని తెలిపారు. ఈ 16 బార్లకు ఆదివారం ఉదయం 9 గంటల నుంచి ఈ-వేలం, ఆన్‌లైన్ బిడ్డింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని వివరించారు.

14, 15 తేదీల్లో కంప్యూటర్ నైపుణ్య పరీక్ష

సాక్షి, అమరావతి: వివిధ ప్రభుత్వ విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు కంప్యూటర్ నైపుణ్య పరీక్ష (కంప్యూటర్ ప్రొఫిషియన్సీ టెస్ట్)ను నవంబర్ 14, 15 తేదీల్లో నిర్వహించనున్నట్లు ఏపీపీఎస్సీ కార్యదర్శి ప్రదీప్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షకు గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులు, గ్రేడ్-5 పంచాయతీ కార్యదర్శులు, గ్రేడ్-1, 2 వీఆర్వోలు, 2014 మే 12 తర్వాత కారుణ్య నియామకంలో వివిధ డైరెక్టరేట్లు, హెచ్‌వోడీలు, రాష్ట్ర సచివాలయంలోని వివిధ విభాగాల్లో చేరిన ఉద్యోగులు, వీఆర్వోల నుంచి సీనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతి పొందిన వారు, కారుణ్య నియామకాల్లో వీఆర్వోలు, వీఆర్ఏలుగా సేవలు అందిస్తున్నవారు దరఖాస్తు చేసుకున్నారని వివరించారు. అభ్యర్థుల హాల్‌టికెట్లు నవంబర్ 7 నుంచి www.psc.ap.gov.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.

డాక్టర్ అంబేడ్కర్ వర్సిటీలో ఇంటిగ్రేటెడ్ బీఈడీ

• నాలుగేళ్ల కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



సమీకృత బీఈడీ ప్రవేశాల వివరాలు తెలుపుతున్న వీసీ వెంకటరావు

సాక్షి, అమరావతి: శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్లలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీలో నాలుగేళ్ల ఇంటిగ్రేటెడ్ బీఈడీ కోర్సు అందిస్తున్నామని, అర్హులైనవారు దరఖాస్తు చేసుకోవాలని వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావు శనివారం తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరం నుంచి దేశవ్యాప్తంగా 42 విద్యాసంస్థల్లో నాలుగేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సులు ప్రవేశపెట్టారని చెప్పారు. రాష్ట్రంలో బీఏ బీఈడీ, బీఎస్సీ బీఈడీ కోర్సులను అందిస్తున్నది డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీ ఒక్కటేనని పేర్కొన్నారు. ఒక్కో కోర్సులో 50 సీట్లు చొప్పున ఉన్నాయని వివరించారు. జాతీయ కామన్ ఎంట్రన్స్ టెస్ట్-2023(ఎన్‌సెట్)లో అర్హత సాధించిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నిర్ణీత దరఖాస్తు ఫారాన్ని, అర్హత పత్రాల వివరాలు యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో ఉంచామని, అభ్యర్థులు నవంబర్ 13లోపు రిజిస్టర్ పోస్టులో లేదా నేరుగా దరఖాస్తులను వర్సిటీకి అందజేయాలన్నారు. పూర్తి వివరాలు www.brau.edu.in లో అందుబాటులో ఉంచినట్లు ప్రొఫెసర్ వెంకటరావు తెలిపారు.

'ఆవిష్కార్ 2023' కరపత్రాల ఆవిష్కరణ

సాక్షి,అమరావతి: సైన్స్ సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అండ్ భారతీయ విజ్ఞాన మండలి సంయుక్తంగా 'ఆవిష్కార్ 2023'పోటీలను నిర్వహిస్తుందని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏపీ సైన్స్ సిటీ సీఈవో డాక్టర్ కొండా జయరామిరెడ్డి కోరారు. ఆవిష్కార్ 2023 పోస్టర్‌ను గుంటూరు జిల్లా తాడేపల్లిలోని ఏపీ సైన్స్ సిటీ కార్యాలయంలో శనివారం ఆవిష్కరించి ప్రచార కరపత్రాలు, పోస్టర్లను అధ్యాపకులకు, విద్యార్థులకు అందజేశారు. జయరామిరెడ్డి మాట్లాడుతూ..ఈ పోటీలకు భారత ప్రభుత్వం వారి డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కూడా సహకరిస్తుందన్నారు. పోటీల్లో విజేతలకు నగదు బహుమతితో పాటు ఏదైనా జాతీయ ప్రాధాన్యత కలిగిన ఒక ల్యాబ్ కానీ ఒక ఇండస్ట్రీ విజిట్ గానీ ఏర్పాటు చేయబడుతుందని తెలిపారు. విజ్ఞాన భారతి ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యక్షులు టి.శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి టి. సూర్యనారాయణ వర్మ, ఎగ్జిక్యూటివ్ మెంబర్ సీహెచ్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు

కృష్ణాడెల్టాను ఎండబెట్టింది మీ బాబే..

వర్షాభావ పరిస్థితుల్లోనూ కృష్ణా డెల్టాకు సమర్థవంతంగా సాగునీరు

- నిజానికి.. ప్రతికూల వాతావరణ పరిస్థితులవల్ల కృష్ణా బేసిన్.. కృష్ణా డెల్టాలో ఈసారి తక్కువ వర్షపాతం
- ఈ పరిస్థితిని ముందే గుర్తించి కృష్ణా డెల్టాకు నీటి సరఫరాపై అధికారులకు సీఎం జగన్ దిశానిర్దేశం
- పులిచింతల నీటికి పట్టిసీమ జలాలను జతచేసి సమర్థవంతంగా డెల్టాకు నీళ్లు
- వారబందీ విధానంలో డెల్టా చివరి భూములకు జలాలు
- కానీ, నిర్వాసితులకు పునరావాసం కల్పించకుండా ఐదేళ్లు పులిచింతలలో గరిష్ఠ స్థాయిలో నీటిని నిల్వచేయని చంద్రబాబు
- అప్పట్లో అరకొరగా నీళ్లందించి ఐదేళ్లు లక్షలాది ఎకరాలను ఎండబెట్టి, రైతుల కడుపుకొట్టిన బాబు
- అయినా డెల్టా రైతుల కష్టాలను ఏనాడూ పట్టించుకోని రామోజీ
- అదే వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చీరాగానే పులిచింతల నిర్వాసితులకు పునరావాసం
- 2019లోనే ఆ ప్రాజెక్టులో గరిష్ఠ స్థాయిలో 45.77 టీఎంసీల నిల్వ
- అప్పటి నుంచి 2022 వరకూ డెల్టా చరిత్రలో ఎన్నడూలేని రీతిలో రెండు పంటలకు నీళ్లు
- అయినా, వంకర రాతలు.. టింకర బుద్ధితో 'కృష్ణా డెల్టాను ఎండబెట్టేశారు' అని విషం చిమ్మిన రామోజీ

సాక్షి, అమరావతి : సీఎం వైఎస్ జగన్‌తో పాటు రాష్ట్ర ప్రభుత్వాన్ని అభాసుపాల్జేయడమే పనిగా పెట్టుకున్న రామోజీ కుక్క తోకలా తన బుద్ధి కూడా వంకరేనని రామోజీరావు ఎప్పటికప్పుడు తన రాతల ద్వారా నిరూపించుకుంటున్నారు. ఎందుకంటే.. కృష్ణాడెల్టా చరిత్రలో ఎన్నడూ కనివిని ఎరుగని రీతిలో 2019, 2020, 2021, 2022లలో ఖరీఫ్‌కే కాదు.. అధికారికంగా రబీ పంటకు వైఎస్ జగన్ ప్రభుత్వం సమృద్ధిగా నీళ్లందించి రైతులకు దన్నుగా నిలిచింది. ఈ ఏడాది ప్రతికూల వాతావరణ పరిస్థితులవల్ల కృష్ణా బేసిన్ (నదీ పరివాహక ప్రాంతం)లోనే కాదు.. కృష్ణా డెల్టాలోనూ తక్కువ వర్షపాతం నమోదైంది. దీంతో పంటలను రక్షించి.. రైతులకు దన్నుగా నిలవడానికి జలవనరుల శాఖాధికారులతో సీఎం వైఎస్ జగన్ ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ సమర్థవంతంగా నీళ్లందించేలా దిశానిర్దేశం చేస్తున్నారు. పైగా.. పులిచింతల నీటికి గోదావరి (పట్టిసీమ) జలాలను జతచేసి.. యాజమాన్య పద్ధతుల ద్వారా కృష్ణా డెల్టాలో ఆయకట్టు చివరి భూములకు ప్రభుత్వం నీళ్లందిస్తోంది. ఇన్ని ప్రతికూల పరిస్థితులను వైఎస్ జగన్ ప్రభుత్వం అధిగమిస్తూ.. సమర్థవంతంగా నీళ్లందిస్తూ కృష్ణా డెల్టాలో పంటలను రక్షిస్తూ రైతులకు దన్నుగా నిలుస్తుంటే రామోజీరావు అది చూసి క్షణం కూడా ఓర్చుకోలేకపోతున్నారు. నిజాలను దాచేసి.. అభూతకల్పనలు, పచ్చి అబద్ధాలను వల్లెవేస్తూ.. 'కృష్ణా డెల్టాను ఎండబెట్టేశారు' అంటూ పెడబొబ్బలు పెడుతూ వైఎస్ జగన్ ప్రభుత్వంపై ఎప్పటిలాగే తన విషపుత్రిక ఈనాడులో రామోజీ విషం చిమ్మారు. ఇందులోని ప్రతి అక్షరంలో ఆయన అక్కసు తప్ప వీసమెత్తు నిజంలేదు.

కృష్ణా డెల్టాకు 85.81 టీఎంసీలు సరఫరా..

ప్రకాశం బ్యారేజీ కింద కృష్ణా డెల్టాలో 13.08 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. 2023-2024 ఖరీఫ్ పంటలకు జూన్ 7న ప్రభుత్వం నీటిని విడుదల చేసింది. ఆయకట్టులో 9.91 లక్షల ఎకరాల్లో రైతులు వరి సాగుచేశారు. ఈ పంటలకు ప్రకాశం బ్యారేజీ నుంచి ఇప్పటివరకూ 85.81 టీఎంసీల నీటిని ప్రభుత్వం సరఫరా చేసింది. కృష్ణా నదిలో నీటి ప్రవాహాలు లేకపోవడంతో పులిచింతల ప్రాజెక్టు నుంచి 35.93 టీఎంసీలు, పట్టిసీమ ద్వారా 29.88 టీఎంసీల గోదావరి జలాలు.. మున్నేరు, పాలేరు, కట్టలేరు, కీసర వాగుల ద్వారా వచ్చిన 20 టీఎంసీలను ప్రకాశం బ్యారేజీ ద్వారా కృష్ణాడెల్టాకు అందించింది.

ముందస్తు ప్రణాళికతో..

నిజానికి.. వాతావరణ ప్రతికూల పరిస్థితులతో ఈ ఏడాది కృష్ణా బేసిన్‌లోని మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణలతోపాటు రాష్ట్రంలోనూ తక్కువగా వర్షాలు కురిశాయి. కృష్ణా డెల్టాలోనూ అదే పరిస్థితి. శ్రీశైలం, నాగార్జునసాగర్‌లకు తగినంత నీటి ప్రవాహం రాకపోవడంతో వాటి నుంచి కృష్ణాడెల్టాకు నీటిని విడుదలచేసే పరిస్థితి ఈ ఏడాది లేదు. దీనిని ముందే గుర్తించిన సీఎం వైఎస్ జగన్ ఎప్పటికప్పుడు జలవనరుల శాఖ అధికారులతో సమీక్షిస్తూ.. కృష్ణా డెల్టాలో పంటలను రక్షించడానికి ప్రణాళిక రూపొందించారు. ఇందులో భాగంగా.. ఈ సీజన్ ప్రారంభంలో పులిచింతల ప్రాజెక్టులో 38 టీఎంసీలు ఉండగా.. గోదావరిలో వరద ప్రవాహం రానంతవరకూ కృష్ణా డెల్టాలో పంటలకు పులిచింతల నుంచి 18 టీఎంసీలను ప్రభుత్వం విడుదల చేసింది. ఇక్కడ నీటి నిల్వలు తగ్గుతున్న క్రమంలో పట్టిసీమ పంపులను జూలై 21న ఆన్‌చేసి గోదావరి జలాలను ఎత్తిపోశారు. వాటికి పులిచింతల నీటిని జతచేసి.. కృష్ణా డెల్టాకు నీళ్లందించింది. ప్రభుత్వం దూరదృష్టితో రూపొందించిన ఈ ప్రణాళికను అమలుచేయడంవల్లే తెలంగాణలో కురిసిన వర్షాలకు మూసీ నది ద్వారా పులిచింతలలో తిరిగి 19 టీఎంసీలను నిల్వచేయగలిగింది. ఆ నీటిని కృష్ణా డెల్టాకు ప్రణాళికాబద్ధంగా అందిస్తోంది. అదే పులిచింతల ప్రాజెక్టులో నీటిని ముందుగా వినియోగించుకోకపోయి ఉంటే.. మూసీ ద్వారా వచ్చిన వరద సముద్రం పాలయ్యేది.



ప్రతికూల పరిస్థితుల్లోనూ పంటలు పచ్చగా..

- ఇక కృష్ణా బేసిన్‌లోనే కాదు.. కృష్ణా డెల్టాలో కూడా ఆగస్టు, అక్టోబరు నెలల్లో అతితక్కువ వర్షపాతం నమోదైంది. ఇటువంటి పరిస్థితులు అరుదు. ప్రకృతి సహకరించకపోయినా విపత్కర పరిస్థితుల్లోనూ ప్రభుత్వం వారబందీ విధానంలో ప్రణాళికాబద్ధంగా నీటిని అందిస్తూ కృష్ణా డెల్టాలో పంటలను రక్షిస్తూ రైతులకు బాసటగా నిలబడుతోంది. ఇదీ వాస్తవం. కానీ, నీళ్లందకపోవడంవల్ల తూర్పు, పశ్చిమ డెల్టాల్లో కన్నీటి ప్రవాహం అంటూ ప్రభుత్వంపై రామోజీ ఎప్పటిలాగే తన అక్కసు వెళ్లగక్కారు.
- అలాగే, దుర్భిక్ష పరిస్థితుల నేపథ్యంలో పంటలను రక్షించేందుకు వారబందీ విధానాన్ని అమలుచేస్తూ.. ఒక వారంపాటు సగం నిర్దేశిత ప్రాంతాలకు.. మరో వారం మిగతా సగం నిర్దేశిత ప్రాంతాలకు నీటిని సరఫరా చేస్తోంది. ఈ విధానంలో నిర్దేశిత ప్రాంతాలకు నీటిని సరఫరా చేస్తున్నప్పుడు మిగతా నిర్దేశిత ప్రాంతాల్లోని కాలువల్లో ప్రవాహం ఉండదు. అప్పుడు చివరి భూములకు రైతులు ఆయిల్ ఇంజన్లతో కాలువల్లో నిలిచి ఉన్న నీటిని తోడిపోసుకుని పంటలు కాపాడుకోవడం అక్కడక్కడ జరుగుతుంది. దీన్నే భూతద్దంలో చూపించి వేలాది ఎకరాలు పంటలు ఎండిపోతున్నాయని 'ఈనాడు' గగ్గోలు పెట్టింది.
- అసలు చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు 2014 నుంచి 2019 మధ్య ఐదేళ్లు ఒకేఒక్క పంటకు అరకొరగా నీళ్లందించారు. ఆ సమయంలో కృష్ణా డెల్టాలో లక్షలాది ఎకరాల్లో పంటలు ఎండిపోయినా.. రైతులు నష్టపోయినా రామోజీరావు పెన్నెత్తి మాట అనలేదు. ఎందుకంటే.. అప్పుడు అధికారంలో ఉన్నది చంద్రబాబు కాబట్టి.

కృష్ణా తూర్పునకు 52.69.. పశ్చిమానికి 33.12 టీఎంసీలు..

కృష్ణా తూర్పు డెల్టాలో 7,36,953 ఎకరాల ఆయకట్టు ఉండగా.. 5,30,136 ఎకరాల్లో రైతులు సాగుచేశారు. ఈ పంటలకు ప్రకాశం బ్యారేజీ నుంచి ఇప్పటివరకూ 52.69 టీఎంసీలను సరఫరా చేశారు. వారబందీ విధానాన్ని అమలుచేస్తూ ఆయకట్టుకు నీటిని సమర్థవంతంగా సరఫరా చేస్తున్నారు. ఏలూరు కెనాల్‌కు రోజూ 800 క్యూసెక్కుల నుంచి 1,200 క్యూసెక్కులు ఇప్పటివరకూ సరఫరా చేశారు. ప్రస్తుతం వెయ్యి క్యూసెక్కులను సరఫరా చేస్తున్నారు. ఆయకట్టులో ప్రతి ఎకరాకు నీళ్లందించేందుకు ప్రభుత్వం ఇలా అన్ని చర్యలు తీసుకుంటోంది. అలాగే..

- కృష్ణా పశ్చిమ డెల్టా కింద 5.71 లక్షల ఎకరాలు ఆయకట్టు గుంటూరు, బాపట్ల, ప్రకాశం జిల్లాల్లో విస్తరించి ఉండగా.. పూర్తి ఆయకట్టులో రైతులు పంటలు సాగుచేశారు. వాటికి ఇప్పటివరకూ 33.12 టీఎంసీలు అందించారు.
- పశ్చిమ డెల్టాకు శనివారం 4,808 క్యూసెక్కులను విడుదల చేశారు. పొన్నూరు మండలం జడవల్లి గ్రామంలో టీఎస్ ఛానల్ పరిధిలోని ఆయకట్టు చివరి భూములకు శనివారం నుంచి వారబందీ విధానం ప్రకారం నీటిని విడుదల చేస్తున్నారు.
- అలాగే, గుంటూరు జిల్లా కాకుమాను మండలం కొండపాటూరు గ్రామంలోని ఏఎం ఛానల్ పరిధిలోని ఆయకట్టుకు, బాపట్ల జిల్లాలో బాపట్ల మండలంలోని మరుప్రోలువారిపాలెంలోని ఆయకట్టుకు సోమవారం నుంచి వారబందీ విధానంలో నీటిని విడుదల చేస్తారు.
- మరోవైపు.. సీఎం జగన్, జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు ఆదేశాల మేరకు ప్రజాప్రతినిధుల సమక్షంలో సంబంధిత శాఖల అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ వారబందీ విధానంలో నీళ్లందిస్తూ పంటలను రక్షించేందుకు దిశానిర్దేశం చేస్తున్నారు.
- ఇక పులిచింతల ప్రాజెక్టులో ప్రస్తుతం 23 టీఎంసీలు నిల్వఉన్నాయి. గోదావరిలో ప్రవాహాలు ఉన్నంత వరకూ పట్టిసీమ ద్వారా నీటిని ఎత్తిపోసి.. మరీ అవసరమైతే పోలవరం ప్రాజెక్టు రివర్ స్లూయిస్ ద్వారా నీరువదిలి.. వాటిని పట్టిసీమ ద్వారా ఎత్తిపోసి కృష్ణా డెల్టాలో పంటలను రక్షించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో చర్యలు చేపట్టింది.

పులిచింతలతో కృష్ణా డెల్టా సుభిక్షం..

కృష్ణా డెల్టాలో ఖరీఫ్‌కు ముందస్తుగా నీళ్లందించాలనే లక్ష్యంతో మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి 2005లో పులిచింతల ప్రాజెక్టును చేపట్టి.. 2009 నాటికే దానిని చాలావరకూ పూర్తిచేశారు. సీడబ్ల్యూసీ మార్గదర్శకాల ప్రకారం అప్పటి నుంచి నీటిని నిల్వచేస్తున్నారు. 2014లో పూర్తి గరిష్ఠ స్థాయి సామర్థ్యం అయిన 45.77 టీఎంసీలను నిల్వచేయవచ్చు. కానీ, అప్పటి సీఎం చంద్రబాబు నిర్వాసితులకు పునరావాసం కల్పించకపోవడం, తెలంగాణలో ఎత్తిపోతలకు పరిహారం చెల్లించకపోవడంవల్ల ప్రాజెక్టులో అరకొరగా నీటిని నిల్వచేసి.. తక్కువ నీటిని సరఫరా చేసి.. లక్షలాది ఎకరాల్లో పంటలను ఎండబెట్టి కృష్ణాడెల్టా రైతుల కడుపుకొట్టారు. కానీ, వైఎస్ జగన్ సీఎంగా అధికారం చేపట్టిన కొద్దిరోజుల్లోనే నిర్వాసితులకు పునరావాసం కల్పించి, తెలంగాణకు చెల్లించాల్సిన పరిహారం చెల్లించి 2019లోనే పూర్తిస్థాయిలో 45.77 టీఎంసీలను నిల్వచేశారు. 2020, 2021, 2022లోనూ అదే స్థాయిలో నీటిని నిల్వచేసి.. నాలుగేళ్లుగా డెల్టాలో ఏటా రెండు పంటలకు నీళ్లందించారు. అలాగే, ఈ ఏడాది ఖరీఫ్ పంటకు సమర్థవంతంగా నీళ్లందిస్తుండటానికి ప్రధాన కారణం పులిచింతల ప్రాజెక్టే.

కృష్ణా తూర్పు డెల్టాకు శనివారం నీటి సరఫరా ఇలా..

కృష్ణా తూర్పు ఒడ్డు కాలువ	:	1,205 క్యూసెక్కులు
బందరు డైరెక్ట్ కెనాల్	:	1,011 క్యూసెక్కులు
ఏలూరు కెనాల్	:	1,021 క్యూసెక్కులు
రైవస్ కాలువ	:	2,306 క్యూసెక్కులు
మొత్తం కృష్ణా తూర్పు డెల్టా	:	5,543 క్యూసెక్కులు
కృష్ణా పశ్చిమ డెల్టా	:	4,808 క్యూసెక్కులు

అతడు.. ఆ ఆరుగురిలో సజీవం

- రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడు
- బ్రెయిన్‌డెడ్ కావడంతో అవయవదానానికి ముందుకొచ్చిన కుటుంబ సభ్యులు
- తిరుపతి పద్మావతి ఆస్పత్రికి గుండె
- మణిపాల్‌కు ఒక కిడ్నీ, లివర్, ఆయుష్‌కు మరో కిడ్నీ అప్పగింత



గారపాటి జయప్రకాష్ (ఫైల్)

లబ్బీపేట(విజయవాడ తూర్పు)/గన్నవరం/తిరుపతి తుడా: తనువు చాలించినా.. అవయవాల దానంతో ఆరుగురు జీవితాల్లో వెలుగులు నింపాడు 23 ఏళ్ల యువకుడు గారపాటి జయప్రకాష్. కొడుకు ఇక లేడన్న చేదు నిజం గుండెలను పిండేస్తున్నా.. పుట్టెడు దుఃఖంలో కూడా అతడి కుటుంబ సభ్యులు తీసుకున్న అవయవదానం నిర్ణయం అందరికీ ఆదర్శంగా నిలిచింది. వివరాల్లోకి వెళితే... కృష్ణాజిల్లా మొవ్వ మండలం చినముత్తేవి గ్రామానికి చెందిన గారపాటి జయప్రకాష్ (23) ఈ నెల 25న నిడుమోలు వెళ్లి తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. తలకు బలమైన గాయం కావడంతో ఆయుష్ ఆస్పత్రికి తరలించారు. అక్కడి వైద్యులు పరీక్షించి బ్రెయిన్ డెడ్ అయినట్లు నిర్ధారించారు. చిన్న వయసులోనే తమ బిడ్డ దూరమైనా, కనీసం ఇతరుల జీవితాల్లో అయినా వెలుగులు నింపాలని భావించిన ఆ తల్లిదండ్రులు తమ కుమారుడి అవయవాలను దానం చేసేందుకు ముందుకు వచ్చారు. జయ ప్రకాష్ గుండెను తిరుపతిలోని పద్మావతి ఆస్పత్రికి, లివర్, ఒక కిడ్నీని తాడేపల్లిలోని మణిపాల్ ఆస్పత్రికి, మరో కిడ్నీని విజయవాడలోని ఆయుష్ ఆస్పత్రికి, కళ్లను విజయవాడలోని ఎల్‌వీ ప్రసాద్ కంటి ఆస్పత్రికి తరలించారు. గుండెను తిరుపతి తరలించేందుకు ఆయుష్ ఆస్పత్రి నుంచి గన్నవరం ఎయిర్‌పోర్టు వరకు పోలీసులు గ్రీన్‌చానల్ ఏర్పాటు చేశారు.




ప్రత్యేక బాక్స్‌లో గుండెను గన్నవరం ఎయిర్‌పోర్ట్‌లోకి తీసుకువెళ్తున్న వైద్య బృందం

32 ఏళ్ల యువకుడికి గుండె మార్పిడి

వైఎస్సార్ కడప జిల్లా వేముల ప్రాంతానికి చెందిన 32 ఏళ్ల యువకుడు ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. గుండె సంబంధిత సమస్యతో తిరుపతిలోని శ్రీపద్మావతి గుండె చికిత్సాలయంలో చేరాడు. గుండె మార్పిడి అనివార్యమని నిర్ధారించి తాత్కాలిక చికిత్సను ప్రారంభించారు. ఈ క్రమంలో జయప్రకాష్ అవయవదానం విషయమై శ్రీపద్మావతి కార్డియాక్ కేర్ సెంటర్ డైరెక్టర్ శ్రీనాథ్‌రెడ్డికి సమాచారం అందింది. సంబంధిత వివరాలను ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపగా వారు అనుమతి మంజూరు చేశారు. గుండె మార్పిడి చికిత్సకు అవసరమైన రూ.12 లక్షలను సీఎం రిలీఫ్ ఫండ్, డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య శ్రీ ద్వారా విడుదల చేశారు. ఈ క్రమంలో గన్నవరం విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో గుండెను తిరుపతికి తరలించారు. రేణిగుంట విమానాశ్రయం నుంచి గ్రీన్ చానల్ ద్వారా పద్మావతి కార్డియాక్ ఆస్పత్రికి తీసుకొచ్చారు. శనివారం రాత్రి వైద్య బృందం సుదీర్ఘంగా శ్రమించి విజయవంతంగా గుండె మార్పిడిని పూర్తి చేశారు. యువకుడికి పునర్జన్మను ప్రసాదించారు.

అవయవదానంతో ఇద్దరికి పునర్జన్మ



ఎంవీపీకాలనీ(విశాఖ తూర్పు): బ్రెయిన్ డెడ్ అయిన యువకుడి అవయవదానంతో ఇద్దరికి పునర్జన్మ లభించింది. శ్రీకాకుళానికి చెందిన బి.రామరాజు, లావణ్య దంపతుల కుమారుడు బి.కృష్ణశ్రావణ్ (17) ఇంజినీరింగ్ చదువుతున్నాడు. ఈ నెల 25న స్నేహితుడితో కలిసి ద్విచక్ర వాహనంపై విజయవాడ కనకదుర్గమ్మ దర్శనానికి వెళ్లి తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. దీంతో విశాఖపట్నం ఎంవీపీ కాలనీ మెడికవర్ ఆస్పత్రికి తరలించారు. శ్రావణ్‌కు బ్రెయిన్ డెడ్ అయినట్లు వైద్యులు నిర్ధారించారు. తీవ్ర దుఃఖంలోనూ శ్రావణ్ తల్లిదండ్రులు అవయవదానం చేసేందుకు ముందుకొచ్చారు. ఒక కిడ్నీ మెడికవర్ ఆస్పత్రికి, మరో కిడ్నీ కిమ్స్ ఆస్పత్రికి తరలించారు.

ఆరుగురు సాక్షి ఫొటోగ్రాఫర్లకు అవార్డులు

సాక్షి, అమరావతి : నవంబర్ ఒకటో తేదీ వరల్డ్ ఫొటో జర్నలిజం డే సందర్భంగా ఈ నెల 24న నిర్వహించిన రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి ఫొటోగ్రఫీ కాంపిటీషన్లో 'సాక్షి'కి చెందిన ఆరుగురు ఫొటో గ్రాఫర్లను అవార్డులు వరించాయి. ఇండియా ఇంటర్నేషనల్ ఫొటోగ్రఫిక్ కౌన్సిల్(ఐఐపీసీ), ఫొటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా(పీఏఐ) ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగాయి. ఫొటో జర్నలిజం విభాగంలో మూడో బహుమతిని వి.రూబెన్ బెసాలియల్, అదే విభాగంలోనే మెమోరియల్ అవార్డును ఎండీ నవాజ్, పి.విజయకృష్ణ, ఫెస్టివల్ విభాగంలో మూడో బహుమతిని సనకా లక్ష్మీపవన్ గెలుచుకున్నారు. వడ్డే శ్రీనివాసులు, ఎం.ప్రసాద్‌లు ప్రోత్సాహక బహుమతులు సాధించారు. వీరికి నవంబర్ 1న విజయవాడలోని బాలోత్సవ భవన్‌లో అవార్డులు అందించనున్నట్టు పీఏఐ ఫౌండర్ చైర్మన్ టీఎస్ శ్రీనివాసరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.

Published and printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published from Vishnu Motor Plaza, 2nd Floor, 31-A, Jawaharlal Nehru Road, Ekkattuthangal, Chennai -600 032 and Printed Jagati Publications Limited, Survey No.172, Vegata Village, Jadigenalhalli, Hoskote Taluk,Bangaluru Rural Dist, MNS Printers Private Limited, Survey no. 76/1, Noombal Village, Velappanchavadi, Poonamallee High Road, Chennai - 600 077. Impression Printing & Packaging Limited, C-18-19-20, Sector -59, Noida, Uttar Pradesh-201 301, Dangat Media Pvt Ltd.,22 Dighe MIDC, Navi Mumbai, Maharashtra- 400708. Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act)
RNI No:TNTEL/2008/25943

క్లుప్తంగా

కవి శివారెడ్డికి ఘన సన్మానం



ప్రముఖ కవి శివారెడ్డిని సత్కరిస్తున్న దృశ్యం

బళ్లారిటౌన్: నగరంలో సమతా సాహితీ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ కవి కే.శివారెడ్డిని స్థానిక రాఘవ కళామందిరంలో ఘనంగా సత్కరించారు. అనంతరం శివారెడ్డి మాట్లాడుతూ ఇటీవల మానవ సంబంధాలు క్షీణిస్తూండడంతో మానవతను మరచి పోతున్నారన్నారు. మానవుడు విశ్వ మానవుడిగా ఎదిగేందుకు సాహిత్యం, కవిత్వం దోహదపడతాయన్నారు. మనిషిగా తీర్చేదిద్దేది విద్య అన్నారు. రాఘవ స్మారక సమితి కోశాధికారి ధనుంజయ, సమతా సాహితీ సభ్యులు రామాంజినేయులు, జీఆర్ వెంకటేశులు, ఎస్.వెంకమాంబ, సత్యనారాయణరెడ్డి, ఎర్రెప్ప, ప్రవీణ్‌కుమార్, లాల్‌రెడ్డి, రమణప్ప, రవీంద్ర, శ్రీనివాసులు, సురేంద్రబాబు, జీ.ప్రభాకర్, వెంకోబాచారి, మాధవీలత తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదంలో గుడిసె దగ్ధం

రాయచూరు రూరల్: జిల్లాలో శుక్రవారం సాయంత్రం జరిగిన ఆకస్మిక అగ్నిప్రమాదంలో గుడిసె దగ్ధమైంది. సిరవార తాలూకా హరివి గ్రామ పంచాయతీ పరిధిలోని బసవేశ్వర క్యాంప్‌లో రంగప్ప నాయక్ ఉంటున్న గుడిసెలో ఉదయం దేవుడి ముందు వెలిగించిన దీపం నుంచి నిప్పు రవ్వలు ఎగిసి పడి గుడిసెకు నిప్పంటుకుంది. అగ్ని ప్రమాదంలో 50 గ్రాముల బంగారు, 30 గ్రాముల వెండి, రూ.లక్ష నగదు కాలి బూడిదయ్యాయి. సమాచారం అందిన వెంటనే మాన్వి నుంచి అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను ఆర్పివేశారు.

సమాజానికి ట్రస్ట్ సేవలు అమోఘం



ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కరియమ్మ తదితరులు

రాయచూరు రూరల్: సమాజానికి సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి శివరాజ్ పాటిల్ అందించిన సేవలు అమోఘమని దేవదుర్గ ఎమ్మెల్యే కరియమ్మ నాయక్ అభిప్రాయ పడ్డారు. శనివారం దేవదుర్గలోని ప్రభుత్వ పాఠశాలలో శివరాజ్ పాటిల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత నేత్ర పరీక్ష శిబిరాన్ని ప్రారంభించి ఆమె మాట్లాడారు. ట్రస్ట్ ద్వారా విద్య, ఆరోగ్య, స్వచ్ఛత, పర్యావరణ, తాగునీటి సరఫరా రంగాల్లో చేస్తున్న సేవలు అనన్యమన్నారు. శిబిరంలో 250 మందికి నేత్రపరీక్షలు నిర్వహించగా, వీరిలో 150 మందిని ఆపరేషన్లకు సిఫార్సు చేశారు.

డిజిటల్ విద్యకు పెద్దపీట వేయాలి

• గవర్నర్ గెహ్లోట్



మాట్లాడుతున్న గవర్నర్ థావర్‌చంద్ గెహ్లోట్

సాక్షి,బళ్లారి: వర్సిటీలు గ్రామ స్థాయి నుంచి డిజిటల్ విద్యాభివృద్ధికి ప్రాధాన్యతను ఇవ్వాలని, మన సంస్కృతి, వారసత్వాలను కాపాడాలని గవర్నర్ థావర్‌చంద్ గెహ్లోట్ అన్నారు. ఆయన శనివారం బెళగావి విశ్వేశ్వరయ్య టెక్నలాజికల్ యూనివర్సిటీ(వీటీయూ)లోని డాక్టర్ ఏ.పీ.జే అబ్దుల్ కలాం సభాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. పరిశోధనాధారిత ఉన్నత విద్యను కాపాడుకునేందుకు ప్రతి ఏటా ఇలాంటి ప్రత్యేక సమ్మేళనాలు నిర్వహించాలన్నారు. మారుతున్న కాలానుగుణంగా ఉన్నత విద్య ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటోందన్నారు. దేశాభివృద్ధిలో, ఉన్నత విద్యలో డిజిటల్ సాంకేతికత గొప్ప పాత్ర పోషిస్తోందన్నారు. పేద విద్యార్థులకు ఉన్నత సాంకేతిక విద్య అత్యవసరం అన్నారు. దేశ ఆర్థిక పరిస్థితి పెంచేందుకు ఇలాంటి చర్యలు ఎంతో ఉపకరిస్తున్నాయన్నారు. ప్రస్తుతం ప్రపంచంలోనే ఆర్థికంగా 5వ స్థానంలో ఉన్నామని, త్వరలో 3వ స్థానానికి చేరుకుంటామన్నారు. నేటి యువత స్వయం ఉపాధిపై దృష్టి సారించాలన్నారు.

వృద్ధులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు



ఆరోగ్య పరీక్ష శిబిరం నిర్వహించిన దృశ్యం

హుబ్లీ: హుబ్లీ నవనగర్ సిటీ పార్క్ సమీపంలోని వివేకానంద ఆశ్రమంలో వృద్ధులకు ఉచిత ఆరోగ్య పరీక్షలను శనివారం నిర్వహించారు. ఏకదంత చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లా ఆస్పత్రి యువ వైద్యులు ఆశ్రమంలోని సుమారు 25 మంది అవ్వ, తాతలకు, ఇతర సిబ్బందికి ఈ పరీక్షలను జరిపారు. అందరూ వాకింగ్ చేయడం , మనశ్శాంతిగా ఉండటం అలవరుచుకోవాలని సూచించారు. అనంతరం ఉచిత మందులను కూడా పంపిణీ చేశారు. ఆశ్రమ ఉద్యోగులు రుద్రేష్, బసవరాజు పాల్గొన్నారు.

వాల్మీకి రామాయణం.. ఆదర్శప్రాయం



హొసపేటెలో మాట్లాడుతున్న మాజీ మంత్రి శ్రీరాములు



వాల్మీకి జయంతి ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే భరత్‌రెడ్డి తదితరులు



రాయచూరులో వాల్మీకి జయంతి ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే బసనగౌడ దద్దల్, అధికారులు, సమాజ ప్రముఖులు

- వాడవాడలా ఘనంగా ఆదికవి జయంతి
- పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు, సమాజ ప్రముఖులు, ప్రజలు

సాక్షి,బళ్లారి: ఆదికవి వాల్మీకి లిఖించిన రామాయణం అందరికీ ఆదర్శప్రాయమని పలువురు వక్తలు కొనియాడారు. వారు శనివారం నగరంలో ఏర్పాటు చేసిన వాల్మీకి జయంతిలో మాట్లాడారు. సంస్కృతంలో రామాయణాన్ని రాసిన తొలికవి కావడంతో ఆయన్ను ఆదికవిగా కీర్తిస్తున్నారన్నారు. 24 వేల పద్యాలను సంస్కృతంలో రాసిన ఘనత మహర్షి వాల్మీకికే దక్కుతుందన్నారు. తన నివాసంలో వాల్మీకి చిత్రపటానికి మాజీ మంత్రి శ్రీరాములు పూజలు చేసి నివాళి అర్పించారు. కాగా నగరంలో వివిధ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు, బ్యానర్లు వేసి వాల్మీకి జయంతిని జరిపారు. వాల్మీకి సర్కిల్ వద్ద మహర్షి వాల్మీకి విగ్రహానికి పెద్ద ఎత్తున పూలమాలలు వేసి జయంతిని ఆచరించారు. మున్సిపల్ హైస్కూల్ మైదానం నుంచి వాల్మీకి రథ యాత్రను నగర ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి ప్రారంభించగా, జిల్లాధికారి ప్రశాంత్‌కుమార్, ఎస్పీ రంజిత్‌కుమార్, మేయర్ త్రివేణి తదితరులు పాల్గొన్నారు. నల్లచెరువు ప్రాంతంలోని వాల్మీకి భవన్‌లో ఏర్పాటు చేసిన వాల్మీకి మహర్షి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన వాల్మీకి జయంతిలో పాఠశాల అభివృద్ధి సమితి అధ్యక్షుడు రమణప్ప భజంత్రి, తిమ్మప్ప పాల్గొన్నారు.

కంప్లిలో..

కంప్లి: రామాయణ రచయితగా వాల్మీకి సమాజాభివృద్ధికి అహర్నిశలు శ్రమించడం వల్ల నేడు వాల్మీకి మహర్షి పేరు చిరస్థాయిగా నిలిచిందని తహసీల్దార్ శివరాజ్ తెలిపారు. తాలూకా కార్యాలయ సభాగంణంలో ఏర్పాటు చేసిన వాల్మీకి జయంతిని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో వాల్మీకి సమాజ ప్రముఖులు డాక్టర్ వెంకటేష్ బర్మక్కనవర్, ఎస్.రామాంజనేయులు, బీ.నారాయణప్ప, తాలూకా కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. కురుగోడు సమీపానగల బాదనహట్టిలోని భోవి ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం వాల్మీకి సమాజ జీపీ అధ్యక్షులు, పీడీఓ, సభ్యులు హెచ్‌ఎంలు, గ్రామ ప్రముఖులు మహర్షి వాల్మీకి చిత్రపటానికి ప్రత్యేక పూజలు జరిపారు.

రాయచూరులో..

రాయచూరు రూరల్: నగరంలో మహర్షి వాల్మీకి జయంతిని శనివారం నిర్వహించారు. వాల్మీకి సర్కిల్ వద్ద మహర్షి వాల్మీకి చిత్రపటానికి ఎమ్మెల్యేలు శివరాజ్ పాటిల్, బసనగౌడ పూలమాలలు వేసి ఘనంగా జయంతిని ఆచరించారు. అనంతరం వాల్మీకి భవన్‌లో ఏడీసీ దురుగేష్, ఎస్పీ నిఖిల్, జెడ్పీ సీఈఓ రాహుల్ తుకారాం పాండే, ఏసీ మెహబూబీ, కన్నడ సంస్కృతి శాఖ అధికారిణి మంగళ నాయక్, ఏపీఎంసీ అధ్యక్షుడు మల్లికార్జునగౌడ, దేవన్న నాయక్, రాజా వెంకటప్ప నాయక్, శాంతప్ప, తాయన్న నాయక్, భీమరాయలున్నారు. కళాకారుల ఊరేగింపు చూపరులను ఆకట్టుకుంది.

వాల్మీకులు ఉన్నత స్థాయికి ఎదగాలి

హొసపేటె: వాల్మీకి సోదరులు విద్యావంతులై ఉన్నత స్థాయికి ఎదగాలని మాజీ మంత్రి, బీజేపీ నేత బీ.శ్రీరాములు తెలిపారు. శనివారం నగరంలో సహకార కళ్యాణ మంటపంలో ఏర్పాటు చేసిన మహర్షి వాల్మీకి జయంతిలో ఆయన మాట్లాడారు. వాల్మీకులకు 7 శాతం వరకు రిజర్వేషన్ లభించినా కొందరు ఫేక్ సర్టిఫికెట్లు పొందుతున్నారని, ఈ విషయంపై జిల్లాధికారి గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. అంతకు ముందు వాల్మీకి చిత్రపటాన్ని వాహనంలో ఉంచి ఊరేగించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఆనంద్‌సింగ్, ఎమ్మెల్యేలు గణేష్, గవియప్ప, జిల్లాధికారి దివాకర్, అదనపు జిల్లాధికారి అనురాధ, జెడ్పీ సీఈఓ సదాశివ ప్రభు, ఎస్పీ శ్రీహరిబాబు, వివిధ కార్యాలయ అధికారులు, సిబ్బంది, సమాజ ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.



హొసపేటెలో నిర్వహించిన వాల్మీకి జయంత్యుత్సవంలో పాల్గొన్న అశేష జనసందోహం

గంగావతి: నగరంలోని వాల్మీకి సర్కిల్‌లో శనివారం మహర్షి వాల్మీకి జయంతిని ఘనంగా జరిపారు. కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గాలి జనార్దన్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాల్మీకి మహర్షి రామాయణం అనే గ్రంథాన్ని ప్రజలకు అర్పించిన మహాపురుషుడన్నారు. మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు ఇచ్చి సన్మానించారు. వేదికపై మాజీ ఎమ్మెల్సీ హెచ్‌ఆర్ శ్రీనాథ్, మాజీ మంత్రి మల్లికార్జున నాగప్ప, మాజీ ఎమ్మెల్యే పరణ్ణ మునవళ్లి, వాల్మీకి సమాజ ప్రముఖులు జోగద నారాయణప్ప నాయక్, వడ్డరహట్టి వీరభద్రప్ప నాయక్, హనుమంతప్ప నాయక్, దళపతి, తహసీల్దార్ మంజునాథ్ బోగావతి తదితర ప్రముఖులు పాల్గొన్నారు. అనంతరం వాల్మీకి మహర్షి చిత్రపటాన్ని ట్రాక్టర్‌పై ఉంచి డప్పుల వాయిద్యాలతో నగరవీధుల గుండా ఊరేగించారు.



రాయచూరులో నిర్వహించిన వాల్మీకి జయంతి ఊరేగింపులో పాల్గొన్న కళాకారుల బృందం



గంగావతిలో వాల్మీకి జయంతిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గాలి జనార్దన్‌రెడ్డి తదితరులు



కంప్లిలో వాల్మీకి మహర్షి చిత్రపటానికి నివాళులు అర్పించిన దృశ్యం



బాదనహట్టిలో వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి జయంతిని ఆచరించిన దృశ్యం

వీధి వ్యాపారులకు అండగా నిలవాలి

హొసపేటె: వీధి వ్యాపారులకు ప్రభుత్వం అండగా నిలవాలని మాజీ మంత్రి, సెల్ఫ్ ఫండ్ స్కీమ్ రాష్ట్ర కన్వీనర్ రామదాస్ తెలిపారు. నగరంలో వీధి వ్యాపారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వీధి వ్యాపారులు కష్టజీవులని, వారి అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకోవాలన్నారు. రుణాలు పొందాలంటే నగరసభ అధికారులకు వీధి వ్యాపారులు లంచం ఇవ్వాల్సిన పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. వీధి వ్యాపారుల శ్రేయస్సు కోసం మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామి రాష్ట్రంలో వ్యాప్తంగా అమలు చేసిన వీధి వ్యాపారుల ఆర్థిక సహాయ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లాధ్యక్షులు నవీన్‌కుమార్ పాల్గొన్నారు.



రామదాస్‌ను సన్మానిస్తున్న దృశ్యం

చెరువు మరమ్మతులపై పరిశీలన

గంగావతి: తాలూకాలో మరమ్మతులకు గురైన చెరువులను ఎమ్మెల్యే గాలి జనార్దన్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువుల వద్ద సంబంధిత అధికారులతో మాట్లాడి మరమ్మతులకు అయ్యే నిధుల ఎస్టిమేషన్‌పై చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తన నియోజకవర్గంలోని చెరువుల మరమ్మతులను చేపట్టి వాటిలో నీటిని నింపుతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కేఆర్‌పీపీ నేత సయ్యద్ అలీ, జిలాన్‌బాషా తదితర ప్రముఖులు, అధికారులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జనార్దన్‌రెడ్డి

సదాశివ నివేదికను అమలు చేయాలి

రాయచూరు రూరల్: రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సదాశివ కమిషన్ నివేదికను అమలు చేయాలని ఎస్సీ బహుజన సమితి అధ్యక్షుడు అనిల్‌కుమార్ పేర్కొన్నారు. ఆయన శనివారం పాత్రికేయుల భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎస్సీలను ఏబీసీడీలుగా వర్గీకరణ చేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని సదాశివ కమిషన్ చేసిన సిఫార్సులపై కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపాలని కోరారు. దశాబ్దాలు గడుస్తున్నా సదాశివ కమిషన్ సూచించిన సిఫార్సులను ఆమోదించి అమలు చేయడానికి మరో దశాబ్దం పడుతుందేమోనన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు.



మాట్లాడుతున్న అనిల్ కుమార్

కార్మికుల భద్రతకు సంతకాల సేకరణ



ఆందోళనలో పాల్గొన్న కార్మికులు

రాయచూరు రూరల్: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న వ్యవసాయ కూలీ కార్మికుల భద్రతకు తోడు వేతనాలు పెంచాలని వ్యవసాయ కూలీ కార్మికుల సంఘం సంచాలకుడు బసవరాజ్ పేర్కొన్నారు. శనివారం తలమారి పంచాయతీలో నరేగ పథకంలో విధులు నిర్వహిస్తున్న కార్మికులతో సంతకాలు సేకరించి మాట్లాడారు. గ్రామీణ కూలీలు ఆర్థికంగా బలోపేతం చేయడానికి వంద రోజులు పని కల్పించి వేతనాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

ఉపకార వేతనాలు అందించరూ..



వినతిపత్రాన్ని సమర్పిస్తున్న భరత్ తదితరులు

కంప్లి: నిర్దీత గడువులోగా ఉపకార వేతనాలు అందించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత విద్యార్థి పరిషత్(ఏబీవీపీ) పదాధికారులు హగరిబొమ్మనహళ్లి తాలూకా యంత్ర పాలికె సౌధ ముందు భాగంలో ధర్నా చేశారు. విద్యార్థుల ఆర్థిక సమస్యలను అర్థం చేసుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. రాష్ట్రంలో 4 లక్షలకు పైగా విద్యార్థులు ఈ ఏడాది ఉపకార వేతనాలు లభించక ఇబ్బందులు పడుతున్నారని సంఘం జిల్లా సంచాలకులు టీ.భరత్ ఆక్రోశం వ్యక్తం చేశారు.

మైన్స్ లారీల దూకుడుకు కళ్లెం వేయండి

కంప్లి: సండూరు తాలూకా కృష్ణానగర్ జీపీలోని గుడ్డద తిమ్మప్ప మార్గంలో విచ్చలవిడిగా రాకపోకలు సాగిస్తున్న మైన్స్ లారీల దూకుడుకు కళ్లెం వేయాలని కృష్ణానగర, దౌలత్‌పుర గ్రామస్తులు డిమాండ్ చేశారు. లారీల రాకపోకలతో దుమ్ము, ధూళి చెలరేగి ఆరోగ్యంపై ప్రభావం పడి అనేక మంది ఇప్పటికే అనారోగ్యం పాలయ్యారన్నారు. రైతుల పంటలపై కూడా దుమ్ము నిండి వ్యవసాయ కార్యకలాపాలకు ఆటంకిగా మారిందన్నారు. గతంలో కూడా ఈ మార్గం గుండా లారీలు నడపరాదని హెచ్చరించినా ఫలితం లేదన్నారు. వెంటనే ఆ లారీల రాకపోకలను పూర్తిగా నియంత్రించాలని తహసీల్దార్ అనిల్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు.



అధికారికి వినతిపత్రాన్ని అందిస్తున్న గ్రామస్తులు

బీజేపీ 2500 మంది ఎమ్మెల్యేలను కొనేసింది

• మంత్రి సంతోష్‌లాడ్

హుబ్లీ: బీజేపీ గత 10 ఏళ్లలో దేశ వ్యాప్తంగా 2500 మంది ఎమ్మెల్యేలను కొనుగోలు చేసిందని కార్మిక శాఖా మంత్రి సంతోష్‌లాడ్ ఆరోపించారు. ధార్వాడలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు బీజేపీ ఆఫర్ చేసిన విషయానికి సంబంధించిన ఆయన మాట్లాడుతూ డబ్బులు ఆఫర్ చేయడం బీజేపీకి కొత్తేమీ కాదన్నారు. అది డబ్బులు ఉన్న పార్టీ అని, బీజేపీ వద్ద రూ.7,500 కోట్లు ఉన్నాయన్నారు. పార్టీ తరఫున ఆ నిధులను సేకరించిందన్నారు. అంతేగాక కోవిడ్ వేళలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.30 వేల కోట్లు సేకరించిందన్నారు. వాళ్లు గుజరాత్‌లో స్టేడియం కట్టారు. అయితే వీరికి ఒక ఆస్పత్రిని కట్టడం కూడా సాధ్యం కాలేదని వారిపై అసంతృప్తిని వెళ్లగక్కారు. రాష్ట్ర హోంమంత్రి జీ.పరమేశ్వర గృహంలో ఏర్పాటు చేసిన విందుకు తనకు ఆహ్వానం ఉందన్నారు.

అమ్మవార్లకు పూజలు

రాయచూరు రూరల్: జిల్లాలో శనివారం శరన్నవ రాత్రి ఉత్సవాలకు తెరదించారు. సుల్తాన్‌పూర్ బృహన్మఠంలో శ్రీదేవి, కోటలోని కాళికాదేవి ఆలయంలో అమ్మవారి ప్రతిమకు ప్రత్యేకంగా పూజలు జరిపారు. పురాణ ప్రవచనం, చిన్నారులతో నృత్య ప్రదర్శనలు జరిగాయి. కాళికా దేవాలయంలో పున్నమి సందర్భంగా ఎమ్మెల్యే శివరాజ్ పాటిల్ విశేష పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. అర్చకులు చంద్రశేఖర్, సభ్యులు సత్యనారాయణ, రవి, బ్రహ్మ, ఈశ్వర్‌లున్నారు.

కఠోర సాధనే సోపానం



జ్యోతి వెలిగిస్తున్న గంగాధరగౌడ

రాయచూరు రూరల్: కఠోర సాధనతోనే విద్యార్థులు ఉన్నత స్థానాలను అధిరోహించవచ్చని బళ్లారి విజయనగర వైద్యవిజ్ఞాన సంస్థ(విమ్స్) కళాశాల ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ గంగాధరగౌడ పిలుపునిచ్చారు. ఆయన శనివారం నవోదయ వైద్య కళాశాలలో విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. వైద్య విద్యార్థులు మంచి ఫలితాలను సాధించడం ద్వారా తల్లిదండ్రులు, గురువులు, కళాశాలకు మంచి పేరు తేవాలన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆపరేషన్ కమల కాంగ్రెస్ సృష్టే

• మాజీ మంత్రి శ్రీరాములు

హొసపేటె: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి స్పష్టమైన మెజార్టీ ఉన్నప్పుడు ఆపరేషన్ కమల చేయాల్సిన అవసరం లేదు, ఆ ఆరోపణలు కేవలం కాంగ్రెస్ ఎమ్మెల్యేల సృష్టి అని మాజీ మంత్రి బీ.శ్రీరాములు అన్నారు. శనివారం సాయంత్రం నగరంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో ఇప్పుడు 135 మంది ఎమ్మెల్యేలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు పెద్ద సంఖ్యలో ఉండడంతో ఎమ్మెల్యేలెవరికీ నిధులు రావడం లేదు. అందుకే ప్రజల దృష్టిని మళ్లించేందుకు కొందరు ఎమ్మెల్యేలు ఆపరేషన్ కమలాన్ని ప్రతిపాదిస్తున్నారన్నారు. కాంట్రాక్టర్ల నుంచి రూ.వందల కోట్లు ఐటీ దాడుల్లో చిక్కినా ప్రజలను దృష్టి మళ్లించేందుకు సొంత ఎమ్మెల్యేల ద్వారానే ఆపరేషన్ కమల నడుస్తోందని వ్యాఖ్యలు చేయిస్తున్నారన్నారు. కాంగ్రెస్‌లో సిద్దరామయ్య, డీకే శివకుమార్, పరమేశ్వర్, బీకే హరిప్రసాద్ తదితర వర్గాలు ఉన్నాయి. గతంలో కాంగ్రెస్ ఇంటికి 2 తలుపులు అనేవారు. ఇప్పుడు ఆరు తలుపులు ఉన్నాయని చమత్కరించారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి శ్రీరాములు

బాల్యవివాహాల్ని అరికడదాం

కోలారు: పిల్లల విద్యా ప్రగతిని అడ్డుకునే బాల్య వివాహాలను అరికట్టాలని తాలూకాలోని అరాభి కొత్తనూరు పాఠశాల విద్యార్థులు శనివారం ప్రతిజ్ఞా విధిని స్వీకరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని సిద్దేశ్వరి మాట్లాడుతూ బాల్య వివాహాలను అరికట్టడానికి ప్రతి ఒక్కరూ చేతులు కలపాలన్నారు. బాల్య వివాహం జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులు, సంబంధిత అధికారుల దృష్టికి తేవాలన్నారు. బాల్య వివాహాలు పిల్లల మానసిక, శారీరక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయన్నారు. వీటిని నివారించడం ప్రతి ఒక్కరి కర్తవ్యమన్నారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాల గురించి సమాజాన్ని జాగృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇటీవల బాల్య వివాహాలు అధికమవుతుండడం ఆందోళనకరమన్నారు. బాల్య వివాహాలు చేయడం వల్ల పిల్లల మౌలిక హక్కులను కాలరాసినట్లు అవుతుందన్నారు. ఇది శిక్షార్హ అపరాధమన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు గోపాలకృష్ణ, భవాని, వెంకటరెడ్డి, శ్వేతా, సుగుణా, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞా విధిని స్వీకరిస్తున్న దృశ్యం

సీఎం మార్పుపై చర్చించలేదు

• మంత్రి ఆర్‌బీ తిమ్మాపూర్

సాక్షి,బళ్లారి: కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే.శివకుమార్ అనే ఇద్దరు నేతలకు ప్రత్యేక వర్గాలు ఏమీ లేవని, అందరూ కలిసి కట్టుగా పని చేస్తున్నామని మంత్రి ఆర్‌బీ తిమ్మాపూర్ పేర్కొన్నారు. ఆయన శనివారం బాగల్‌కోటెలో విలేకరులతో మాట్లాడారు. సీఎం మార్పునకు సంబంధించి వస్తున్న వదంతులన్నీ మీడియా సృష్టేనని, తాము ఎప్పుడూ చర్చించలేదన్నారు. హోం మంత్రి జీ.పరమేశ్వర్ స్వగృహంలో మంత్రులు ఎవరూ డిన్నర్‌లో పాల్గొనలేదన్నారు. ఆయన సహజంగానే పిలిచి ఉంటారని, ఇందులో ప్రత్యేకత ఏమీ లేదన్నారు. కొందరు ఎమ్మెల్యేలు రెండున్నరేళ్ల తర్వాత డీకే.శివకుమార్ సీఎం అవుతారని పేర్కొంటున్న విషయంపై ఆయన స్పందిస్తూ ఈ విషయాలన్నీ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ, అగ్రనేత రాహుల్‌గాంధీ చూసుకుంటారన్నారు.

విజయపుర మార్పు తగదు

• మంత్రి శివానంద పాటిల్

సాక్షి,బళ్లారి: విజయపుర జిల్లా పేరును బసవణ్ణ లేదా బసవేశ్వర జిల్లాగా మార్చాలని పలువురు సూచించడం రాజకీయ లబ్ధి కోసమేనని మంత్రి శివానంద పాటిల్ పేర్కొన్నారు. ఆయన శనివారం విజయపురలో విలేకరులతో మాట్లాడారు. విశ్వగురు బసవణ్ణ ఒక జిల్లా, ఒక ప్రాంతానికి, ఒక దేశానికి చెందిన వ్యక్తి కాదన్నారు. ఆయన యావత్ ప్రపంచానికే పేరొందిన మహానుభావుడని గుర్తు చేశారు. ఒక జిల్లాకు బసవణ్ణ పేరు పెట్టినంత మాత్రాన ఆయన్ను గుర్తించినట్లు కాదన్నారు. ఆయన సిద్ధాంతాలు, ఆశయాలను కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత కూడల సంగమ, బసవ జన్మభూమి అభివృద్ధి కాలేదని ఆ వైపు దృష్టి సారించాలన్నారు. బసవణ్ణపై ప్రమాణం చేసి మంత్రులు, ముఖ్యమంత్రులు అయిన వారు కూడా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయలేదన్నారు. తన అభిప్రాయం ప్రకారం బసవేశ్వర జిల్లాగా పేరు మార్చాల్సిన అవసరం లేదన్నారు. రాజకీయ జిమ్మిక్కుల కోసం పేరు మార్చడం సరికాదన్నారు.

30న కర్ణాటక వర్సిటీ స్నాతకోత్సవం

హుబ్లీ: కర్ణాటక విశ్వవిద్యాలయం 73వ స్నాతకోత్సవం ఈనెల 30న జరగనుంది. ఈ సందర్భంగా ముగ్గురు సాధకులకు గౌరవ డాక్టరేట్లు ప్రదానం చేస్తామని ఆ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ కేవీ.గుడసి తెలిపారు. శనివారం నగరంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. బసవతత్వాల ప్రచారంలో సాధన చేసిన అరవింద జత్తి, ఆరోగ్యం, విద్యా రంగంలో విశేష సేవలు అందించిన రవిశంకర్, సమాజ సేవ అందించిన అర్చనా సురానాకు గౌరవ డాక్టరేట్‌లను ప్రదానం చేస్తామన్నారు. వివిధ రంగాలకు చెందిన 15 మంది పేర్లను సిఫార్సు చేయగా, వీటిలో ముగ్గురి పేర్లను గవర్నర్ ఖరారు చేశారన్నారు. ఆ రోజు ఉదయం 10.30 గంటలకు విశ్వవిద్యాలయంలోని గాంధీభవన్‌లో జరిగే స్నాతకోత్సవంలో గౌరవ డాక్టరేట్లు అందజేస్తారన్నారు. కార్యక్రమంలో గవర్నర్ థావర్‌చంద్ గెహ్లోట్, రాష్ట్ర ఉన్నత విద్యా శాఖా మంత్రి డాక్టర్ ఎంసీ సుధాకర్ పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా 254 స్వర్ణ పతకాలను, 49 పారితోషికాలు, 63 స్కాలర్‌షిప్‌లు, 265 పీహెచ్‌డీ పట్టాలను ప్రదానం చేస్తారన్నారు. స్నాతకోత్సవంలో ఖాదీ వస్త్రాల ధారణ తప్పనిసరి అన్నారు.

ఐదు రాష్ట్రాల్లో మాకే మొగ్గు: ఖర్గే

సాక్షి,బళ్లారి: ప్రస్తుతం జరగనున్న మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మిజోరం, తెలంగాణ రాష్ట్రాల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అనుకూలమైన వాతావరణం ఏర్పడిందని, ఖచ్చితంగా తామే అధికారం దక్కించుకుంటామని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. ఆయన శనివారం కలబుర్గి ఎయిర్‌పోర్టులో విలేకరులతో మాట్లాడారు. తాను ఏడాది క్రితం ఏఐసీసీ అధ్యక్షుడిగా బాధ్యత తీసుకొన్న తర్వాత కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెప్పించామన్నారు. ప్రస్తుతం జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కూడా కర్ణాటక ఫలితాలు పునరావృతం అవుతాయన్నారు. దేశంలో మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ నేతలపై ఈడీ, ఐటీలను ఉపయోగించుకొని రాజకీయంగా ప్రయోజనం పొందాలని చూస్తున్నారని మండిపడ్డారు. రెండేళ్ల తరువాత సీఎం సిద్ధరామయ్యను మారుస్తారా అని విలేకరులు ప్రశ్నించగా, ఆయన సమాధానం దాటవేస్తూ ఈ విషయాన్ని సీఎంనే అడగాలని సూచించారు.